ఓం

సరస్వత్యైనమః

రఘువంశ లహరి

(కాళిదాసు)



మొదటి ముద్రణము
ప్రతులు: 1000



వెల: **10-00**

Paper used for Printing of this book was made availble by the Government of India at concessional rate,

—: ప్రకాశకుడు :—

చర్ల గణపతిశాస్త్రి

లలితా ప్రెస్

ఖైరతాబాద్ హైదరాబాద్-500004

వినతి

సూర్యవంశ సుధాబ్ధికి సూచనలు

మహాకవి కాళిదాసు ఈ రఘువంశమును దిలీపుని దగ్గరనుండి మొదలు పెట్టి రచించెను ఈ రఘు వంశమును తెనుఁగులో వ్రాయుచు నేను సూర్య వంశమును గూడ రచింపవలె ననుకొని

"పుట్టఁ బుట్టి రాముని పేరుపట్టఁబట్టి
అతఁడు వాల్మీకి కోయిలయయ్యెనాఁడు
చాలి వాల్మీకి శిష్యుఁడై కాళిదాసు
కోరి ముందుకింకనుబోయి గురునిమించె
ఆయనమందు వాల్మికి మహాకవి రాముని
జాడఁబట్టి రా
మాయణమున్ రచించె నిఁకనంతకుఁ బూర్వపు
వారి జాడలన్
బాపక యింకఁబోయి రఘువంశము దిద్దెను
గాళిదాసు నే
నీయెడ వారికంటె మఱియేగి రచించెద
సూర్యవంశమున్

అని నా తెలివి తక్కువ చూపుటకై వ్రాసికొని యుంటిని. దానికి సూర్య వంశ సుధాబ్ధియనియు ఈ రఘువంశము అందులోని లహరి యగుననియు తలఁచి పేరిడితిని. కాని యింతవఱకు దానిని వ్రాయఁజాలకపోతిని. ఇంక పైవిలో వ్రాయఁగలనో వ్రాయలేనో తెలియదు. ఆ సూర్యభగవానుని దయ ఎట్లున్నదో. ఆ రచనకు ఆధారముగా కొంత స్థూలముగా పురాణముల నుండి అతి సంక్షిప్తముగా ప్రస్తుతము లభించినంతవఱకు వ్రాసికొనియుంటిని. ఈ కథలు విచిత్రములై అసహజముగా లోకాతీతములుగఁ గనుపట్టును. వానిని పరిశీలింపవలసియున్నది. ఆ సూర్యవంశ సుధాబ్ధిని వ్రాసినను వ్రాయలేక పోయినను ఈ సంక్షిప్త సూచనలు పాఠకులకు కొంతవరకు ఉపయోగపడు నను భావముతో నందించఁబడుచున్నవి. వానిని సహృదయులు తెలిసికొందురు గాక.

గ్రంథకర్త
చర్ల గణపతిశాస్త్రి

6. అనేనసుహ (భార)

పృషునితండ్రి—కకుత్థ్సునికొడుకు 35700 పాలన.

7. పృథుఁడు అనేసునికొడుకు (భాగ) ఇతనికొడుకు శర్యాతి 35600 పాలన.

8. శర్యాతి

ఇతనిభార్య స్థవిష్ఠ సుకన్య కూతురు గలదు. ఆమె ఒకనాడు అడవిలో పుట్టలో కాంతులుచిమ్ముట చూచి ముల్లుతో పొడిచిన అపుడు రక్తమువచ్చెను. చూడఁగా ముసలివాడు చ్యవనుడుండెను. అతనిప్రార్థింపగా సుకన్యనుఆతనికిచ్చి వివాహము చేయుమనెను అతఁడట్లే చేసెను. చ్యవనుఁడు తపః ప్రభావమున యౌవనుఁడయ్యెను అతనిని జూచి విటుడనుకొనెను. కాని తరువాత నిజము తెలిసికొనెను శర్యాతిచే చ్యవనుఁడు యజ్ఞము చేయించెను. ఇతనికి ఆర్ద్రికుడు సంయాతి, ఆవర్తుఁడు, ఉత్తానబర్హి, భూరిషేణుడు, అనుకొడుకులు గలరు. (భార, భాగ, మత్స్య) 35500 పాలన.

9. ఆర్ద్రికుఁడు 35400 పాలన.

యువనాశ్వుఁడు 35200 పాలన.

10. శ్రావస్తుఁడు (యువనాశ్వుని కొడుకు)

ఇతడు శ్రావస్తి పట్టణ నిర్మాత ఇతని కొడుకు బృహదశ్వుఁడు 35100 పాలన.

11. బృహదశ్వుఁడు

కొడుకైన కువలయాశ్వునకు రాజ్యమిచ్చి తపోవనమున కేగుచుండ ఉత్తంకుఁడను బ్రాహ్మణుఁడువచ్చి ధుంధువను రాక్షసునుండి రక్షింపుమన తాను తపస్సుకు పోవుచుతాను, అస్త్రములు తాకఁడుగాన కొడుకును నియోగించి తపస్సుకుపోవును 35000

12. కువలయాశ్వుఁడు

ఇతనిని ధుంధుమారుడందురు. ధుంధువను రాక్షసుని చంపుటచే ఈపేరు కలిగెను. ఉత్తంకుని సాయముచే తండ్రి ఆజ్ఞచే సుతులు దనుజుని చంపపోయిరి. ఒకబిలములో పొగలువచ్చుటచూచిరి. అందు ధుంధువు అవులించెను అవులింత మంటలలో దృఢాశ్వుఁడు కపిలాశ్వుఁడు భద్రాశ్వుడనువారు కాక మిగిలినవారు

చ్చిరి. చివరకు బ్రహ్మాస్త్రము వేసి వానిని జంపెను. దేవతలు సంతోషించి వరము కోరమనఁగా విష్ణుసఖ్యము సతత దానశాలత, బ్రాహ్మణభక్తి కోరెను. దేవతలు వాని పుత్రులనుకూడ బ్రతికించిరి. వీని కొడుకు దృఢాశ్వుడు. 34900 పాలన.

13. దృఢాశ్వుడు ఇతనికొడుకు హర్యశ్వుఁడు 34800 పాలన.
హర్యశ్వుఁడు ఇతనికొడుకు నికుంభుడు (భాగ) 33800 పాలన.
14. సంహతాశ్వుడు, కృశాశ్వుఁడు, సరణాశ్వుఁడు 31800
15. ప్రసేనజిత్తు (భాగ) [ప్రసేనజిత్తు: best reading; printed as ప్రతాశ్వుఁడు]
16. యువనాశ్వుఁడు (30800)

పుత్రులులేక పుత్రార్థియై యడవిలో భృగుమహర్షిని సేవింపగా పుత్రకామేష్టి చేయించెను. జలము మంత్రించి జాగ్రత్త పెట్టమనెను. క్రతుసమయములో యువనాశ్వునికి దాహమెక్కువైనది. అందఱు నిద్రలోనుండిరి. జలమెక్కడ దొరకక ఆనీరు త్రాగెను. అందుచే అతఁడె గర్భమువాల్చెను. అతని యుదరము భేదించుకొని పుత్రుడు వచ్చునని ఋషి చెప్పినట్లయ్యెను. ఆబాలుఁడె మాంధాత

17. మాంధాత (30700)

మాంధాత శశబిందునికూతురు బిందుమతిని పెండ్లాడెను పురుకుత్సుఁడు అంబరీషుడు ముచికుందుడు అనువారు పుత్రులు. మాంధాతకు చాలమందికూతుళ్లు గలరు. వారిని ముదుసలియగు సౌభరిముని వచ్చి పెండ్లి చేయుమనెను. మాంధాత అంగీకరింపక నా కూతుళ్ళు నిన్ను పెండ్లాడ అంగీకరించిన ఇచ్చెదననెను. సౌభరి అంతః పురములోనికి పోవఁగా వారందఱు అంగీకరించిరి. మాంధాత వారందరినిచ్చి పెండ్లిచేసెను. మాంధాతకు 12వ ఏట పట్టాభిషేకమయ్యెను. రాజులగెలిచెనని విని వచ్చిన రావణుని ఓడించెను. బ్రహ్మ వచ్చి రావణుని విడిపించెను. పిదప ఇంద్రుని మీదకు యుద్ధమునకుపోయెను. ఇంద్రుడు భయపడి భూలోకమంత జయించి లవణుని ఓడించుమనెను. లవణుఁడు వానిని ఓడించెను. ఇతడు వసుహోముఁడను రాజుదగ్గర దండోత్పత్తి క్రమము తెలిసికొనెను. (భాగ భార)

18. పురుకుత్సుఁడు 29700 పాలన.

బిందుమతీ మాంధాతల కుమారుడు నాగకుమారులు తమ లోకమునకు తీసికొనిపోయి చెల్లెలిని నర్మదను వివాహముచేసిరి. అంగిరసులు నాగ లోకము

నకు వెళ్ళి నాగులను బాధపెట్టుచుండిరి. నాగులు నర్మదతోను నర్మద ఇతనితోః చెప్పఁగా ఇతఁడు అనేక గంధర్వపతులను వధించెను. తన నాగలోక సంచరము తలచుకొను నందరికి సర్పభయము లేకుండునట్లు వరము పొందెను. అంగిరసులను నాగలోకమునుండి తరిమివైచెను. తిరిగి తనలోకమునకు వచ్చెను పురుకుత్సునకు త్రసదస్యుఅను కుమారుడు కలిగెను. (భాగ. విష్ణు)

19. త్రసదశ్వుఁడు -9600 పాలన

20. అనరణ్యుఁడు (28,00)

21. పృషదశ్వుడు (8000) భాగ.

22. అనరణ్యుఁడు

23. త్రిబంధనుఁడు=త్రిధన్వుఁడు (3000)

సహస్రాశ్వమేధకర్త

వీనికొడుకు త్రయ్యారుణుడు (2000) ప్రమధ గణాధిపత్యమునుపొందెను. మూడు కళంకములు గలవాడు.

24. సత్యవ్రతుఁడు (=త్రిశంకుఁడు) త్రయ్యారుని పుత్రుడు.

ఇతడు పెండ్లియయిన స్త్రీని బలాత్కారముగ ఎత్తుకొని వచ్చెను. తండ్రి గెంటివైచెను. అపుడు వాడు ఎక్కడకు పోదుననగా కుక్కలను తిను వారితో గలిసిపొమ్మనెను. ఇతఁడు రాజ్యము విడిచిపోయెను. త్రిధన్వుని రాజ్యమున పండ్రెండు సంవత్సరములు క్షామముపట్టెను. వసిష్ఠుడు రాజ్యమేలుచుండెను. అక్కడ విశ్వామిత్రుని కుటుంబ మానగరముననుండెను. కొడుకు కంఠమున త్రాడుకట్టి వీని నిచ్చెదను నూరు గోవులిచ్చెదరా లేక మమ్ము పోషింతురా అని వీధి వీధి త్రిప్పుచు అరచుచుండెను.

సత్యవ్రతుడు తాను పోషింతుననెను. సత్యవ్రతునికి వసిష్ఠునిపై కోపము కలదు. తండ్రి పొమ్మన్నపుడు ఒక్కమాటయైన ననలేదని కోపము. అతడు విశ్వామిత్ర కుటుంబపోషణకు వసిష్ఠుని గోవును జంపెను. కాని ఆకలిచే తానే దానిని తినెను. ఇది తెలిసి 1 నీ తండ్రికి బాధకలిగించుట 2 గురుధేనువధ 3 అప్రోక్షిత మాంసభక్షణ. ఈ మూడు శంకులు కల్పించుకొంటివి గాన త్రిశంకుడు అని ఆ పేరు కలుగననెను. అతని భార్య సత్యరథ, ఇతనికొడుకు హరిశ్చంద్రుడు. (బ్రహ్మ)

ఇతఁడు శరీరముతో స్వర్గముపోవు యాగము చేయింప వసిష్ఠుని గోరెను. అది అసాధ్యమనఁగా వసిష్ఠునితిట్టి వసిష్ఠుని కొడుకులును అందు కంగీకరింపక పోఁగా వారిని తిట్టెను వారు ఛండాలుఁడవు కమ్మని శపించిరి. విశ్వామిత్రుని భార్యను బిడ్డలను పోషించుకొని దయగలిగి విశ్వామిత్రుడు వరము గోరుమనఁగా శరీరముతో స్వర్గముపొందఁజేయుమనివిశ్వామిత్రుని గోరెను. విశ్వామిత్రుడందుకై యాగముచేయగ శిష్యులును మునులు రాలేదు. పిదప తన తపస్సు ధారవోసి దర్భలచే స్వర్గమునకు పంపుట దేవతలు ఇంద్రుడు త్రోయుట క్రిందపడుచుండ ఆపి అక్కడనే స్వర్గమును నిర్మించుటయుఁ జేసెను.

25. హరిశ్చంద్రుడు (20000)

అయోధ్యాపట్టణమునకు రాజు. చంద్రమతిభార్య సంతానములేక నారదుడు చెప్పిన వరుణవ్రతము చేసెను. కొడుకును యాగపశువునుచేయుదునని మ్రొక్కుకొనెను. మొదట వరుణుడు రాగా పుడుడు తరువాత అని, పండ్లు వచ్చినతర్వాత అని ఏదేదో వంకపెట్టి తప్పించెను. రోహితుడు తండ్రిచెప్పగా అడవికిపోయెను. వరుణుడు శపింపగా జలోదర రోగముపట్టెను తండ్రిని జూచుటకు వచ్చును రోహితుడు ఇంద్రుడు ముసలివాడై వచ్చి పుణ్యతీర్థములు సేవింపుమన అయిదేండ్లు తిరిగి ఇంటికివచ్చును అజీగర్తుని మధ్య పుత్రుడు శునశ్శేపుని తీసికొనివచ్చి యాగపశువుగజేసి హరిశ్చంద్రుడు పురుషమేధము చేసెను హోత విశ్వామిత్రుడు, అధ్వర్యువు భృగువు బ్రహ్మ జమదగ్ని, సామగాత వసిష్ఠుడు. ఇంద్రాదులు కొనియాడిరి. విశ్వామిత్రుని మంత్రజపముచే శునశ్శేపుడు బ్రతికెను.

మామూలు సత్యహరిశ్చంద్రకథ మార్కండేయ పురాణములోగలదు

26. రోహితుఁడు (20000)

ఇతని కొడుకు హారీతుడు (ఇతని కథ తరువాతిది. తల్లి చంద్రమతి, కౌశికుని కమ్ముట, మొ.)

27 హారీతుడు (20000)

28 రుచకుడు— (20000)

29 వృకుడు—విజయుడు (20000) భాగ

30 బాహుకుఁడు—(అసితుఁడు)—20000

ఇతని రాజ్యమును శత్రువులు లాగుకొనఁగా భార్యా పుత్రులతో వనము చేరెను. భార్య అక్కడనే గర్భవతియయ్యెను. అపుడితడు మరణించెను. పిదప సగరుడు పుట్టెను.

81. సగరుఁడు=(0000)

బాహువు భార్య గర్భవతిగా నుండగా భర్త మరణించెను ఆమె సవతులు సహింపక గరళము పెట్టిరి అట్లు పెట్టినను పుత్రుడు చావక గరళ సహితుఁడై పుట్టుటచే సగరుడని పేరు కలిగెను సగరుఁడు తన తండ్రిని పారదోలిన హైహయులను సంహరింపదలచెను. ఇతఁడశ్వమేధముచేసి అశ్వము పట్టినరాజును వధింపుమనెను విదర్భరాజు కేశిని (వైదర్భి)అను తన కుమార్తెను సగరుని కిచ్చి పెండ్లి చేసెను. సుమతినిగూడ పెండ్లాడెను. పిదప అయోధ్యకు రాగా ప్రజలు స్వాగతమిచ్చిరి

82. అసమంజసుడు

సగరునికి సంతానము లేదు. నగరమువిడచి వనమున ఔర్వుని పరిచర్యించెను. ఒకతెకు ధార్మికుఁడగు నొకఁడు ఒకతెకు అరువది వేలు పుత్రులును గలుగుదురనెను. ఇతఁడు కైలాసమున భార్యతో తపస్సు చేయగ ఔర్వుడు చెప్పిన రీతిగ ఈశ్వరుఁడు వరమిచ్చెను. సుమతికి కేశినికి ఒక్కొక్క పుత్రుడు కలిగెను. ఔర్వుడువచ్చి సుమతికొడుకును అరువది ఖండములుచేసి కుంభమున పెట్టింపగా అరువది వేల పుత్రులు గలిగిరి. కేశిని సుతుఁడు అసమంజసుడు పిశాచ కృత్యములు చేయుచుండ దారిలోని పిల్లలను నదిలో పారవేయుచుండ వానిని తండ్రినగరమునుండి వెడలగొట్టెను. అశ్వమేధయజ్ఞముచేయుచు అరువదివేల సుతులను అశ్వమేధాశ్వముతోగూడ పంపగా ఇంద్రుడు కపిలుని దగ్గర చెట్టుకు కట్టిపోగా వారు పాతాళమువఱకు త్రవ్వి అక్కడ గుఱ్ఱమును జూచి కపిలుడే అశ్వమును హరించెననుకొనిరి ముని తన కన్ను తెఱువగా వారందఱు భస్మమై పోయిరి వారిమీదను గంగను ప్రవహింపఁజేసి అంశుమంతుని కొడుకు భగీరథుడు గంగను భూలోకమునకురప్పించెను. అది సాగరమయ్యెను. (బ్రహ్మాం).

అంశుమంతుడు=అసమంజసుని కొడుకు 9800 పాలన.

తండ్రులను వెదకి కపిలుని ఆగ్రహముచే భస్మమగుటచూచి వారిని తరింప జేయుటకు గంగను తీసుకొని రావలయునని తెలిసికొని తపస్సుచేసెను. కాని పని నెరవేఱకయే చనిపోయెను.

33. ఖట్వాంగ దిలీపుడు (29700)

34 భగీరథుఁడు 29600

గంగను తీసికొనివచ్చి (భాగ. విష్ణు) అరువదివేల తాతలను పవిత్రము చేసెను ఇతని కొడుకు నాభాగుడు శ్రుతుఁడు. (భాగ బ్రహ్మ)

35. శ్రుతుఁడు (శ్రుతసేనుడు) 2 00

36. నాభావరుండు=నాభాగుఁడు (9400)

ఇతని భార్య సదాచార భగవంతుని వరముచే ఇతనికి అంబరీషుడు పుట్టెను. అంబరీషుడు పద్మావతి కుమారుడు (29300)

37. సింధుద్వీపుడు 29 00

38. అయుతాయువు (29100)

39. ఋతుపర్ణుడు

అయోధ్యకు రాజు ఇతనిదగ్గర నలుఁడు వంటలవాఁడై యుండెను. అక్ష హృదయము నలునికిచ్చి అతనివల్ల అశ్వ విద్య నతఁడు నేర్చెను

40. సర్వకాముఁడు 28900 (భాగ. బ్రహ్మ)

41. సుదాముఁ (సుఁడు)=మిత్రసహుఁడు=నిషధుఁడు (భాగ)

42. సౌదాముఁడు 29700

(సౌదాముని కల్మాష పాదుడఁదురని విష్ణుపురాణము)

43. కల్మాషపాదుఁడు

44 మిత్రసఖుఁడు

మిత్ర సఖునికే సుదాసుఁడని పేరుగలదు. ఇతఁడు సర్వకామునికొడుకు ఇతని భార్య మదయంతి. ఇతఁడొకనాఁడు రెండు పులులను జూచి వానిలో ఒకదానిని గొట్టెను. రెండవది దనుజరూపముదాల్చి పాఱిపోయెను. పిదప మిత్రసఖుఁడు యాగము చేయుచుండెను. పాఱిపోయిన దనుజుఁడు వసిష్ఠుని రూపముతో యాగమునకు వచ్చి నరమాంసముతో భోజనము పెట్టుమని వెడలి పోయెను. మిత్రసఖుఁడు నిజముగవసిష్ఠుఁడే యట్లు కోరెననుకొని భోజనమునకు వచ్చిన (నిజమైన)వసిష్ఠునికి నరమాంసము కలిసిన అన్నము పెట్టించెను పాఱి

పోయిన దనుజుఁడు వంటలవాఁడయి మిత్రసఖుని యింటనుండెను. వాఁడు నర మాంసము పెట్టెను. అదిచూచి వసిష్ఠుడు కోపించి నరమాంసము భక్షించు రాక్షసుఁడవగుమని శపించెను నీవే యడిగితివిగదా అని రాజని సూర్య వంశస్థులకే నాముగురువుకాకుందువుగాక అని ప్రతి శాపమీయబోవగా వసిష్ఠుఁడు దివ్యదృష్టిచే నిజము తెలిసికొని పండ్రెండు వత్సరములలో శాపముక్తి యగు నని రాజు గురువునకు శాపమిచ్చుట తగదని ఆ మంత్రజలమును తన పాదములపై పోసికొని కల్మాష పాదుఁడయ్యెను. కల్మాషపాదుఁడొకనాడు వసి ష్ఠుని యాశ్రమమునకు పోవుచు అడవిలో దారితప్పెను. దారిలోనున్న వసిష్ఠుని కొడుకు శక్తిని జూచి ఓరీ! దారిలో నిలువఁబడెదవేల? పో అనఁగా నేను ధర్మమునసున్న నేనేల తొలగవలెనని యతఁడనఁగా రాజు శక్తిని కొట్టెను ఆ శక్తి వీనిని రాక్షసుఁడవై నరమాంసము తినుచుండు మనిశపించెను. శక్తి వసిష్ఠుని పుత్రుడని తెలిసికొని శాపముక్తికై ప్రార్థించెను. చెంతచూచుచున్న విశ్వామిత్రుఁడు కింకరుఁడను రాక్షసుని పంపి కల్మాషపాదుని హృదయ మావ హింపజేసెను. అంత కల్మాషపాదుండు రాజకార్యములు మాని రాక్షసుని వలె నుండెను

ఒకనాఁడు బ్రాహ్మణుడువచ్చి క్షుధతో నుండి మాంస సహితముగ భోజనము పెట్టుమనెను సరే అని అంతఃపురమునకు పోయి నిదురించి బ్రాహ్మ ణుని సంగతి జ్ఞాపకము వచ్చినవంటవానితో చెప్పగా ఈ రాత్రి మాంసమెట్లు అనఁగా నరమాంసము పెట్టుమనెను. వాడు వధ్యస్థానమునుండె నరమాంసము పెట్టగా తెలిసికొని బ్రాహ్మణుఁడు నీవు మనుజభక్షకుఁడవు గమ్మని శపింప దానికి శక్తియే మూలకారణమని రాజుకోపపడి ఈ రాక్షసఫలితము పొందుమని శక్తిని వాని సోదరులను మ్రింగెను.

కల్మాష పాదుఁడు దనుజుఁడై మనుజుల చంపుచు. రాత్రి సంగమించు చున్న బ్రాహ్మణ మిథునమునుజూచి ఆ బ్రాహ్మణుని సంహరించెను వాని భార్య దుఃఖించి నీవు సతితోకలియుచు చత్తువని శపించెను. ఈ కల్మాష పాదుఁడు శక్తి మొదలగువారిని జంపివాని భార్యను తఱుముకొని వెళ్లెను వసిష్ఠుఁడు చూచి మంత్రజలమును దాని కాళ్ళపై చల్లెను అంత శాపముక్తిపొంది పూర్వరూపము పొందెను

గౌతముని శిష్యుఁడు ఉదంకుఁడు గురువుపనికై వెళ్ళుచుండఁగా వానిని కల్మాషపాదుఁడు భక్షింపఁబోయెను. "నేను గురువుపనికై పోవుచుంటిని నా భార్య కుండలములే మా గురుపత్ని కోరెను. ఇప్పింపుము వానిని మా గురుపత్నికిచ్చి నీకు భోజనమయ్యెదననెను కల్మాషపాదుఁడు తన భార్యకిమ్మని వానికొకయానవాలిచ్చి కుండలములుపుచ్చుకొమ్మనెను. ఆమె అశుచిగనున్నవారికి మాత్రమామే కనఁబడదనెను ఉదంకుండు కుండలములు పుచ్చుకొని రాజుకు చూపి వానిని గురుపత్నికిచ్చెదననగా అతని దీక్షకు మెచ్చుకొని విప్రులు సమర్థులు విప్రశాపమున నాకీ గతివచ్చినది దానిని బాపుమని కోరెను. ఉదంకుఁడాతని శరీరముదాకెను. అంత అతనికి శాపముక్తి అయ్యెను.

పిదప అతను రాజ్యముచేసెను. అతఁడు బ్రాహ్మణసతీ శాపముదలఁచి సతీ సంగమము చేయక వంశాభివృద్ధికై భార్యదమయంతిని వసిష్ఠునివలనఁ బుత్రుని కనుమనెను. ఆమెకు అశ్మకుఁడను పుత్త్రుఁడు కలిగెను

45. అశ్మకుఁడు (29700)

మదయంతి వసిష్ఠునివల్ల గర్భవతియై ఏడేండ్లు మోసెను. ఎంతకును ప్రసవింపకపోగా అశ్మము (రాయి)తో గర్భమునుకొట్టుకొనెను. అపుడు అశ్మకుఁడు పుట్టెను. వానికుమారుడు మూలకుఁడు (భాగ. విష్ణు)

46. మూలకుఁడు (28000)

పరశురామునికి వెఱచి స్త్రీలమధ్య దాగుండెను. కాన నారీకవచుఁడనఁబడెను. పరశురామునిచే నిర్మూలమైన రవివంశమునకు మూలమైనవాఁడుగాన మూలకుఁడనఁబడెను. వీని కుమారులు, ఇలబలుఁడు విశ్వసహుఁడును

47. ఇలబలుఁడు 287800

ఇతనికొడుకు దిలీపుడు ? (విష్ణు).

48. దిలీపుఁడు

ఇక్కడనుండి రఘువంశములో వర్ణింపఁబడినది. చూడదగను. ఈ పై సూచనలకు పూర్వగాథాల హరికూడ ఆధారము.

—:o:—

విషయ సూచిక

రఘువంశ లహరిలోని రాజవంశము

దిలీపుడు	పుండరీకుడు	విశ్వసహుడు
రఘువు	క్షేమధన్వుడు	హిరణ్యనాభుడు
అజుడు	దేవానీకుడు	కౌసల్యుడు
దశరథుడు	అహీనగుఁడు	పుత్రుడు
రాముడు	పారియాత్రుడు	పౌష్యుడు
కుశుడు	శిలుడు	ధ్రువసంధి
అతిథి	ఉన్నాభుడు	సుదర్శనుడు
నిషధుఁడు	శంఖణుడు	అగ్నివర్ణుడు
పుండరీకుడు	విశ్వసహుడు	

ఓమ్

సరస్వత్యై నమః

సూర్యవంశ సుధాబ్ధి

రఘువంశ లహరి

దైవ, కవి, పితృగురుస్తుతి

తొలినారాయణుఁ డాత్మరూపమున నెందున్ క్షీరమట్లొప్పి, శ్రీ
లకై ఆపయి పాలమీఁగడయటుల్ వ్యక్తాకృతిన్ జెంది, ని
ర్మల మాకాశము, నందు గాలి, జ్వలనంబాపై నటన్ నీరు, నం
దిల, యన్నంబయి జీవియై వెలుఁగు, నా యీశున్ సదా మ్రొక్కెదన్. 1

బ్రహ్మముఖంబునం దమృతవాహినియై విశదంబునొంది ఆ
బ్రహ్మఋషి ప్రశాంత విమలాశ్రమ వాటి మెలంగి సత్కవి
బ్రహ్మల మోముఁదమ్ముల సరస్సులలో రసకేళిఁదేలు నా
బ్రాహ్మి మదార్ద్రసూక్తి రసపావనియై విహరించుఁగావుతన్. 2

తీయనికైతమావి నునుదిన్నని కొమ్మను గూరుచుండి క్రాం
దీయని గొంతుతోఁ జివురుఁ దీయములూరఁగ రామరామ రా
మాయని యక్షరామృతము లానుచు నయ్యమృతంబులిచ్చు రా
మాయణగాత వాల్మికి మహాకవి కోయిలఁ బ్రస్తుతించెదన్. 3

వైదిక సంహితాటవుల బాటలు దీరిచి యజ్ఞశాలలన్
వేదిక లాశ్రమా లమృత వీధులు చక్కఁగదిద్ది యందులోఁ
బాదములుంచలేని జనపాళికి మేడలు పూవుఁదోట ల
ష్టాదశరీతి నంతరులు సల్పిన శిల్పిని వ్యాసు నెంచెదన్. 4

శ్రీ నారాయణశాస్త్రిని
జ్ఞానధురీణుని ననేక శాస్త్రజ్ఞుఁగనీ
శానుని జనకుఁ దలఁచి గురు;
జానుగ రఘువంశ పాయసాబ్ధి మథింతున్. 5

తీయనితేనె లాని రుచిలేయని సుంతయు జాలకుండఁ గ్రొం
దీయనిపూవుఁ దేనియలు తెచ్చి యొసంగెదు తేఁటిపోలె నే
నీయెడఁ గాళిదాసుకవివిభుని వాగమృతంబు గ్రోలి యా
తీయన సుంతయుం జెడనితీరున నీయఁగ సాహసించితిన్. 6

ఎంద వెదకినా యిది మథియించి రసము
మనము మాత్రము మది నూరకొనుట యేల
అంత లంతలు కష్టంబు లాచరింపఁ
సుదకు నందఱ కమృతంబు దొరకె నాక్కు. 7

కవి వినతి

వాగర్థంబులు వోలెం
బాగుగ నొకటయిన లోకమాతాపితలన్
శ్రీగౌరీపరమేశుల
వాగర్థపుఁదత్త్వ మెఱుఁగఁ బ్రణుతులొనర్తున్. 8

ఎక్కడ సూర్యునుండి ప్రభవించిన యుత్తమపూతవంశమో
ఎక్కడ స్వల్పమౌ విషయమే గ్రహియించెడి బుద్ధియంచు నే
నిక్కము దెల్పకోక తరియింపఁగరాని యపారవారిధిన్
గ్రక్కునఁ జిన్నినావఁగొని జ్ఞానవిహీనత దాటఁబూనితిన్. 9

జడుఁడను, 'కవి' యను కీర్తిని
బడయంగోరి నగుఁబాటు పాలవుచుంటిన్
పొడుగరికందెడు పండ్లం
బడయంగా నఱ్ఱుచాఁపు మరుగుజ్జువలెన్. 10

పోని యిటులైన నేఁటికిఁ బూర్వబుధులు
వాక్కులనుద్వార మేర్పఱుప వంశమందు
వజ్రసూచిచే రంధ్రము వడయుమణిని
దారమునకుఁ బోలెను నాకును దారికలుగు. 11

ఎవరు పుట్టిన దాదినెప్పుడు శుద్ధులో
ఫలసిద్ధి యగుదాఁకఁ బనులొనర్తు ?

ఎవరు సంద్రముదాఁక భువిని పాలింతురో
    దివిదాఁక రథముపైఁ దిరుగుచుండ్రో
ఎవరు యథావిధి నెపుడు నగ్నుల వ్రేల్త్రో
    యనువగువేళ మేల్కొనుచు నుండ్రో
ఎవరు త్యాగముసేయ నేర్పు కూర్త్రో ధనంబు
    సత్యమూఁద మితభాషణమొనర్త్రో
ఎవరు కీర్తికై జయింపఁగోరుచునుండ్రో
    అనఘ సంతతికయి గృహస్థులౌదు
రెవరు శైశవమందు నెల్ల విద్యలు నేర్త్రో
    యౌవనాన *విషయాలనుభవింత్రొ.

ఎవరు వార్థకంబున మునివృత్తి దాల్త్రో
తుదిని యోగంబుచే మేనువదలి వైతు
రామహాత్ములు రఘువుల యన్వయంబుఁ
దీరు కాళిదాసు కృతినేఁ దెనుఁగొనర్తు 12

స్వల్పవాగ్వైభవముగల్గి వజులు నేను
సూర్యవంశస్థుల గుణాలు శ్రుతినిఁబడఁగ
ఎంచటో వాని మిగుల వర్ణించియున్న
మనసు చాపల్యమదరేప మానసైతి. 13

మంచిదేదో చెడ్డదేదో నిర్ణయించఁజాలు
ననఘులగు సజ్జనుల్ వాని వినఁగ నర్హు
లగ్నిలోఁగాల్చి శోధించినపుడెగాని
మంచిదో కలితీదో పసిండి యెంచఁగలమె. 14

వైవస్వత మనువనియెడు
క్ష్మావిభుఁడు గలండు విబుధమాన్యుండగుచున్
భూవల్లభులకు నాద్యుఁడు
పావనమౌ వేదములకుఁ బ్రణవమువోలెన్. 15

* భోగములు, రాజ్యములును

దిలీప రాజ వర్ణన

అనఘుండగు నా కులమున
ననఘుతరుండగు దిలీపుఁడను నృపచంద్రుం
డనితర సాధ్యగుణుండై
జనించె క్షీరనిధిలోనఁ జంద్రుని పగిదిన్ 16

అతఁడు విశాలమై యెనుపుగఁ దీర్చిన
ఘనమైన వక్షంబు గలుగు వాఁడు
అతఁడు మదించిన యాఁబోతు పోలికఁ
జాల బలిసిన మూపురాల వాఁడు
అతండు తిన్ననై యలరారు వృక్షంబు
వలెఁ బ్రోన్నతుండయి వెలయువాఁడు
అతండు జానువు లందెడు పొడవైన
గొప్ప భుజంబుల నొప్పువాఁడు

తనకు నియమించుకర్మలు తగిన రీతి
చేయఁ గడు సమర్థంబైన కాయమూని
క్షత్త్రధర్మమె సాక్షాత్తు క్ష్మాతలికిని
వచ్చి ప్రత్యక్షమైనయా పగిదిఁదోఁచు 17

సర్వంబు మించు తేజము
సర్వంబు దిరస్కరింపఁ జాలు బలమ్మున్
సర్వోన్నతి, గల మెయితో
నుర్విని నతఁడాక్రమించు నురు మేరు వలెన్ 18

తనదు నాకారమునకును తగిన ప్రజ్ఞ
ప్రజ్ఞకుఁదగిన తత్త్వశాస్త్రార్థ చింత
తత్త్వశాస్త్రార్థ చింతకున్ దగిన కర్మ
కర్మకుందగు ఫలసిద్ధి కలుగుఁబతికి 19

భీతి ప్రీతియుఁ గొల్పెడి విభుగుణాల
దరియరాని వాఁడును చేరఁదగినవాఁడు
నగుచు నెపు డాశ్రితుల యెడనతఁడు మెలఁగు
మొసళులు మణులును గలయంబోధి వోలె 20

అనువుగ నాతఁడు నడవఁగ
మనువు మొదల్కొని నలిగిన మార్గము నొకగీ
తను గూడ దాటి నడవ ర
తని ప్రజ యెన్నఁడును చక్రధారను బోలెన్. 21

ప్రజల యభివృద్ధి కొఱకే
ప్రజ నుండి నరపతి పన్ను గ్రహియించును నెం
దు జలంబు గ్రహించును వా
రిజహితుఁ డెల్లెడల వేయిరెట్లుగఁ గురియన్ 22

ఆతనికి సైన్యంబో యలం
కృతికే, శాస్త్రముల యడ్డుతెఱుఁగని మతియున్
ధృతితో నెక్కుడు నారియు
సతతం బవిరెండవె కార్యసాధనకరముల్ 23

ఎక్కడను రాజ్యతంత్రముల్ పొక్కనీక
ఆ కృతియు చేష్టలెవరికి నరయనీని
ప్రభుని సామాద్యుపాయముల్ ఫలముఁ బట్టి
పూర్వజన్మ సంస్కారముల్ పోలెఁదెలియు 24

భయ మేమాత్రము పొందఁడైనఁ దనుఁగాపాడున్ స్వధర్మార్థ, మా
ర్తియు లేదింతయుఁ గాని యెల్లపుడు నార్జించున్ గడున్ బుణ్యా, మా
శయమెలేదైనను దానమీయ ధనమున్ సంపాదనన్ జేయుఁ, గాం
చియమానసక్తియులేకె యుం దనుభవించెన్ సర్వసౌఖ్యంబులన్ 25

జ్ఞానము గల్గియుండియును గర్వము చెందక మౌనమూను, నెం
తేని సమర్థుఁడయ్యు జ్వాలియింపక యోర్పువహించు నెంతయున్
దానము చేసియున్ బొగడితక్ విననిష్టము చూపకుండుఁ, దో
డ్తోనజనించుటన్ గుణములొండొరుఁ బోరక తమ్ములై తగున్. 26

వచ్చు విషయభోగాలకు వశుఁడుగాక
ఎల్ల విద్యల పారంబు నెఱిఁగి యెవుడు
ధర్మతత్పరుఁడైన యాతనికి జుట్టు
నెఱయకుండనె వృద్ధత్వమరుగుదెంచె. 27

ధనము ప్రజలకు వినయంబు గఱపు మంచి
దానిఁ రక్షించు పోషించు మంచి విభుఁడె
వారి కసలైన తండ్రిగ, నా తల్లిదండ్రు
లంత జన్మకు మాత్రమె ప్రసాదించు వారు 28

దండమున్ శిక్షఁగ దండ్యులన్ నృపతి యుక్తాంతంబు రక్షింప, సం
తానార్థం బొప్పఁజేయు సంతతికిన్ జాయన్ వివాహ విహారంబున్
ప్రకటిన్ గూర్పఁగ నర్థకామములు వంటన్ గూడ ధర్మంబయ్యె
నా మనీషికి నామనీషికి సమస్త శాస్త్రతలపారశీలున్ 29

* యజ్ఞమునకయి భూగోవు నతఁడు పిదికె
దండముల యింద్రుఁడు దివంబుఁ బిదికె
వారలిద్దరు సంపదల్ మార్చుకొని
ఉభయ లోకాల పోషించు చుండిరెప్పుడు. 30

చౌర్యభయ మసలు మచ్చుకైన రాజ్యంబులోనఁ
లేదు గాని పరద్రవ్యంబు లేదు
పరుల సొమ్ములు హరించువారని కీర్తి
గాంచెనుగ తెల్లరి యుర్విపతులు 31

శిష్టుఁడైన శత్రువు నిష్టుఁడె యగు
వ్యాధిగ్రస్తునకౌషధ మటు
దుష్టజను మిత్రుఁడైనఁ ద్యజించివైచు
పాము కరచిన వ్రేలినివలెను నెపుడు. 32

మహితముగు భూతి హేతు సామగ్రిచేత
బ్రహ్మ సృష్టి యాతని సృజించె నిజము
పంచభూతా స్వభావపు గుణము లెల్ల
పరుల యుపకారమొనర్చెడి ఫలముగలవి 33

జలధి తీరాల ప్రాకారవలయములుగ
వారిధియె యగడ్తగఁ జేసి పార్థివుండు

* దేవతలు యజ్ఞభోజులు నరులు సస్యభుజులు

ఇతర శాసనమది లేని పృథ్వినెల్ల
రక్షణము సేయు నొక్క పురమ్ముఁ బోలె 34

అధిక దాక్షిణ్యమున ఖ్యాతమైన పేరఁ
దగి సుదక్షిణ యనియెడి మగధ పుత్త్రి
అతని కనుకూలమగు పత్నియై తనర్చె
యాగమునకును దక్షిణయటులనెందు 35

అంతి పురమెంతయో యుండెనైనఁగాని
ధృతహృదయుఁడా సుదక్షిణాదేవిచేత
రాజ్యలక్ష్మి చేతను నాధరాధినేత
తన్నును గళత్రవంతుఁగాఁ దలఁచుకొనియె. 36

తనకుఁ దగు నీ సుదక్షిణాతన్వియందు
సుతులు గల్గెదరనెడి యుత్సుకత గలిగి
ఇపుడె కల్గెదరో లేక యపుడె యౌదు
రని విలంబిత ఫలవాంఛ నతఁడు గడిపె 37

దిలీపుఁడు వసిష్ఠాశ్రమమునకేగుట

సంతతిని గూర్చు కర్మలు సలుపుటకయి
తన భుజంబులపై నుండి త్వరగ దింపి
రాజు గురువైన భువన పాలన భరంబు
పాత్రులగు నమాత్యవరులపైని నుంచె 38

విధప బ్రహ్మ నర్చించి పవిత్రులగుచు
సంతతిని గనుకోర్కెతో శ్రద్ధతోడ
గురువగు వసిష్ఠు నాశ్రమధరణికపుడు
బయలు దేరిరా దంపతులు భక్తిమీఱ 39

వర్షకాలంపు మేఘంబుపైని నున్న
మెఱపుఁదీవ యైరావత ద్విరదము లటు
మధుర గంభీరమౌ ధ్వని మారుమ్రోగ
మీఱునొక రథంబున వారుకూరుచుండి 40

ఆశ్రమ ప్రశాంతికి భంగమగునో యనుచు
అల్పపరివారమును గొనియరిగి వాడు
స్వప్రభావ విశేషంబు వలన నపుడు
వెలిగి రథిసేనా పరివృతులు వోలె 41

మెల్లమెల్లన వనపంక్తులెల్ల నూపి
నునుపు మెత్తని ప్రసూన్వల్ల వనులఁ జిమ్మి
మద్దిపాల సౌరభములం బరిమళించు
పిల్లగాలులు హాయి సేవించుచుండ 42

రథపుఁ జక్రాల ధ్వనికి శిరంబులెత్తు
నెమలిగములచే రెండుగ నెఱవఁబడుచు
షడ్జమును బోలియెంతయు శ్రావ్యమైన
కాక కాకాయనియెడి కేకలనువినుచు 43

చప్పుడొని దారిప్రక్కఁగ దరిసెనిల్చి
రథముపై నదేపనిగఁ గండ్లను నిగుడ్చు
లేళ్ళజంటల నిద్దపుఁగళ్ళ తీరు
తమ కనుంతేరు పోల్చుచుఁ దజము గాంత్రు 44

జాల్లగాఁ దిరి మంట స్తంభముతె లేని
స్వాగతంపుఁ దోరణములు చక్కఁదీర్చు
కలకలముల జైజైధ్వనుల్ సలిపి యొకెడ
తలలు వెగ్గుడుపక్షి పెత్తంగఁ జేయు 45

తిన్నగా వీచి "మే కోర్కెఁ దీరు" ననుచు
మలయ పవనంబు మెల్లఁగాఁ దెలుపుచుండ
తురగములు కాళ్ళ చేతెపు ధూళి వారి
ముంగురులఁ దలపాగను ముట్టదయె 46

సరసుల నలలతాకిడిఁ జల్లనగుచు
స్వాస్యనిశ్వాస పవనము ననుకరించి
పూర్తిగావిచ్చు తామరపూల వెడలు
సురభుల న్వారు వాసన మూచుచుండి. 47

యూపచిహ్నంబులుగలిగి యొప్పునవియు,
దా మొసంగినవియునైన గ్రామములను
అర్ఘ్యములతోడ వెంటనే యజ్వలిచ్చు
నాశిషములు గైకొనిరి వారధికభక్తి॥ 48

గతదినంబుననే వెన్నకాచి నేయి
తెచ్చియిడు గ్రామవృద్ధుల గుచ్చిగుచ్చి
పథమునంగలుగు నరణ్యపాదపముల
పేరులడిగి తెలిసికొనుచు వేఱువే॥ 49

బుద్ధవేషంబు దాల్చి యా బుద్ధమతులు
వెడలుచుండఁగ వారలయొడలి శోభ
మంచువిడిన చిత్తాచంద్రమసులకట్లు
ఎదియొ చెప్పఁగరానిదై యొసఁగుచుండె॥ 50

ప్రియమయిన దర్శనముగల్గు, విభుఁడు ప్రియకు
వేఱువేఱయది యది చూపించుచుండ
నరుగవలసిన పథి దాటి నప్పటికిని
ఎంతమాత్రము దాటినట్లెఱుఁగఁడయ్యె॥ 51

అశ్వములువేగ పర్విడి యలసిపోవఁ
బొందరాని కీర్తి గల విభుండుపొందె
ప్రతియయిన యా మహర్షి యాశ్రమపదంబు
మహిషితోఁగూడ సూర్యాస్తమయపువేళ॥ 52

ఆశ్రమ వర్ణనము

ఫలముల్ దుంపలు దర్భలున్ సమిధ సంపాదింప నా యా వనం
బులకుంబోయియుఁదెచ్చు సంయములతోఁ, బూర్ణాహుతుల్ గొంచుఁ గ
న్నులకుంబైకగవింపకున్నను ననంతోద్యత్ప్రభల్ చిమ్ము వ
హ్ను లెదుర్కొ నట నిండుతాపసులతోనుత్కృష్టమౌనాభువుల్॥ 53

అటఁ గుటీరపు ద్వారాల కడ్డునిలిచి
నివరిధాన్యపుఁ దమపాళ్ళ గవియవచ్చు
అలమహర్షిపత్నుల యపత్యములఁబోలు
లేళ్ళచే వ్యాకులమయి వాకిళ్లు నిండె॥ 54

మొక్కలకు నీళ్ళుపోసి యా బోదెలందు
నంబులానుపక్షుల నమ్మకంబుకొరకు
తత్ క్షణమ్మె తొలఁగి వానిదరినె నిలిచి
మౌనికన్యలు తిలకింత్రు వానినపుడె॥ 55

పగలెండల్ చనఁ బ్రోవుగానిడిన నీవారాల సంశోభితం
బగు నాపర్ణకుటీర ప్రాంగణములం దత్యంత నిశ్చింతతో
మృగముల్ చక్కగఁ గూరుచుండి నెమరుల్ వేయంగ నయ్యాశ్రమం
బగపించెన్ కడుశాంతమై మదికి బ్రహ్మానందమున్ గూర్చుచున్॥ 56

నలుపార్శ్వంబుల హోమవహ్నులవిమండన్ మంట సూచించుచున్
వెలిగాలుల్ విరఁజిమ్ము నాహుతులతావిన్ గొంచుధూమాలు, క
న్నులకున్ గన్పడి, యాశ్రమోన్ముఖముగందోతెంచునాయాయి య
ర్హులుముఖ్యాతిథులన్ బవిత్రము నొనర్చున్ బుణ్యమౌనాఖువుల్॥ 57

ఇటులాయాశ్రమ భూములన్ దరిసి రాజేంద్రుండు గుఱ్ఱంబు ల
చ్చట విశ్రాంతిగొనంగ సారథికి నాజ్ఞాపించి, ప్రాణేశ్వరిన్
అట ముంజేయిగ్రహించి మెల్లనరథంబందుండియున్ దింపి వి
మ్మట దానుందిగియెన్ జనాధిపతి నమ్రంబైన వేషంబుతో॥ 58

భార్యతోవచ్చు పతికె సభార్యులైన -
గోష్ఠయగుజేని - కింద్రియగోప్తులైన
మహిత నయచక్షువతనికి - మౌనులైన
ఋషులు సత్కారములుపొనరించిరపుడు॥ 59

సంతతికై వసిష్ఠుఁడుపాయము చెప్పుట

పగటిచివర హోమాదులు ముగిసినతఱి
సతియరుంధతితోడ నాసనముపైని
గూరుచున్న వసిష్ఠుఁ గన్గొనియె రాజు
స్వాహతోఁగూడఁ గూర్చున్న వహ్నిఁబోలె॥ 60

రాజును సుదక్షిణాదేవిరాజిగూడ
వారల పవిత్రపాదముల్ పట్టుకొనిరి
ఆ గురువు గురుపత్నియు నపుడు ప్రీతి
వారలనభినందించిరి బహువిధముల॥ 61

అతిథిసత్కారములచేత ఆప్రయాణ
రథపరిశ్రమ శమియింప, రాజ్యమనెడి
యాశ్రమమున ఋషియగు రాజర్షి నపుడు
ఋషియడిగె రాజ్యపుఁ గుశలవృత్తములను॥ 62

జితశత్రుపట్టణుఁడు సం
యత వక్తృ విశారదుండు నర్థపతియునౌ
క్షితిపతి యథర్వా నిధియై
స్మృతిపతియగు మౌనితోడ నిటువచియించెన్॥ 63

రాజమంత్రి సుహృత్కోశ రాష్ట్ర దుర్గ
బలములనెడి యంగములేడు భద్రమనఘ!
దైవమానుషమగు నుత్పాతములను
నీవెయెపుడు ప్రతిహరించి నెగడుచుందు॥ 64

మంత్రకర్తవునీవు నీ మంత్రములనె
యరయరాని శత్రుల శాంతిపఱచుచుండ
దృశ్యలక్ష్యమె భేదించియెనఁగునాదు,
శరములవియింక నిష్ప్రయోజనమె యయ్యె॥ 65

హోత! నీవగ్నియందు శాస్త్రోక్త రీతి
* నర్పణము చేయుచుండెడి హవిసుగాదె
వృష్టి నావృష్టిచేఁ గడు నెండిపోవు
సస్యములపైని కురిసెడి వర్షంబునమ్మ॥ 6

నా ప్రజలు శతాయుష జీవనంబు గలిగి
ఈతిబాధలు లేకుండ భీతిలేక
ప్రమదమందినఁగ నీ బ్రహ్మవర్చసంబె
అందుకుఁగల కారణము బ్రహ్మజ్ఞవర్య!॥ 6

బ్రహ్మమానస సుతుఁడవు వంశగురుఁడ
విట్లు నాదు క్షేమమును చింతింపుచుండ
వంశమునఁ జెందవచ్చు సంపదలు మావి
మాపదలులేని విధముగా ననరతము॥ 6

నా పితామహి కోడలి గర్భమందు
తపము సంతానముగనక పొగులునాకు
చిత్తమునఁ గష్టమైన నీ రత్నగర్భ
మింతమాత్రము నానందమిడదు సుమ్ము॥ 70

నా యనంతరమందు పానీయమింక
మృష్టి గలదని పూర్వబంధువులు తలఁచి
నేనొసఁగిన నీటిని తమ నిడుదయూర్పు
తగిలివెచ్చనయినను నదే త్రావుచుంద్రు॥ 71

దైవ ఋణమిష్టిచేఁ దీర్చి శుద్ధాత్ముఁడనయి
సంతతిని పితృఋణము దీర్చక నిమిలి
తాఁకఁడనయి, ప్రకాశము నప్రకాశ
ముగను నుండెడి లోకాలోక నగమువోలె॥ 72

---

*అగ్నౌ ప్రాస్తాహుతిః సమ్యగాదిత్యముపతిష్ఠతే
ఆదిత్యాజ్జాయతే వృష్టిః వృష్టే రన్నం తతః ప్రజాః. (మనుస్మృతి)

దాన తపసులచే సముద్భవమెయైన
సుకృతములచేతఁ బరలోకసుఖమె గలుగు
స్వచ్ఛకులమునఁ బుట్టిన సంతతిమఱి
యిహపరములన్ సుఖంబుల నిచ్చుచుండు 73

స్వయముగా ప్రేమఁ బెంచినప్పటికి గొడ్డు
దయిన యాశ్రమ వృక్షము నటుల, నీవు
అకట! సంతతి లేనినన్నరసికూడ
ఏల దుఃఖము పొంద వోయీ! విధాత! 74

స్నాన మొనరింపకుండిన యేనుఁగునకు
బాధ కలిగించు కట్టు కంబంబువోలె
అంత్యమగు పితృఋణముచేనైన బాధ
సైపరానిది పూజ్యుఁడా! శాంతి లేదు॥ 75

అట్టి వ్యథ నుండి యెటు ముక్తినందఁ గలను
అట్టు లొనరింప నర్హుఁడవయ్య! నీవు
తండ్రి! యిక్ష్వాకువులకుఁ బొందంగరాని
యఖిలసిద్ధులు నీవశమందె గలవు॥" 76

ఇటులన్ రాజనఁ గండ్లుమూసికొని మౌనీంద్రుండు ధ్యానంబునన్ ద్రుటి భావించుచు సుప్తమీన హ్రదమున్ బోలెన్ విరాజిల్లి యంతట ధ్యానంబున; రాజు సంతతియెటుల్ స్తంభించెనోగాంచి ముందట భావించిన యాత్మతోఁ దెలుపఁ క్ష్మాభర్తతో నిట్లనెన్ 77

"మున్ను దేవేంద్రు సేవించి భూమికీవు
చనుచు నుండంగఁ గల్పవృక్షంబునీడ
నాశ్రయించి యా మార్గమధ్యంబునందుఁ
బండుకొని కామధేనువే యుండెనవుడు॥ 78

పుష్పోదయము యగునని తలఁచి నీవు
*స్నానమాడి నీ యాగమనమున కెదురు
చూచు రాణి నీమెను దలంచుకొని త్వరగ
గోవుకుఁ బ్రదక్షిణము చేయకుండఁ జనితి॥ 79

నన్ను నవమాన మొనరించినావుగాన
నాదు సంతతిసేవ మొనర్చకుండ
నీకు సంతతి గలుగదు నిజముసుమ్ము
సన్నుతమ కామధేనువు శాపమిచ్చె॥ 80

ఘూర్ణిల్లన్ వమ్మయు నీవుగాని, యరదంబున్ దోలుసూతుండుగా
నీ చెవిన్ నేఁటి కామధేనువదులన్ మీకిచ్చు శాపంబు, నీ
దిక్కు దిగ్గజము మత్తవిక్రముల యారావిక్లు కేమాత్రనై
దిక్కైదైఁ బడు దివ్యగాంగలహరీధ్వానాలయాఘోషలో॥ 81

కామధేనువున్ నిరసించు కారణమున
నీ యభీష్టము నెరవేర నేరదెఱుఁగు
పూజ్యులను వారిఁ బూజింపఁబూనకుంట
కలుగు శ్రేయస్సునకు విఘ్నంబుగాదె॥ 82

ఇప్పుడు దీర్ఘసత్రేష్టిఁ గావించు వరుణు
హవిసు గ్రహింపఁ బాతాళభువికి వచ్చి
పన్నగములచేఁ బిహితమౌ ద్వారమందుఁ
జిక్కుకున్నది యా కామధేను విపుడు॥ 83

దాని సంతతిన్ బ్రతినిధిగా నొనర్చి
కపిలయైయుండి నీవు నీ సుదతితోడ
దాని యారాధనము చేయు తప్పక యది
తాప మొందించి మీ కోర్కెను బూర్తిచేయు॥” 84

*ఋతావుపేయాత్ అని ధర్మశాస్త్రము

అని వసిష్ఠుఁడు పలికెడి యాక్షణంబ
హోత యాతని కాహుతి హేతువైన
నందిని యను ననింద్యయై విందుసేయు
నావు వనమునుండి మరలియటకు వచ్చె॥ 85

అల్పవక్రమౌ శ్వేతరోమాంకమమరి
నొసలి ముందు భాగము, ముద్దులొనఁగుచుండ
చివురువలెనున్నదై యెఱ్ఱనవుచు నున్న
యావు నవచంద్రుఁదాల్చు సంధ్యావలె నొప్పు॥ 86

అవభృథ స్నానమునకంటె నతిపవిత్ర
మగుచు నలివెచ్చనై దూడ నరయుచుంట
వలనఁ జేపువచ్చిన, పాల ప్రసరణమునఁ
గుండ పొదుగున్నయావుపాల్ గురియునిలను॥ 87

కాలిడెక్కల తాకిడి ధూళి యెగిరి
దరిని గాత్రంబులందెల్లఁ దాఁకి సోకి
పుణ్యతీర్థాభిషేకానఁ బొడము శుద్ధి
యానృపతికిఁ గల్గించుచు నావు వచ్చె॥ 88

అపుడు పుణ్యదర్శనయైన యావుఁ జూచి
శుభ నిమిత్తజ్ఞుఁడైన యా శుద్ధ మౌని
నృపతి కోరిన కోర్కె ఫలించు నెఱిఁగి
ఇష్టి చేయింపఁ దగిన యా నృపతికనియె॥ 89

"ఇదె పేరు చెప్పినంతనె
ఇదిగో కళ్యాణి గోవు నిటు లేతెంచెన్
అదిగానఁ గార్యసిద్ధియు
నదె నీదరినుండెఁగాంచు మవనీపాలా! 90

[illegible] భుజముచేసి
[illegible] నెపుడు [illegible]
[illegible] దీని
[illegible] చేసికొనుము, 91

[illegible] తెలుసు.
[illegible] నిలువు, మిది హార్యప్రన్న్
[illegible] యిది
[illegible] ద్రాగు ముదకము నీవున్॥ 92

నీకాము దీని భక్తిన్
[illegible] తపోవని నుండే
[illegible]
[illegible] సాయంసమయ మెదురుగాఁ జనుతన్॥ 93

[illegible] గ్రహించు [illegible] భక్తి శుశ్రూష చే
[illegible] పూజను, పుత్రవంతులకడన్ యోగ్యుండనౌ తంద్రిపై
యిట నీవుంచు, వశిష్ఠుమ స్తనఁగ నఖ్జీయంచు నర్ధాంగితో
నటు సద్భాజ్ఞ గ్రహించె శిష్యుఁ డపుడంతన్ దేశకాలజ్ఞుఁడై॥ 94

దోషాత్ముఁడు ఋత ధాముఁడు
దోషజ్ఞుఁడు *ధాతృ సుతుఁడు ప్రదోషమున నమద్
వేషని సుదిత్రియుని న్పా
యోషిద్యుతుఁ బతి విశ్రమింప నాగివిడొప్కలిపెన్॥ 95

తపను చేత సర్వంబు సిద్ధంబెయగును
గాని నియమ నుపేక్షించి, మౌనివరుఁడు
కల్పవిదుఁడు గావున వన్యతల్పములనె
యేర్పఱచె మహాభోగియౌ పృథ్వీపతికి॥ 96

*ధాతృసుతుఁడువు వసిష్ఠుఁడు.

కులపతియైనమౌని తనకున్ నియమించిన పర్ణశాలలోఁ
గులసతియో త్రైనిష్ఠఁదనకున్ సహధర్మిణియై వసింప ద
ర్భలశయనాన మేనునిచి రాత్రి యటన్ గడపెన్ విభుండు, త
త్కులగురుశిష్యు లధ్యయనఘోష నితాంతమయాటఁ దెల్పఁగన్॥ 97

ఇది
సంతతికై గోసేవ చేయ దిలీపుని
యాశ్రమ గమన మను మొదటి సర్గము

---

1. ఏకాదశ సహస్రాణాం యోఽన్నదానాదినా భరేత్
స వై కులపతిర్నామ వేదవేదాంగపారగః

2. మునీనాందశసాహస్రం యోఽన్నదానాది పోషణాత్
అధ్యాపయతి విప్రర్షి రసౌ కులపతిః స్మృతః (వాచస్పత్యం)

రెండవ సర్గము

అట ప్రాతస్సమయాన భార్య యుపియై మాల్యంబు గంధంబు ముం
దిగ నర్చింప గ్రహించి, దూడ కుడువన్ బాలిచ్చి యా దూడ నా
పటికే కట్టఁగ మెచ్చు గోవును, యశోద్రవ్యుండు రాజేంద్రుఁడా
దరముం గీర్తియుఁ బొంగువాఱ వని మేఁతన్ మేయ విడ్చెన్ వడిన్॥ 1

పాదన్యాసలన్ మొదట వాకొనఁగాఁదగు నా సుదక్షిణా
దేవి, నృపేంద్రు ధర్మసతి తిన్నగ డెక్కలు మోపి ధూళులన్
పావనమున్ బొనర్చు గురునందిని గోవు పదమ్ము వెంబడిన్
పోవుచునుండె వేదపథముంబడి పోవుస్మృతింబలెన్ బథిన్॥ 2

దయఁబొంగన్ దయితన్ గుటీరమునకున్ తద్రాజు మళ్లించియే,
స్వీయశ్రీసారథ్యశోభితుండయి, నిజేచ్ఛన్ సారథేయున్ వరా
శ్రయుఁడంతో మెఁబయోధరీకృత చతుర్వారాశియై ధేను రూ
పయి పూతాంఘ్రులు మోపుచున్ దిరుగు నా ప్రత్యక్ష ధాత్రింబలెన్॥ 3

ఒదిగల తృణకబళముల ని
డుచు గోకుచు దోమలఁగడుఁదోలుచుఁ, బోని
చ్చుచు నిచ్చ వచ్చు చోట్లకు
నచటన్ సమ్రాట్టు గోవు నారాధించెన్॥ 4

కం. అది నిలుచుండిన నిలుచును
ఆది కదలినఁ గదలును ప్రభు, వదిపండన్
మెదలక యేకూర్చుండుచు
అది త్రాగినఁద్రాగుచు నీడయటు వెంటాడెన్॥ 5

ఎల్ల రాజచిహ్నములు త్యజించి కూడ
నతఁడు తేజోవిశేషానుమితమైన—
లక్ష్మిఁదాల్చి యస్ఫుట మదరాజి యగుచు
మదిని మదమున్న ద్విపరాజు మాడ్కినుండె॥ 6

తీవెచుట్లు మెల్వెట్టి బంధించి జుట్టు
నెక్కిడిన విల్లు పూని రా జెల్లవనము
కలయఁదిరిగె హోమధేనువున్ గాచువంక
వన్యదుష్ట జంతులఁ దోలివైచు పగిది॥ 7

పాశధరుఁడగు యముఁబోలు పార్థివుండు
పార్శ్వభటుల వీడి చనంగఁ బార్శ్వతరులు
పార్శ్వముల నిలిచి మదించు పక్షిగముల
ధ్వానుల స్వాగతంబిడి జయధ్వానులు వలికె॥ 8

తమకు నభిముఖుండయి కడుదరియుచున్న
మారుతసఖాభుఁ బూజ్యాని, మారుతములు
ప్రోత్సహింప లేఁదీవియల్ పూలుచల్లె
పౌరకన్యల్ శుభమగు పేలాలువోలె॥ 9

ధనుసు దాల్చినన్ నృపుదయార్ద్రపు మనసు
జ్ఞాత మయభయాంతఃకరణముల చేత
అతని మెయిఁజూచుచు హరిణులంత పెద్ద
కన్నులున్నందులకు సార్థకత్వమొందె॥ 10

చిఱురంధ్రంబుల గాలి నిండియు రొదల్ సేయన్ వెదుళ్లెంతయున్
మురళుల్ వోలెను గానముల్ నెఱపఁగన్ గ్రొంబూవుటీరంబులన్
దరునొప్పన్ వనదేవతల్ గళములన్ జైకెత్తి కీర్తింపఁగన్
తరువుల్ శీర్షములూప స్వీయ యశమున్ క్ష్మాభర్త వేడ్కన్ వినెన్॥

సెలయేళ్లన్ జిలుతుంపరల్ తనువుపైఁ జిల్కంగ వేదడ్రి చె
ట్లలనూపన్ బయిఁజిమ్ము క్రొవ్విరుల నిండుందావులంబోయుచున్
జెలియై మారుత మెండమాడి గొడుగున్ లేకున్న యా రాజు ని
ర్మలినాచారపవిత్రుగాత్రముల మెల్లన్ వీవి సేవించెడున్॥ 12

పాలకుండైన యాతండు వనము చొఱఁగ
వర్షములు లేకయున్నన్ దవాగ్ని యా ఱ
పండ్లుపూల్ విశేషమ్ముగఁ బండెఁ జూచె
మృగములను జిన్నఁబెద్ద బాధింపదయ్యె॥ 13

తిరుగుటన్ బవిత్రముచేసి దిశల కడలు
క్రొంజిపురువోలె నెఱ్ఱనై కొమరుమిగులు
భానుకాంతియు మునిగోవు స్వగృహమునకుఁ
జేర మెలమెల్లఁగా బయల్దేఱసాగె॥ 14

అతిథులకు దేవతలకును పితరుల కగు
కర్మలిడు గోవు మధ్యలోకాధి రాజు
అనుసరింపఁ బార్థివుతోడ నలరు గోవు
రాజిలె విధితోఁగూడిన శ్రద్ధవోలె॥ 15

పల్వలముల వీడు నడవిపంది గుంపు
నిలయవృక్షాల వైపేగు నెమలిగములు
లేళ్లు సఖతేజు పచ్చబయళ్ల చెలువు
పచ్చని వనాలు చూచుచున్ బ్రభువు వెడలె॥ 16

కూడ్చు పొదుగు గురుత నద్దె యూను గోవు
మహితదేహగౌరవ మూని క్ష్మాతలేంద్రుఁ
డిద్దఱును తపోవనిఁజేర నేగుదేఱ
గురు గభీరమౌ నడకలం గొమరుగాంత్రు॥ 17

దిలీపుఁడు గోవును సేవించుట

ఆవసిష్ఠుని ధేనువు ననుసరించి
వనులతుది నుండి మరలుచు వచ్చుచున్న
ప్రియుని-నుపవాస మున్నట్లు ఱెప్పపాటు
మెల్లఁగావేయు కండ్లతో-మెలఁత త్రావె॥

గోవును నృపతి ముందుంచికొనుచు రాఁగ
నృపతి ధర్మపత్నియు గోవు కెదురు పోవ
వారి మధ్యాను ధేనువు చేరియుండె
క్షపకు దినమునకును మధ్య సంధ్యవోలె॥

అక్షతల పాత్ర దాల్చి సుదక్షిణ సతి
చేరి పాడియావుకుఁ బ్రదక్షిణ మొనర్చి
మ్రొక్కి ఘనశృంగమధ్యముఁ బూజచేసి
గార్య సిద్ధిప్రవేశ మార్గమును బోలె॥

దూడఁగన బెంగతో నుండి కూడ మిపుల
స్తిమితముగఁ బూజఁగైకొనె ధేనువనుచు
హర్షిలిరివారు, భక్తులందట్టివాని
కిలఁ బ్రసన్నత కాఁబోవు ఫలపుగుర్తె॥

పత్నితో నున్నగురుకాళ్ళు భక్తి మ్రొక్కి
సాంధ్యకృత్యంబులను యథాశాస్త్ర మాచ
రించి స్వభుజ నిర్జిత శత్రు వీనృభర్త
గొలిచెఁ బాలిచ్చియుఁ బరున్న గోవుమరల॥

ధూపదీప నైవేద్యముల్ చూపిపెట్టి
యువిదతోఁ గూడ రాజుధేనువును గొల్చి
క్రమముగా నావు నిద్రింపఁగాఁ బరుండి
తాను; ప్రొద్దుటనది లేవఁగానులేచె॥

మహిషితోడను వ్రతమూని మహిత కీర్తి
దీనరక్షణపటుఁడైన క్షోణివిభుఁడు
సంతత కౌతుక గోసేవ సలుపుచుండ
నిరువదొక్క దినంబులు నిటులగడచె॥ 24

నందినీ ధేనువు దిలీపుని పరీక్షించుట

అనయంబున్ దమగొల్చు యట్లనుచరుండౌ రాజుభావంబెదో
యని, చూడన్ ముని హోమధేను వొకనాఁడాలించి గంగా ప్రపా
తనిదేశస్థిత శాద్వలంబగు సుమాలాతాంఘ్రి రాజద్గుహాం
గణ భాగంబును జొచ్చి మేయఁదొడఁగెన్ ఘాసంబు నాసక్తితో॥ 25

“ఎదలోనైనను గ్రూరజంతువులచే నీగో వెదురొడ్డఁగ రా
నిది” యంచున్ హిమశైల సుందరదరీ నిక్షేప నిర్వ్యాజ శో
భ దటాల్లిన్ వడిఁగండ్లలాగ నటుపైఁ బైఁబడ్డటుల్ చూడకిం
క ధరిత్రీపతియుండ నిమ్మనొకసింగంబావుఁ బట్టెన్ వెసన్॥ 26

గుహ బంధింపఁ బ్రతిధ్వనుల్ నెఱపునా గోమాత యాక్రందముల్
బహుదీర్ఘంబయి యార్తబంధుఁడగు భూపాలాగ్ర్యు నద్రిద్యుతి
ప్రహ్వాతాసక్తి నిబద్ధదృష్టిని..నిజేవగ్గంబులన్ వైచియం
త హటాత్తున్ దనదావులాగునటులన్ – మళ్ళించె శీఘ్రంబుగా 27

ధనువుందాల్చిన యాదిలీపుఁ డెఱుపాతద్గోవుదేహాన ని
ల్చిన యాకేసరిఁ జూచె జేగురుశిలల్ నిండారు శైలంపుటె
ఱ్ఱనిదౌ సానువుపైని మొల్చి నిలువెల్లంబూచి చెల్వారు చి
క్కని లోధ్రద్రుమమంచు నెంచె, విపుల నిర్ఘాంతంపుఁ జిత్తంబుతో॥ 28

బలిమిన్ శత్రులఁ దెల్లగించి, శరణున్ బ్రాపింప నేతెంచి దీ
నుల రక్షింపఁగ దీక్షఁబూను మనుజేంద్రుం డామృగేంద్రున్ వడిన్
గలయం జూచి పరాభవంబుగని వేగన్ దగ్గఱన్ బోయియం
పలపాదిరమునుంచి బాణమును దీయంజేయిచాపెన్ గడున్॥ 29

సింహమును గొట్టఁ బోవు తద్దక్షిణకరంబు
ఎఱువు గోళ్ళకాంతుల వెల్గుశరములున్న
యమ్ముల పొదినంటియు రాని యంగుళులను
జెలఁగెఁ; గొట్టునట్టుల గేయు చిత్రమటుల 30

బాహువూడి రాక కోపమునఁ గుమిలి
చెంత నపరాధిఁగని యేమి చేయలేక
క్ష్మాపతి స్వంతేజుచే లోనె మండిపోయె
మూలికా మంత్రబద్ధమౌ భుజగివోలె. 31

సింహము దిలీపునితో గోవును వదలుమని చెప్పుట

శిష్టనుతుఁడు మనుకులుండు సింహబలుఁడు
ప్రభువిటులౌట కాశ్చర్యపడుచు నుండ
నిఁకనునాశ్చర్య పఱచుచు నిటుల-గోవు
పయిఁబడిన సింహమనె మర్త్య వాక్కుతోడ॥ 32

చాలు భూపాల! యిఁక నీవు శ్రమము పడకు
మిటు శరము ప్రయోగించినన్ వృధయె యగును
చెట్టులను పెల్లగించెడి చేవగలుగు
గాలి యాటలు సాగవు శైలమందు॥ 33

వెడలి కైలాసగిరిఁబోవు వృషభమెక్కి
యష్టమూర్తియౌ భవునంఘ్రు లవి-యనుగ్ర
హింపఁగఁబవిత్ర మగు పృష్ఠ-మింపెసఁగు శి
వు భటుఁడ-ని కుంభ సఖుఁడఁ-గుంభోదరుఁడను॥ 34

ఇదిగో ముందర చూచుచుంటివి గదా యీదేవదారుద్రుమం;
బది స్వీయాత్మజుఁగాఁగఁ జూచుకొనెఁజుమ్మా! యా వృషాధీశ్వరుం,
డెది యాస్కందుని తల్లి హస్తములతో నింపారఁబోయంగ నె
మ్మదిలో హేమ ఘటస్తన స్రుతపయో మాధుర్యముల్ గాంచెనో॥ 35

గంధమును గోరికొనుచు నొకానొకప్పు
డొక వన గజంబు తచ్చర్మమూడఁ గొట్టె
అసుర శరముల క్షతఁ బొషడాస్యు నట్లు
అది గనుంగొని పార్వతి యార్తి పొందె॥ 36

అది మొదల లడవి యేన్గు భయంబుకొఱకు
గిరిఁ ద్ర్యంబకుఁడి గుహను నియోగించె నన్ను
అంతమునకు వచ్చు జీవి యాహారముగను
గైకొనియెడి హర్యక్షంబుగా నొనర్చె॥ 37

అట్టి నాకు భోజన సమయంబ యయ్యె
తఱికి వచ్చిన యిట్టి రక్తంపుఁ గూడు
వేడ్కఁ దీఱుపంబెఁ జాలు, సంతృప్తి గూర్చు
రాహువునకుఁ జంద్రుని సుధాద్రవము పోలె॥ 38

కనుక సిగ్గు విడి మరలి చనుము నీవు
గురువుపై శిష్యభక్తిఁ గన్పఱచినావు
అస్త్రములచేతఁ గావశక్యంబు గాని
దది ధనుర్ధరుల యశస్సు నణఁప దెపుడు॥ 39

అని ప్రగల్భము లాడు మృగాధిరాజు
వాక్కుల మనుజాధిరాజు సత్వరముగ విని
శివుని మహిమచేఁ దన శక్తి వ్యర్థమయ్యె
నని తెలిసి తన్ను నిందించుకొనుట మానె॥ 40

అది వఱకెపుడు వృధగాని యట్టి శరము
యిప్పుడేటులోట విఫలుఁడై చెప్పె విభుఁడు
వజ్రమును వేయఁబోవుచు ఫాలనేత్రు
దృష్టిచే జడుఁడౌ వజ్రహేతివోలె॥ 41

సింహమునకాహారమగుటకు దిలీపుఁడు సిద్ధపడుట

"మృడుని మాహాత్మ్యమునఁ జేష్టలుడుగు నేను
పలుకునది హేళనైదోఁచ వచ్చుఁ గాని
ప్రాణధారుల హృదిలోని భావమీవ
యెఱుఁగుదువుగాన నిటు వచియింతు నిపుడు॥ 42

సకల స్థావర జంగమంబగు భువిన్ స్రష్టృత్వ భావంబు పో
షక భావంబు లయంబులన్ జలుపు నాశర్వుండు మాన్యుండు నా.
కిఁక మాయీగురులాహితాగ్నుల ధనం బీరీతి నా ముందె నే
నకనుల్ పెట్టుక చూడ నాశమగుచుండన్ సైపరాదున్ గదే॥ 43

కనుకన్ శీఘ్ర మదీయ దేహమిది భక్ష్యంబై తగన్, నీవు నీ
తను వృత్తిన్ నెఱవేర్చునావయిఁ బ్రసాదంబున్ గనం బర్చుమీ
దినమంతున్ గన, లేగదూడ నెవు డేఁదృష్టిం గనుంగొందు నం
చును జెంగన్ గొను మానిగోవు నిదు, మిచ్చుంగాక పాల్ దూడకున్" 44

తన కోరల కాంతులచే
ఘనమగు గిరిగహ్వరాంధకారమడఁచుచున్
విన నవ్వు నవ్వి భూతే
శుని భటుఁడగు సింహమనియె క్షోణీశునితో 45

"ఎదురే లేని యటుల్ సమస్త భువనం బే కాతపత్రంబ యో
మెదు; నీ ప్రాయము చూడ నూత్న; మిదె నీమే నింతయందాల కా
స్పదమే, స్వల్పమయైన దానికయి సర్వం బిప్పురీతి వీ
డెద, వీ వారయఁ దోచదే తెలివి తేదేలేని మూఢుండటుల్ 46

ఒక వేళన్ మఱి జాలి ప్రాణిపయి నీకున్నట్టులే నిట్టిగో
వాకపే యిప్పుడె నీయనంతరము నందుండున్ శుభప్రాణమై
ఒకఁడయ్యున్ మఱి నీవు జీవనములతో నుండేని, తండ్రిం బలెన్
సకలం జెప్పు డుపద్రవంబు గనకుండన్ బ్రోతు లోకప్రభూ! 47

మఱి నీకిట్టుల నొక్క గోవు వలనం బా త్తించు నేరంబునన్
"గురువో వహ్నినిభుండు చండుఁడయి మండున్ గాల్చు" నన్భీతిచే
వెఱతేనిన్ విను నిండుకుండ పొదుగుల్ వ్రేలాడు కోట్లాదియౌ
వరగోవుల్ గురుకిచ్చి క్రోధముడుపన్ వచ్చుంగదే సుల్వాగా॥ 4

కనుకన్ దేజము శక్తి యుట్టిపడు నంగాలొప్పి పొంగారుచున్
ఘన కళ్యాణ పరంపరల్ గనెడు నీకాయంబు కాపాడు, పృ
థ్వీని పాదాల స్పృశించు మాత్రముననే వేఱై సమృద్ధంబయై
చను నీరాజ్యమునందు రైంద్రపదవీ సంపన్న నాకంబుగన్॥ 4.

ఇంత మాత్రము పలికి మృగేంద్రుఁ డూరు
కొనఁగ, గుహను నాధ్వాని ప్రతి ధ్వాని యొనర్చి
శైలమును భూమిపాలుతో సరిగ నొక్క
'యిట్లె చేయు'మని యదె యన్నట్లయయ్యె 5(

దేవ భటుఁడిట్లన మనుష్యదేవుఁ డెల్ల
నాలకించి యనె-మృగరాజాస్యమందుఁ
బడి దయాళువౌ పార్థివు వైపు భయవుఁ
గనులతో దీనయై గోవు గనుచు నుండ 51

"క్షతమౌదానికిఁ త్రాణగూర్చు జనుఁడౌఁగాఁబట్టి క్షత్త్రియుండనన్
సతముగ్రం బగు శబ్ద మీజగములన్ జాలన్ ప్రసిద్ధంగనెన్
క్షత మౌదానికి త్రాణగూర్చక యిటుల్ క్షత్త్రియుండనౌ నావు సం
ప్రతి రాజ్యంబిదియేల? నిందలకుఁ బాలై యేటికీ ప్రాణముల్ ? 52

ఇతరంబౌ నెవౌ పాడియావులిడి నేనీమౌని శాంతింపఁగా
బ్రతిమాలన్ మతినెట్లు శక్యమగు రుద్రాజస్పుచే నైతె నీ
గతి దీనిన్ బ్రహరించి పైఁబడితివే గానీ యదోయంచు న
మ్మితిగా చూడిది కామధేనువునకేమీ తీసిపోదెవ్విధిన్ 53

ఆవుకు బదులు నా దేహ మప్పగించి
త్వన్ముఖము నుండి విడిపింప ధర్మమగును
ఇట్లయిన నీకు భుక్తియో యేమి చెడదు
ఋషికి యజ్ఞము పనియు లోపింపకుండు 54

ఈవు నస్వతంత్రుఁడ విదియెఱుఁగు దీవు
దేవదారువు నెంత యత్నించి కాతు
కావఁదగుదాని - బ్రతికుండి - కావకుండి
ఆ నియోక్తముం, దుండ శక్యంబ యగునె. 55

ఎట్లునున్ నీవు ననుజంప నిష్టపడవ
ఎప్పటికొ తప్పక నశించు నీ శరీర
మందు మావంటి వారల కాస్థలేదు
కాన నాయశః కాయానఁ గరుణ చూపు। 56

సంభాషణతో సంబం
ధంబేర్పడు నందు; రది వనంబున మన క
య్యెం భూతపతి భటః కనుక
సంబంధి నయితి, మదిచ్ఛఁ బనఁ ద్రోయకుమీ॥ 57

నందినీ ధేనువు దిలీపుని ననుగ్రహించుట

'సరెకాని' మ్మని యట్లె వాకొనుచుఁ బంచాస్యంబు గోవున్ విడన్.
త్వరగా బంధమునుండి బాహువును ముక్తం బైతగన్ రాజటవ్
ధరపై శస్త్రము పాఱవైచి తనగాత్రంబున్ ప్రమోదంబుతో
హరికిన్ మాంసపు ముద్దవోలెఁ బ్రుటిలో నర్పించె ధీరాత్ముఁడై 58

ఆయదనందు నుగ్రముగ నాక్రమణం బొనరించి సింహమున్
స్వీయ శరీరమున్ దినఁగఁ జీల్చెడు నంచుఁదలంచి శీర్షమున్
ఆ యెడ వంచియుంచు మనుజాధిపుమేమనఁ బుష్ప వర్ష మ
త్యాయత రీతి నచ్చరలు దైవతముల్ గురిపించి రత్తఱిన్॥ 59

'వత్స! లె'మ్మని యమృతము వంటిమాట
బయలుపడ విని లేచినవాఁడె యగుచుఁ
గన్నతల్లిని బలెఁ బాలుగాఱు నావుఁ
గను గొనియె ముందు, సింహమోగానఁడయ్యె॥ 60

అంత నాశ్చర్యపడు పతి కావు పలికె
"ఏను మాయచే నినుఁ బరీక్షించి నాను
ఋషిమహిమ నన్ను యముఁడేని నేమిచేయ
లేఁడు; యిఁక క్రూరమృగముల లెక్కయేమి 61

గురువుపై భక్తి-నన్ జాలి-నరసి నావు
ప్రమద మందితిని కుమార! వరముఁ గోరు;
కేవల మొకపాలె యిచ్చు గోవెగాను
తెలిసికో, కోర్కెలిడు కామధేను వేను॥" 62

స్వీయ హస్తాల నార్జించి వీర పదము
ధరణిపతి, మానితార్థి, హస్తములు మోడ్చి
వంశకరుఁ డనంత యశస్సు వఱలు తనయుఁ
డాగి సుదక్షిణా దేవియం దొదవఁ గోరె॥ 63

వల్లెయని పాలుగురియు నా పాడి యావు
సంతతిని గోరుపతికి నిశ్చయము చేసి
"పుత్ర! నా క్షీరమును పత్ర పుటమునందుఁ
బిదికి త్రావు" మని పతి కాదేశ మిచ్చె॥ 64

"అమ్మ! ఋషి యనుజ్ఞను పొంది యాదరమున
దూడపను హోమవిధికిని గూడఁ బోఁగ
మిగులు నీ క్షీరమును త్రావమేము దలఁతు
మేలి ధర నుండి యాఱవ పాలువోలె॥" 65

అని క్షితీశుండు భక్తితో మనవి చేయ
ఆ తపసిధేను వింతను ప్రీతిపొంది
రాజుతోఁగూడ గిరికందరంబునుండి
ఆశ్రమమున నాశ్రమ భూమి కరుగుదెంచె॥ 66

ఆత్మ హర్ష చిహ్నములు గోవది ప్రసన్న
మయ్యెనని చెప్ప గురునకా యధిపగురువు
తన ప్రసన్నాస్యమున నివేదనముచేసి
తిరుగఁ జెప్పియుఁ బ్రియకును దెలిపెఁ పిదప॥ 67

నందినీగోవు క్షీర మనిందితుఁడును
సుజనవత్సలుఁ డగు రాజు వత్స కాహు
తికిని పోఁగ మిగిలినది తృప్తిఁ ద్రావె
నిష్ఠ మెయిగొన్ యశముబు-వసిష్ఠు నాజ్ఞ॥ 68

ఉదయమునన్ యథోక్తగతి నూర్జిత గోప్రతిపాలనావకం
బది మునియన్, ప్రయాణపు శుభాహ్వపు దీవనలన్ జితాత్ముఁడై
పొదలు వసిష్ఠుఁ డిచ్చె, యులప్రణ్యాల దంపతులన్ స్వపురానపా
ని దరియ సాగనంపె బహు నిర్మలకర్మ పవిత్ర వృత్తితో॥ 69

మొదట- ప్రేల్చినయగ్నిని, పిదప గురుని,
ఆ యరుంధతిన్, వత్సతోనావు, నతఁడు
భక్తిని ప్రదక్షిణముచేసి పయిలుదేరె
ప్రయత మంగళోగ్రతర ప్రభావుఁడగుచు॥ 70

ఎగుడు దిగు దడ్డు లేక సుఖింపఁజేయు-
శ్రవణ సుభగమౌ ధ్వనిగల రథముతోడఁ
బూర్ణపు స్వామనో రథముతోఁ బోలె నతఁడు
విమలమతి - ధర్మపత్నితో వెడలె నపుడు॥ 71

కానఁబడకపోవుచేతఁ గలుగు బెంగ -
ప్రజ కొఱకయిన వ్రతముచే బడలి చిక్కి
ప్రభుని ప్రజలు గ్రోలిరి తృప్తిపడని కండ్ల
నిపుడె యుదయమొందిన యోషధీశుఁ బోలె॥ 72

ఎగురు జెండాలుగల పురినెదురు వచ్చి
పురజనము లభినందింపఁ బురము జొచ్చి
ఆ పురందర శ్రీ గల యతఁడు దాల్చె
భూభరము, ఫణిపతిసార భుజముపైని॥ 73

మునుకొని యత్రి నేత్రమునఁ బుట్టిన జ్యోతిని మిన్ను వోలికన్
అనలము గ్రక్కివైచిన శివాజము దైవతగంగ వోలెఁ, ద
ద్దినపతి వంశ వృద్ధికి సుదక్షిణ రాణి ధరించె లోకభృ
ద్ఘన మహిమ ప్రభావయుత గర్భము గోవు ననుగ్రహంబుచే॥ 74

ఇది

గోవు ననుగ్రహముచే సుదక్షిణ గర్భము దాల్చుట

అనెడి రెండవ సర్గము

మూఁడవ సర్గము

ప్రియున కిష్ట మదియనఁ బాటించినదియు
సఖులమాటకై కౌముదీముఖుఁడు వింద
న సఖు, మిక్ష్వాకు వంశ వర్ధనము నయిన
* దౌహృదమును సుదక్షిణ దయిత దాల్చె॥ 1

తనువు కృశియింప నగలెల్లఁ దాల్పనోడె
కాంత లోధ్రపాండు ముఖానఁ గానఁబడియె
వెదుకఁదగు తారకల నొప్పి యుదయమగుచు
నలఁతిద్యుతిగల శశితోఁ బ్రదియామవోలె॥ 2

మట్టిదినఁ దావులేను నా మగువ మోము
నేకతమ మూర్కొనియు రాజు తృప్తిఁ గొనఁడు
వేసవి వన వానచినుకుల విరియఁదడియు
వనపుఁబంక్తిలో గుంటన్ ద్విపంబువోలె॥ 3

దిశల తుద విక్రమించెడి తేరు గలుగు
నయ్యతఁడు - వజ్రి దివమట్లు - ధరఁ భుజింపఁ
గాన నట్టి మట్టిని దినఁ గాంతమెదట
మదిని గోరె నన్యరుచుల వలతి యపుడు. 4

ఇష్టమేదో యింత లజ్జ నాకిమె తెల్ప,
దీ సుదక్షిణ కేదిష్ట మెఱఁగి చెప్పఁడీ
అనుచు నుత్తర కోసల జనపదేశుఁ
డాప్తసఖుల ననుక్షణ మడుగుచుండు. 5

దౌహృదము=తల్లి బిడ్డల రెండు హృదయములు గలది గర్భము

ప్రేమముగా నా హృదయమ్మునఁ గడచి వెలిగెఁ
బుద్ధి దేంటి సంగమంతోఁ బాపుఁబోఁడి
సంచారకల ఘన వాలి పదిన విదవ
వేడు వెక్కుడు దాదిగన తెలివాఁడె॥ 6

దినమణిచి గమనించఁగ వేళలెని
కొనలు పెనుమైత్తు నూ పెట్టు ప్రసవముగను
మునుపు వచగాని దామరమొగ్గల వలె
మునుపు గంధుముద్ర కొల్పు పోలుపు గలుమ॥ 7

గర్భమున వివి గల దర్పు గర్భఁబోతె
అగ్గి లోనఁబాల్పు దమ్ము యిటఁకోఁబొ
పదెంచుమము నల్పు నడవి వోచె
గర్భవతి మదిఁదీ నింపె వస్త్ర విభుండు॥ 8

స్వర్ణ మిచ్చి మామకర ప్రీతి, మనోభవమ్ముగతిని
పుత్రఫల యంబోపదే విగంత సంపదలఁ
మద్దె పెంచగ భూసుకనాచె దర్శ్ర
లలఁబు భేదంబు ప్రేమముగ నాచరించె॥ 9

ఘనద విద్యాలంకారాష్ట్రం గర్భ గుణత
దేవతేక దేవము మండి తేవి చూడె
తపిత మత్యాదక్తై పోసితొగ్గి బదలి
మచిచి కదమండలము పొమ్ము విభుఁడు మెచ్చు॥ 10

౧౧ *కౌమారభృత్య నిపుణులు
తా మాప్తభిషజులు గర్భదశఁ బోషింపన్
వేమఱు క్రమ్మఱి విడిఁబతె
భూమిపతి యెలమిఁ గనెఁ బ్రసవోన్ముఖ యుతన్॥

---

* కౌమారభృత్యము=బాలచికిత్స

కం॥ విదప గ్రహంబు లయిదు ను
చ్ఛదశను రవి గనక, భాగ్యసంపద తెలుపన్
సుదతి శచీసమ సుతుఁ గనె
నదనఁ ద్రివిధశక్తి యక్షయార్థముఁ బోలెన్. 12

దిశలును ప్రశాంతి గనె హాయి విసరె గాలి
అగ్నియుఁ బ్రదక్షిణార్చియై యలరియుండె
ఆ క్షణము శుభంబు వచించె నన్ని కూడ
అట్టి యాఘునుల జన్మ లోకకళ్యాణమునకె. 13

పురిటి శయ్యాకు చుట్టును బరఁగియున్న —
సఫల జన్ముఁడౌ నతని తేజస్సు చేత
నపుడె నడిరేయి దీపము లాత్మకాంతి
పోవఁ జిత్ర లిఖితమట్లు పొరయుచుండె. 14

కలిగె సుతుఁడన్న యమృతంపుఁ బలుకు పలికి
యంతిపురమునఁ జరియించునట్టి జనుల
కమృతకరుఁబోల్ గొడుగు, చామరములు రెండు
నివ్వ మూఁడె యివ్వఁగ రానివయ్యెఁ బతికి 15

గాలితేనిచోటున నొప్పు కమలమటుల
స్తిమితమగు కంటు సుతప్రియాస్యమును గ్రోలు
నృపతి యానంద మెదలోన నిముడదయ్యె
నమృత కరుఁ జూచి వార్ధిజలౌఘు మటుల. 16

ఘనుఁడు ముని వసిష్ఠుఁడు తపోవనమునుండి
వచ్చి జాతకర్మములు సర్వంబు చేయఁ
గనిఁ బొడమి సాన పట్టిన మణి విధాన
జదలేవు పుత్త్రుఁ డింక నత్యంత మలరె. 17

అవలన్ మంగళ తూర్యనాదములు విందై శ్రావ్యమై మించ వా
ర వరారోహలు నృత్యముల్ ముదముతో రమ్యంబుగాఁ జేయ రా
జ్యవనంబందునె కాక నాకపథిఁ గూడన్ హర్షముప్పొంగి యుం
ము విజృంభించె మహోత్సవంబు లవియెంతో నిత్యకళ్యాణమై. 18

స్వసుత జన్మచే హర్షించి బద్ధు నెవని
నైన విడుదమన్న నెవఁడే నట్టివాఁడు
సున్నఁగద: కావునఁ బిత్రూణమన్న బంధ
నంబు నుండి తానే ముక్తి నరఁడు పొందె. 19

విద్యలను శాస్త్రముతుదికి, విగ్రహముల
రిపులతుది కేగును గావునఁ బృథ్వీధవుఁడు
ఆత్మజునకును గమనార్థకమగు
*రఘు వనెడి పేరు పెట్టె నర్థజ్ఞుఁ డగుచు. 20

సకలసంపద లొప్పారు జనకు లక్ష
సహరహము వృద్ధిగని మేలియవయవము
లా రఘువు వర్ధిలెను సూర్యు నమలకాంతి
సంక్రమించుటచే బాలచంద్రుఁ డట్లు 21

శివుఁడునుమ కుమారస్వామి చేతఁ బోలె
శ్రీశచీంద్రులు జయంతు చేతఁ బోలె
తత్సములగు రాజును తత్పత్ని గూడఁ
బొందిరి ముదంబు తత్తుల్య పుత్త్రి చేత. 22

ఎదల బంధించి యొండొరు నెడల నిలిచి
ప్రేమ యెది చక్రవల కట్లు వీరికుండె
అదియు కేవలము సుతుస్నేహంబు వలన
విడివడియు నొండొరులపైని వృద్ధిపొందె. 23

*లఘు - గత్యర్థకక్రియ లంఘు బంహోర్నలోపశ్చ (వా [illegible]) అను దానిచే నలోపము రేఫాదేశము రాఁగా రఘు వని యగును

దాది మొదటఁ జెప్పిన పల్కు తాను పలికె
ఆమె వ్రేలు పట్టుకొనుచు నడుగు లిడెను
మ్రొక్కుటను నేర్చె నమ్రుఁడై పోవఁ దొడఁగె
ఇటులఁ దండ్రికి నర్భకుండిడియె ముదము. 24

బిడ్డ నొడిలోనఁ గూర్చుండఁ బెట్టుకొనుచు
వాని యొడలి స్పర్శసుఖాన, మేనిపయిని
అమృతము చిలికినట్లు యరసె రాజు
ప్రాంత మీలితాక్షుల సుతస్పర్శరసము. 25

శ్రేష్ఠ జన్ముఁడౌ సుతుచేఁ బ్రతిష్ఠగాంచు
స్వాకుల మని నిష్ఠతప్పని ప్రభువు తలఁచె
ధన్యా నగుణ స్వమూర్తి భేదంబుచేత
ప్రథితమగు సృష్టిని ప్రజాపతియు వోలె. 26

చౌలకర్మ జరపుకొన్న యా బాల రఘువు
చపల కాకపక్షము దాల్చు స్వావయసులగు
మంత్రి సుతులఁ గూడి లిపి క్రమమ్ము ద్వార-
నదిముఖమున నబ్ధిఁ బలె-వాఙ్మయము చొచ్చె. 27

విధివదుపనీతు రఘు గురు ప్రియునిఁ బిదప
గురులు పెద్దలు విద్యలన్ గఱపి నడపి
రతని యెడ వారి యత్నాల్ ఫలించె మిగుల
పాత్రవ స్తున నిడు క్రియల్ ఫలితమొందు. 28

అతఁడు నుదార బుద్ధియును యున్న గుణంబులచేఁ గ్రమంబుగన్
జతురుదధి ప్రమాణమగు నాలుగు విద్యలపారముం గనెన్
ద్రుతగతి వాయు వేగమును దూసుకుపోవు తురంగమంబులన్
సతతము సర్వదిక్కులను సత్వర మేగెడి సూర్యుం డింబలెన్. 29

[illegible] పవిత్రమగు [illegible] తోలువాల్చి
[illegible] శాస్త్రముల నేర్చి
[illegible] వేదం [illegible] పతియె కా(డు
[illegible] పరమపదమునకుద్దారి చూడ. 30

[illegible] ముత్తు(గాడె
[illegible] మనవృత్తేషు ధృతిని బోలె
[illegible] యౌవనము ప్రాప్తించు నతడు
[illegible] గంభీర రమ్య విగ్రహము(దాల్చె. 31

[illegible] విపుల [illegible]
[illegible] మహానదిగను నావరించె
[illegible] రఘువు(గాంచి
[illegible] ధన్యత [illegible] 32

చిరము తాను దాల్చిన - మహోగుణమె యైన -
ప్రజలనేలు భారము లఘువగునెంచి
“సహజ మతవేద శిక్షితే స్వసుతు(డిత(డు
రమ్ము(” యని యువరాజు(జేసె నృపతి 33

ప్రభల గుణ పక్షపాతిని రాజ్యలక్ష్మి
రాజమూలపదవి వీడి యోజ(జేరె
నా రఘుని యువరాజును, నంటతోడ
రశ్మి వీడి నవ వికసితోత్పలము(బోలె. 34

సాయమైన వాయువుచేత జ్వాలయు(దట్లు
మెండు మబ్బులు పోవ సూర్యుండువోలె
గండములు విమ్ము టంపెని గజమువోలె
ప్రాంతుడే దిలీపు(డు సుప్రసన్ను(డెయమ్యె 35

దిలీపుఁడు యాగము చేయుట—యాగాశ్వము నెత్తుకొనిపోయిన ఇంద్రునితో రఘువు యుద్ధము చేయుట

రాజసుతులతోఁ జను - ధనుర్ధరుని - రఘుని
హోమతురగ రక్షణలో నియుక్తుఁ జేసి
క్రమత నొకటి తక్కువ నూఱు క్రతు లవిఘ్న
మాతఁడు శతక్రతూపముఁడై యొనర్చె. ౩౬

అంత నాయజ్వ యాగంబు నాచరింప
నడ్డు లేని యశ్వము నొండు నరుగ విడిచె
ధనువు సంధించి రక్షకుల్ గనఁగ ముందె
గూఢ తనుఁడై హరించె శక్రుండు దాని. ౩౭

అపుడు రఘుకుమారుని సేన యచ్చెరు వడి
యతి విషాదానఁ గర్తవ్య మతి నశించి
యుండ, నసుకొనకె వసిష్ఠ హోమధేను
నందిని ప్రథిత ప్రభావ గానఁబడెఁ బ్రకటిని ౩౮

తటిఁ బవిత్రమౌ దాని మూత్రంబుచేతఁ
గనులు తుడిచికొని నవగ్రగామియైన
యాదిలీపపుత్త్రుఁ డతీంద్రియంబులైన
భావములను దర్శించు ప్రాభవముఁ బొందె. ౩౯

సారథి చపలంబైన యశ్వమును, పదము
పదమున నదల్చి రథ రశ్మిఁ బట్టి కట్టి
కొండ రెక్కలు చెండు నింద్రుండు వేగ
తూర్పుగఁ జనుట రాజపుత్త్రుండు గనియె. ౪౦

కంటిరెప్ప మూయని నూఱు కండ్లచేతఁ,
బచ్చని హయాలచే, దేవపతిగఁ దెలిసి
రఘువు మిన్నంటు ధీరస్వరంబుతోడ
వెనుకకు మరల్చు నటుల నింద్రునికిఁ బలికె. ౪౧

ఇష్టి భాగభోక్తలలోన నీవె యింద్ర!
ప్రథముఁడవని మనీషులు పలుకుదురెప్డె
సతత దీక్షాప్రయుక్తుఁడు మజ్జనకు నిష్టి
కేల విఘ్నము చేయ యత్నింతువయ్య! 42

త్రిభువన విభుండవగుచు దివ్యదృష్టి చేత
యాగము చెఱచు వారల నాపఁదగుదు
వట్టి నీవె స్వయముగ ధర్మాచరణుల
కడ్డు గలిగింప, నింక విధులడఁగిపోవె. 43

అంతియే మహాక్రతువు ముఖ్యాంగమైన
యీ హయము విడఁదగదు దేవేంద్ర! యిప్డు
శ్రుతి పథముఁ జూపెడి మహాత్ములో మలిష్టి
మలిన పద్ధతిన్ స్వీకరింపరు గదోయి. 44

అని ప్రగల్భముగాఁ బల్కు నా వచస్సు
లాలకించి యా దేవేంద్రుఁ డచ్చెరువున
రథము మరలించి యతఁ డుత్తరమ్ము నీయ
మొదలు పెట్టెను నీ రీతి విదితగతిని 45

క్షత్రియ సుత! నీవన్న సంగతి నిజంబ
యస్సునంటి యశోధనుల్ యశమె కాము
ఖ్యము; జగతిన్ వెల్గు నాయఖిలయశమె
నీ గురువతిక్రమింప యత్నించినాఁడు. 46

ఒక హరియె యెంచ్యనొ పురుషోత్తముండు
శివుఁడొకండె ముక్కంటి, యింకెవఁడుఁగాఁడు
యటులె నను శతక్రతునిగ నంద్రు మునులు
ఇంక రెండవనఁ బొంద దీపదంబు. 47

నేనిప్పుడు ఇంద్రునితో యుద్ధము చేయుట 47

కనుక నీ తండ్రి యీ పాటిఁ గవిలుఁ బోలు
నేను హరియించి నాఁడనుగాన నింక
నిందుకై యిట నీవు యత్నింపవలదు
సెగటు సంతతి యుడుగుం బాడఁ బోకు. 48

అంత నశి దుర్వారక్షకుండైన రఘువు
భయరహితుఁడై పురందరుఁ బలికె మరల
"శరము గొను, మిదె నీదు నిశ్చయమె యైన
రఘువు గెల్వఁ గోరెటు సఫలతను గనవు" 49

అతఁ డే రీతి వచించి వజ్రి కెదురై యాస్యంబు పైకెత్తి ధీ
రత బాణంబు క్షణంబ తీసికొని విల్ సంధింపవాఁడై మహో
ద్ధతి నాలీఢ విశేషశోభియగు దేహానస్థత్య మొప్పార ను
గ్రత దక్షాధ్వర కాలరుద్రుఁడొ యనంగా నిల్చి మించెన్ వెసన్. 50

స్తంభమునుబోలు నా రఘు శరముచేత
హృదిని గొట్టఁగఁబడి గోత్ర భిదుఁడు కూడ
సైనిక నవాంబుదావలి క్షణము వెలుఁగు
*స్వధనుసున నమ్రుడ యమోఘ శరము గూర్చె. 51

యాక్ష రాక్షస రక్తంబు రుచిని గన్న
యది, దితిసుతుని మహా భుజాంతరంబు
చొచ్చి యిదివఱకెటు రుచి చూడకున్న
మనుజ రక్తము రుచిచూచు మాడ్కి గ్రోవె 52

రఘువీరుండును గ్రౌంచభేది సమవీర్యావేగ సంక్రుద్ధుఁడై
ప్రఘనైరావతకుంభికుంభతట లీలాస్ఫాలనక్రూర హ
స్తఘనాగ్రాంగుళియై శచీరచితపత్రాంచద్విచిత్రంబయౌ
మఘవద్దీర్ఘ భుజాన నాటెను స్వనామాఢ్యమ్ము నమ్మున్ వడిన్. 53

---

* స్వధనుస్సున = ఇంద్ర ధనుస్సున.

చిమ్మ యూరక గల మహోగ్రయమ్ముచేత
గొప్ప యుంగము నశించెఁ డొంగఁ గొట్టిపైచె
ప్రాంగ్లపక్షి జుట్టును వేసిపైచుచు పలె
నెంద్రుఁ దలఁచ నట్టెను యువరాజేంద్రుపయి. 54

పక్షసహిత సర్పములటుల్ భయము గొల్పి
క్రిందకును పైకిఁ బోవు కీలే ముఖముల
జయము వాంఛించు వారికి జరిగెఁ దుముల
రణము సేన-నిద్ధలు నిల్చి గనుచునుండ. 55

ఎడతెగక మీఁదఁబడు బాణవృష్టిచేత
నైపరాని తేజముగల శస్త్రపతనము
నాపలేని వాఁడయ్యె సురాధిరాజు
స్వాతను పతితాగ్ని నుదకాన జలదమట్లు. 56

శ్రేష్ఠ హరిచంద నాభ్యక్త ప్రకోష్ఠమందుఁ
దలచెఁబడు సంద్రమట్లు మహాధ్వని యొనర్చు
నాటిపోటుని విలునారి నర్ధచంద్ర
శరముచేఁ దెగఁగొట్టె నాశ్వపసుతుఁడు. 57

నిండు మత్సరముబ్బ నాఖండలుండు
చాపము త్యజించి ప్రజలుఁడౌ శత్రుఁజంప
కొండలంబెండి గావించి మండిపోయి
జ్వాలలంజిమ్ము వజ్ర మస్త్రంబు దాల్చె. 58

అట్టి వజ్రంబు గట్టిగాఁ గొట్ట రఘువు
సైనికాశ్రులతోపాటు క్షమనుబడియె,
మరునిమేషానఁ దద్వ్యథంబాసి వేగ
భటుల హర్షంపు ధ్వనులతోపాటె లేచె. 59

అయిన నస్త్ర సంబంధాన నతికఠోర
మయిన రిపుభావముఁ జెరంబలరు రఘుని
విక్రమ విశేషతకు మెచ్చి శక్రుఁడెంతొ
యచ్చియెడ గుణంబులే, తమ యడుగులుంచు. 60

"అధిక శక్తియుండుట నస్త్రములందు నడ్డు
లేని నావజ్రము త్వాదృశ్యాచే నసోఢ,
మెఱుఁగు, సంతోషమొందితి, నీ తురంగ
మొకటి తక్కొండు నడు"గని ద్యుపతి పలికె. 61

అంత నంబులపొదినుండి కొంత తీయు —
హైమపుంఖద్యుతుల రంజితాంగుళియగు
బాణ ముపసంహరించుచుఁ బ్రభుకుమారుఁ
డనెఁ బ్రియంవదుఁడయి సురేంద్రు నరసియప్పుడు 62

ప్రభువ! గుఱ్ఱంబు త్యాజియింపరానిదైన
నపుడు విధియుక్తముగ యాగమది ముగించి
సతతదీక్షాప్రయతుఁడు నా జనకుఁ డిపుడ
యఖిల యాగపు ఫలమొందు నటులొనర్పు. 63

త్ర్యంబకు నొక యంశయు నుంట దరియరాని
నృపతి యింటనుండియె, సర్వవృత్త మిద్ది
నీదు సందేశహరుఁడు విన్పింపనెట్లు
తెఱఁగునో యటు లోకేశ! నెఱపుమయ్య. 64

అట్లె యని రఘువడిగిన యదియ తీర్చి
మాతలియుతుఁడై వినువీధి మఘవుఁ డరిగె
ఆ సుదక్షిణా సుతుఁడును నధిపునింటి
కరిగె నతిగ సంతోషమందకుండ. 65

తొలుత నింద్రు సందేశంబు తెలుపు దూత
వచ్చి యెఱిఁగింప నఖిలంబు ప్రభువు తెలిసి

వజ్రపుం దెబ్బచే గాయపడిన సుతుని
తనువు, హర్షితలపాణిఁ దట్టి మెచ్చె. 61

ఇటులఁ బొందె దితొమ్మిది యిష్టులతఁడు
ప్రథితకానుఁడై చేసి ప్రాయముడుగ
స్వర్గసౌఖ్య మారోహించు వాంఛతోడ
మెప్పుపడుచుండఁ బోలెను మిఱితిఱెచ్చె. 62

తరువాతన్ దితి, రాజలాంఛనవు స్వీరచ్ఛత్రంఁ మర్పించి పు
త్త్రరఘున్ బట్టము గట్టి శాస్త్రవిధితో, భోగంబులందుంచి ప్ర
మృజ శాంతాశ్రమ వృక్షవాటి మొదమం బత్నిన్ బ్రియన్ గూడి బ్రి
మ్మరు; నిక్ష్వాకు కులప్రతిష్ఠిత జరామగ్నంపుఁ బ్రాయంబునన్. 63

ఇది దిలీపుని వానప్రస్థాశ్రమ స్వీకారము

మూఁడవ సర్గము

—:(○):—

రఘువంశలహరి

—:(౦):—

నాల్గవ సర్గము

జనకుండిచ్చిన రాజ్యం
బును పొంది పరాజితె రఘుభూపతి మిగులన్
దినము ముగియుతరి సూర్యుఁడు
వనయందిన తేజమొంది వహించుదములన్. ౧

ఆ దిలీపమహారాజు జనకుఁడింక
ఆ రఘుని రాజుఁ జేయుట యాలకించి
రాజులప్పుడు నదివఱకె రాజుకొన్న
యగ్ని ఘర్షణఁ గనుమ యందినట్టులయ్యె. ౨

ఇంద్రధ్వజమునుబోలె నరేంద్రు రఘుని
పాలనోదయము గాంచుఁ గన్గొనుచు నవ్వుచు
పిల్లపెల్లలతోఁ గూడి యెల్లప్రజలు
నయనములనెత్తిచూచి యానందపడిరి. ౩

వచ్చినాఁటె సమరమున నతనిచేత
అదియె జనకుఁడొసఁగు సింహాసనంబు
శత్రుజన మండలము సమస్తంబుగూడ
నిప్పుడె రెండవ క్రమపది నాక్రమించఁ బడియె. ౪

తన యంత సద్వృత్తమయి యె
య్యున గుంద్రని ఛాయచేత ననుమేయంబౌ

అనరమంత్రి గొడుగు క్రమల
పాసకాని సామ్రాజ్యవిదీక్షుని రఘుఁ గొలిచెన్. 5

నిరతి పొఁగల్గ్రించుకొని మె
స్త్రీఁగ వైతాళికులఁ జేరి ప్రతి సమయమునన్
సాఁగపెర్లు వర్ధయుతముగఁ
వాగ్వంచనగు రఘుని వాణి వొగడుచుఁ గొలిచెన్. 6

మనువు మొదలు రాజన్యులు
వినుతాత్ములు లేని ననుభవించిరి యమునన్
ఘనఘనుండగు రఘు విభునం
దనన్యపూర్వయగు కన్య యను ధర దనరెన్. 7

రిగినదు శిక్షించుటచేఁ
ఉన్న పలి, తగు వేడిమిగల వడిని మంచూ
జగముల లొటుఁడు సకల
మును జగముల చిత్తమెల్లను నాకర్షించెన్. 8

ప్రియగుణము లెక్కువగుటన్
ప్రియతము రఘుఁగని మఱచిరి ప్రియుని దలవున్
తియమామిడి పండునుగని
తియమామిడిపూత మఱచుతీరున జనముల్. 9

నయవిదులు క్రొత్త నృపతికి
ప్రియముగ బోధించిరి నవసత్పథ యుగమున్
అయినను నృపతికి మొదటిది
ప్రియమయ్యెను రెండవదియు ద్వేష్యంబయ్యెన్. 10

ధరణి మొదలగు పంచభూతాల గుణము
లెంతగానొ యుత్కర్షఁ బోషించుచుండె
ఆ రఘువు పృథివీపాలుఁడైన యప్పు
డఖిలమును నూతనముపోలె నలరివెలిఁగె. 11

జనుల కాహ్లాదమిడి యెపుడ్ చంద్రుఁడయ్యె
దాపమును గూర్చి మెట్టులు తపనుఁడయ్యె
ఆటులె ప్రకృతులన్ రంజించినందువలన
రఘువు సార్థక నాముఁడై రాజయయ్యె. 12

అతని విశాలమౌ కన్నులరిగి యరిగి
శ్రవణములయంతము చాచి విశ్రాంతిపొందె
కన్నులున్న వాఁడని పేరు కలిగెఁ బతికి
సర్వసూక్ష్మార్థములఁ జూచు శాస్త్రమునను. 13

జలజములెంత్రణములుగల్గు శరదృతువది
ప్రథితమైన రెండవ రాజ్యలక్ష్మివోలె
ఇటనినది కాంతిపొందించి స్వాస్థ్యుఁడైన
యీ రఘుప్రభునిని సమీపించి చేరె. 14

మిగులకుండంగ వర్షించు మొగిలువలన
చాలియాఁజది కదుసైప సేరకున్న
యా ప్రతాపమాచ నిదియు నదియునిదియు
గొంత్రమాయుగ బిన్నంగ బిగ్గించె. 15

ఇంద్రుఁడో పద్ధను పుపనంచాలించె
రఘుమహారాజు పట్టె జైత్రంపు ధనువు
ప్రజల యర్థంబు సాధించు పనికి వారు
రైకి ధనుపెత్తె గొంరి విన్నాత గొంకడు. 16

ఎఱుచు రైఁచి రామ పుప్పా గొడుగు పట్టి
చెలిమి పుష్పలుపుపు చామరాలు వైచి
శరదృతువు రఘునమసరించంగ సాగెఁ ;
గానిదాని లక్ష్మిని పొందలేనిదయ్యె. 17

అమల సుప్రసన్న ముఖుఁడౌ నతనియందు
స్వచ్ఛమగు వెన్నెలంజల్లు చంద్రునందు

కనులుచిచవాలికావించు ప్రణయమొందో
పమపనయు యష్టుము నరినమొందె 18

పాదనంపపాదపచయంపు తారలందు
కుముదములతోడ నిండిన కొలకులందు
ప్రభుని యశముల స్వచ్ఛసంపదలు మిగుల
జెల్లుబడెనైన యట్టులు వెలుగుచుండె. 19

చేరి వెలుగుతోడ లేదు గూడుచుండె
ముదుపు పరివేల నావెడు ముద్దుబాల
ఎటివి యశములు నాల్గింపుగ గతులు మొదలు
పాడెనెంతయు ముద్దుగ బాలల్లి. 20

పొంగిన సీస్ఫు, మహారాజు
పలుగు నగస్త్రిగ మదయింపగ గదువనుదేవెన్
తొలి దేయరిప్పు మదిరసు
వలని పరాభవము నొంది భయమున గలగెన్ 21

మదముడ నొడతెయగక మెక
పదములు గల యావులూతు గుంపులు నదియె
ప్లెడగడియరాని లీలన్
పదెపదె రఘువిక్రమంపు బదవి నటించెన్. 22

పడాకులరటి పెట్టులు
పోడిమి మదపరభి జిమ్ము పుష్పాల విసిరన్
వాడిమి ననూయచే పతె
నేడుగతుల మదముగురిసె నృపతిగజంబుల్. 23

పడులని పాటిరేవుగ
వదవడెవథ బురదతెండి యాపానయుతుల్
లదవేసి జైత్రయాత్రకు
నిదె కర్తికిముందె శరత్తు ప్రవేశించె రఘున్ 24

వాజులకున్ పథముగ నీ
రాజనమిడునపుడు ప్రేల్చి రగిలెడు నిప్పై
రాజుకుఁ బ్రదక్షిణార్చి
ర్వ్యాజముతోఁ జేతితోడ బలి జయమిచ్చెన్. 25

స్వర్గమును ప్రాంతస్వర్గమున్ దొలుతఁ గాచి
పృష్ఠ శత్రుల ప్రేక్ష్యతోఁ గూల్చి రఘువు
షడ్బలిని, మౌల, సుహృ, శ్రేణి, రిపు, వనాఢ్య
షడ్బలముఁ దిగ్విజయయాత్ర సలుపఁ గదలె. 26

పయనుచే వృద్ధులగు పౌరవనితలంత
రాజునకు పుష్పవాసపుఁ జేలాలు చల్లి;
పలుచ క్షీరాబ్ధి కెరటములు అమృతమయము
మందరము నుండి లేచుతుంపరలఁ బోలె 27

పురరాజుతో సముఁడయి
ని రఘువు తొలుతొలుఁ బూర్వుదిశ వదిపెడలెన్
స్వచ్ఛంపుల, గాలికి నెగిరెడి
వరకేతులచేతను భయ పడఁజేయునటుల్. 28

రథములఁ దెగిరెడి ధూళుల
పథములఁ దిరుగాడు మబ్బువంటి గజాలన్
పృథివి దివలె నాకాశము,
పృథివిని నాకాశమువలె నృపతి యొనర్చెన్. 29

మొదటన్ గదలెఁ బ్రతాపము,
పిదప ఘటజయధ్వని యదిపిమ్మట ధూళిన్
పిదప రథాదిక సైన్యము,
యదలెఁ జతుర్వ్యూహముపలెఁ గనఁబడి యుండెన్. 30

మరుభూములు జలపూర్ణము
లురునదులు సులువుగ దాటు యోగ్యములుగా

ఫలభూన్వితముగ వనములు
నరపతి యొనరించె కీర్తి నాశించు గానన్. 31

భూపతి తూర్పు సముద్రము
వైపుగ సేనను నడపుచు పాలిత ధరణిన్
ఆ పరిశివు జడ నుండియె
* క్రేపులఁ దుడు స్పర్శమని ధ్వనిపు వట్టుల్. 32

పశ్చాదగోష్ఠి హాల్పుచు
ప్రేశ్ళన్ వెంటఁ గ్రిష్ఠ నృపతులతోడన్
కళ్ళను దేశముదె కనఁబడె
క్రేష్ఠుబ్బ గజముపఠివరె వృక్షావళితోన్. 33

జనపతి యాయా ప్రాచ్యా
జనపదముల నాక్రమించి జయశీలుండై
కనెఁ దాటితోపులచే
తను శ్యామలమగు మహోదధియంతికమున్. 34

వంగనివారిఁ బేకల్పు ద
ఖాంగుఁడు రఘువలన సుహృత్ప్రాంతపు రాజుల్
గంగాప్రవాహ రయమున
వంగెడి ప్రబ్బలి పోలెంటు పడనిరి ప్రణమల్. 35

లొంగక యోడల బలమున
వంగియు తెదురొగ్గిన నరపతి కూల్చివడిన్
గంగా స్రోతోంతరములఁ
బొంగి జయస్తంభములను ముసు పాతించెన్ 86

ధరఁ గూల్చియు నిలఁబెట్టుఁగఁ
జరణాబ్జంబులను ప్రాలి శ్లాఘించుము, నా

* (క్రేపు = శిఖరము)

పరిచేలువోలె వారలు
నరపతి కోశము సఫలమొనర్చిరి మిఫులన్. 37

అంతట రఘువు గజంబుల
వంతెన నిర్మించి, కపిశ నది దాటియటన్
జెంతనెయుత్కలులు పథిఁ ద
మంతన్ జూపఁగఁ, గళింగ ప్రాంతము చేరెన్. 38

జనపతి మహేంద్ర గిరిశిర
మున కుగ్రపుఁ దన ప్రతాపమును జూపించెన్
తన యంకుశమును మావటి
యనుపమగంభీర వేదియమకరి కటులన్. 39

కరిబలముగల కళింగుఁ డె
దురుకొనె నస్త్రములతోడఁ దొరగా రఘునిన్
తొరగాపెక్కులు గొట్టఁగఁ
దొరపడు దేవేంద్రుఁ డాళ్లతో గిరివోలెన్. 40

రిపులు శరవర్షములను దుర్దిన మొనర్ప
నచట దానిని సైచి యాయవని విభుఁడు
విజయమంగళ స్నాతుఁడౌ సుజనుఁబోలి
విజయలక్ష్మిని చేపట్టి వినుతిగాంచె. 41

అందుఁ దములంపుఁ దీవెలయాకులల్లి
చక్కఁ జలివేంద్ర పందిరుల్ చాలఁ దీర్చి
అఖిల యోధులు నారికేళాసవములు
అమల యశమటు లాకంత మానిరపుడు. 42

వెడలి ధర్మంబుకోసమై విశ్వవిభుఁడు—
పట్టుకొనఁబడి విడువంగఁబడినయట్టి
విభుఁడగు మహేంద్రనాథుని విజయలక్ష్మి
లాగుకొనెఁగాని భూమిని లాగుకొనఁడు. 43

ముగ్గిపండ్లగుత్తులు ద్రేలుపోఁకచెట్ల
బారుల యొయారపు వార్ధితీరవీథిఁ
బడి యగస్త్యుఁడేగిన దిశాప్రాంతమంత
కోరపండనె సులువుగఁజేరి గెలిచె. 4

మదపుటేనుంగు మదముల బరిమళించి
రంజిలెడి సైన్యంభట విహారములచేత
పెడఁగులపాటు తొయ్యాలిఁగావేరి నతఁడు
కడు సరిత్పతి యనుమానపడఁగఁ జేసె. 45

విజయమొందఁగోరి పథంబు వెంట నడచు
రఘు నరపతి సేనలకు – మిర్యాల చేల
పొదరి మెగిరెడి హారీత విహగతతులు
వెలయు మలయాద్రి చరియల–విడిదులయ్యె 46

వాజుల ఖురంబులకుఁ బ్రింపఁబడె నలిగిన
యేలకులతీవియల నుండి యెగిరెపదుచుఁ
నేలకుల పొడులు తమకు నీడయైన
తావిగల మత్తగజగండ తలములంటె 47

పాములవి చుట్టుకొన నొక్కుపడినచోట్ల
మంచిగంధపు మొదళల–నుంచఁబడిన
యేనుఁగుల మెడగొలుసు లవేమిజాఱ
నప్పిం గాలిగొల్సులు త్రెంపినప్పటికిని. 48

దక్షిణపు దిశన్ సూర్యప్రతాపమైనఁ
దక్కువయిపోయి సహియింపఁదగినదయ్యె
ఆ దిశనె రఘువు ప్రతాపమధిక మగుట
సైపలేరయ్యెఁ బాండ్యదేశాధిపతులు. 49

తామ్రపర్ణినదీ సంగతంబయైన
యుదధిని నేర్పుహూర్పు ముత్యాలసరము

వారాసంగిరి రఘు కాళ్లపై నిలుచుచు
ప్రోగుపెట్టిన తమకీర్తిఁబోలె నవుడు. 50

తరుణచందనసుందర తటములొప్పి
ఆ దిశకు స్తనంబులువోలె నలరుచున్న
మలయదర్దురాద్రులపైని లలితగతుల
స్వైరముగ విహారమ్ములు సలిపి సలిపి. 51

దూరముగ సముద్రము వీడి తొలఁగియున్న
సహ్యపర్వతము నసహ్యకీర్తితోడ
అంబరము దాయు ధరణి నితంబ మట్లు
రఘువు లంఘించె వీడంటు ప్రథితబలుఁడు 52

అవలఁ బాశ్చాత్యుల జయింప యత్నమూని
కదలు నాతని సైనికగణముచేత
అల్ల బలరాముచేతఁ ద్రోయంగఁబడియు
నబ్ధి సహ్యాద్రిఁ గ్రుమ్మెనట్లుతోఁచు. 53

భీతిచే భూషణంబులు వీడిపైచు
కేరళ స్త్రీల యలకలఁ గెరలుచున్న
సైనికోద్ధూత ధూళిపుంజంబు విపులఁ
గుంకుమ రజంబునకు మారు కొమరుమిగిలె. 54

మురళా నది మారుతము లె
గురఁగొట్టు మెయిఁబడు మొగలికుసుమ రజంబుల్
నరపతి భటకంచుకముల
వఱలె నయత్నముగఁ జల్లఁబడు బుక్కాయై. 55

త్వరగ పడగెత్తి తిరిగెడి తురగసేన
గాత్రముల గొణిగి ధ్వనించు కవచతతుల
గాలికల్లాడు తాళవృక్షాలతోట
నల్లలాడు నాకులచప్పు డణగిపోయె 56

పొడవు ఖర్జూరి వృక్షాల మొదళులందుఁ
గట్టఁబడు మత్తగజముల గండపాళిఁ
బొడలు మదముల తావులన్ మునుకొనియెఁ
దుమ్మెదలు సురపొన్నలన్ ద్రోసివైచి. 57

రాముఁ డనఁగ సముద్రుండు ప్రమద మంది
మునుపె యవకాశము నొసంగెననుచు వింత
యిప్పుడా తన ప్రాంత భువినున్న నృపులమిషను
రఘు మహారాజు కిచ్చెఁ గరంబు నతఁడె. 58

ఒరసి మత్తేభదంతాలయులులు చెక్క
నృపతి విక్రమక్రమము చిత్రింపవెలయు
నా త్రికూట పర్వతమునె యచట రఘువు
గగనమంటు జయస్తంభముగ నొనర్చె. 59

ఇంకఁ బారసీకులను జయింప నాతఁ
డెట్టె ప్రటిమెట్టిమార్గముఁ బట్టి వెడలె
ఇంద్రియాఖ్యా శత్రులను జయింప యోగి
తత్త్వవిజ్ఞానమును బట్టి తరలినట్లు. 60

అతఁడు యవనకామినుల ముఖాంబుజముల
సోకు మధుమదమ్ములనైన లేక పోయె
చెందొవల మోముల వయినిజిందు లేత
యాతపము నకాల ఘనోదయమ్ము వోలె. 61

వాజి బలమెప్పు పాశ్చాత్యపతులతోడ
కొమ్ముబూరాల మార్మ్రోగు ఘోషవలన
శత్రుబలముల యునికిని స్పష్టపఱచు
దుమ్ము నఁటికిఁ దుముల యుద్ధమ్ము జరిగె. 62

గడ్డములు ప్రేలు మీసముల్ గలుగు తలలు
భల్లములచేత ఖండించి బయటఁ గప్పె

తేనెటీగలు ముసరెన తేనెపట్లు
భూమి వయిఁ గప్పు చెలువొప్ప భూవిభుండు. 63

వావఁ బ్రతికిన వారు తచ్ఛరణుఁ బొందె
టంకెఁ దమకిచ్చెయంబుల నప్పుడె తీసి
ఆ మహాత్ముల కోపంబు లనవరతము
కల్గఁ జూపె ప్రతిక్రియ గలవిగాదె. 64

పలుమహార్ఘ్యపుఁ జర్మముల్ పఱచినట్టి
గుచ్ఛమౌ ద్రాక్ష పందిళ్ల క్రిందులందు
భటులు ద్రాక్షాసవమ్ములు బహుతరముగఁ
గ్రోలి విజయశ్రమమును బోఁగొట్టుకొనిరి. 65

అవల రఘుమహారాజు దీప్తాంశుఁడట్లు
శితశరములచేఁ గిరణాలచేత వోలె
ఉత్తరదిశాధిపతుల రసోత్కరము
ఉద్ధరింపఁ గుబేరుదిశోర్విఁ జేరె. 66

సింధుతీరాన దొర్లుటచేత నృపుని
గుఱ్ఱములు పథిశ్రమను బోఁగొట్టుకొనుచుఁ
జూలుసందంటుకొను కుంకుమాలు రాలఁ
దనువు నిట్టులు దులిపికొనియె నంత. 67

తమదు భర్తలపైని విక్రమము చూచి
ప్రథిత హూణుల యంతిపురంపుస్త్రీల
చెక్కిళులపైని పాటల చిత్రరచన
నేర్పునవియయ్యె రఘు చేతినేర్పులచట. 68

ఆజిఁ గాంభోజు లతని వీర్యమును సైప
శక్తిహీనులై మత్తగజాలఁ గట్టి

స్నేహముమీరంగ సంకోలవృక్షవితతి
చేలతోపాటు వంచిరి తమదు తలలు. 69

వారి యుత్తమాశ్వంబుతోపాటు మిగుల
మురిగ ఘనరాజిత యుహాయనాంగములుగ
మాటిమాటికి గోసంపత్ప్రవృత్తి చెదరె
గాని చెప్పుమంతేని గర్వాగములు. 70

వెలిగి యాతండచట సర్వంబులముతోడ
చెప్పదో పర్వతప్రపదమున్న హిమవదద్రి
శిఖరములనెక్కె వెంచె దప్పిఘరములను
హారయఘురోద్ఘోష ఘనగైరి కానతతుల. 71

సైన్యములను గమనించు కత్తిగలుగు
సింహములు గుహలందుండి సేనఘోష
వినిపించి మెడవెనుకకు ద్రిప్పి
చూచె, వాని సింహావలోకనము వెలుపు. 72

మధ్వి భూర్జపత్రాల మర్మరధ్వనులు
వినుపించుచున్, బొంగువెదురుల శ్రావ్యగీతు
లాలపించుచు గంగోదకాల దడిసి
రఘుని సేవించె పవనముల్ సకలవిధుల. 73

సైనికులు సురపొన్నల ఛాయలందు
గూడుచున్న యా మృగనాభిసౌరభముల
బరిమళించునోడిగల బాపలకలందు
గాత్రములు వ్రాల్చి విశ్రాంతిగాంచిరెలమి. 74

సరళ వృక్షాల దగులు, - గజాల మెడల
నొలుసులందు - దప్పుమనియెడి వెలుగుకాసల

వెలుఁగు నోషధులవి రాత్రివేళలందు
చమురులేని దీపములయ్యె స్వాపమదికి. 75

రఘువు విడిసి విడిచిన స్థలంబులందు
మెడల గొలుసుల రాపిళ్ల పెడలు చర్మ
గుబురుగల దేవదారువుల్ దరుల దడుగ
వ్యాఘ్రములకుఁ వెల్లు నృపద్విపాంసమెత్తు. 76

బాణములు భిందిపాలముల్ బండరాళ్ళ
నొండొకటి ఢాసికొనుచు నిప్పులెగయ వెడల
బోడు గిరిజన గణములతోడ నచట
రఘువునకు ఘోరమౌ సంగరంబు జరిగె. 77

అతఁ డుత్సవసంకేతు లనెడు వారి
యుత్సవము విసర్జించు మర్త్యులనొనర్చి
కిన్నరులచేతఁ బాడించె విన్నపమున
తనదు బాహుజయోదాహరణము నపుడు. 78

వారు చేయలఁగానుకల్ పట్టియుండఁ
రాజుచేత హిమాద్రిసారంబు మఱియు
హిమశిఖరిచేత నా రఘునృపతిసార
మొండొరులచేత జ్ఞాతమై యొప్పెనపుడు. 79

వాసిఁగలఁచఁ గాంచి యశోరాశి నచట
నుంచి యప్పుడు హిమగిరి నుండి దిగియె
రావణుఁచేత దరిఁగదల్పంగఁబడిన
హిమగిరికి సిగ్గు గలిగించనెంచి పోలె 80

నృపతి లౌహిత్య నదిఁ దాటంగఁ గాంచి
అచటి ప్రాగ్జ్యోతిషేశ్వరుం డదరిపోయె

రఘుని కరులకుఁ గట్టుకట్లుగఁ దనర్చు
తుంగ కాలాగురుతరులతోడ నపుడు. 81

భానునడ్డి ధారా వృష్టి పడకముందె
యుద్ధనము చేయుమనె, పైకి తొలఁగలేమి
నతని రథపథోద్ధిత ధూళినేని నవటి
నృపతి సైపలేఁ డిక సేననెట్లు సైచు 82

ఇంద్రునంతటి వారిని విక్రమమునఁ
గెలుచు రఘుఁ గామరూపేశుఁడిల మదించి
గండముల మదము స్రవించు గజగణంబు
నిచ్చి పూజించె, నప్పుడు దేనినిట్టు గెలిచె. 83

కామరూపేశ్వరుఁడు రఘుక్ష్మాధవేంద్రు
హేమపీఠాధిదేవతయై మఱెడి
పాదముల ఛాయ నర్చించెఁ బలువిధముల
రత్న పుష్పకృతోపహారములచేత 84

ఇట్టుల జయశీలుఁడౌ రఘునృపతి దిశల
గెలిచిమరలె, రథములచే క్షితినిపైకి
నెగుర గొట్టఁబడిన ధూళి నృపతివితతి
ఛత్రములులేని తలల విశ్రాంతిఁ గూర్చె. 85

అఖిల ధనములు దక్షిణయైదనర్చు
విశ్వజిత్తను యజ్ఞమా విభుఁడు చేసి;
ఇలను సజ్జనులకు మేఘములకుఁబోలె
ధనము లార్జించుచుండుట త్యాగమునకె. 86

అమితర్వాతను బూర్తిచేసి రఘురాజావిశ్వజిద్యాగమున్
భట మంత్రుల్ సఖులై చరింపఁ బెనుకానుకల్ ప్రీతి భూపాళి సే
వ్యుటన్ వారి పరాభవవ్యథల విచ్చుల్ చక్కఁ జల్లార్చి, యా
ప్పుటినుండో ప్రియబెంగ సుసహ్య నృపులన్ బంపించె వారింపఁ గా. ॥7

పతి వీడ్కొలిడఁ గేతు చక్రజలరు ద్వ్రజాద్రి రేఖోప సంకో
భిత సమ్రాట్పదముల్ ప్రసాదముగఁ బృథ్వీపాలకుల్ స్వీకరిం
చి తదాజ్ఞన్ సెలవంది యేగితిజిన్ జేమోడ్చ ప్రవేశ్యన్ శిరస్
స్థిత మాలాచ్యుత మౌ మరందములచేఁ జిత్రింత్రు గౌరద్యుతుల్ ॥8॥

ఇది

రఘువు దిగ్విజయ యాత్ర

అను

చతుర్థసర్గము.

రఘువంశలహరి

అయిదవ సర్గము

కౌత్సుఁడు గురుదక్షిణకై రఘువదరికి వచ్చుట

ఏమియును గోశమందు శేషింపకుండ
విశ్వజిద్యాగమున ధనంబిడిన రఘుని
చేరె, వరతంతు శిష్యుఁడౌ కౌత్సుఁ డరసి
యాచింపఁదలచి; గురుదక్షిణార్థ మరిగె. 1

పసిఁడి పాత్రలుండమి మట్టిపాత్రయందు
నర్ఘ్యముంచి యనర్ఘ శీలాఢ్యుఁ డగుచు
యశమువేఁ బ్రకాశించి శాస్త్రప్రకారు
నతిథి నతిథిసేవకుఁడెదు రరిగె రఘువు. 2

ఆ తపోధనున్ మానధనాగ్రవరుఁడు
శాస్త్రవిధిఁదెల్సి పూజించె శాస్త్రవిధిని,
ఉచితమగు నాసనమునఁ గూర్చుండఁబెట్టి
కృత్యవిదుఁడౌచుఁ గేల్మోడ్చి యిట్లనియె॥ 3

“మంత్రకర్తలౌ ఋషులలో మాన్యుఁడైన
నీ గురువు కుశలమే కుశనిశితబుద్ధి!
ఎవనికడ జ్ఞానమెల్ల నార్జించినావొ
తపనునుండి లోకంబు చైతన్యమట్లు” 4

ఇంద్రునికిని ధైర్యంబు లోపించునట్లు
మనసుచే వాక్కుచేతను తనువుచేత

తేప తేపకు ఋషిచేయు త్రివిధతపము
లనఘ! విఘ్నాల వ్యయమయినవుగాదె! 5

కోడెలనుగట్టి సరిచేయు పాడిపసులఁ
గన్నబిడ్డలతోఁ దేడ గనక పెంచు
శ్రమను బాపు నాశ్రమవృక్షముల పెట్టి
పెనుతుపాను లోనగుబాధ లెనయవుగద! 6

క్రియలకగు సమిల్ కోటికి భక్షించి పాడు
చేసినను వత్సలత మునుల్ చేయరెదియు
తమ మొగముల బొడ్డులూడఁగఁ దనిసి పెంచు
లేళ్ళ సంతతి కేబాధ లేదుగాదె॥ 7

స్నానసంధ్యాదికములెందుఁ జలుపుమంద్రొ
పితరులకెయ్యఁ దర్పణము లిప్పించఁ బడునొ
యంచు షష్ఠాంశిత సికతలుంచు నెచట
నట్టి తీర్థోదకము భద్రమౌనుగాదె. 8

వేళకేతెంచు నతిథి సేవింపఁ దగిము-
తనువు నిలఁబడ హేతువై —వనినిదొరకు
నివరి ధాన్యాదులను వచ్చి కవిని పక్షి
పోవు లాదిగ భక్షించి పోవవుగద. 9

ఋషి ప్రసన్నుఁడౌచు నుపదేశించి విద్య
సంటికింబోవుట కనుమతించెఁ గదవె
సర్వులకు నుపకారంబు సలుపఁదగిన
యీ గృహస్థాశ్రమము పొంద నిదియెయదను. 10

నీదురాకచేఁ బూజ్య! సంతృప్తిగొనదు
స్వాంతము త్వదాజ్ఞ చేయ నుత్సాహపడును
గురునియాజ్ఞ వచ్చితే లేక కోరికవె
నను బ్రసాదింపవచ్చితే వనమునుండి.॥ 11

[illegible] ఘనమైన యజ్ఞమందు
[illegible] హోమంబు, యుదారమైన
[illegible] స్వారాజ్యసిద్ధియందు
[illegible] గొప్పఁ దనియె నపుడు॥

[illegible] యెవరి ధర్మమని తెలియు,
[illegible] ప్రజ పెట్టు లబ్ధ
[illegible] రాజ్యంబు వెలుగ నెట్లా తమస్సు
[illegible] దినరాఁగలదు

[illegible] ధర్మ మీ వంశమునకె తగును
[illegible] నీ పరాక్రమింపు
[illegible] మహాభాగ! యర్థినగుచు
[illegible] మాత్రమే బాధపడుచు నుంటి॥

[illegible] నీవు యజ్ఞంబువలన
[illegible] విదెంత తగును
[illegible] ప్రాప్తుడన్ తఱిగి కళలు
[illegible] మేల్. వృద్ధికంటె శశికి॥ 1

[illegible] ధనముకంటె [illegible]
[illegible] గురువుకై ధనమింకొకెడ యత్నింతు
[illegible] బూరిగా నీళ్ళు కురియు
[illegible] గోరదు చాతకమును॥ 1

[illegible] నింతమాత్రమె పల్కి యరుగఁబోవు
నా మహర్షిశిష్యుని నప్పుడాపి రఘువు
“[illegible] ప్రాజ్ఞ! నీ వీయవలయు
నెంత నీయవలె” నని ప్రశ్నించె నతని 1

విధి విధానముగా యజ్ఞమది పొనర్చి
గర్వము నతినివేశంబు గనక యెపుడు

కరము వర్ణాశ్రమములకు గురువయైన
రఘువునకు విచక్షణతఁబల్కె బ్రహ్మచారి॥ 18

విద్యలు ముగించి ఋషికడ్డు వినయమొప్ప
నెంతొ గురుదక్షిణ గొనఁ బ్రార్థించినాను
అపుడతఁడు చాలసేవు నేసితిగ శ్రద్ధఁ
జలిపిన యుపచారము భక్తిఁ దలఁచె ముందు॥ 19

అట్టులయినను నిర్బంధపెట్ట గురుని;
అలిగి "ధనహీనుఁడను నేను" ననెడిమాట
గనక పదునాల్గువిద్యలు గఱపఁబట్టి
ధనము పదునాల్గుకోట్లు తె మ్మనియె గురువు॥ 20

అర్ఘ్యపాత్రనుబట్టి రాజనెడుపదమె
మిగిలియున్న వానినిగ నిన్ మిగులఁదలఁచి
గురున కీఁదగు ధనముతక్కువదిగాదు
కాన నిన్ను నిర్బంధింపఁబూననిపుడు। 21

ఇటుల ద్విజరాజువలె వెల్గు నృపుని కపుడు
వినుత వేదవిదుఁడు నివేదనముచేయ
నఘమునుండి మరలు నింద్రియములుగలుగు
నఖిల లోకైకనాథుఁ డిట్లనియె మరల। 22

"శ్రుతములయంతు గన్గొనిన శ్రోత్రియుఁడున్ గురుకోస మర్థియై
వతి రఘుచెంతకేగి తన వాంఛితముల్ ఫలియింపకుండుటన్
ఇతర వదాన్యుదగ్గఱకు నేగె" నటంచు జగంబులోన నీ
గతి నపవాదు నాపయిని గల్గకపోయెడుఁగాక యుత్తజిన్ 23

ఈవు పూజ్యమౌ నా యగ్నిగృహమునందు
* నాలుగవయగ్నివలె ఘనుండవయియుండు

* గార్హపత్యము, దాక్షిణాత్యము, ఆహనీయము అని యజ్ఞియమైన యగ్నులు మూఁడు.

రెండొ మూఁడో దినములు సైరింపుపూజ్యా!
నీకొఱకయి సాధించి యత్నించిచూతు॥ 24

ననఁగ నమ్మెయుని రఘు నమోఘమగు ప్రతిజ్ఞ
విశ్వసించి యగ్నిగృహాన విప్రుఁడుండె
ఇఁక రఘువా యుర్విలో సారమేమిలేద
యని తలఁచి కుబేరునినుండి గొనఁగఁగోరె. 25

గురు వసిష్ఠుండు మంత్రించి యరదమునయి
నీళ్లుచల్లు ప్రభావాన నింగి జలధి
నద్రిపయిఁ దద్రథమునకు నడ్డలేద
యనిల సఖుఁడై విజృంభించు ఘనుఁడనట్లు. 26

విదపఁ బ్రయత్నుఁడై మునిమాప్ర క్రమమునయుని
నస్త్రములమించి రఘువిభుండటఁ బరుండె
లీల సామంతరాజుమవోలె ధృతిని
నిట్టె కైలాసనాథు జయింపఁగోరి॥ 27

కోశాగారమునఁ గుబేరుడు పసిఁడివాన కురిపించుట

ప్రొద్దుటఁ బ్రయాణమున కభిముఖుఁడైన
రఘున కాశ్చర్యమునఁ గోశరక్షకభటు
లరుగుదెంచి కోశముమధ్యఁ "గురిసెఁ బసిఁడి
వాన మింటినుండి" యనుచుఁ బలికిరపుడు. 28

పిదప నెదురింపఁబోవు కుబేరునుండి
శాపరంబగు బంగారురాశి వచ్చె
పెంచి రఘువు కౌత్సుని, కెల్ల నిచ్చివైచె
వజ్రమునఁ గొట్టఁబడు మేరుపాదములు॥ 29

వారి నిద్దరను నయోధ్యాపౌరులెల్ల
మికిలి యభినందించిరి యక్కజపడి
గురునకీడుదాని కెక్కువగోరఁడర్థి
నృపుఁడో యర్థికోరినదానికెక్కువిచ్చె॥ 30

వేయిమొంటెలు బంగరులు మోయఁ దగిన
ధనము ప్రీతినిచ్చిన రాజుఁ దనిపిపోని
నడుమువంచి మ్రొక్కి రఘుఁ గేల్ దడవి తట్టి
బయలుదేరుచుఁ గౌత్సుండు పలికెనిట్లు 31

"మంచి నడవడిలో నున్న మనుజపతికి
నీకు ధర కోర్కెలీడుటలో నేమివింత
నీ ప్రభావమ్మెతె నచింత్యనీయమనుమి
వలన దివంబె నీ కోర్కెఁ దీర్చెఁ గాన.

ఎల్ల శ్రేయస్సులొంది వర్ధిల్లు నీకుఁ
కొందు కోఁదగిన పుత్రుకైన కాన
నెన్నఁదగునిన్ను నీతండ్రి గన్నయట్లు
నీ గుణములఁ బోలిన పుత్రు నీవు గనుము॥" 33

అజుని జననము

ఇటుల విప్రుఁ డాశీర్వదించి పతిని
గురువు వరతంతు దగ్గరకరిగె, నింక
విప్రు దీవనన్ సుతుఁ గనెన్ వేగఁ బతియు
సవితచేత లోకము ప్రకాశమును బోలె॥ 34

రఘునిదేవి బ్రాహ్మ ముహూర్తంబునందుఁ
గాంచె సుతుఁ గుమారస్వామి మించువానిఁ
గనుక బ్రహ్మం బుపేరనే జనకుఁ డప్పు
డాత్మజునికి నజుండని యాఖ్య పెట్టెఁ 35

అదియరూపము నదెతేజ మదియ వీర్య
మదియ సహజసిద్ధౌన్నత్య మదియ గుణము
ఇతయుఁడుడై కాఁడు సుతుఁడు స్వహేతువుండి,
దీపముననుండి వెలిగించు దీపమట్లు। 36

విద్యలు గురునికడ యథావిధిగ నేర్చి
యౌవనంబడుగిడ నెక్కువందమొలుక

నజునిఁ గోరియు లక్ష్మి సుర్వ్యాజ్ఞఁ గోరె
ప్రౌఢురాలగుకన్య పిత్రాజ్ఞఁ బోలె. 37

అజుఁడు స్వయంవరమున కేగుట

విదర్భను క్రథకైశికదేశవిభుఁడు భోజుఁ
డిందుమతియను తనదు చెల్లెలి స్వయంవ
రమునకజుని నాహ్వానింప రఘునికడకు
నుత్సుకతతోడ హితు, దూతనొకనిఁ బంపె॥

మెచ్చఁదగిన సంబంధము వచ్చెననుచు
తనయునకుఁ గూడఁ బెండ్లీడు దరిసెననుచు
పార్థివుఁడజుని సేనతోఁ బాటుపంపె
ప్రథిత సంపత్తిని విదర్భరాజధానిఁ॥ 39

రాజబిడారాల నడుమ వారమ్ములమర
జానపదు లిమ్ముకొన్గలన్ గానలందుఁ
గాక పలుచోట్ల నజుని మార్గంపువిడుదు
లుపవన విహారసమములై యుల్లసిల్లె॥ 40

నర్మదాతటాన జలకణాలఁ దడిసి
గంధవహులు కరంజ వృక్షముల కాటు
గజపునెడకేగి ధూళిధూసరవుఁ గేతు
లమరు సైన్య మజుఁడు విడియంగఁ జేసె॥ 41

పిదపఁ బైఁ జుట్టు ముసరి తుమ్మెదలగుంపు
లవఘటకై నీటఁ గరి మున్గెననుచు దెలుప
జలము మదధారఁ గడుగ, స్వచ్ఛంపుఁ జెవులఁ
లొప్పు నొకవనగజ మేటినుండి లేచె. 42

గైరికపురంగు పూర్తిగఁ గడగఁబడియు,
నెలియూర్ధ్వరేఖలఁ జిత్రమౌను. శిలల
బావి మొద్దుబారిన దంతపాళి బుక్క
పద్గిరి గజవప్రక్రీడఁ బ్రకటపఱచు. 43

కొండవంటి యేనుఁగు నాముగు త్రిపుట్టఁ
బొట్టితో లాగుచు బిడపగట్టు పోరె
అంతకుపముందె యేన్గుపై నములంమల
గొట్టి బటియేపి వెల్లువ గట్టుఁడాకె 44

ఒంటి యూ యేన్గుకటభిత్తు లుదకమందు
స్నానమొనరింప మదపు వర్షమున మించు
దుర్దిన శ్రీ క్షణమణంగెఁ దొరగఁ గాని
మరల వన్యాతటిగజాల నరసి పెరిగె॥ 45

ప్రాలునేడాకరఁటి పెట్టిపాలువోలెఁ
గమువగు ప్రవాహమొప్పు తద్గజమదంపు
వాసనను సైపలేక తద్బల గజాలు
మావటులు నాప నాగకంజడుగు తీసె 46

కళ్ళెములు త్రెంపి వడి దురగములు పాఱ
అరదములు విఱిగి తల క్రిందగుచుఁ బోవ
వనితలను గావ యోధులు వ్యాకులింప
బలములిబిరాలఁ గల్లోల పఱచె గజము 47

రాజు లడవియేన్గుపు బంపరాపడంచు
విస్మయముఁ ను వచ్చెడి యేన్గు వెనుక కేగ
వేగ నతిదీర్ఘముగ విల్లు లాగకుండ
నమ్ముచేఁ గొట్టెఁ గుంభస్థలమ్ము నందు 48

గజము చెప్ప తిర్పంతనే గజముయావు
విడిచి సైన్యము గనుచుండ విస్మయముగ
మహితమౌ కాంతిమండల మధ్యమి నిలిచి
గగనమునఁ జరించు మనోజ్ఞకాయమూనె 49

తన ప్రభావముచేఁ గల్గ తనుసుమాలు
తెచ్చియర్జునిపైఁ గుర్సి వినమ్రుఁడయి

దంతకాంతులచే మంజు దీప్తి గలుగు
నాదేమి తెల్పుదు విన్నదనిమె వాగ్మి ౫౦

సాటి మునుల మిత్తు మతంగముని శపించ
ఉంటిచేత మతంగ మహాంబిరాము
నాడు ప్రియుడ ర్భు నాఖ్య గంధర్వవిభుడు
నసుడు ప్రియంవదుండని నన్ జనములండ్రు ౫౧

నాం ప్రసన్నుడైన నే ప్రార్థనలు కొనగ
దము మహర్షి స్వాంతము మార్దవము బొంద
నిప్పు నెంత కౌరి జలము శీతలమగును
బల్లవమె జలంబునకును సహజ గుణము ౫౨

విష్ణువిష్టాంకు వంశీయు నృపతినుండు
బాణముఖమున నీదు కుంభస్థలంబు
భిన్నమొనరించుననాడె వేగ నీవు
నీ మహిమను గాంతు"వని లపోనిధి వచింప ౫౩

చాల కాలము నుండి దర్పనము కోరు
నాకు ఎలిమి శాపాంత మొనర్చినావు
నీకుగ ప్రతిప్రియము చేయనేని నేను
నా పదప్రాప్తి వ్యర్థమౌ సదవరేణ్య ! ౫౪

సఖ! ప్రయోగోప సంహారనిఖిల మంత్ర
వారి సంమోహనాఖ్య గాంధర్వ మస్త్ర
మిదిగో! కొనుమయ్య, దానిచే హింసయుతికి
గలుగదు ప్రయోక్తకౌ జయంబు కరగతంబు ౫౫

నన్ను, గొట్టితి వని సిగ్గొనర్పు: కేల
మునుగ గొట్టుము ననుతో క్షణమునుండి
నందుచేత ప్రార్థించు నాయందు నీవు
న ఎ ఎనెటి కరో రక్షామునుషడ యుకయ్య ! 56

నదియని పవిత్ర నర్మదా స్వచ్ఛ జలము
నాచమనముచేసి నృపసోమ, తస్త్రపితుఁడు
శస్త్రమును గ్రహియించె కాషాంత మొందు
నతని నందిని యుత్తరపు దిక్కభిముఖుఁడయి 57

వారిలో నిల్లు వారికి దైవ వరతఁ
గారణముతేక యను నఘుడౌ వారిలోన
నొకఁడు పై బ్రదిక్షోద్యానమందె నింకఁ
నదిరియుఁడు సురాష్ట్రంపద్వీపప్ఫఁజేరె, 58

ఆతఁడు పుణ్యసమేవము చేసినట్లు తెలిసి
అతని రాకచేత మహాప్రహర్షమొంది
ఆ దివర్ప్రు రాజెమడుగన జానికరిగె
నరినవీచి నముద్రుఁడు కలికిఁబోరె 59

నృపతి నాగంతుకునిగ, గృహేమనిగను
నజుని బ్రజలెల్లఁగలిసి మెల్లనకొనెదరో
యుడు పుతిఁబ్రవేశపెట్టి రా జానిగొలెనె
తానుముందేగి వంగి త్రిమస్తగించి 60

అధికారాల నియుక్తులౌ పురుషులౌ యున్నాన్ బ్రముకులు చూపింపఁ, దూ
ర్పు దిశాద్వారము ప్రక్కల వేదికలపైఁ బూర్ణాంబు కుంభంబు లొ
ప్పుచమై యొప్పు * విమాత్త్వరాజగృహమున్ బ్రీతిన్ రఘుప్రాతిలి
ష్ఠ్యాదకాయోగ్యంపదజుంటు చొప్పఁ; దడవ ప్రాయంబు మాటంతయున్ ॥ 61

ఆదేశంబు స్వయంవరంబునను రాజౌఘంబు రావించి యుం
దాదేయంబు సుందరంబయిన కన్యారత్నమున్ బొందఁగా,
బ్రాథేయంపడునట్లుగున్ దెలిసి తద్భావావబోధంబుచే
గ్రోధం బొందుప్రియన్ జలెన్ జివరకెట్లో నిద్రకఁటంబవెన్ 62

---

* తూర్పు వైపున స్వయంవరమునకై కొటవెలుపల బ్రత్యేకగా నిర్మిం
చిన భవనమును అర్జునుఁడు ప్రవేశించెనని భావము.

చని భూషల్ ఘనసీమరాజములపై(బెక్కేళ్ళపై రాయ(గ్రాం
ముక్తపాన్పులమనమ్ములన్ దాటి పై(బూరిల్ పడన్ మీయ పా
క్షిక్షుప్తుల్ మనవేన వేసరవు మేల్ మేల్ ప్రయ్యలం బాడుమన్
నవనమ్ముల్ వలచంద మాగధులు హాహాప్రేమ మేల్ ప్రల్లదా॥ 63

నమిమేగన్ మతిమందమందమ ప్రముఖా: ఉల్లల నన్ పదు; లో
న మహాకారము రెండుచేతుల విభక్తిం బయ్యె నాప్రస్మృవే,
తముందేన్ నిమిరింపమంద నాదెదన్ దాల్పున్ భవద్గాత భా
రము; నింజాత్రైలవనిప్పు మా ఘనవ భారం వీప్తద ల్పున్ వదన్॥ 64

నిద్రదప లొంగి నర్గానమ నీప్రుప; నీమెడనుప్పు రత్నప్రున్
ము ద్రపపిండంమలడ్స నిఱ(బొగ్రైమ ఫంచితనాయకం బటెన్,
ఫ ప్రదతకై వినోదము గానగా ప పంచుదు(మన్ దిగంతనం
మ ప్రుమిబి(బొంది త్వాన్ముఖ వికా_నమన న్పరియుండె(గాంచుమీ, 65

లక్ష్మిపై నందనా వృద్ధుల్లార వలన
మొనలు మృదుతారక గం నీపేరిన్పు
తిడగు తుమ్మెద లోనున్న సరసిజమ్ము
వెంటనే రెండు నొందా పి వంటి పమ్మె 66

నీ ముఖ సమీర సహజ పరిమళము ప
వరసురభినొంద(గోరి ప్రభాత పడుతు
పదుల ముచికనుండి వడిన విరి హరించు(
దరిజీ కిరణాల విచ్చు పద్మము ప్రబలించు॥ 67

పొద్దు యెఱుపైన-బెట్టుటపుక్కి(బడిన
పులు కడుగు హారమణి(బోలు తెలుపు మంచు
శ్రేష్ఠ పదమొందుట నధరోష్ఠమున మెఱయు
దంతమృణుల త్వన్లీలాస్మితంబు(బోలు॥ 68

కాను(డు ప్రతాపు(డెంతలో(బయికిరా(డొ
అంతలో ననూరు(డు మాపె నంధతమసు

అనిన విని! ముందుగ నీవ యడుగుమంద
క్రియమ్ము నీవిత తనంతటఁ జంపుకొన్నా. 69

రెండవ ప్రహరంబుఁ దొర్లి నిద్రించి, ప్రొద్దు
వాలిగొలుసు లాగుముఁగదల్ మేలుకొంచు
పవన తేమొండ రాగంబువంన వాని
పంతములు, ప్రద్దతో ధాతుతమంబుఁ బోయు॥ 70

వేష్టమయిన దేరాల బంధింపఁబడిన
పాటలకాశ్యములు నిద్ర పొబఁద్రోచి
నాన నేత్రః వక్త్రోష్మచే నాటఁబడిన
మెరుటి సైంధవ ఖండాల, గుదించఁబడుమ॥ 71

వాడిన పూల కానుకలు ధత్తిని వీడుచుఁ బ్రాక్ప్రభఁగాఁ బడెన్
వేడుక స్వీయరశ్మి పరివేష వికాసము వీడె దీపికల్
పోతిమి మా ప్రమోదములఁ బూర్ణము లై నవమో విభంగలంన్
ప్రగ్గ వగ నీ శుకం బునరించి పలించుచు పంజరంబునన్॥ 72

అని రచియించు సూక్తులను నాప్తులు వందిసుతుల్ స్తుతింప నెం
మనె నిరుపం ద్విజుయించు శయనంబును వీడి యజుండు తేచె మ
ధ్యను గోను రాజహంసలు ప్రమత్తములన్ బటుతీతి దేసఁగా
నమగతి సుప్రతీకమను హస్తి సురాపగ సైకతంబుఁలన్ 73

పిదప యథావిధి నయ్యెడఁ
బుదయమున నొనర్చఁదగు పోనరిచి యనుత్
ప్పు పెట్ట తగు వేషము గొని
మెదల స్వయంవర గృహాన్ని నృపనభఁజేరెన్ 74

ఇది
అజునిస్వయంవర గమనము
అయిదవ సర్గము

రఘువంశలహరి

ఆరవ సర్గము

స్వయంవరమునకు వచ్చిన రాజుల వర్ణన

అచట రాజోచిత మగు పర్యంకములను
రమణ సింహాసనముల, దేశాధిపులాని
దేవ వైమానికుల వంటి దేవ మాఱ
ఠీవి గల, విభ్రాజిల్ల వసించిరపుడు 1

మదన రతి ప్రతిమాన శోభ
దగ్గ్రహించిన మదన ప్రతికృతి స్వయంవరా
మున నిర్ణీత వరు(గని స్వప్రఫుల
మనసు లిరాజిల సింధుమతిపై నృపులనా, 2

రఘు కుమారు(డంత విదర్భ రాజు చూప
సమతుగా(జేయు మెట్ల పర్యంక మెక్కె
సింగకిశోరము గా(ద్రియుత్తుంగ శాఖ
మనశిలోద్ధత మృగరాజమువలె 3

రంగు రంగుల తివాచి పఱపులు గలుగు
రత్న కంబళ్ళు పఱచు వరాసనముల(
గూర్చుండె, నెమలిపయి(గూర్చున్న
స్కందు పోలిక కాంతుల(జిందు నత(డు॥ 4

రాజుల పరంపరలలోన లక్ష్మి చేత
వెలుగు జలదావళుల మెఱుపు చేత(బోలె
వేలుగతి విభక్తాత్ము(డై వెలి(గె నజు(డు
ద్యుతి విశేషాన దుర్నిరీక్ష్యంబె యగుచు 5

స్వయంవరమునకు వచ్చినరాజులవద్దన 6

ఉత్తమాసనంబులలోన నుజ్జ్వలించు
వేషములు పూని యున్న భూభృతుల మధ్య
రాజిల్లెఁ గడు తేజస్సుతో రఘుసుతుండు
దైవతరులలోఁ బారిజాతమువోలె, 7

నిఖిలనృపతుల విడి పౌరనేత్ర పంక్తి
ప్రథిత రఘు కుమారునిపైని పడిఁగ వ్రాలె
గండు తుమ్మెదల్ పుష్పవృక్షముల విడి
ప్రబల మత్త వన్యేభము కడని బోలె 8

శ్రుత కులమ్ముల్ తెలిసిన మాగధుండు చేరఁ
యజ్ఞ సూర్య వంశీయులౌ క్షాత్ర జగతి
యుత స్తుతింపఁబడుచు నుండ, నగరభూమ
మెల్లఁగ నృపధ్వజముల వ్యాపింపుమంచె

పట్టణోద్యానములలోన వాసమున్న
నెమళు లుద్ధత నృత్యముల్ నెఱపఁ జేయు
శంఖ నాదాల మంగళస్వనము తోడ
దిగ్దిగంతాలమూలల్ ప్రతిధ్వనించె॥ 9

నాల్గు వంకలఁ జేర్చిన, నదులు పాయు
పల్లకి నెక్కి సభకున్ ప్రవర్తనమునఁ
గతిని వచ్చెను కన్య వివాహవేష
మమరఁ, బరిణాంక మధ్య మార్గమున జేరె॥ 10

రాజ దృక్ప్రసరముల చేత లక్ష్యమైన
విమలబాల సృష్టి శ్రేష్ఠమౌ కన్యయయిన
నృపతు లంతరాత్మల తోడ నప్పుడె విడిచి
ఆసనములందు వట్టి దేహములె నిలిచె॥ 11

[illegible] మనో[illegible] [illegible]
[illegible]
[illegible]
[illegible] 1.

1 * [illegible]
[illegible]
[illegible]
[illegible] 1[illegible]

2 * [illegible]
[illegible]
[illegible]
[illegible] 1[illegible]

3 * [illegible]
[illegible]
[illegible]
[illegible] 1[illegible]

4 * [illegible]
[illegible]
[illegible]
[illegible] 1[illegible]

---

1 * చేతితోని, [illegible] (దిష్టి) [illegible] భావము. చేతులు (దిష్టి) రోగము గలవాఁడు [illegible] యుండుమతి [illegible].

2 * నిన్నుఁ గౌఁగిలించు కొందునని రాజభావము. [illegible] పున్నది కానఁ దప్పుకొనుచున్నాఁడని యుండుమతి భావము.

3 * నీవు నాదరికి రమ్మని భూపతిభావము [illegible] ఇందుమతి భావము

4 * నిన్ను ఎడమభాగమునఁ గూర్చుండఁబెట్టుకొని మాటాడుదునని భూపతి భావము [illegible]. [illegible] భావము.

5 * భూషగ విలాసినులు చెవిన్ బూన్పఁదగినే
పొలుపుం బసుపుం దెల్లైన లేమొగలిరేకు
యువ యొకండు ప్రియు వీడుంమున్పై మచితగతుల
చదర తిరుగాడగోళ్ళం జిల్లుంగఁదొడఁగె 5

6 * ఇంకొకండు సరోజమువోలె నెఱ్ఱనైన
స్వాజన్ము దేవల గుంతైన పాణితోడఁ
నెఫ్రబులుంగరఫ్రుంగాంతి. గెరలుచుండు
పాచికలు తీలగ నెగుచిష్టైచె బయుకి. 6

7 * సరిగఁదన చోటు నున్నను స్థానములను
జరగెప గిరీటు మది మెంచి క్ష్మాపుడొకడు
వజ్రపుం బొజ్యద్యుతి ప్రేశ్య ప్రసృసదు
లందుఁ దిరుగు కరము చావి యటనె సర్దె॥ 7

అవల రాజుల వృత్త వంశాదు తెలియంగ
పురుషువలెఁ ప్రౌఢయౌ ద్వారచరి సునంద
రాజునాత్మజను మగధ రాజు దరికి
ప్రథమమునఁ దీసికొనిపోయి పలికె నిట్లు 8

శరణు చొచ్చువారి కతండు శరణమిచ్చు
ధృతి నగాధశక్తి మగధ దేశవాసి
ప్రజల రంజించు పనుల నేర్పరియ సుమ్ము
సార్థకాఖ్యా పరంతపుఁ డనఁగఁబడును॥ 9

5* నీ పయ్యెదల పైనిట్లు నఖక్షతములుంచెదనని రాజు భావము. గడ్డి పరకలు తెంపు స్వభావము గలవాఁడు వీఁడని ఇందుమతి భావము.

6* నీతో నేనిట్లు క్రీడింతునని రాజు భావము. వీఁడు జూదగాఁడని ఇందుమతి భావము.

7* కిరీటమువలె నాపైని నీవున్నను నాకుభారము లేదని రాజు భావము నెత్తిపై చేయిపెట్టుకొన్నవాడు అవలక్షణుఁడని ఇందుమతి భావము

[illegible] ధరపయి వేరె యింద్రుఁడుగాక
[illegible] రాజ్యాధికారమ్ము నితని చేత
[illegible] గహన ప్రదంబు తెసఁగు నైనఁ
[illegible] ప్రాప్తి యింద్రుఁ డితఁడు॥ 10

[illegible] ప్రజాపాలనము కతన
[illegible] రక్షింపుమనుచు
[illegible] పరిప్రాప్తమయిని
[illegible] మందారమాల్యముగఁ జేసె॥ 11

[illegible] గ్రహింపబడ్డ
[illegible] ప్రవేశింప నవుడు
[illegible] మాతఁగోదు
[illegible] శ్రమాలు ఫలించు॥ 12

[illegible] యజ్ఞయూపస్తంభ
[illegible] నింపుకంత
[illegible] (గరిమె మోడ్చి
[illegible] పాడి నడచె॥ 13

[illegible] వారెక మరు మునంద
[illegible] రాజులకి నడిచె
[illegible] మాలమాల మానస
[illegible] రమ్యప్రకర్షకములు॥ 14

[illegible] "కెత్తఁరంగ నృపతి
[illegible] వరంపు ప్రాయముగలాఁడు
[illegible] ప్రాడలు నేర్పు హస్తులంది
[illegible] నైంద్ర భోగమొందు॥ 15

---

* "[illegible]" అను మాటలో సునందకే అనుత్పత్తియున్నదని సూచితము

తరుల యొయ్యారముల మురుపు తీరముపయిని
ముత్యమంత యస్రుల కణంబులను బఱపు
నిత నిచే లాగి దారాదె యెనఁగనట్టి
కాముని వంత ముత్యాలసరుల్ గుచ్చఁబడియె॥ 16

మహజపై రంబు గం సరస్వతియు లక్ష్మి
యుటపురోకపోటనే నిల్చితనియంద
వివేకజ్యాంబో! కాంతి సూనృత ప్రవాక్య
వనరి యోగ్యపై మూఁడవ దానవవుదు॥ 17

ఇంక నింగ భూపతి నుండి దృష్టిఁ ద్రిప్పి
తన మనసుఁ గుమారి జననిసభ నిలికె
ఇతఁడు కోరఁ దగనివాఁడె? యీమె యేమ
యుంగనిదె, లోకమో భిన్నరుచులు గలది॥ 18

అవల నా ద్వారపాలికయగు సునంద
అరులకును సైపరాని యా నరవరేణ్యు
నెంతో దర్శనీయుని జూపె నిందుమతికి
నిప్పుడే యుదయించిన యిందుఁబోలె॥ 19

ఇతఁడవంతి భూపతి మహోద్ధృత భుజుఁడు
మహిత వక్షుఁడు కృశవృత్త మధ్యముండు
విశ్వకర్మ యంత్రముపయి వేగఁ ద్రిప్పి
సానఁబట్టిన సూర్యునిచాయ మెఱయు॥ 20

అఖిల శక్తియౌనితని ప్రయాణవేళ
నెగిరి ముందేగు గుఱ్ఱంబు తెగురఁగొట్టు
రజము, సామంతరాజ శీర్షములమణుల
యరుణ కిరణాలకస్తమయంబు గూర్చు॥ 21

ఆ మహాకాళ తీర్థాన నలరియున్న
చంద్రమౌళికి దరిగవానంబ యుంటఁ

[illegible] బంధకులు [illegible]
[illegible] ప్రియుల [illegible] 22

[illegible] రాజు [illegible]
[illegible] నేత [illegible] గడలు
[illegible]
[illegible] 23

[illegible]
[illegible]
[illegible]
[illegible] 24

[illegible] దెలిపి
[illegible] తగ్గిపోవ
[illegible] గోవులంపు
[illegible] మరల 25

[illegible] లిచ్చె
[illegible] యూపములు పాతె
[illegible] జెప్పఁదమ్మె
[illegible] యోగియపుడు వినవె 26

[illegible] మాత్రఁ జేష్టలుడిగి
[illegible] విదుచుముండ
[illegible] వేధాధిపతికిఁ
[illegible] దియమ్మె 27

[illegible] ప్రతీపుఁడనెడి యుతఁడు
[illegible] పొందె
"[illegible] లక్ష్మి" యని దుష్టాశ్రయమునఁ
[illegible] యూనె [illegible] 28

* ఆజిలో నగ్నిహోత్రున్ సహాయుఁ బొంది
రాజవంశంబులకుఁ గాళరాత్రియయిన
పరశురామునివాఁడియౌ పరశుధార —
నల్గఁ గల్పఁజేసెనుబలెం దలఁచె నితఁడు॥ 29

క్రమమాహిష్మతీ పురప్రాకార జఘన
రశనయౌ రేవనది వేణిరమ్యభుపులు
మేడ కిటికీల యందుండి చూడమన స
లరిన నీ దీర్ఘభుజా నంక లక్ష్మివగుమి॥ 30

ఎంతో ప్రియ దర్శనుండయ్యు నీ క్షితిపుఁ
డిందుమతికి మాత్రము రుచియింపఁడయ్యె
శరదృతువు క్రమ్ముమబ్బు లావరణముడుప
లలిత కళల నిండిన శశి నళినికటులఁ 31

ఉత్తమాచార శుద్ధమౌ నుభయకులము
లందు దీపమై శూరసేనాధిపుఁడయి
యితర లోకములందుఁ గీర్తింపఁ బడుమం
దగు సుషేణుఁ జూచి యనె శుద్ధాంతరక్షి॥ 32

ఇతఁడు యజ్వ నీపకులంపు నృపవరుండు
గుణములెల్ల నన్యోన్యమైత్రిని బొంది
సహజమౌ విరోధము వీడె; శాంతమైన
ఋషుల యాశ్రమమును జేరి మృగములట్లు॥ 33

చంద్రు వెన్నెలలటు తే నృపేంద్రు కాంతి
కనుల కందమై సౌధాంతికముల నుండె
నతని తేజస్సె హర్మ్యాగ్ర మందుగడ్డి
పెరుగు రిపు గృహాల నసహ్యాకరమెయయ్యె 34

---

* నీ మీఁదకు వచ్చిన శత్రులను దగులఁబెట్టుదును "అని ఈరాజునకు అగ్ని వరమిచ్చెనను కథగలదు. (భార. వన. ౧౧౪ అధ్యా.

[illegible] విహారించు కాలమున ఈశ్వర [illegible] సిద్ధాంతకాం
[illegible] గంధముఁ గడిగి క్షోత్రంబాటఁ గాళింది నీ
[illegible] మహాధ్వని [illegible] రోలోన గంగానది
[illegible] సత్రాంతంబు భాసించెడిన్॥

[illegible] వాఁడు గొన్న కాళియుఁడు తార్క్ష్యస్వామి త్రాసాన స్వా
[illegible] మానందమునకై యొసఁగె నట, యావక్షస్థల వ్యాపియై
[illegible] యొసంగు నామణిని నీ వీడంటెదవ్ దాల్పయెం
[illegible] శ్రీకౌస్తుభ ధారి కృష్ణునికి నానన్ గూర్చు వాఁడయ్యెడిన్॥ 36

[illegible] నీ యువపుఁ బతిగా గౌరవించి
[illegible] లో జప్రకృతసుమ పూఁబాన్పు పయిని
[illegible] * చైత్రరథసమ బృందావనమున
[illegible] నీ యౌవనపు లక్ష్మి చూఱఁగొనక 37

[illegible] బొందసిరి శిలాజతు సుగంధ
[illegible] శిలాతలములఁ గూడుచుండి
[illegible] గోవర్ధన కందరముల
[illegible] శిఖిన్నృత్యములఁ గనవచ్చు॥ 38

[illegible] నిచక్రిని నాశిఁబడయు కాంత
[illegible] కార్యా కారెంచి యతని దాటి
[illegible] ము వేరఁ బోవుమ డాయ నేఁడు
దాటి పగత వచ్చిన మహీధరముఁ బోలె॥ 39

[illegible] శ్లిష్ట భుజుని, హేమాంగదుఁడని
[illegible], శత్రు పక్షాల పేరు మావు
[illegible]గోపఁ, జూపి యాద్వారపాలి
పలికెఁ మార్తాండ ముఖియైన బాలతోడ॥ 40

* చైత్రరథము=కుబేరుని యుద్యానవనము

రాజితఁడు మహేంద్రాద్రి సారమున నొప్పు
ఆ మహేంద్రాద్రికి మహోద్ధికనుఁగు భర్త;
ఇతని జైత్ర యాత్రల స్రవియించు మదపు
ఏనుఁగుల మిషను మహేంద్రుఁ డెమరనేగు॥ 41

చాప ధారుల నితఁడగ్ర సరుఁడు, సుభుజుఁ
డల భుజముల జ్యాఘాత రేఖలను దాల్చు,
ఖైదుపడు శత్రు లక్ష్మిల కాటుకైన
కంటి నీటఁబడసెము ధారలు రెంటి కరణి॥ 42

పరియు మంగళ వాద్యాల నూదివైచు
సంద్రద నాదాల నిలుదరిన్ సంద్ర మెపుడు
మేడ కిటికీలఁ గెరటాలు చూడఁ బడఁగ
నిదుర చెందిన యీరాజు నిద్ర లేవు॥ 43

గల గలని తాటి వనులున్న జలధి తటులఁ
బటుల ద్వీపాల నుండి లవంగ సుమము
లీడ్చు కొనివచ్చు పవనము లెవ్వుడు చెమటఁ
బాప నితో విహరింపు పద్మనయన!॥ 44

పెడఁగు టాకృతిచే లోభ పెట్టఁ దగిన
యిందుమతి యాసునందచే నిట్లు లోభ
పెట్టఁబడియు వానిని వీడి పెడలె, నీతి
దప్పులాగ లక్ష్మి విరుద్ధ దైవుఁబోలె॥ 45

అవల నాద్వార పాలికయగు సునంద
దైవరూపు నాగపురేశు దరియనరిగి
ఇటు చకోరాక్షి! యొకసారి యీ నృపేంద్రుఁ
గాంచుమని భోజసోదరిఁ గాంచి పలికె॥ 46

సరములు మురువు లొలికె యంసముల మ్రేల
పరువు హరిచందనము పూసి పాండ్యుఁ డితఁడు

[illegible] రేం మంచిల మెఱుపు వాఁకి
[illegible] దైవాధిపతిని బోలు॥ 47

[illegible] మహాద్రి స్తంభింపఁజేసి
[illegible] ద్రాగి పుక్కిలించి
[illegible] నంతటి ఘనుఁడా శక్యా మైథి
[illegible] మస్త్యాదు నడిగి మెచ్చె॥ 48

[illegible] గర్వాంధుఁడైన
[illegible] దురాప మైన
[illegible] యాహాంద్యుతో సంధి చేసి
[illegible] జయముకయి చనియె మున్ను॥ 49

[illegible] పోజి నీవు
[illegible] క్షమయు వోలె
[illegible] రసమైన
[illegible] దనరఁగలవు॥ 50

[illegible] దట్టపుఁ గొఁగిటఁ జొక్కపోకలున్,
[illegible] కొఁగిలు చందనపాదపాలు, ని
[illegible] పత్రముల తల్పములన్ జెలువారు నట్టి వా
[illegible] సంగముల హాయిచెయిన్ విహరింపఁ గోరవే॥ 51

[illegible] మించినకళ్యాణదేహుఁడితఁడు
[illegible] గోరోచనా గౌరగాత్రవీవు
[illegible] శోభవర్ధిల్లుకొఱకు
[illegible] మేఘాల నడుమ మెఱుపు వఱలు మీరు॥ 52

[illegible] సోదరిహృదయమందు
[illegible] మనకాళ మందదయ్యె,
[illegible] మురిపించియున్న
[illegible] నక్షత్రమ పాటి వోలె॥ 53

వెలిగి నిశ నడిచెడి దీపశిఖయుఁ బోలె
పతి బరయు బాలనేని నెవ్వాని దాఁటె
వాఁడు నవ్వాఁడు వెలవెల ఛాయ మొందె
రాజపథి మేడలోని వరాండ పోలె ॥ 54

ఇందుమతి దగ్గఱకు రాఁగ నెనసి మనసుఁ
బతిగ వరియించునో వరియింప దోయటంచు
నజుఁడు వ్యగ్రుఁడయ్యె నదరు నంగదముల
నజుని వడి బాహువు తన సంశయమ్ము బాపె॥ 55

పల్లవయంగాల పోటీకత యెంచి తేని
యజుని గని యన్యనృపుఁ జేర నబలమానె
చెలుగఁ జూచిన తియ్య మామిడిని బొంది
యన్యతరువుఁ జేయునె యెక్కడైన భ్రమరి ॥ 56

అజునిమీఁద సంక్రమించిన స్వాంతమమర
నిందు శోభల వెదజల్లు నిందుమతిని
అంతని వరుస క్రమ మెఱుంగు నా సునంద
విస్తరంబుగ నీరీతిఁ బ్రస్తుతించె ॥ 57

పతఁడిక్ష్వాకువంశ్యుఁ డౌ నృపతికకుదః
మెతఁడు కాకుత్స్థుఁ డనఁబడు. విశతగుణుఁడౌ
గుడతమాశయు లుత్తరకోశలేశు
లెదియ శ్లాఘ్య కాకుత్స్థ పదమెతాల్చి ॥ 58

పతఁడు మహోక్ష రూపు మహేంద్రుఁడనెక్కి
రణమునఁ బినాకిలీల నస్త్రాళి చేత
నసురకాంతల గండంబులందు మిగులఁ
జెలువు దీప్చ గందవుఁ బూఁత చెఱిపి వైచె ॥ 59

ప్రముదితైరావతాస్ఫాలనమున జాఱు
స్వాంగదము స్వాంగదమ్మున సంఘటింపఁ

[illegible] ...కొన్నట్టి శ్రీరామమూర్తి
[illegible] ... దివెర్పు నాకన్గుఁ జ 60

[illegible] ... కొలువు
[illegible] ... కరక్షణమిదు గుహ
[illegible] ... దెవర
[illegible] ... ద్వారమయుండె. 61

[illegible] ... ముంచె
[illegible] ... పోదివని
[illegible] ... గాదిరాజ
[illegible] ... మునాభ్య 62

[illegible] ... దిద్దిలగ దేము
[illegible] ... పాలో నెప్పుడు మిగిల్చి
[illegible] ... నొచరము —
[illegible] ... క్రి ప్రారంభ నొబు 63

[illegible] ... వార్షుల దిగ
[illegible] ... భూపాలు ద్వాంక
[illegible] ... ప్రగాము
[illegible] ... దానిదా కాన్గుఁ జ 64

[illegible] ... యము ...ాత్మ ...ండు
[illegible] ... జయంతుఁడ ముల
[illegible] ... ధరుఁడు తండ్రి కెనగ, నేర్పు
[illegible] ... భువనంపు గురుభరంబు 65

[illegible] ... చూపమునఁ గొత్త ప్రాయమునను
[illegible] ... ప్రధానమగు గుణనిచరమునను
[illegible] ... నిమునివరింపు మితవిఁ
[illegible] ... కలియఁగాక, 66

ఇంక సునంద వాక్యము ముగియకమున్ తజని
రాచకన్నె లజ్జ సంకోచ మడచి
సుప్రసన్నమంద్రు జూపుఁజోలివయ్యుడ
యా స్వయంవరమాలయ ట్లజు గ్రహించె॥ 67

రమణీయాకృతి గల్గినా యువకుపై రంజిల్లు రాగానుబం
ధము నాజవ్వని తెల్పలేక నిలిచెన్ హ్రీణయైయుంట్లు వి
క్రముతో ముంగురులొప్ప నిందుమతిదౌ రాగాను బంధంబెగా
త్రము ఛేదించుక వచ్చి తెల్పెను గగుర్పాటన్న వ్యాజంబుతో. 68

ఇందుమతి యట్లుకాఁగ దానిటు సునంద
"అమ్మరాల! యింకొకచోటు కరిగెదమొకో"
అనుచు బరిహసించుచు సఖి కవ్వు పలుక
వధు వసూయతో సఖిఁ జూచె వక్రగతుల॥ 69

కరభోరువు రఘునందను
ముపవగు మెడఁ దగినచోటఁ బుష్పితవేఁడ్కన్
చరమగు మాలను ధాత్రి
కరముల వేయించె మూర్తిగను ప్రేమమటుల్ 70

విపుల వక్షస్థలంబున వేమ్రేలు
నిప్ప పువ్వుల యాసొంపులింపు మాల
నిందుమతి కంఠమందు నర్పింప నమరు
బహుపాశలతగ, నరవరుఁడు తలఁచె॥ 71

మొయిలు విడిచిన చంద్రుఁ గౌముదియుఁ గలిసె
జహ్నువు విడుగంగ సముద్రుసంగ మొందె
అని సమగుణుల కలయుక కలసి జనులు
నృపులకు ప్రతికటువుగ వచించి రొకటె॥ 72

ఒప్పవగఁ బొంగు వరపక్ష మొక్కవైపు
మాటపంతి లేని నృపాళి మఱొకవైపు
ఉదయమున విచ్చు తామర లొప్పిదంబు
కలువవనము నిద్రయుఁ గల్గు కొలను వోలె ॥ 73

ఇది

ఇందుమతీ స్వయంవర వర్ణనమును

నాఱవ సర్గము

రఘువంశల హరి

ఏడవ సర్గము

వధూవరులఁ జూచు పురస్త్రీల చేష్టలు

బలరిపుఁడు * దేవ సేనాగుహులను బోలె
తనయనుజను వధువను-సోదరిని- తోడఁ
గైకొని విదర్భ దేశంపు క్ష్మాపుఁడుండు
తన పురమున కభిముఖుఁడై తరలియరిగె ॥ 1

రమణి పైని గోరిక విఫలంబు కాఁగ
స్వ స్వరూప వేషముల నీర్ష్యాళులగుచు
రాత్రితుద వెలవెలఁ బోవు గ్రహములట్లు
చేఁరి నృపులున్ దమదమ శిబిరములకు ॥ 2

* 2 అచట నింద్రాణి దేవత యమరియుంటి
నిఁక స్వయంవరమున క్షోభయిడెడి వారు
లేదు ; కాకుత్స్థునెడఁ బృథ్వీశ జగము
వాలపై రులయ్యును దీనఁ జల్లఁ బడిరి 3

---

* 1 దేవసేన అను కన్య ఇంద్రుని కన్య. ఆమెను కుమారస్వామి వివాహమాడెను. బలరిపుఁడు= ఇంద్రుడు.

* 2 నాకబలితో ఇంద్రాణి దేవతగాన శత్రు భయము లేదు .నాక బలిలో ఇంద్రాణి దేవతను పూజింతురు. ఆమె శత్రునాశని.

అప్పు డపూర్వ్యత దేర్చిన యప్పురాన
సమద నింద్రధనుస్తోరణముల గుండ
నిడుద జండాల నీడలు నుడుకు లుడుప
వరుఁడు వధువుతోడను రాజ పథముఁ జేరె 4

పైడి కిటికీలు మార్చిన మేడలందు
తద్వధూవరులను జూడఁ దహతహ పడు
పురయువతు లితర కార్యములు త్యజించి
చేయు చేష్టలీతీరుగఁ జెలఁగియుండె ॥ 5

వెంటనే కిటికీ దరికిని వేగ్యమంది
జుట్టు ముడి వీడి పూవులు చుట్టు రాల
జుట్టు ముడివేయఁ జేతిలోఁ బట్టికూడ
మరువఁ దలఁపనే తలఁపదు ముదిత యొకతె 6

లాగినట్టి కాలితుద నలంకరించు
ధాత్రినుండి యూడ్చుకొని, యరదాల నడలు
వదలి, రం గారకుండ, గిటికీవఱకు నొక్క
పడఁతి పారాణి యడుగుల నిడుచు నేగె 7

కాటుకను * ముందె కుడికంటి గారవించి
ఎడమ కంటికిఁ గాటుక యిడకె యుండి
కాటు కిడి చేతి పుడకతోఁ గాంత యొకతె
మేడ కిటికీ దరికి వేడ్కతోడ నరిగె ॥ 8

కిటికీ మధ్యను జూచిన
తటుకునఁ గనువేళ వీడు తనకోక ముడిన్
కటి ముడువక యొక్కత పా
కిన్నెట నిడుకంకణ రుచిగలకేలన్ దాల్చెన్ 9

సత్వరమ్ము లేచిన యొక్కబాన, సగము
గ్రుచ్చి సంభ్రమంబునఁ బైకి పోచ్చి విమ్ము

---

* స్త్రీలు ఎడమ కంటికి ముందు కాటుక పెట్టుకొనుట ఆచారము. అది వదలి ముందు కుడి కంటికే పెట్టుకొన్నదని భావము.

ప్రతి యడుగున మఱల్ జాఱిపడఁగ నీటన
ప్రేలి మూల, మేఖల కొనక్రి నూతె మిగిలె ॥ 10

అతి కుతూహల లయిన యా యువతుఁ బోండ్ల —
ఆసవసుగంధమొప్పు — యల్లాడు కండ్ల
తుమ్మెదలు గల - ముఖములతోడ నిండి
కమల తోఁటలటు గవాక్షములు వఱలె ॥ 11

పాలు ద్రాగుచు నుండిన బాలు విడిచి
త్వరపడి వధూవరులఁ జూచు వాంఛ మించ
దారి వెంబడి జనుబాలుగారు నొక్క
పచ్చి బాలెంత కిటికీని పాలఁదడిపె 12

ఆలలన లఱున్ దృష్టులన్ గ్రోలుచుండి
యన్య విషయాల వైపున కరుగదైరి
వారి యితరేంద్రియముల వ్యాపారమప్పు
డెల్ల గనులఁ గండ్లనె ప్రవేశించెఁ బోలు 13

“అపరోక్షరాజులు కోయ నాలతాఁగి
యెవని సాధుగఁగనె వాని నెనసె బలిర !
అట్లు గాదేని లక్ష్మి నారాయణుఁడు వలె
తనకుఁ దగు కాంతు నాకాంత గను టెట్లు ॥ 14

కోరఁదగిన సౌందర్యంబు కూడి యున్న
శివయిద పరస్పరంబుతోఁ గలుపకున్న
జంటయగు వీరికి విధాత సలిపియున్న
యాకృతుల కూర్పులు విఫల మయ్యెడివిచు ॥ 15

ఉచిత పూర్వజన్మ జ్ఞానముండి యుండు
వీరలకుఁ గానసే యామె వేలకొలఁది
నృపులలోఁ దనకుఁ దగిన ప్రియుని బొందె
మనసు జన్మాంతర స్నేహమెనయుఁ గాదె ॥ 16

పురసతుల మోమునుండి యూరిరణి వెడలు
వేపిలుపు పోయి యుతు కథల్ వినుచు నజుఁడు
మంగళాలంకృతులతోడ మహిత మైన
కన్యాదాత భవనమును గడకుఁ జేరె ॥ 17

ఇందుమతి యజుల వివాహము

కామ రూపేశ్వ రుండంతఁ గరము నీయ
అదయేనుగు నుండి వేయజుఁడు దిగియు
భోజరాజు చూపిన నాల్గు మొగలలోని
వాఁకిలి చేరెఁ గాంతల స్వాంతమముల ; 18

అట మహార్హ సింహాసనమందె యుండి
దత్తసహితముగ మధుపర్కంబు, నర్ఘ్యము
మధివుఁ డిమ్ము దుకూల ద్వయంబు నజుఁడు
వనితల కటాక్ష వృష్టితో పాటు గాంచె ॥ 19

జవాబు వినయశైల పట్టాంత వర జనంబు
వరుణకాలుని నడచి వధువు దరికి
చంద్ర కిరణాలు నృపు ఫేనచయము సముద్ర
వెలిగఁ దరి సమీపమునకు నడచినట్లు 20

ఆ గృహమునఁ బూజితుఁడౌను నగ్నిసముఁడు
భోజపతి పురోహితుఁ డాజ్యాదికంబు
నగ్నిలో వ్రేల్చి మరి యగ్నిసాక్షికముగ
ఆ వధూ వరులను పెండ్లియందుఁ గలిపె ॥ 21

ఆ వధువు పాణి నా రఘునాత్మజుండు
తనదు పాణితో గ్రహియించి తనరె మిగుల
అతి దరిగ నుండిన యశోకలతిక చివురు
చెంగుతియ్యమావి చివురున్ గలిసినట్లు 22

వరుని ముంజేయి పులకల వలెని నిండె
వధువు చక్కని వ్రేళ్ళను వడి చెమర్చె

వార దరుప్రియందును వంచ గదని
నవత సమముగ విభజించి బదినయట్లు ॥ 23

వారి క్రీగంటి చూపు ప్రసార లహరి
పొండొరులఁగల్పి యొండొరు ముంగి మంతె
లోచనము లొండొరులపైని లోలముగను
కమ్మఁగా బిఱుసిగ్గు మర్యాద పొందె 24

ఆ మిథునము పైకి జ్వలించు నగ్ని చుట్టు
క్రమముగఁ బ్రదక్షిణము చేయు క్రమము మెఱసె
రాత్రియును దినమొండొరుల్ కలసి మెరసి
మేరు గిరిచుట్టు తిరిగెడి సొబగుపోలె ॥ 25

గురు నితంబయౌ నవవామ గురువు, బ్రాహ్మ-
ణుఁడునౌ పురోహితుఁ డంత సమత చెల్ప
అప్పుడు మత్త చకోరాక్షి యగుచు సిగ్గు
నరలం బొల్ల, పేలాల నగ్ని వ్రేల్చె ॥ 26

హవిసు శమిపత్త్ర పుష్ప లాజాదికముల
పుణ్య గంధము లాయగ్ని పొగల వెడలె
చెక్కులంటు శిఖలపోగల్ చెలియ చెవుల
నల్ప కల్పోత్పల లోక క్షణంబె యయ్యె ॥ 27

శుద్ధమాచార ధూమంబు సోకుచుండ
గాటుకను నశ్రుజలంగలుగు కనుల తోడ
కవిలు వడిమొల్చిఁబలరెడు చెవుల తోడ
పాటలకపోల మా వధూవదన మొప్పె ॥ 28

స్నాతక వ్రతుల్ బంధువుల్ క్ష్మాపతియును
వీర పురంధ్రులు వరుసగాఁ బైఁడిపీట
పయిని గూర్చున్న యా వధూ వరుల పైని
తక్కుఁగా మంగళాక్షతల్ చల్లిరపుడు ॥ 29

ఇటుల శ్రీమంతుఁడగు భోజనృపతి ప్రీతి
స్వానుజకు వివాహ మహోత్సవంబు జరిపి
క్ష్మాపతులనెల్ల నేర్పొంగ గౌరవించి
నర్హులగు నధికారుల నంపెఁ బిదప ॥ ౩౦

ప్రీతి విహ్వలుల దమలోని వికృతులడఁచి
యడుగున మొసళ్ళుగల శాంత హ్రదములట్లు
కానుకల వంక సృశ్రుకంగ గౌరవించి
భోజుఁడేగ్వని వెడలిరి రాజులెల్ల ॥ ౩౧

స్వీయఫల సిద్ధికై మును వే యుపాయమెంచి
యుండిరవేక స్త్రీ యనుమాన మొందఁగోరె
అన్యపాల లోకము స్వాగృహాలు చనక
మాని మార్గంబులో మున్నె నడుమ నిలిచె ॥ ౩౨

విదర్భ క్షత్రియేశుఁడు కూడ
స్వానుజకు వివాహ మహోత్సవంబు జరిపి
తనయ మత్స్య హారంబు తొలఁది ధనములిచ్చి
యజునిఁ బంపించెఁ దానును ననుగమించె ॥ ౩౩

కుండిన పురీశ్వరుఁడు ముందె మూఁడు
యోజనముల దగ్గ రత్సునతో నజుని దోడ
నంత రాత్రి వీడ్కొని యుత్సాహము మరలె
నమవస విడద సూర్యుని సుధాంశుఁడట్లు ॥ ౩౪

స్వయంవరమునకు వచ్చిన రాజులతో అజుని యుద్ధము

దగ్గిఱయమున ధనములు దీసికొనుట
నదివఱకె కోసలేంద్రుపై నలుకఁబూను
నవనిపతు లిప్పుడవ్వాని యాత్మజునికి
నడ్డపడ్డు లభింపఁగ కోర్కెదీరె ॥ ౩౫

క్రుంగు మతిని వెంబడించిన స్వ్రపతి కజుని
కలత గర్వాంధులగు రాజులెల్ల వలెసె

ఒల యొసంగిన లక్ష్మిని బలిమిలాగు
నా త్రిపి త్రము నం త్రిఁ బ్రహ్లొముఁడటులు ॥ 36

అమెరధిణక్షై ప్రత్యమైన యోధు
చెక్కువగల మంత్రిని నియోగించి వివప
మున తరంగాల కోణాలు గంగనదుల
నెత్తఁ దళిల రాజసేనను నెదురుకొనిరె ॥ 37

నథిరి గాల్పంటుఁ గాల్పటు రథిక రథికుఁ
డశ్వ సైనికుఁ డశ్వసైన్యాధి పతిని
హస్తిసైనికుఁ డంతట హస్తిభటుని
బడసి రణము సమ్రపతి దండ్వయ్యె ॥ 38

తూర్యనాదాలతో నసిధార్యవాక్కు
లగు ధనుర్ధరుల్ స్వాపిల వామాదకముల
నపుడుచెప్పరు కాని బాణాక్షరములె
యొండొరుల ఖ్యాతి నామంబు లొగిని దెలుపు ॥ 39

ఆజిలో గుజ్జములు లేపినట్టి దుమ్ము
రథసమూహ చక్రంబుల నధికమగుచు
ద్విరద కర్ణ తాళాలచే విస్తరించి
యవలఁ గ్రమముగ సూర్యుని నడ్డగించె 40

గాలికిన్ నోడతెఱచిన మీలధ్వజము
తోడఁ బెరిగిన సైన్యాల ధూళిగ్రోలి
నిజపు మీలు క్రొత్తబురద నీఁదిమిగులఁ
ద్రాగుచున్నవో యనునట్లు దనరుచుండె ॥ 41

రథము రథచక్రముల ధ్వనిన్ బ్రకటమయ్యె
కదలు గంటలధ్వనిచేత గజముతెలిసె
స్వప్రభువుల నామాలు పలుకుచుండ
స్వపర పక్షాల్ తెలిసె రణప్రాంద్ర భువిని 42

కనుల మార్గంబు నడ్డి యా కదన భూమిఁ
గడు విజృంభించిన రజోంధకారములను
శస్త్రముల తెగు నశ్వగజ ప్రవీర
శోణిత ప్రవాహము బాలసూర్యుఁ దమ్మె ॥ ౫౩

రక్తతతిచేత తెగిన మూలంబుఁ గలిగి
రక్తతతి పైని గాలిచేఁ బ్రహతమగుచు
భగ్గనె మిగులు నగ్నికి ముందుగాను
పొడలు ధూమంబు పోలెఁ గడు వెలింగె ॥ ౫౪

అస్త్రహతి మూర్ఛిలు రథికు లంత లేచి
చూచి గద్దాల మరలించు సూతుఁ దిట్టి
తమ్ముఁ గొట్టిన వారిని తద్ధ్వజాలఁ
బట్టి గుర్తించి యల్కతోఁ గొట్టి రపుడు ॥ ౫౫

కరపటుత కలుగు ధనుర్ధరుల శరము
అరుల శరములచే మార్గమధ్యమునఁ దెగియు
ప్రకటలోహపూర్వంపు సగభాగ నిఖలఁ
దమకుఁ గల వేగమున లక్ష్యతతిని పొందె ॥ ౫౬

వాడి చక్రాయుధాల మావటుల తలలు
గజరణంబులఁ దెగియు డేగల నఖాల
మూడి కొనలఁ దగులుకొను జుట్టు కలిగి
వాలసేపటికిని ధరాస్థలిని బడియె ॥ 57

ప్రథమమునఁ గొట్టు గుఱ్ఱపురౌతు, తిరిగి
తన్నుఁ గొట్టలే కశ్వపు స్కంధమున నున్న
వైరిభటు వడిగొట్టఁగ వాఁడు మరల
బ్రతికి హాయిగా సౌఖ్యంబుఁ బడయఁ గోరె ॥ 58

బడలు విడు కవచధరుల మొరలుతోని
ఖడ్గములు పెద్ద దంతాలకడను బడఁగ

పైకిలేచెడి యగ్గిరి స్ఫాకర కీర
కణముల గడాలు చల్లారెఁ గరము పాడలి ॥ 59

బాణములఁ దెగు తల లమృతఫలములమరి
పడు శిరస్త్రములనెడి పాన పాత్రలొప్ప
రక్త మను మద్యపుఁ బెను కాల్వలు స్రవింపఁ
గ్రాలె రణభూమి యముపానశాల వోలె 60

ప్రాంతములఁ బక్షులు కొఱుకు బాహుఖండ
మొగిని పక్షులకై విసరియొక్క నక్క
మాంస మందిష్టముండియు నంస భూష
కొనలుతాకి తామవ్వకోన కొనఁగ విడిచె ॥ 61

ఒకఁడు తనతలన్ రిపుఖడ్గమూడఁ గొట్ట
మరుక్షణమె దేవతయయి విమానమెక్కి
ఎదపై వచ్చరలు కౌఁగిలించుకొనఁగ
నాజిలోఁ దన మొండె మలాడఁగనియె ॥ 62

ఒకరొకరి సూతులంజంప నొక్కరొకరు
వారె సూతులై రథికులై పరఁగి రపుడు
ఖడ్గములఁ జంప గదలతోఁ గొట్టుకొనిరి
కత్తి విడుగ బాహాబాహి మొత్తుకొనిరి ॥ 63

ఒకరొకరిఁ జంపుకొని వచ్చి యొక్కమాటె
దేవతా భావమొందియు దివ్యభువుల
యొక్క యప్సరసనె కోరి యొక్కరొకరు
వాదములఁ గొటుకొన సాగి పడిరపుడు ॥ 64

సైనిక వ్యూహములవి పరస్పరము రెండు
నియమమే లేక యుద్ధమా వఙయము లొందె
వెనుక ముందులఁ బవరంబు లీవ యరున
నది వీచులాటుల పోటుల నందునట్లు ॥ 65

అరులచే సైన్యము లెజిగినప్పటికిని
గొప్పయోజస్సుగల యజుండప్పు డరుల
సైన్యమును జొచ్చెఁ బొగగాలిచేత మరలు
అగ్నియే గడ్డి యెటనుండు నటకె యేగు॥ 66

రథిపదై యమ్ము పొవి తనుత్రాణమూని
యతఁ డొకఁడె మత్తుండై వింట నఖిలన్నృపులఁ
బ్రళయకాలాన సుహ్వంగు వార్ధి జలము
లా మహావరాహము వోలె నడఁగించె. 67

అతఁడు కడిచేయి తూణీరమందు నుంచి
యు తమునఁ గరవుచు నాజి నరయఁ బడియె
ఒకపరిఁ జెవిదాఁకను లాగ నిఁకను మౌర్వి
యని రిపులంజపు శరముల గనెనొ యేమొయనఁగ 68

కినుకఁ గొఱుక నింకఁ బెదవుల్ తెంపువాఱఁ
బ్రకటమగు నూర్ధ్వరేఖల భ్రుకుటులొప్పు
భల్లములఁ దెగి హు కృతిధ్వాను లొనర్చు
నిపల శిరముల నతఁడు రిపుఁ బఱచె॥ 69

గజవరాధ్య నిఖిల బలాంగములచేత
తను కవచభేది సర్వాయుధములచేత
సర్వయత్నాలచే సర్వ లర్థిపతులు
యుద్ధభువి మెక్కయజుని పై నుఱికి పరిరి 70

వైరుల శరాళి రథము గప్పఁగ బడియు
ధ్వజము కొనచేతనే గన దగి యొరంగు
మంచు తెరఁగప్పు దివసపు ప్రథమ వేళ
వెలుఁగు కొంచెముగల సూర్యబింబము ట్లు॥ 71

రఘుమహారాజు పుత్రుండు ప్రథితయశుఁడు
కుసుమ శరమూర్తి బాగ మొహనుఁడు నజుఁడు

తటిఁ బ్రియంవదుఁ డనెడి గంధర్వపుత్రుఁ
డిడిన సమ్మోహనాస్త్రమున్ నృపుల పైచె ॥ 72

పిదప నరదేవ సైన్యంబు విండ్లు లాగు
పాణి వ్రేలాడ, నొక యంస పార్శ్వమందు
స్వశిరస్త్రాణ జాలంబు జాఱిపడఁగ
ధ్వజపు దండమూనుకొని నిద్రలకు లొంగె ॥ 73

పిదపఁ బ్రియురాలు రుచిచూచు మధురమైన
యధరమున శంఖమానించి యాతఁ డూదెఁ
దాన స్వాకరార్జితము—మూర్తిదాల్చు—కీర్తిఁ
గ్రోలు లీల పక్షైక పీయందు వెలసె 74

భటుల శంఖధ్వనిని గుర్తుపట్టి మరలి
స్వాభిభుఁడటల మూర్ఛితులుగఁ జూపఁగనిరి
ముకుళిత మొనర్పు తామరపూలమధ్యఁ
జక్ర స్ఫురియించు ప్రతిబింబ చంద్రునట్లు ॥ 75

రక్తమునఁ దడిసిన శరాగ్రములచేత
నృపుల జండాలనెల్ల లిఖింపఁ జేసె
“ఇపుడపహరింతు మీకీర్తి హరించె మీదు
ప్రాణములొ హరింపఁడు జాలి” యనెడి నుడులు ॥ 76

అర్జునుఁడు వింటికొనను నొకహస్తమాని
తల శిరస్త్రాణ మొరుగఁ ముంగురులు చెదర
నుదుటఁ గట్టిన చెమటబిందువులు స్రవింప
భీమమగు ప్రియన్ జేరి యాతఁడు పలికె ॥ 77

శాలువను లాగఁడగు విండ్లు నఱుటఁ బ్రొల
చిటుగనుము నాయనుజ్ఞ ఘోషసప్తతి!
ఇట్టి రణచేష్టలుగల నృపులచేత
నీవు నాచేతఁ బడియుఁ బ్రార్థింపఁబడెదు ॥ 78

వైరి నృపులవల్ల గలుగుబాధనుండి
యపుడె విడుదల గనునామె యాస్యమలరె
నిడుదయూర్పుల బాష్పముల్ తుడిచివేయ
వనదు నైర్మల్య మొందు నద్దంబువోలె ॥ 79

హర్షితయు లజ్జ కోడి తనంతగాక
అలర ప్రియసఖి నందించె జెలులద్వార
క్రొత్త నీటిజల్లుల నెదహత్తి భూమి
మేలి నెమలికేకలద్వార మేఘుబోలె 80

ఇటు నృపుల తలపై నుంచి యెడమకాలు
విమలుడాతడు పెండ్లాడె విమలనామె
అజు రథ హయధూళి విరుస్సై యలకలలరు
నామె మూర్తి రజోవిజయలక్ష్మి యటుల నుండె ॥ 81

అదివఱకే వివాహ విజయంబుల వార్తలువిన్న యారఘుం
డిదె యజుండింటికిన్ మరలి ప్రేయసితో సరుదేఱ మెచ్చి య
య్యదన గుటుంబ భారమజునందిడి యుత్సుకుడయ్యె ముక్తికై
వెదకిన వర్ధపండొడవ సిద్ధను నుండరె సూర్యవంశజుల్ ॥ 82

ఇది

అజు స్వయంవర శత్రుజయ గృహాగతి
గమనములుగల యేడవసర్గము

ఇది

ఎనిమిదవ సర్గము

రఘువంశ లహరి

ఎనిమిదవ సర్గము

రఘువు వానప్రస్థదీక్ష - అజుని పరిపాలన

కటు హాయిగఁ బెండిలిము
చ్చట లజునికిఁ దీరకుండు సమయంబునసే
యట రెండవ యిందుమతిని
ఇటు, రఘు విలఁగూడ నజుని హస్తమున నిడెన్ ॥ ౧

చెడు పనులు చేసియు సే
పుడమిని లాగుకొన నెంత్రో భూపతిసుతు లా
పుడమి జనకాజ్ఞ యనుచున్
బడసె నజుఁడు కాని గాదు సుఖభోగేచ్ఛన్ ॥ ౨

గురువు వసిష్ఠుఁడు పూర్ణ ము
ధురతీర్థ జలాలనజునితో నభిషేక
స్ఫురణ మనుభవించి వసుం
ధర స్ఫుటముగ నబ్బి తనకృతార్థతఁ దెలిపెన్ ॥ ౩

ఆయథర్వ వేత్త గురు వర్యాభిషేక
మాచరింప దుస్సహుఁ డజుఁ డరులకయ్యెః
క్షత్ర తేజస్సు బ్రహ్మ తేజస్సు కలియ
గాలి నిప్పుల కలయిక గాకిఁకేమి ॥ ౪

ప్రజలు నవరాజు నజు, వెనుకవైపు మరలు
యౌవనముగల రఘుఁగానె యనుకొనుదురు

అజుఁడు కేవలమతని రాజ్యంపు శ్రీనే
గాక గుణములన్నిటిఁగూడ గలిపిపొందె ॥ 1

అజునిచేఁ బైతృకమగు రాజ్యంపువృద్ధి
అతని వినయంబుచే నవయౌవనము
ఉద్ధతకరమగు నిరెంటిచే శుభకరమగు
రెండు కలిసి యొండొరు చక్కటిగ వెలింగె ॥ 6

ఆదియు బలవంత మొనరింప దేవపు ననుమ
శ్శాంరగనవై వచ్చిన వసుంధరను నజుఁడు
క్రొత్తగ నప్పుడబ్బిన పెండ్లికూఁతుఁబోలె
నామహీజాహు దయతోనె యనుభవించె ॥ 7

ఎంతో రాజునకిష్టుండ నేనెయనుచు
ప్రజలలోనెల్ల రెంటురెవ్వారికి వారె
యతని కనిష్టుఁడన్న వాఁ డెటునతేఁడు
నదులపూరింపు ప్రతినది యూనధకమున 8

ఎంతోతీష్ణుఁ డెంతయో మృదు వెపుడుఁగాఁడు
వృక్షముల మారుతంబట్లు నృపులనెల్ల
నొగెని వంగఁ జేయునె కాని యుద్ధరింపఁ
డతఁడు మధ్యమార్గమవలంబించి యెపుడు ॥ 9

ఆపల నొత్మవంతుఁ డగుట నజుడు సుతుఁడు
మంత్రి భృత్యాదుల స్థిరతంబడయు టరసి
నశ్వరమ్మైన స్వర్గాది విశ్వానిషయ
భోగములఁగూడ నిస్పృహపొందె రఘువు ॥ 10

గుణవంతులైన సుతులకు
గుణవతి శ్రీ నిడి దిలీపకులజులు మునిమిర్
మును నారబట్టు దాల్చెదు
మునివద్యులు పుణ్యవనమ్ పొందిరి స్వేచ్ఛన్ ॥ 11

వనవాసుల వసింపఁ బోయెడు
జనకుని యుష్ణీష శోభఁ జల్లెడు తలతోఁ
బ్రణమిలి కాళ్ళఁ బడి యజుం
డనను పరిత్యజియింపవద్దనుచు ప్రార్థించెన్ ॥ 12

తన్నిష్ట సుతు మొగమునఁ
గన్నులు నిండ కోర్కెఁ దీరిచె సుతప్రేముఁడై
ప్రకన్నన నిడు శ్రీమాత్రం
బన్నరపతి కొనఁడు కూస మహావలె మరలన్ ॥ 13

అన్నృపుఁడు శాంత్యాశ్రమమును
గాని పురబహిఃప్రదేశమున నుండుచు నా
సూనుఁ డనుభవించు శ్రీ
చే నర్చింపఁబడెను స్నుషచే వశివోలెన్ ॥ 14

పూర్వనృపులు శాంతాశ్రమమున వసింపఁ
గ్రొత్త నృపు డుదయింప వెలుంగు కులము
అస్తమింపఁ బోయెడు చంద్రుఁ డపుడె యుదయ
మొందురవియున్న మింటితోఁ బొందు సమత ॥ 15

యతి చిహ్నలఁ దాల్చు రఘుని
పతిచిహ్నలఁ దాల్చు నజుని బ్రజకన్గొని, క్షి
తికి నివృత్తి ప్రవృత్తుల
ధృతిగల ధర్మంపుటంశ లేతెంచినటుల్ ॥ 16

అజుఁడీఁకఁ దానెన్నండున్
విజయిగ మన సంప్రదించె నీతిజ్ఞతతిన్
విజితాత్మ రఘు వెపుడపా
యజన్మ చన సంప్రదించె హితయోగితతిన్ ॥ 17

నవయస్కుఁ డజుఁడు ప్రకృతుల
ప్రవృత్తిఁగన నెక్కె ధర్మ్య రాజాసనమున్

ప్రవయస్కుఁడు రఘువా మరో
నివృత్తిధారణకు దల్చె నివృత్తాసనమున్ ॥ 18

ఒకఁడు తరువాతి నృపులఁడ
నకు వశ మొనరింపకొనెఁ దనదు ప్రభుశక్తిన్
ఇఁకనొకఁడు సమాధ్యభ్యా
సకుఁడై ప్రాణము లయిదు వశమొనర్చుకొనెన్ ॥ 19

తనయుఁడు క్షితిలో శత్రువు
లొనర్పు కుటిలములు భస్మ మొనరింపఁగఁ జ
జ్జనకుండు స్వకర్మము లె
ల్లను జ్ఞానాగ్నిని దగుం బెట్టివడెన్ ॥ 20

తనయుఁడు సంధి మొదలుగన్
గుణముల నాఱిటి ఫలముగనుంగొని కూర్చెన్
జనకుఁడు పెద్దలు స్వర్ణం
బును సమముగఁ గని గుణములు మూఁటి జయించెన్ ॥ 21

ప్రభువు వినూత్నుఁడు ఫలమది
ప్రభవించెడిదాఁకఁ గర్మ పాయక చేయున్
ప్రభువు సనాతనుఁడు జగ
త్ప్రభువగపింపు దనుక విడువఁడు యోగవిధిన్ 22

ఇట్లు ప్రతిషిద్ధమౌ స్వప్రవృత్తులొప్పు
శత్రువుల నింద్రియంబుల జాగరూకు
లగుచు సిద్ధులు నభ్యుదయంబు ముక్తి
యనెడు ఫలసిద్ధులను రెంటినందినారు ॥ 23

సమదృష్టిగలుగు రఘు వటుఁ
గొమరుని కోరికనుబట్టి గొన్నేండ్లటులన్
గమియించి తమసుపరని
ష్ఠ్యమహితుఁ బరమాత్మఁ బొందె యోగసమాధిన్ ॥ 24

జనకుఁ డొంటు పడ విని కనుఁ
గొని నీరమ్ములను తుడిచికొని యగ్నిని ప్రవే
శించిన యజుఁ డగ్ని రహిత పిత
కొనరించెను యతులఁ గూడి నొగి నంత్యేష్టిన్ ॥ 25

పితృకార్యం బెఱిఁగిన యజుఁడు
పితృభక్తిని నౌర్ధ్వదేహవిధి యొనరించెన్
ధృతయోగ పథిఁ దనువులిడు
కృతమతులు, సుతలిడుపిండ మిటుఁ గోరరుగా ॥ 26

పరమ పదముగనిన పితను
గుఱిచివగ తగదని జ్ఞానగురువులు తెలుపన్
ఎఱిఁగి మనోవ్యథ నణఁచి, యె
దుర్లేక ధనువుగొని జగతును శాసించెన్ ॥ 27

వసుమతియు నిందుమతియును
నసమ సుపౌరుషయుతుఁ బతినటుగని తొలిదా
వసుమతి బహురత్నములను
ప్రసవించె, నపర, సువీరుఁ బ్రసవించెసుతున్ ॥ 28

దశశతకర రవివలెఁ దగి
దశదిశలన్ యశసు చేతఁ దగి ఖ్యాతుండౌ
దశరథు సుతు నండ్రుబుధులు
దశకంఠుని జీల్చు రాముతండ్రిగ నెపుడున్ 29

శ్రుతముల ఋషిఋణమును, సం
తతిచేఁ బితృఋణమును, యాగతతి దేవఋణం
బతులిత మతిసుతుఁడనృణతఁ
ప్రతిపరిధిని ముక్తిపొందు రవివలెవెలిఁగెన్ ॥ 30

ఆవిభు సకలబలము దీ
నావనమునకు, శ్రుతము విబుధాదృతి కొఱపన్

కేవల మొక్క ధనమెగా
వివిధ గుణవత్తగూడ నితఁడలరాఁజకే ॥ 31

ప్రజల క్షేమ మరయుచు సుప్రజుఁడై యగుచు
నొక్కపుడు దేవితో బహిరుపవనమున
* నజమహారాజు విహరించె స్వాంతకులర
శచిని గూడి నందనమున శక్రుపగిది ॥ 32

నారదుని వీణెమీది సుమమాల ఉపవనములో నిద్రించిన ఇందుమతి పైపడఁగా నామె ప్రాణము వదలుట. అజునివిలాపము.

సరిగ నప్పుడె దక్షిణ జలధితీర
వాసిగోకర్ణ పట్టణేశ్వరుని గొలువ
దక్షిణాయన లోకబాంధవుని పగిది
నారదుండేగుచుండెను నాకవీథి 33

నట్టు లేగుచునుండ రయానగాలి
మహిత పరిమళ జన్యలోభమునఁ బోలె
నమ్ముత్తీప వీణా శిరోన్యస్తమైన
దివ్యసుమమాల హరియించి దివిరె భువికి ॥ 34

పవనుఁ డవమాన పఱపఁగ వంతఁగుమిలి
విడువకాటుక రంగు కన్నీటిధార
విడుచుచున్నది వోలె నవ్వీణయొప్పె
విరులకై వచ్చు నళిపంక్తి దరినిఁ బ్రేల ॥ 35

మధుర మకరంద సౌరభ మధికమగుట
సుందర వసంత ఋతులక్ష్మి శోభఁదెగడు
నమర సుమమాల యర్ధాంగి యెడఁద
త్వరగ నుత్తమ ముచితమౌ స్థానమొందె ॥ 36

---

* అజవిలాసము మాత్రము 1930 లో వ్రాయఁబడినది.

రుచిరమై యున్నతంబైన బొమ్మపయిని
నొక్క క్షణమున్న సుమమాల నుదరిపడుచుఁ
గాంచియజురాణి భయమునఁ గనులుమూసె
రాహుహత చంద్ర చంద్రిక లాగునకట ॥ 37

అంగముల పట్టు సడలు దేహమున లలన
పుడమిఁ బడుచును బ్రియుఁగూడఁ బడఁగవైచెఁ
గాలి దాలిపోయెడు తైలకణముతోడ
రూపుచెడి నాశమొందదె దీపకాంతి ॥ 38

ఇడుపురి పార్శ్వమునం గల
పరిజనముల యార్తరవము భయమును గొల్పన్
సరసీ విహారి హంసము
లరచి సమవిచారములటు లాక్రోశించెన్ ॥ 39

విమలవాయువు ప్రసరింప విసరి విసరి
శీతల జలోపచారముల్ చేయఁజేయ
నజుఁడు తెలివొందెఁ బ్రియమాత్ర మట్లెయుండె
జతనము ఫలించు జీవశేషంబున్న 40

తీవెలన్నియుఁ దెగిపోయి దీప్తిసెడిన
వీణవలెఁబడ్డ చైతన్యహీనమైన
ప్రియను బ్రేమమయుఁడజుండు లేవఁదీసి
యుచితమగు తనతొడపైని నునిచికొనియె ॥ 41

ఉదయ కాలాన సుందరద్యుతులు తరిఁగి
మలిన మృగరేఖఁదాల్చు శీతాంశు పగిదిఁ
జెలఁగె నాదిన జనపతి చేష్టదక్కి
జీవకళఁబాసి తొడనున్న చెలియతోడ ॥ 42

ప్రకృతి సిద్ధమౌ ధైర్యముఁబాసి యజుఁడు
కరుణ విలపించె గద్గద కంఠుఁడగుచు

నినుమె తపియింపఁబడి మెత్తఁదనమునొందఁ
బ్రాణి తపయింపఁబడి మెత్తనగుట యరుదె ॥ 43

అలరు దామము కూడ దేహమునసోకి
ప్రాణములఁ దీయ సమర్థమేని
యలుకఁబూని యకట! చంపఁదలఁచి నపుడు
ఏదికాదు విధాతకు సాధనంబు 44

మృదు పదార్థముచేతనే మృదుపదార్థ
మెపుడు హింసించు నౌచిత్య మెఱిఁగి యముఁడు
నునుపుఁ దెలిమంచు సోనలఁ దనువు తొఱఁగు
తమ్మి తీవయుందుఁ దొలి విదర్శనంబు 45

ఈ యలరు దండ ప్రాణాలు దీయునట్టి
దేని యెదనుంచినను చంపదేలనన్న
అహహ! విషమేని నొకపరి నమృతమగును
దైవవశంబున నమృతము విషమెయగును ॥ 46

లేక నాదురదృష్టంపు రేకవలన
విరుల దండ పిడుగుగఁ గల్పించె బ్రహ్మ
యూపిడుగు పాదపమును మాయింపదయ్యెఁ
గాని దానిఁ బ్రాఁకిన తీవగాల్చెనకట ॥ 47

ఎంతదోసము చేసిన నంతయేని
కోపగింపవు నాపయిఁ గోమలాంగి!
యకట! నిరపరాధుఁడ మాటలాడఁదగని
వాఁడనైపోయితినె యొక్కక్షణములోన ॥ 48

శఠుఁడ ననియును గపట వత్సలుఁడ వనియుఁ
దథ్యముగ శుచిస్మిత! నీవుదలఁచియుంటొ
వట్లుగావేని విడిచి నన్నడుగకుండ
నింక రాకుండఁబోదువే యిచటినుండి 49

ఆదిఁ బ్రియ వెంటఁజనినది యట్లెవనక
విదపఁ దానొంటిరానేల ప్రియనువీడి
నాదుపాడు జీవము స్వాపరాధమునకు
నరకయాతన సహియింప వలసినదియె ॥ 50

రతి పరిశ్రమజన్య ఘర్మాంబుకణము
లిప్పటికి నీదుమోమున నింకిపోవు
ఇంతలో దూపుచెడి యస్తమించితీవు
ఛీ! శరీరము లెంతయస్థిరము లొక్కొ ॥ 51

హృదయ మందును న ప్రియ మింతదనుక
నెంచి యుండను నను వీడితేల చెలియ!
పదమునకు మాత్రమవనికిఁ బతినిగాని
సత్యమగుప్రేమ నీయందె నిత్యమలరు ॥ 52

శింగరములు తిరిగి తేంట్లుద్యుతిని దెగడు
విరులు తురిమిన నీదు ముంగురులు కదివి
జీవితేశ్వరి! పవనుఁడు "నీవు తిరిగి
యరుగు దెంతువో" యని మదికాన గొలిపె. 53

కానఁ బ్రేయసి! మెలఁకువగాంచి వేగ
నా విషాదము మాన్పఁగ నీవ తగుదు
మందు నౌషధి దీప్తిచే మంచుఁగొండ
తనదు గుహఁ జొచ్చు చీఁకటి తఱుముఁ గాదె 54

ఈ మెదలుచున్న ముంగురుల్ ప్రేమ కథలు
దెలుపకయె పడియున్న యీ కలికిమోము
నన్ను బ్రీల్చు నంతరళి గానములు లేక
పాడు పడి రాత్రి మొగిడిన పద్మమట్లు. 55

చందురుని యామి నీకాంత; చక్రవాకి
తన ప్రియుని మఱలఁ గలిసికొనుచునుండుఁ

గాన వారలు తమ వియోగము సహింత్రు
ముదిత ! యెట్లోర్చు నీవదే పోవఁ బోవ. 56

క్రౌంచపుల్ల పానుపునందుఁ గూడ నీదు
సుందర మృదు దేహము నుంచఁ గందిపోవు
నట్టియెడఁ గరఘోర ! రచింపు కటిక
కాటిఁబడి యెట్లోర్చు నీ కాయలతిక. 57

ఘల్లుమను ధ్వని నీ చిరుగజులతోడ
పలుకఁగఁ దోడరహస్య సఖి యీ హైమరశన
నీవు స్వర్గహతవై పడియుండ నిదువెంట
నార్తి మరణించినటు తోఁచు నరయ ముదితా : 58

కల నినాదము లాడు కోయిలలయందు
మద విమంథర గతు లంచ ముదితలందుఁ
జంచలావలోకము లేణ సతులయందు
హావములు గాలికల్లాడు తీవియలయందు. 59

నాక దర్శనోత్సుకవయ్యు నన్నుఁ గాంచి
నిజము వీవిట్లు గుణములు నిలుపఁ బోలుఁ
గాని నీ వియోగమువల్లఁ గఠిన నరక
మనుభవించు చిత్తము నన్నిఁ జూపదేవు. 60

అదిగో ! సహకార మిదిగో ! ప్రియంగులతిక
చేసి దాంపత్య మీవు కల్పించినావు
కాని వానికిఁ బెండ్లి సత్కారమేని
యాచరింపక చనుట న్యాయంబె చెలియ. 61

ఇదె యశోకము నీవు దోహదము చేయ
వలెనె, నేఁ డారెఁజో యింక విరులు పూయఁ
గొదలఁ దుఃఖమునఁ దగిన యీ విరులు చెలియ
నీకె తర్పణముగ నీకు నీయఁగలను. 62

నూపురాల్ ఘల్లు ఘల్లని నను గ్రహించు
నన్ను దుర్లభ మృదుపాదహతిఁ జిగిర్చి
నీ యశోకము పూవు కన్నీటి నరులఁ
బరిని శోకించు నిదె చూడు కుసుమగాత్రి! 83

అకట! నీదు నిశ్శ్వాసపవనంబు ననుకరించు
పొగడ పూవులు నాతోడ సగము గ్రుచ్చి
సోయగంపు మేఖల పూర్తి వేయకుండ
నిట్లు కన్నీరు కండె! నిద్రింపఁదగునె. 84

నాదు సమదుఃఖ సుఖలైన ప్రాణసఖులు
వీఁడు విదయ చందురుఁ బోలు చిన్నపాప
నేను భవదేక రసానుజీవి
నయిన నతినిష్ఠురమ్ము మా త్యాగమకట! 85

ధైర్యము నశించె; భోగాశ తరలిపోయె
నుడిగె గానంబు: ఋతువుల్ నిరుత్సవములు
అఖిల భూషణ సాఫల్యమస్తమించె
నకట! శయనీయమింక శూన్యమయ్యెఁ దయిత. 86

ధర్మపత్నివి మంత్రివి నర్మసఖివి
లలితకళలందుఁ బ్రియశిష్యురాలివి నీవు
నిర్దయంబగు మృత్యువు నిను హరించి
యింతఁ బ్రియ! నాదియేమి హరింపలేదు. 87

మోము మోమునఁ గదియించి ప్రేమ నిపుడు
మధుర రసయుక్త గండూష మధువులాని
యకట! మదిరాక్షి! యెట్లు నాకంటి నీటఁ
గలఁగిన తిలోదకము ద్రాగఁ గలవు దివిని. 88

ఇంత యైశ్వర్యమున్నను నీవులేమి
నెవానికింక నింతవఱకె సౌఖ్యంబు నమ్మ

యుత్తర విషయాలవలన హరింపఁబడని
యజునికెల్ల భోగములు త్వదాశ్రితములు. 69

ఇట్లు దీనాతి దీనుఁడై నృపతి దయిత
నెంచి ముక్తకంఠత విలపించుచుండఁ
దరువులునుగూడ నిలువెల్లఁ గరఁగిపోయి
వ్రాల్చెఁబువ్వుఁ గన్నుల మరంద బాష్పములను 70

పిదప నజుని యంకమునుండి స్వీయజనము
లామె రమ్యదేహము నెట్లొ యవల నునిచి
దివ్యమాల తుది యలంకృతిగ నొనర్చి
యగురు గంధపుఁ జెక్కల యగ్ని విడిరి. 71

శ్లాఘ్యవిభుఁడు జ్ఞానియయ్యు శోకమునఁ దవిలి
తనదు ప్రియతోడ మరణించె ననెడి వాదు
పడఁగలేకగ్నిఁ బ్రియవెంటఁ బడఁడుగాని
ప్రాణములమీఁదఁ గల యాశవలనఁ గాదు. 72

మఱి పది దినముల పిదపన్
నరపతి గుణములె మిగిలిన ప్రాణేశ్వరికన్
కరమున్ గొప్పగఁ గర్మలు
పురి యుద్యానంబునందె పూర్తి యొనర్చెన్. 73

నిశ చనఁగ వెలవెలపోవు చంద్రుఁ డట్లు
దయితచన శూన్యుఁడై రాజు దరిసెఁ బురిని
అప్పురసతి దీన ముఖాశ్రులందు
గండిపడిన స్వశోకంబు కరణిఁ గనుచు. 74

అంత యాగ దీక్షితుఁ డౌచు నాశ్రమమున
నున్న యాచార్యవర్యుఁ డౌనా వసిష్ఠుఁ
డజునిమోహార్తి ధ్యానంబునందుఁ గాంచి
యున్న యాప్త శిష్యునిద్వార బోధపఱచె. 75

"ముని మొదలిడిన యాగంబు ముగియకునికి
నీదు శాపంబు హేతువుం దెలిసికూడ
మార్గమును గప్పి చనునినుం బ్రకృతి యందు
నుంప స్వాయముగ రాలేక పంపె నన్ను. 76

చిబుపదముల సందేశిలు
గురుని సరస్వతి సువృత్త! కౌమరాదెపు నా
దరి; విశ్రుత శ్రుతిసారా!
యరయుము దాని; హృదిని ధరింప నర్హుండ వెందున్. 77

నరవర! త్రిభువనములలో
మఱి భూతము కావివర్తమానంబుల నీ
గురువద్దులేని దివ్యాంపు
వర నేత్రముతోడ నెవ్వడుఁ బరికించుఁ జుమీ. 78

నలుపం లేని తపమును
సలిపెడి తృణబిందు మునికి శంకయుఁ దగుచున్
బల భేది యతని తపమున్
చలింప హరిణి యను నచ్చరను బంపించెన్ 79

శమజలధి వేలపఁ బ్రళయ
సమయోర్మియయి తపసు చెడఁ బంపెడి క్రుధచేఁ
బ్రముఖముగఁ జారులీలం
భ్రమించు సతి ముని శపించె మానుషి కాఁగన్. 80

"పరతంత్ర నేను నా యీ
దురితము సైవు"మని ధరణి దొరలుచు వేడన్
సురపుష్ప దర్శనముతో
వరముని శాపంపు ముక్తి వనితకు నుడివెన్. 81

ఆమెయు క్రథకైశిక వంశమందుఁ బుట్టి
ఇపుడు సమయంబు నీవట్టు మహిషి యగుచు

నిపుడు శాపవిముక్తికి హేతువైన
దివ్యసుమమాల దివినుండి పడఁగఁ జనియె. ౮౨

అందుచే నామ స్మృతికిఁ జింతింపవలదు
జన్మమొందిన వానికిఁ జావు నిజము
ఈ ధరిత్రిని జూచి పాలింపవయ్య
సతము క్షితిపేతనె కళత్రయుతులు నృపులు. ౮౩

అభ్యుదయ మందున మదంబు నందకుండి
వ్రతము ప్రకటించితివ యాత్మయుతుఁడ వగుచు
మదికి సంతాప ముదయించి వ్యాధను గూర్చ
విజికి తనమొందనీయ ధృతిన్ విశసపఱపు. ౮౪

ఏడ్చి మొత్తుకొన్నను నామె యెట్లు దొరకు
వెంటఁబడి వచ్చినప్పటికి లభించునొక్కొ
ఇతరలోకాల కేగెడి యెల్ల జీవు
లెపుడు పోదురు స్వస్వకర్మపుఁ బథాల. ౮౫

వ్యాధను విడనాడి యిపుడు నీయనుఁగు సతికి
పిండ దానాదికములఁ దృప్తిని నొసంగు.
స్వజనములు విడ్చు కన్నీళ్లు చనిన వారి
తనువులను గాల్చు ననుచుఁ బెద్దలు వచింత్రు, ౮౬

ప్రకృతి శరీరికి మరణము
వికృతియె జీవనమెయంచు వివరింత్రు బుధులీ
ఒక క్షణమును బ్రతికినచో
నిఁక జీవియు లాభమొంది కృతి కనినట్లే. 87

లోని చైతన్యమది జడమైన యతఁడు
ఆప్తనాశంబు హృదయ శల్యముగ నెంచు
ఆప్తనాశమె మోక్షంపుఁ బ్రాప్తి ద్వార
మగుట, హృదిశల్య మదియూడెననును స్థిరుఁడు. 88

తన శరీరమె అత్మ్యమె తమ్ముఁడౌను
నెప్పుడు సంయోగము వియోగమెనియు మంత
మఱి బహిర్విషయములతో విరహ మెసఁగ
నేమని వివేకిని నని దహింపఁ జెప్పుము. 89

సాముడునివోలె వలలఁగోఁ బ్రముఖుఁడైన
నీవు శోకంబునకు వశింపవయు దగదు
తరువునకును నగమునకు భేదం బిఁకేమి
గాలికిని రెండు చలనముల్ గలుగ నెడల. 90

పరమ ముత్తము మతిగల్గు గురుని బోధ
విని యజుఁడు మౌని శిష్యుని వీడుకొలిపి
శోకమునఁ బూర్ణమగు హృదిన్ బోవు గనక
యతని గురు దరికె మరలి యరిగినట్లు. 91

స్వప్రియాశాప వృత్తాంత శ్రవణమునను
స్వగురు శిష్యుని యాశ్వాసవచనములను
స్వాత్మజుఁడు రాజ్యరక్ష కక్షముఁడు నగుట
నెటులొ విరహంబు సహియించె నెనిమిదేండ్లు. 92

తనదు హృదయేశ్వరి చిత్రదర్శనములఁ
దరుణిఁ బోలెడు వస్తు సందర్శనముల
క్షణికములు స్వప్నదర్శనోత్సవములవలనఁ
గడచె నేండ్లన్ని కష్టాతికష్టముగను. 93

మింబిజాని మొలకై కోట భేదించు పగిది
నజుని హృదయము శోకశల్యము పగిల్చె
నదియు వైద్యసాధ్యముగాక ప్రాణహారి
యయ్యెఁ బ్రియఁ జేరఁ గడులాభ మతనికయ్యె 94

కవచ ధారణార్హు వినీతుఁ గన్నకొడుకుఁ
బ్రజల నయరీతిఁ బాలింపఁ బనుపుచేసి
వ్యాధిఁబడు మేనిదుస్థితిన్ బాపఁగోరి
నృపతి ప్రాయోపవేశంబు నెఱపఁ దలఁచె 95

శ్రీగంగాసరయూ సమాగమ మహాక్షేత్రంబునం దుండను
త్యాగం బాచరియించి దేవగణసాఖ్యాతిన్ వహించొంది త
త్ప్రా గాకృత్యబ్ధి కోజ్జ్వలాంగియగు స్వప్రాణేశ్వరిం గూడి స్వే
చ్ఛా గోష్ఠిన్ విహరించె నందనవనీ సౌధాగ్ర భాగంబులన్. 96

అజవిలాపము అజప్రాయోపవేశము అను విషయములు

గల ఎనిమిదవ సర్గము

రఘువంశ లహరి

తొమ్మిదవ సర్గము

దశరథుని చరిత్ర

సంయమమున నింద్రియములఁ జక్కఁగెలిచి
సకల నియమపాలకులకు పాలకులకుఁ
బ్రథముఁడు *మహారథుఁడు దశరథుఁడు, తండ్రి
పిదప నుత్తరకోసల పదములేలె. 1

ఆత్మవంశోచితముగఁ బౌరాంచితమగు
జానపదమండలము యథాశాస్త్రముగను
నేలుటను, గుమారస్వామిఁ బోలు నృపతి
యెడల, గుణవత్తరంబయి ప్రీతి నెసఁగు. 2

సమయమున ధనంబు జలంబొసంగు కతన
స్వా స్వకర్మలఁ గావించు సకలప్రజకు
దండధర మనుజుఁడైన దశరథుండు
చంద్రుఁ డీజండె క్రమఁబొప్పునంద్రు బుధులు. 3

శాంతిపరుఁడును, నమరతేజస్కుఁ డజుని
సుతుఁడు దశరథుఁ డీక్షితిఁ బూనుచుండ
ఇల ఫలవతియౌ, జనపదములను వ్యాధి
యడుగిడదు, శత్రు భయమెట్టు లడుగు లిడును. 4

ఎట్లు దశదిగంతములు జయించి రఘువు
శ్రీని పోషించె నెటులా పైని నజుఁడొ

---

*ఒక్కఁడె పదివేలమంది యోధులతో యుద్ధము చేయునాఁడు మహారథుఁడు.

శిష్ట దశరథుఁడుమహిత హిత పరాక్ర
మముల శ్రీని పోషింపక మానలేదు. 5

అతఁడు సమవర్తియై యము ననుకరించె
ధనము వర్షించుచుఁ గుబేరు తమ్ముఁడయ్యె
కరము దుష్టుల శిక్షించి వరుణుగెల్చె
దానమున తపనుని నతపనుని జేసె. 6

అష్ట్యంగము మొందఁ గోరెడు నా దశరథు
వేట వ్యసనంబు, జూదంబు, వెన్నెలలను
నాచరణమో మధువు: నవ యౌవనంబు
ప్రాబు ప్రియము, దొంగిలింపగఁ జాలవయ్యె. 7

ఇతఁడు ప్రభువౌచునుండె యింద్రియకథను
దినముగఁ బల్కఁడు: పరిహాసానికైన
అన్యత మానఁడు, శత్రుల యందునైన
నితని నుడియపరుష పరుషత గనదు. 8

దశరథుని నుండి యా వసుధాధిపతులు
ఉదయ మస్తమయము రెండు నొందినారు
ఆజ్ఞనెఱవేర్చు వారల కా విభుండు
సఖుఁడు, సఖుఁడుగాఁడ యవజ్ఞ సలుపునెడల 9

అతఁడు ధనుస్సు నెక్కిడి యద్దిరనన
యగు ధరిత్రి నేకరథుఁడయి జయించె
గజపతి పతిత్రవహాయ యౌక్యపుసేన
కేవల మొక జయమునె మిక్కిలిగఁ జాటు 10

* గుప్తిగల యొక్క రథముచే క్షోణినెల్ల
ధనుష్ప చేపట్టి గెల్చిన ధనద సముడు

---

* గుప్తి = రక్ష.

ప్రథిత నరవర *రాజసుతుని రాజసుతుని
ఘనలహరి జయమందుదధి ధ్యానమున్న 11

మాయకోసల వ్రజమునే
నేరిచి హరి గిరుల పక్ష నిహతిని జేయన్
ఆ రిపు పక్షమును గరా
సారము సారముగఁ దనివి శాంతమొనర్పన్ 12

దైవతము లింద్రుఁడోరి, సత్యాధిక పౌరు
షయుత +ప్రూత జనపతితతి జనపతితత
గోత్ర రాగంబుచేత వర్ధిల్లు మనఘ
మణి మణిమలఁ గాత్ర స్పర్శనమొన పుత్రి॥ 13

పుత్రి రిపులపై సరివృలు క్రమెక్కఁ జేయఁ
నిలిపి-రిపు సతుల, ననలకంబు-వలక ల ×
లేత మలయ పురిగలరాజు కృపమజూనె
తన పురముఁ జేరె వార్ధి ప్రాంతములనుండి॥ 14

ఆతర నృపుల శెల్ల గొడుగు లెంతొ వంగ
ఉత్తపతిమధ్య నుండియు విజయదనల
సోమమూర్తి, జయదనల సోమమూర్తి,
యుగువతి "చల, లక్ష్మి" యని నెఱ్పగ మెలంగె॥ 15

ఆ కకుత్స్థ వంశోద్భవుఁడగు దశరథు
విష్ణు విష్ణుని గాక పతివ్రతగను

---

* నరవర + రాజసుతునిగూర్చి, దశరథునిగూర్చి. రాజసుతుని = రాజ= చంద్రుఁడు సుతుఁడుగాఁగల సముద్రునియొక్క.

+ జనపతి సమూహముగల రాజుల.

× అనలకలు=అలకలులేని రిపుస్త్రీలను.

॰ విజయత్ అనలన=అలసముకాని, శమమూర్తి=కాంతిగలమూర్తిగలరాజు అనల, సోమమూర్తి=అగ్నిచంద్రమూర్తియగు-

నలరెదు ˌకమల, కమలఁ బ్రత్యర్థి ముఖము
లర్థి ముఖము లలరఁ గొల్చె నవ్యానవని॥ 16

నదులు రత్నాకరుని బొందినట్లు దశర
థ నృపతిని బొందిరి పతివ్రతముపూని
కోసల మగధ కేకయ క్షోణిపతుల
దుహిత లహిత లలన లెవన్ దుఃఖమొందఁ 17

మఱి రిపు పురందరుఁడు-పురందరుఁడు భువికి
న్యాయముగ ప్రభు మంత్రోత్సాహ శక్తిసహితుఁ
డగుచు ప్రజకు నీతిగఁ జప నడుగుదెంచె
నేమొ యనఁ ద్రిమాత్రయముతో నెసఁగుచుండె. 18

ఆ మహారథుఁడు దశరథాధిపతియు
రణముఖంబున సాయమింద్రుని కొనర్చి
స్వాశరముల సురవధువుల భయము బాపఁ
దద్యశముఁ బాడిరి + సురసుందరుల దరుల 19

యజ్ఞములఁ గిరీటము వీడి యాత్మ
బాహుబలముచే దశదిశా ప్రాప్తధనము
చేతఁ గనక యూపములను జేర్చె నతని
స్వామతి గతతమస తమస సరయుతటుల 20

దండ మజినంబు దాలిచి దర్భత్రాడు
మొలపఁ జుట్టి మృగశృంగమును ధరించి
మౌనమూని యధ్వరదీక్షపూని రాజు
తను × నసమభాస నసమభాసను వెలార్చె 21

ˌ కమల=లక్ష్మి, కమలన్=కమలిపోఁగా
+ సుందరుల=సుందరులే, దరుల=దేవగిరిగుహలందు
× అసమ భాసగల తనువును అసమభాసతో వెలార్చె.

ఇతఁడవబ్భృథ ప్రయతుఁడు జితేంద్రియుండు
అమరసభ నధిష్ఠింపఁగ నర్హుఁడితఁడు
ప్రభుఁడు పైకెత్తు శిరము కేవలము నొక్క
యీ బుధేంద్రు బుధేంద్రుడునయ్యె వంచు 22

అతఁడు సమరాసమరాజితైక రథము
గలిగి బలిమై సురపతి కగ్రసరుఁడగుచు
విల్లుగొని పల్మరు రవికశిముఖమైన
సమరభూమి నిశిచర రక్తమున నాపె. 23

యమ కుబేర వరుణ శక్ర సమబలుండు
ఘన పరాక్రముఁ డేకైక జన విభుండు
నగు దశరథు సేవకుఁ బోలె నరుగుదెంచె
వింత సుమవంతుఁడు వసంతుఁడంత చెంత 24

ధనదుఁడేలు నుత్తరపు దిక్కునకుఁ బోవ
నశ్వముల నహూనుఁడు త్రిప్ప నరుణుఁడపుడు
మంచుగెల్పి పగటి మోమునుల మొనర్ప
జిరిగి మలయమురుల యముదిశను విడిచె 25

తొలుతఁ బువుబుట్టుఁ జివురులావలఁ జివుర్చు
దవవ భ్రమరకోకిలములు వెలసి పాడు
ఇటు యథాక్రమత వసంతుఁ డేగుదెంచి
తగు సుమవిహారము విహారముగ ధరించు. 26

శౌర్యానయముల వర్ధిల్లి, సదుపకృతిమె
యధికఫలమైన నృపతిక్షేత్ర నర్థలబ్ధి
ఆ వసంత భూషిత సరస్సందు సరగె
* కమలిని కమలిని యరిహంసముల పంక్తి. 27

---

* కమలినికి + అమలినికి, మలయమమల=మలయాద్రి

ఆంక నశోకతరువు నందు-ఋతుపుడైన
లలితమగు క్రొత్త పువ్వె కేవలముకాక
ప్రమదా విలాసులన్ × మదయుత-దయిత చెవుల
ప్రేమ చిఱు చిగురున్-స్మరు విజృంభింపఁజేయు॥ 28

శ్రీ వనసు లక్ష్మికి వసంతుఁ డొడలినిండ
పూనిన విచిత్ర చిత్రమౌ పూఁతలనఁగ
నొప్పి భ్రమరంబు మధువు లొనఁగనొప్పు
గోరిగ కురవకములు రవకరములయ్యె 29

సువదనా వదనాసవ శోభియగుచు
ఆసవములోని వాసన లలరి, పువుల
మెపుగల వసంతుఁడు తేనెలాన బారు
లగు వకుల ప్రేమయుఁగ బొగడఁ బొగడఁ జేసె। 30

అంత మోదుగుపయి వసంతలక్ష్మి
తీర్చు మొగ్గల గుత్తుల పేర్చిదనరె
ప్రమద ప్రమదముచే సిగ్గువదలి ప్రియుని
తనువునం దీర్చిన నఖక్షతాలువోలె। 31

పొందగు పెను కాంతాధరములకు సైపఁ
గనని ఘనజఘన జయమేఖలకుఁ జోటు
నిడని మంచు చిందనుక క్షయింపఁ జేయ
లేఁడు సూర్యుఁడైనను విరళీకరింప। 32

మలయపవనంబు పల్లవంబులను గదప
జలినయము నేర్పఁ గదగుమన్నదియ వోలె
కమ్ర సహకార లతిక సకలిక సకలి +
కాముజితులఁ గూడ మదంబు గలుగఁజేసె॥ 33

× మదయుత=మదకరియగు

+ సకలి కామజితుల=సకలి=కలహము అనగా ద్వేషము-ద్వేషరాగముల జయించిన వారియందుఁ గూడ.

పరిమళములు చిమ్మెడి వనపంక్తులందు
• కుసుమితముల మితములగు కాంత లెల్ల
రాదఁ గోయిల లిపుఁ గూయ నప్పుడపుడు
మద్దరాంధ్ర సుద్దులవోలె మొనసి వినిరి. 34

బ్రతికి హాయిగ భ్రమరులు మ్రోఁతగీతు
లంతఁబాడ సుమమ్ముల దంత కాంతి
నలరి యుపవన లతలొప్పు, ననిల మూపఁ
గిసల యములు × సలయములు కేలువోలె ॥ 35

నిజ లలిత విలాసల కూర్పు నేర్పు నేర్పి
సురభి గంధాలఁ బొగడల ముఖకగెల్చు
మధుపు స్మరర + సఖము రసఖముఖరహిత
మగునటు ప్రియులతోఁ గ్రోలి రబలలపుడు 36

జాటిమెరయు మేఖలలతో మీఱి మిప్పల
చిఱునగవు లొప్పు మోముల స్త్రీలవోలె
మదకలో దకలోలహంసాదులమరి
ఫుల్లపద్మాల దిగుడుబావులు చెలంగు ॥ 37

• మధు విఖండితమయి చంద్రు నుదయవేళఁ
బాండువగు మోముకాంతితో నిండి — రజని
కాంత — ప్రియ సమాగమపు సౌఖ్యంపు చెలువ
చెలువ గనని వేళల బలెఁ జిక్కిపోయె ॥ 38

మంచు తుంపర తగ్గుటన్ మించి మెరసి
ప్రియుల పరవిహారశ్రమవేగఁబాపు

• కుసుమితముల=పూచిన కొమ్మలందు

× సలయములు=లయసహితములైన చేతులవోలె,

+ రసఖ (=ఆనంద) ముతో ముఖరమై హితమగు

● మధువువే విఖండిత=ఖండిత నాయిక చెలువ=అందమె చెలువ=స్త్రీ

కిరణములచే శశిమకర కేతనుంబు
నెఱయ • కుసుమాస్త్రు కుసుమాస్త్ర మరగఁ జేసె ॥ 39

హుతమయిన యగ్ని వలె మీఁది యుపవనంపు
శ్రీకిఁ జనిడి భూషగ నెప్పెఁ జెలఁగు, నట్టి
మృదుల దల కేసరాల్ పువుల్ ప్రియులదిద్ద
రంజిలు వరాకల వరాలక, లయారె ॥ 40

కాముక జనంబు వలె, బలు నీటుగలిగి
రవ్యాసమ పంక్తిఁ బడు—భ్రమరముల—నమరి
యరులఁ దోఁచుచు × తిలకము తిలకము కడుఁ
బ్రమదకరం బౌతె శోభ కూర్పకమె పోదు 41

మధు పరిమళ మొప్పి, చివురు టధరమెనని
మురువు పువు వంటి స్మితరుచి—తరు విహార 1
మెఱుకు నవమల్లిక—మివుల నొలుకఁ బోని
హృదయముల తమందమౌ ముదముగూర్చె ॥ 42

అరుణ రాగము గెంటించు నంశుకములు
పంగి వీనుల వ్రేలు యవాంకురములు
ఉరు పికధ్వానుల్ మరుఁదూని యువకవితతి
+ వరవిలాసా విలాసాల బందిఁ జేసె ॥ 43

భృంగముల గుంపు సంపర్క మెనసియుండ
సుభ్రమరముల వర్ధిల్లు శోభచెంద
తిలక మంజరి- యలక భూషలఁ దనర్చు
యుంపు ముత్యాల సవ్యరశగ దృశగఁ గొనె ॥ 44

• కుసుమాస్త్రు = మదనుని, కుసుమాస్త్రము = పుష్పాస్త్రము
× తిలకము = తిలక వృక్షము తిలకము = బొట్టు 1 విహారము = ఉద్యానము
+ వరవిలాసా = గొప్పవిలాసగల స్త్రీల యొక్క

ధనువుదాల్చు మన్మథునకు ధ్వజమెయగుచు
ఆవసంతలక్ష్మి ముఖచూర్ణా కృతిగని
మొగి నలసవవ నోపవనో త్తమగుచు
నలరుకుసుమరేణువు నభమునగమించె ॥ 45

మాత్మశోలా యుత్సాహానుభవ మొంద
సములయియుఁ బ్రియుఁ గౌఁగిలిం చఁగఁగోడ
వనితలా వేటఁ దాఁటిని పట్టునపుడు
వదులు చేసిరి, చేసిరి పట్టుఁ బ్రియులు ॥ 46

విడుఁడు మానంబు, వలదింక విగ్రహంబు
అనుభవింపు వయసు రాదు వనిన మరల
అని స్మరమతము మతముగా నవెడు నటులు
కోయిలలు కూయఁగోమలుల్ హాయి నుండ్రు ॥ 47

అవల హాయి యుత్సాహమ మనుభవించి
అప్పుడు విలాసవతులతో నవఁగి పెనఁగి
క్ష్మాపతి *మధుమన్మథు మన్మథోపముండు
శిక్ష్యవరి వేట వినోదంబు నొందఁగోరె ॥ 48

దశరథుని మృగయావిహారము-శాపము

ఉడలున్ గొవ్వుకరంగి పొట్టసడలన్, యోగ్యంబు భద్రాంగంబునౌ;
అడవిన్ జంతుల కోపభీతి వికృతస్వాంతంబు గుర్తింపనౌ;
వడి ధన్వుల్ చల లక్ష్యముల్ పొడుచు నాప్రావీణ్యమౌఁ గాన రా
జడవిన్ వేటకుఁ బోయె నాసచివులీయన్ సమ్మతిన్ సమ్మతిన్ ॥ 49

వేటకనువైన వేషంబు వేసికొనియె
కంఠమున విల్లు వ్రేల నాజ్ఞాప సవిత

---

* మధు=మధురాక్షసుని, మథ్ మథించిన విష్ణువు, మధుమత్, మధు=వసంతుండు, మన్మథోపేతుండు విష్ణు వసంత మన్మథ సముఁడు.

తురగముల డెక్కలం దెగురు దుమ్ము మింటను
బఱచెను వితానమువితాన ముడువుమీఁద ॥ 50

ఆటవిమూకలచే బట్టుముట్టి యతఁడు
వృక్ష పత్రంబుఁ బోలు శరీరవర్ణ
గలిగి గుఱ్ఱాల నడలఁ గుండెలములదర
తిరిగె తిరిగెడి మృగములు వగలు ఘువుల ॥ 51

ఇఁక తనులతల, మెయిసంక్రమింపఁజేసి
భ్రమరములయందుఁ బూడ్డి వ్యాపారమునిడి
సునయన * సునయన ప్లోది సుజనుఁగోన
బాధిష్టుని వనదేవత బరసెరందు ॥ 52

వేఁటపక్కలుఁ బుఱలు నొప్పువేట కాండ్రు
గలిగి, దావాగ్ను లనుదొంగలబర, కళ్ళ
వరణములు దిగఁబడతున్న ధరయుఁగలుగు
మృగ × వయోగవయోగ్ర భూమివనిఁ గొవెప్పు ॥ 53

పిడప వృథలేని దశరథుఁడు దనవింటి
ఝంకృతుల సింహముల ఘోషమింకఁ బెంచి
పసిఁడివంటి మెఱుపు నారవఱలు వెంద్రు
భాద్రపద మబ్బై + వింటి వింటి ॥ 54

పొలుత్రాగెడి హరిణశాబములు నడుగు
నడుగునకు లేళ్లదారికి నడ్డుపడుచు నుండు
మళలుపోటఁ గలుగు లేళ్లగుంపు, ముందు
పొగరు దున్న నడవ, రాజుముందు నిలిచె ॥ 55

---

* సునయన=సునేత్రుఁడైన, సు + నయన=చక్కఁగానడపుటచే ప్లోది= సంతసించు గుణముగల

× వయన్=పక్షులచే, గవయములచే మృగభూమిగలవని

+ వింటి=ధనుస్సును, వింటి=ఆకాశమున

త్వరగాఁ బర్వెడు గుజ్జుమెకం నృపుఁడంతన్ దూణమందుండియున్
శరమున్ దీయ భయంబుచే వడఁకుచున్ గంగారుచే తేజ్ఞు చె
వ్వెఱఁ జెల్లా చెదరౌచు వ్యాకులముతై శీతార్ద్రమౌ దృష్టులన్
కరమున్ వ్యాయమొనర్చె నల్లతలువల్ గప్పించున బ్లావనిన్ ॥ ౫౬

హరిణంబున్ గురిచేసి యుప్పుడు శరంబాకర్ణ దీర్ఘంబుగా
హరిణుల్యాంటను [illegible] వనమేనద్భుతంబు తత్ప్రేయసిన్
హరిణిన్ గన్గొని ప్రేమకుంశగుటచే నాథన్వి జల్ నేర్పుతో
శరమున్ వే యుపసంహరించెఁ గరుణన్ స్వాంతంబు మెత్తంబడన్ ॥ ౫౭

అతిభయమొందిన వ్యాకులముతో హరిణనయనాల స్వప్రియా
[illegible] విలోచన ప్రకట [illegible] భ్రమ చేష్టితముల్ స్మరించుచున్
ఇతర మృగంబులందు తరమేయఁ దలంచు నృపాలు గుప్పెడే
ప్రతి పదమున్ పృథంబుగను [illegible] వెనుక మర్లిన్వృషై ॥ ౫౮

భూపతి, తుంగము స్తల చివుళ్ల ముద్ద పినస్వాప్తమై
యుపాడుగైన యార్ద్ర చరణావళి గుర్తులనంతో వ్యక్తమౌ
ప్రాకుల-గుంటలన్ బురద పట్టుల మధ్యాను నుండి తేచి వే
సేవటపెట్టు పందిగమి వెంబడి-మార్గముఁబట్టె నంతటన్ ౫౯

వామన మెకిగ్ కొంపెముగ వంగిన ముందటి మేనుగల్గిన
ప్పియుని, నిక్కపొడుప్పములు వెంబ్రుకలన్ బొడువంగ రాఁగఁడో
స్త్రో రయమొప్ప బాణములతోఁ దముఁగొట్ట నితంబమూనుప్ర
భ్వేంటుహ పాళిపైఁబడిన తీరు తెలుంగవ యూవరాహముల్ ౬౦

అత్తఁడు పైఁబడి మొఱుకెడి యడవిదున్న
కంటిచిల్లున బాణంబు కాంచిపోయె
నొడలినది చీల్చి నెత్తుటఁ దడియుచున్న
పద కలిగి దున్నఁబడవైచి విదపఁబడియె ॥ ౬౧

పాలుటమ్ముల ఖడ్గమృగాల కడఁడు
శృంగభంగాలుచేసి తెల్చెను శిరాలు,

సాగరడఁచు రాజు పైపైకిఁ బొంగువయః
శృంగముతె సైఁపఁడంతె, సహించు ప్రియుఁడు ॥ 62

గుహల కళిముఖముగ గాలిఁగూలి విడఁగ
పడిన విద్యుద్వేగినవిటపాగ్రములకు
వ్యాఘ్రముఖ రంధ్రముల కరాల్ పఱచి ప్రియుఁ
హస్త లాఘవమునఁ జేసె నమ్మృపాదిగఁ ॥ 63

విడుగువలె సుగ్రమౌ మౌర్వి పెడలు ప్రియుఁడు
గుంజములదాగు సింహాల క్షోభ పెట్టి
ప్రకట వీర్యోగ్ర తన్మృగ రాజపదవి
నీర్ష్య గల వాఁడువలె విజృంభించె నిజము ॥ 64

వారణ కులంబునకు బద్ధవైరులగుచు
వంగుకొనగోళ్ల ముత్యాముల్ పట్టియున్న
సింహములఁ జంపి యతఁడనిన్ సేవసలుపు
హస్తుల ఋణంబు తీర్చుకొన్నట్లు తలఁచె ॥ 65

చమర మృగముల చుట్టు నస్త్రములఁ ద్రిప్పి
శ్రవణములదాఁక లాగి భల్లములఁ గురిసి
నరపతులకట్లు శ్వేతచామర వియోగ
మొనరఁ జేసి శాంతించె వెంటనె విభుండు ॥ 66

అశ్వముదరిగ నెగురు చున్నప్పుడొకని
ముదువు పింఛపు నెమలి నమ్ములకు గుఱిగ
జేయఁడు విచిత్రపుష్పాలు చెరువు-కేశిఁ
బ్రిదులు-ప్రియ కేశపాశము స్మృతికి రాఁగ ॥ 67

మిగుల విహరింప శ్రమఁబుట్టి మొగమునిండఁ
జెమట బిందువుల్ ముత్యాల చెలువునింప
చివురుదొప్పల విరియించి శీతలంపు
జలకణమ్ములతో వచ్చె కొలిచెగాలి ॥ 68

ఇతర క్రీడాయముల విస్మరించియున్న
సచివులపయి భూభారమును న్యస్తలేంద్రు
నిరత సేవచే రాగము పెరుగ విభుని
మృగయ చతురకామినివోలె నెపహరించె ॥ 69

పల్లవముల మెత్తనిపూల పాన్పునమరి
మండిన మహౌషధుల దీపమాల వెలుఁగ
ఒకదె పరిజనంబుల వీడి యొంటిగాను
రాత్రిగడపెను హాయిగ ధాత్రివిభుఁడు ॥ 70

ఉషసున విభుండు మహా నాదోత్సవములఁ
పోలు గజయూథ కర్ణతాళాలు లేప
ప్రతి మధురములౌ విహగ కూజితములనెడి
నంది మంగళగీతాల విందుగాంచు ॥ 71

మఱొకపుడు లేచి పథివెంటఁబడు రురుత్తి
నడచి యనుచరులకుఁ గానఁబడక నడిగ
శ్రమముఖగులు శ్రగడ్డ గుబ్బుముతోడఁ
దాపసులు మున్గు తమసను దరిసెనతఁడు ॥ 72

ఆతమసనది నీరంబులందు నిండె
ముంచు పటు గభీరధ్వని పొంచమి వెడల
నది ద్విరద బృంహితమ్ముగ మది భ్రమించి
శబ్దభేది బాణము వైచె క్ష్మావిభుండు ॥ 73

కదన భిన్న స్థలంబులన్ గజవధంబు
క్షత్రియు నిషిద్ధమే యైనఁ గనక, చేసె
దశరథుఁడు; రజోవృతులు విద్వాంసులయ్యు
కాలిడుదురుగాదె యపమార్గంబులందు ॥ 74

హా తండ్రీ యని విగ్గనేడ్పు వినదంబాలించి దుఃఖార్తుఁడై
యాతఁ డాధ్వని వంజులాంతరిత, మన్వేషించుచున్ శల్యానం

స్వ్యాతుండై ఘటమూని గ్రిందఁబడియే యున్నట్టి మా దేశసం
జాతున్ గన్గొని రాజు శల్యాయుతుఁడై చందాన గ్రుచ్చెన్ గమిన్ 75

ప్రథితకులుఁడగు నరపతి వాజినుండి
యుఱికి, జలకుంభ పతితాంగు, దరిసి; యతని
కులమడుగఁ దొట్రుపడు పలుకు లెసఁగ
నటవ్యైశార్య మౌనిసుతుఁ డేనని యనఁడు ॥ 76

ఆమునిసుతుండు చెప్ప, శల్యంబు మాడఁ
దీయకయె యంధులైన తల్లిదల దాని
వారి నేకైక సుతుదరి చేరఁజేర్చి
యజ్ఞదత్తున్ జేయు స్వాపచిత్రవరఁడు తెలిపె ॥ 77

ముదుసలులైన దంపతులు ఘోరన నేడిచి యేవ్వ పాప; మా
పెదపఁ గుమారుఁగొట్టు పృథివీపతి, చేతనుకంబునుండి ము
ల్కి దారఁగ మెల్లనూదఁ బెటికింప సుతుండు గరాసుఁడయ్యె; న
య్యాది గని మౌని కేలనయనాశ్రులతోన శపించె నానృపున్ ॥ 78

"సుతశోకంబున నీవున్ మృది వయస్సంబొందు నాపోలె మా
గతి మృత్యున్ గనె" యంచు శాపమునిడంగా మౌని; యంతన్ [illegible]
హాతిచే లేచియుఁ గాటువేసి విషయమంతా శక్తి గాంతింబుగ
ధృత వృద్ధాహిమునిన్ గతాగసుఁడయో నీకోసలేటంచనెన్ 89

సుతుని స్మృతాస్య పంకజవు శోభలఁజిందదటి నాయదృష్టపే
వతకనలేని నాకు భగవానుఁడు వైచిన శాపవ్రజ, మా
యతకుభమౌ ననుగ్రహమె యౌ; సమిదిద్ధమహాగ్ని మున్నునా
క్షితిఁగదు మాడ్చియున్ మొలకవెత్తఁగ శ్యామలగాత్రఁ జేయదే 90

"ఇటుల సుతుఁజంపి ఘృణలేని యేనుమీకు
వధ్యుఁడను; నింక మీకేమి పని యొనర్తు"
నని విభుఁడనఁ జనిన పుత్రునను గమింపఁ
జితిని పేర్చుఁ బుల్లలు నిప్పు యతియుఁగోరె ॥ 91

పరిజనమెల్ల రాఁగ ముని పల్కిన యానతి నాచరించియా
దురితము సర్వధైర్యమును దుమ్ముగ నమ్మొనరింప, నాక్షితీ
శ్వరుఁడు స్వనాశ హేతువగు శాపముదాలిచి బాడబాగ్నిలో
నిరతము దాల్చు వార్ధివలెనిల్చె గభీరత, వీటికిన్ జనెన్ 92

ఇది

దశరథ మృగయావర్ణనము శాపగ్రహణము

ననెడి

తొమ్మిదవ సర్గము

రఘువంశ లహరి

పదవ సర్గము

దశరథుడు పుత్రకామేష్టి చేయుట

పాకశాసన తేజుఁడౌ పార్థివుండు
పృథివి నేలుచుండ మహాసమృద్ధి గలుగు
తన్నరపతికిఁ గొంచెము తక్కువైన
పదియువేల వత్సరముల వయసు గడచె ॥ 1

కాని! పూర్వులౌ పితల ఋణాన నుండి
ముక్తిపొందించు సాధనంబుగఁ దనర్చు
వెంటనే శోక తమస్సును వెడలనడఁచు
తనయుఁ డను జ్యోతిమాత్రము గనఁడతండు ॥ 2

తనకు సంతానము గలుగు ననెడి యాశ
నమ్మకములతోఁ జిరకాలమమ్మహీశుఁడు
గనుచునుండెఁ జిలుకుటకు మునుపు ప్రకట
పడని రత్న జన్మము గల్గు వార్ధివోలె ॥ 3

ఋశ్యశృంగాది ఋషులు జితేంద్రియులును
సత్పురుషులు ఋత్విక్కులై శాస్త్రపధని
కులము నిల్పు సంతతికి నాక్షోణిపతికి
పుత్రకామేష్టి గావింపఁ బూనుకొనిరి ॥ 4

అట్టి యవసరమందునె యమరగణము
రావణునిచేతఁ గష్టముల్ పడయుచుండె

శ్రీ మహావిష్ణుఁ జేరిరి, గ్రీష్మవేళఁ
బథికు లార్తి ఛాయాపాదపమ్ముఁ బోలె ॥ 5

వారలందఱును సముద్ర తీరమునకు
బైలుదేరి వచ్చిరి. హరి మేలుకొనియె
అనుకొనిన పని వెంటనె యగుట యదియ
ఛాయయో కార్యసిద్ధికిఁ బ్రథమ చిహ్న ॥ 6

ఆదిశేషుని పడగల యాసనమునఁ
గూరుచుండిన హరిఁగనుంగొనిరి సురలు
ఆ పడగలమండలమున నమరి పైకిఁ
గాంతిచిమ్ము మణుల విష్ణుగాత్రనులరె ॥ 7

క్షౌమ వసనంపుఁ బొరల మేఖల వెలుంగ
రమ్యా పద్మాసనాసీన లక్ష్మితోడను—
పఱచు నామె చివురుఁగేలి పయిని—పాద
మంచి యాతండు కూర్చుండి యుండెనెలమి ॥ 8

విచ్చుతామర పువుఁగనుల్ వెలయుచుండ
పొలుపు తేయెండఁ బోలిన వలువదాల్చి
శరదృతు దివసంబునుబోలె హరిపఱంగె
నుదిత యోగంపు సుఖదర్శనోత్సుకతను ॥ 9

ప్రభలు శ్రీవత్సమను మచ్చపయిని పూయ
లక్ష్మియురువు విలాసదర్పణమె యగుచు
అంబుసారమౌ కౌస్తుభ మనెడి రత్న
మురువయిన యురంబునఁ దాల్చి యొప్పునతఁడు ॥ 10

దివ్యమౌ నాభరణముల దీప్తి చెంది
ఊర్ధ్వశాఖలఁ బోలు బాహువులతోడ
నీరములను నావిర్భూతమై రమేశుఁ
డమరె రెండవ పారిజాతమునుబోలి ॥ 11

దైత్యకాంతల చెక్కుటద్దములపైని
బూఁతల మదంపురక్తిమ పోవఁదుడుచు
చేతనములైన చక్రాది హేతిగణము
జయ జయ ధ్వనుల్ మిన్నుముట్టఁ జలుపుచుండె 12

ఆదిశేషుపైని విరోధమన్న దుడిగి
వజ్రపుందెబ్బ మచ్చలఁ బ్రథితుఁడయిన
యాగరుత్మంతుఁ డోలి నమ్రుఁడయి కరాలు
మోడ్చియాజ్ఞకై లేచియెప్పుడును గొలువ 13

యోగనిద్రను మేల్కొని యుక్తరీతి
విశదపావన దృష్టుల విశదపఱచి
'హాయి సుఖనిద్రఁ గాంచిరె' యనుచు నడుగు
ఋషుల భృగ్వాదుల ననుగ్రహించుచుండ ॥ 14

తమదు శత్రులనెల్ల శాంతము పొసఁగ
నామహా విష్ణువును మ్రొక్కి యమరు లపుడు
వాక్కులకు మానసములకుఁ బడయరాని
స్తోత్ర యోగ్యు స్తుతించిరి స్తుతుల నిట్లు ॥ 15

దేవతలు విష్ణువును స్తుతించుట

"ఇదె నమసు తొల్లి జగము పుట్టించు నీకు
ఇదె నమసు పైని జగము భరించు నీకు
ఇదె నమసు తుదిన్ జగము లయించు నీకు
ఇదె నమసు త్రిమూర్తుల నాత్మ నెసఁగు నీకు ॥ 16

తీయఁగా నేకరసమైన దివ్యజలము
భిన్న భిన్న దేశాలలో భిన్నరుచులు
పొందునటు, వికారము లేక పొలుచు నీవు
గుణములను బట్టి దశలెన్నొ గొనుచునుందు ॥ 17

మితమొనర్తువు లోకా లమేయుఁడవయి
ఒరులకోర్కె దీర్తువు నిస్పృహుండవయ్యు

జయము పొందుచుండెదవు దుర్జయుఁడవయ్యు
వ్యాప్తి మొనరింతువెల్ల నవ్యాప్తుఁడవయి 18

దగ్గఱగ నుండవైన హృదయగతుఁడవు
నిరతము తపస్వివైనను, నిస్పృహుఁడవు
అఘములేని వాఁడయియు దయాళుమతివి
నినుఁ బురాణుఁగ నజరుఁగ ననుచునుంద్రు ॥ 19

తెలియుదువు సమస్తంబును, తెలియఁబడవు
అన్నిటికిని గారణమవు, నీయందె యవుదు
వెల్లకును బ్రభుండవును, ననీశ్వరుఁడవు
ఒక్కరుఁడవు, సర్వరూపంబు లొందుచుందు ॥ 20

1 సప్తసామలు గానంబు సలుపునిన్ను
2 సప్తవార్ధి జలంబులు శయ్యనీకు
3 సప్త జిహ్వలుగలది నీసరిసముఖము
4 సప్త భువనంబులకును నాశ్రయుఁడవంద్రు

నాల్గు పురుషార్థములఁ గల్గు జ్ఞానసిద్ధి
నాల్గు యుగముల గతి పరిణామరీతి
నాల్గు వర్ణాలుగల భువనాలతీరు
నాల్గు ముఖములుగల నీవలననె జనించె 21

ఘనత మాఖ్యానమున నిల్పుమనసు చేత
హృదయ గుహలోన జ్యోతివై యెవుడు వెలుఁగు

---

1 రథంతర, బృహత్సామ, వామదేవ్య, వైరూప, పావమాన, వైరాజ, చాంద్రమసములని సామలేడు
2 క్షీర, లవణ, ఘృత, స్వాదు సుర ఇక్షు అని వార్ధులేడు.
3 హిరణ్యా, కనక, రక్త, కృష్ణ, సుప్రభ, అతిరిక్త, బహురూప అని జిహ్వలేడు.
4 భూర్భువ స్సువ ర్మహో జన స్తప స్సత్యము అని లోకము లేడు.

నిన్ను ధ్యానాన ముక్తికై నిరతమిందు
పరమయోగు లన్వేషించి నెగడుచుంద్రు 22

పుట్టుకయు లేకయే యుంటఁబుట్టుచుండి
చేష్టలే కరిషడ్వర్గు చెనకుచుండి
యోగనిద్రలో జాగ్రత నొప్పుచుండి
యెనఁగు నీయథార్థస్థితి నెవ్వఁడెఱుఁగు 23

1 అఖిల శబ్దాది విషయంబు లనుభవింప
2 ఆచరింపలేని తపంబు లాచరింప
శిష్టరక్షణయును దుష్టశిక్షచేయు
కమునుదాసీనతను నుండఁగలవు నీవ

* ఆగమములచేఁ జాల వేఱయ్యుఁ గూడ
దారులవి కార్య సిద్ధికిఁ గారకములె
అది సమస్తము నీయాత్మయందె వడును
యమరనది జలాలు సముద్ర మందుఁ బోలె

మానసంబు నీయందుంచు ప్రాపితతికి
నీకె కర్మల నర్పించు నిఖిల ప్రజకు
వీతరాగులౌ వారికి నీవ గతివి
క్రమ్మఱను జన్మలేని మోక్షంబుకొఱకు 24

---

1 శ్రీకృష్ణాదులు 2 నరనారాయణులు

* నిగమాల్ సాంఖ్యము యోగపాశుపతమున్ శ్రీవైష్ణవంబంచు వే
ఱగు ప్రస్థానములందు మేలిదియె పథ్యం బద్దె యంచున్ రుచిం
దగు వైచిత్ర్యము బట్టి వక్రఋజు నానారూప సంప్రాప్తమా
ర్గగులౌ వారలకీవ గమ్యుఁడవ తరాప్స్యంపు సింధు కబ్ధింబలెన్
(హరిహర మహిమస్తోత్రము నాయనువాదము)

అను మహిమ్నస్తోత్రములోని దానికిని దీనికిని పోలికలు గలవు.

అక్షలకుఁ గన్పడినను క్షిత్యాదికములు,
నీదుమహిమ యింతదని గణింపరాదు
ఆప్తవాక్యానుమాన సాధ్యంబయైన
నీస్వరూపము సుగతిన్ దెలుపుబెట్లు ॥ 25

తలఁపు మాత్రముచేతఁ గేవలము జగము
లెప్పుడు పవిత్రమొనరింతు వింకుచేత
నితర దర్శనాదీంద్రియ వృత్తులెల్ల
త్వాన్మతిని నివేదితమైన ఫలముగలవె ॥ 26

వన నిధి రత్నంబులవలె
దినకరు తేజములుబోలె దివ్యంబగు నీ
ఘన చరితంబులు వాక్కుకు
మనసున కందవు స్తుతింప మదెవరి తరంబో ॥ 27

పొందనిది పొందఁదగినది
యెందును మదిలేదునీకు నేన్వాల్పుం; బీ
వొందుట జన్మము కర్మము
నెందును లోకా లనుగ్రహించుట కొఱకే ॥ 28

నీదుమహిమను గీర్తించి మాదు వాక్కు
లిటులు ముగిసి మౌనంబును నెనయుటనఁగ
శ్రమపడుటో మదిగల శక్తి క్షయమెయగుహ
యంతె, నీగుణములవిన్నియనుట కాదు 29

ఇటుల దేవతల్ విష్ణునసేక గతులఁ
జాలస్తుతులు చేసి ప్రసన్ను జలిపికొనిరి
అవియునున్న యథార్థమె యనుటగాని
సుంతయున్ బరమేష్ఠికిన్ స్తుతిగావు ॥ 30

కుశల ప్రశ్న లడుగుటన్
విశదమ్మగు నతని ప్రీతి విబుధులగని తా

మసమయ విలయోద్వేలవు
దిశ నిశచరవార్ధి భీతిఁదెలిపిరి హరికిన్ ॥ 31

విష్ణువు దేవతల కభయమిచ్చుట

అంతట సముద్రతీరంపుఁ జెంతనున్న
శైల రంధ్ర ప్రతిధ్వనిన్ బోలియున్న
మధుర కంఠస్వరంబునం బలికె విష్ణు
వబ్ధి గంభీర ఘోషంబు నతకరించి 32

ఆదికవియైన యావిష్ణు నాస్యమందు
వర్ణముల స్థానముల చేతఁ బలుకఁ బడదు
విహిత సంస్కార పూతయై వెలసియున్న
యాసరస్వతి నేఁడె కృతార్థయయ్యె ॥ 33

తెలి పలువరుస పండువెన్నెలలు చిలుక
వెడలె భారతి ప్రభునాస్య వీధినుండి
స్వల్పము మిగిలి పాదాల బయలు వెడలి
గగన వీధిని పైకేగు గంగవోలె ॥ 34

"రాక్షసుఁడు మీమహిమ పరాక్రమములెల్ల
ఆక్రమించుట యెఱుఁగుదు నమరులార !
పొచ్చి జీవుల సత్త్వ రజోగుణాల
మించుచు తమోగుణం బాక్రమించినట్లు 35

ఆతఁడు భువనత్రయమును
నీతవి బాధించుచుండు టెఱుఁగుదునే; నే
దాతవి ప్రమాదమున నెదో
రీతిగఁ బడు పాప మనఘుహృది నొంచునటుల్ 36

దుష్ట శిక్షాది కార్యాలఁ దుల్యకార్యు
లమగుటను గోరఁబనిలేదు మము బలారి
స్వయముగనే తాను నగ్నికిఁ బవనుఁడెపుడు
నెసవగు తఱి సారథ్యంబు నాచరించు ॥ 37

తనదు కత్తినుండి తప్పించుకొన్నట్టి
దనుజుని దగునట్టి దశమశిరము
నాదు చక్రమునకు నయముగఁ బ్రాప్తమై
వఱలె దానిదైన భాగమటుల ॥ 38

అజుఁడు వానికి వరమిచ్చి నందువల్ల
ఈదురాత్ముఁడు పొందిన యధిక వృద్ధి
నింతదాఁకను జూచి సహించినాను
భుజగవృద్ధిని చందన భూజమటుల॥ 39

వరతపసుచేతఁ బ్రీతుఁడౌ బ్రహ్మవలన
దేవతలలోన నెవరు వధింపరాని
యటుల నారక్షసుండప్పు డడిగెవరము
మానవుల లెక్కయేమని మదినిదలఁచి ॥ 40

రాముఁడనై పుట్టి రావణుని వధింతునని విష్ణువు చెప్పుట

నేను దశరథ సుతుఁడనై యిలనుబుట్టి
ఆజి బలిపీఠిఁ బుష్పోపహారముగను
వానియున్నత దశశిరః పంకజముల
వేగ వాడి యమ్ములచేత స్వీకరింతు ॥ 41

యజ్వాలు యథా విధిగ మీకు యజ్ఞమందు
అమరిచిన భాగములను మాయావులైన
రాక్షసులు కైకొనకయుండ స్వల్పకాల
మందె కైకొనెదరు మీరలమరులార ॥ 42

సుకృతులైన వైమానికుల్ ప్రకటగతుల
ఆకసమున మబ్బుల చాటులందు నక్క
రావణుని పుష్పకము జాపఁ బ్రబలమైన
క్షోభమిఁక వీడి విహరించుచుంద్రుగాక ॥ 43

నలకూబరు శాపముచే
బలిమిన్ రావణుఁడు బట్టుపట్టక పోఁగాఁ
గలుషితము కాని సురబం
దుల జడలముడులను విప్పుదురుత్సారలోనే ॥ 44

రావణుం డనెడి వర్షా
భావముచే నెంతొకుమిలి వాడిన సురస
స్యావళిపై వాగమృతం
బేవర్షించుచు విష్ణువు బ్రాదుర్భావంబయ్యెన్ ॥ 45

ఇంద్రుఁడు మొదలుగాఁగల యెల్లసురలు
దేవతాకార్యమును పూను దివ్య విష్ణు
నిలను దమయంశల ననుసరించినారు
పాదపములు పుష్పములచేఁ బవసునట్లు ॥ 46

అంతనా దశరథుఁడును నాచరించు
నమలపుత్త్రకామేష్టి యందుఁ జీవర
అనఘులగు ఋత్విజుల విస్మయంబుతోడ
పుట్టుకొనివచ్చె నగ్నిలోఁ బురుషుఁ డొకఁడు ॥ 47

ఆదిపురుషుండు చొచ్చి యుండలదియుఁట
మోయరానిదౌ క్షీరాన్నమునఁ దనర్చి
నిండుబంగారు పాత్రమున గేలుదోయి
వాల్చి యాపురుషుండట నిల్చి యిచ్చె ॥ 48

ఆ ప్రజాపతి పురుషుఁ డప్పగించు
పాయసాన్నంబు నరపతి యందుకొనియె
క్షీర వారాశి యావిష్కరించినదియైన
భృతపయస్సార మమృతంబు నింద్రుఁడట్లు. 49

ముజ్జగములు కనిన హరిగూడ నిటుల
దశరథునికిఁ బుత్రుండు కాఁదలఁచి యుండు

పన్నులకు దుష్ట ధంష్ట్రైన యాగపశాల
ప్రభుని పెట్టిపోమనకుఁ దెల్పకయె తెల్పు 50

దశరథుఁడు భార్యలకుఁ బాయసము పంచియిచ్చుట

వరు వసిష్ఠపేరుగల వైష్ణవ మహస్సు
నృపతి కౌసల్యకును సగము కెలమిఁ బంచె
దినకరుఁడు కొన్ని సుధాలఁ దేల్చునెంతఁ
పృథ్వికిని నాకసమునను నిచ్చినట్లు॥ 51

శ్రేష్ఠ కానఁ గౌసల్య సగ్భాగము సతఁడు
పంచెఁ గైకేయికిని మతి నిశ్చయించె
కాన వారలిద్దఱుఁ దమ భాగముల
ఇచిన వానిగను సుమిత్రఁ బ్రభుపతులఁటె 52

వాంఛఁ దెలిసిన విభుఁడు రాజ్యాధినాథు
భావ మెఱిఁగిన వారలా భార్య లెలమిఁ
బాయసములోని తమ సగభాగములను
మిత్రురాలు సుమిత్రకుం బంచియిచ్చె॥ 53

ఈ సుమిత్రయె సవతుల కిద్దఱకును
ప్రణయమునఁ జూపినదియామె ధనరి మెలఁగె
వారణము రెండు గండాల బ్రసవపూర్ణ
రేఖలందిరుగు బ్రమరి బ్రియముపోలె॥ 54

దశరథుని భార్యలు గర్భములఁ దాల్చుట

శ్రీమహావిష్ణు నంశరాజిల్లు గర్భ
మంది రతివల్ ప్రజాభ్యుదయంబుకొఱకు
అమృత మనుపేర గలిగిన యర్ణవాడు
ఉదకమయమైన గర్భంబు నూనినట్లు॥ 55

స్త్రీ వయస్కలైన యారాణి కాంతలెల్ల
నాదిని పొందుక ద్యుతినొప్పు లోకమ్రమాదు
లోన వెన్నుపొట్టలు వాల్చి రుచులనీను
క్షీరశయను సస్యముల సంపదలువోలె ॥ 56

శంఖము ఖడ్గము గదా శార్ఙ్గ
చాపము చక్రము లాంఛనముగఁ గల మూర్తులతోఁ
దివ్యయాత్మలఁ గాచుచు స్వ
ప్నములోఁ బొట్టిపురుషు లగపడి రతివలకున్ ॥ 57

"గగనమునఁ బైఁడిఱెక్కల
నెగ నిగని ద్యుతుల వరుసలు నెఱపుచు వేగన్
మిగలిన్ మబ్బులఁ గొనుచుం
గరుత్మంతుండు వారి నెరపుగ మోపెన్ ॥ 58

సముచిత వక్షఃస్థలంబునఁ గడుఁ జలించు
కౌస్తుభంబుఁ జక్కఁగఁ గలిగియుండి
తమ్మిపువన తనదుచేతను ధరించ
శ్రీమహాలక్ష్మి కడునుపాసించె వారి ॥ 59

ఆకాశ గంగతో నభి
షేకమ్ములుచేసి మిగుల శ్రేష్ఠపు వేదం
బాహ్యగతఁ బఠియించుచు
సేకతమ కొలిచిరి సప్తఋషు లతిభక్తిన్ ॥ 60

ఇట్లు స్వప్నంబులోఁ గన్న దృశ్యములను
వారిముఖమున నాలించి ప్రభుపొంగి
భువనగురుడైన విష్ణువె పుత్త్రుఁడౌచుఁ
దన్నుఁ గనుటచేఁ దను శ్రేష్ఠతముఁగఁ దలఁచె ॥ 61

ఇట్లుఁ జేయుచుచ్చి విష్ణువు పెక్కుగతుల
... పించికొనియెఁ పద్మగర్భుసహాల

విమల జలములందుఁ బ్రతిబింబించి యొక్క
చందురుఁ డనేకరూపంబు లొందినట్లు ॥ 62

అంత సాధ్వియైన నృపేంద్రు నగ్రమహిషి
ప్రసవకాలంబునందొక్క బాలుఁ గనియె
రాత్రి సమయాన నోషధి ప్రకటలీల
తమముఁ బోఁగొట్టు జ్యోతిని దనిసినట్లు ॥ 63

రామావతారము

అతఁడు హృదయాభి రామ దేహంబుతోడ
నతని కుజయించుటం జేసి యతనితండ్రి
జగములకుఁ దాత్రి కళ్యాణ జనకమైన
రాముఁడనియెడి సార్థక నామముంచె ॥ 64

అనుపమ తేజస్సంపద
గొనురఘువంశ ప్రదీపకుండయి తగునా
తనయునిచేఁ బురుటింటన్
దనరెడి దీపములు వెల్లఁదనముఁ బొందెన్ ॥ 65

శయనమున రామ శిశుతో
శయనించు కృశోదరితగె జనని, యుసుకతి
స్నియపయిఁ దామరపువ్వు పూ
జ యుతర శరదృతు కృశయగు కాల్వవిధాలెన్ ॥ 66

ప్రాంకటమగు శీలమమరఁ
గైకేయికి భరతుఁడనఁగఁ గలిగె సుతుండున్
శ్రీకి వినయంబు పోలిక;
నాకొడుకు జననికి మిగుల నందము గూర్చెన్ 67

మరి లక్ష్మణ శత్రుఘ్నుల
వరసుతులఁ గనల సుమిత్ర బాగుగఁ గనియెన్
సరిగ నుపాసింపఁబడుచు
వెరవున విద్యయుఁ బ్రబోధ వినయంబులటుల్ 68

తన గుణములఁ బకటించుచుఁ
గానరెన్ నిర్దుష్టమునయి భువనంబెల్లన్
అనువుగఁ బురుషోత్తముఁడు భు
వి నవతరింపఁగ త్రిదివమె వెన్నుండెనో నాన్ ॥ 69

ఉర్వి నాల్గుమూర్తుల హరి యుదయమొంద
రావణ భయార్త శక్రాది దేవతెనఁగు
కదలు, మమ్మ్రుతేవియె వీచు గాలిచేత
నలరి యుచ్ఛ్వాస పొందిన యటులనయ్యె ॥ 70

రావణుని భీతిచేతఁ గలంత చెందు
వీతి హోత్రుఁడు పొగలేక వెలుఁగుచుండు
సూర్యుఁడు ప్రసన్నమౌ దృష్టిఁ జూచుచుండు
సుఃఖమునువీడు వాయుగాఁడోఁ బిరవుడు ॥ 71

రాముఁడు జననమొందు కాలంబు నందు
ఆదశాస్య కిరీటము నందు నుండి
నేలపయిని వడి మణులురాలిపడెను
కుందు ననుదుల శ్రీయశ్రు బిందులట్లు ॥ 72

పుత్ర వంతుఁడౌ దశరథు పుత్రటనప్లు
తటిని వాయింపఁ బోవు వాద్యముల కాది
దివిని దేవదుంభులెల్లఁ గలిసిమ్రోగి
నెమ్మితోడ ప్రారంభోత్సవంబు చేసె ॥ 73

అట దశరథమహారాజు హర్మ్యమందు
వేల్పువెన్ట నుండియుఁ బుష్పవృష్టి గురిసె

సరస కళ్యాణముల యుపచారములకు
అదియె యాదిరచనయౌను నలరిమించె ॥ 74

జాతకర్మాది సంస్కారముల్ సలుప సుతులు
తమ్ము లెంచు తల్లులిడుపాల్ ద్రాగు చుండి
తండ్రి యానందమనెడి పెద్దన్నతోడ
వరుసగా వారు వృద్ధిపొందిరి తమంత ॥ 75

సహజమౌ వారివినయ మాచార్యు డౌనగు
శిక్షణాఖ్యానమున వృద్ధిచెంది వెలిగె
ఆహవిర్భుజులగ్నుల నలరు సహజ
తేజు హవిసున బెరిగి భాసిల్లునట్లు ॥ 76

వారలొండొరుల్ కలహంపు బేరె కనక
ఘనఘమగు రఘుకులము నేకాత్మలగుచు
నెల్లకాలము మిగుల వెల్గించి యిందు
నందన వనంబును ఋతుగణంబువోలె ॥ 77

అందు సౌభ్రాత్రము సమానమైనగాని
రామలక్ష్మణుల్ ప్రీతి మేల్ జంటయైరి
ఇట్లె భరత శత్రుఘ్నులు గట్టిజంట
యై ప్రసిద్ధికెక్కిరి క్షోణియందు నెపుడు ॥ 78

వననిధి చంద్రులవలెన్
అనలానిలములకు బోలె నాజంటలలో
గనుగొన మెటువంటి సమయ
మున నైక్యంపు భావము విడిపోవుట యెటులున్ ॥ 79

ప్రజకు బ్రభులైన రాసుతుల్ శౌర్యమునను
వినయమునను జూఱగొనిరి జనులహృదుల
గ్రీష్మకాలంబు గడువగ నెరలివచ్చు
నీలిమబ్బులుగల దివసాలువోలె 80

నాల్గు విధముల విడిపోయినట్టి ప్రభుని
ధర్మ సంతతి భాసిలి ధరణిమెరసె
అనువుగ తనువుదాల్చు ధర్మార్థ కామ
మోక్షముల యవతారపు ముద్దవోలె ॥ 81

పితృ వత్సలులగు నారా
సుతులు నలుదిశలను నేలు క్షోణీజుఁ బతిన్
రతనములచే వార్ధులటుల్
సతమారాధించిరి తమ సద్గుణములచే ॥ 82

ఖలులౌ దైత్యుల ఖడ్గధారలను భగ్నాల్ చేయు స్వార్థంతి య
ష్టులఁ, గార్యాలు ఫలింప వ్యక్తమగు గాఢోపాయ యోగాల ను
జ్జ్వాలనీతింబలె, దీర్ఘబాహువులచే శౌరిన్ బలెన్, విఘ్నసం
కలఁబెల్వారెడు నల్వురాత్మజులచే క్ష్మాభర్త విభ్రాజిలెన్ ॥ 83

ఇది రామావతారమనెడి పదవసర్గము

రఘువంశ లహరి

పదునొకండవ సర్గము

రాముఁడు విశ్వామిత్రుని యజ్ఞమున కేగుట

అంతనొకెడ విశ్వామిత్రుఁ డరుగుదెంచి
తనదు యజ్ఞవిఘ్నములు శాంతంబుచేయ
పిల్లజుట్టు రాముని బంప రాజుఁగోరె
అరయఁబడదు తేజస్విలయందు వయసు 1

శ్రమలుపడి పొందినన్, ప్రాజ్ఞులన్ భజించు
నృపతి, లక్ష్మణయుతు రామునిడియె మునికిఁ
ప్రాణములు కోరినన్ గాని యర్థికోర్కె
నెపుడు రఘుకులుల్ లేదను టెఱుఁగరిందు ॥ 2

వారలిద్దరును బయలు వెడలుటకును
నగరిని నలంకరింప నానతిడె నృపతి,
అపుడె గాలి చెలులు మబ్బు లఖిలనగరి
వ్రాలి పూల్ నీళ్లు చల్లి యలంకరించె ॥ 3

పెద తండ్రియానతి నెఱవేర్ప వెడలి
స్వాధనువులుగొని పితకాళ్ల వ్రాలఁగానె
వనికడుగఁబోయి సెలవుకై వంగువారి
పయిని బాష్ప బిందులు వ్రాలెఁ బ్రతికిఁగూడ ॥ 4

వారలిద్దరు తండ్రి బాష్పముల చేతఁ
గొంచెము తడియు ముడి జుట్టు కొనలతోడ
ధనువులూని యాఋషి వెంటఁజనిరి మెల్ల
ప్రజలు దృష్టులఁ బగులఁ దోరణము కట్ట ॥ 5

లక్ష్మణుండు మాత్రమేగల రామునొకని
వనికిఁగొనిపోవ ఋషికోరెననుచు నృపతి

ఇదియె యాశ్రమస్థ సేనకో యేమి యీయఁ
దదియె వారిఁ బ్రోవ సమర్థమగును గాదె ॥ 6

వారు తల్లులందఱి పదార్థములు తాకి
గొప్పయోజస్సుగల యౌని కూడఁ జనగ
వడుసఁ జైత్ర వైశాఖముల్ తరలివచ్చి
ఫాల్గును ననుసరించెడి పగిది తోఁచె ॥ 7

కెరటములఁ బోలె సాగెడు కేలుమర
శిశుతఁ జపలమయ్యెను వారి చేష్టలొప్పె
ప్రథకాలానఁ దమపేరుఁ బట్టినడచు
* ఉహ్యాభిద్యాఖ్య నదముల యుఱుకులట్లు ॥ 9

ఋషి పథంబునందు నుపదేశించినట్టి
బల యతిబల యన్ విద్యలఁ బ్రథితమహిమ
ముఖల చక్షాలపైఁ జరిపింపఁగఁదగిన
వాడు తల్లి పరిఁజరించు పగిది యయ్యె ॥ 10

దనుక వృత్తంబు తెలిసిన పిత్రుసఖుండు
ముని తెలుపఁ బూర్వకథలచే మోయఁబడిన
పాదుకలె వాహనార్థులై వారిరువురు
నడచుచున్ వెలుంగరు నడచుచుండి ॥ 11

కొలనులు మధుర శీతల జలముచేత
పక్షితతి ప్రియతసుఖముల ధ్వనులచేత
గాలి సురభిళ సుమపరాగాలచేత
జలదగణము ఛాయలచేతఁ గొలిచెవారి ॥ 12

మునులు రామలక్ష్మణుల దర్శనము నంత
మునుకుచే నెట్లు సంప్రీతి నందినారొ

---

* ఉహ్యాం ఉదకం=అంత నీరును నిక్షేపించెను గాన ఉహ్యాము నూలం
భిద్యాం=గట్టుపభేదించు నదిభిద్యాము అని వ్యుత్పత్తి

అట్లు విచ్చు తామరపూల నలరుసరసు
వలెఁ దాఁ బాపు చెప్పఁగనుడు నెలమిఁగనరు ॥ ౧౩

యాగరక్షణము

మారుని వేఁ దగ్ధుఁ జేసె మదనుని యాశ్రమంబు
చేరి రాముఁడు ధనువును జేతఁ దాల్చి
కాముని దమనోయ విగ్రహముచేతఁ
బ్రతినిధిగ నయ్యెఁ గర్మమాత్రమునఁ గాదు ॥ ౧౪

మునుప గస్త్యుఁడు శాపమిచ్చిన చరిత్ర
కౌశికునివల్ల విన్న రామలక్ష్మణులు తేలఁ
దత్పురేడు పుత్రికయైన తాటక బిల
మునదుము స్థలినెక్కి ప్రతిధ్వనింప్లను తటాల్లు ౧౫

అవలవారి విందుల మ్రోఁతలాలకించి
విశ్లిష్ట పక్షయామినీఁ బోలె శరీరముప్పి
వ్రజ్జలవారి కుండలములు మ్రోలనూగ
తాటక మొగిళ్లు కార్చులు తాల్చితోఁచె ॥ ౧౬

తాటలంతెల్లు మిగులఁ దీవ్రముగఁగదల
ప్రేతచీరలు గట్టి పల్ పెద్దయార్చి
అనికాపరి యెదురించె రాము వడిగ
భయదమగు స్వనానఘుని మహానువోరె ॥ ౧౭

ఒక్క భుజదండ మెత్తిపై కున్నత యయు
నరుల ప్రేవుల మొలనూలు వీఁక దప్రేల
వచ్చు తాటకఁ గనుఁగొని వనితఁ జంపఁ
గరుణ విడిచెను రాముఁడు శరముతోడ ॥ ౧౮

ఖండ యముగట్టి తాటక గుండెనడుమ
రాము సాయకమెట్టి రంధ్రంబు చేసె

నడియు రాక్షస దేహంబు గదియతోని
మొనలును వడి మెట్టు పెద్దద్వారమును శోభి 19

బాణములచే తన్నుమా నభమొప్ప
నానావిధము లొక్క యరణ్యమున నొక
కటిక ప్రతిలోకాల్ గెలువ స్థిరపతియు హాయి
సుమము భావకాలిక్ష్మి గూడి నడిచె ॥ 20

మైవచించి రాము మదనాస్త్రంబు కొట్టు
కంప్రవిమ్ము పెట్టుట కుంకుమంపు గంధ
ముల దీకొని నిశాచరి హృదయంబునందు
తవిలిపోయెను మదనంబు వేరెడి ద్వారగ ॥ 21

రాముని విక్రమమున దొంగె నామునీశు
వలన రాక్షసప్పుడు మంత్ర కలశకరము
తోడ కాంతకుఁ జెందె నింధనము దాల్చు
కాంతి నద్భుతమున సూర్యకాంతముల్లు ॥ 22

అపుడు పావనమగు వామనాశ్రమంబు
తోరణ చేరె మునిక తత్కథలు వచింప
గతములో వామనుఁడు తానొకండె యగుచు
స్థితిలేక యున్నను పొంగగనిరి నచటు ॥ 23

మౌనిశిష్యులు పూజ సామగ్రి కూర్చి
పెట్టు కొత్త విప్రుల దోసిళ్ళు నిండ
మొగము పెట్టి నిమురుడు కంఠమృగము లరయ
మునులు వాతింగ జేసి తపోవనము జేరె ॥ 24

యజ్ఞదీక్షితుఁడౌ మునిని విఘ్నకరులంత
మహదఘాస్త్రముల ప్రయోగితాస్త్రములచేత
రాము నంధకారమునుండి కవియు రవియు
ప్రకాశ మునుముంచి వెలుగొలఁగించినట్లు ॥ 25

మంతెనపుష్ప లంతేసిపై మసలిదోష్ణ
రక్తబిందులను నపవిత్రంబు సైన
వేదిగని యజ్ఞ యస్రుస్రువాది వీడి
కర్త్విజుల ఋత్విజులు తలతలను పెదిరె ॥ 26

అస్త్రమెత్తి వెంటనే లక్ష్మణాగ్రజుండు
బాణ మమ్ములపొదిమంచి త్వరగఁ గొనుచు
గ్రద్దవెక్కల గాలిచేఁ గమలు ఘ్రాణము
లలమ రక్తబిలముఁ జూచె నాక్షణమున ॥ 27

వారఁడు సుబాహు మారీచులనెడి యసుర
ములనే ప్రాణములకు గుఱియనచ్చె
ఘన భుజంగాలపయి గరుత్మంతమట్లు మా
నవుఁడు బలదపోముల కదకఁజనెను ॥ 28

అతఁడతివేగమొప్ప వాయవ్యశరము
నంత చాతుర్యమొప్ప సంధించి విడువ
దాన గిరిఁబోలు తాటకా తనయుఁ డుసరి
పెండుటాకువలె పోలనెగురఁగొట్టె ॥ 29

ఇంక నక్కడక్కడ మాయ నేర్చి తిరుగు
నల సుబాహువనఁగనొప్పు నితరుఁ డసుర,
మటుమఁడగు రాముఁ డాగ్నేయమస్త్రలీల వెలిగ
నమ్ముతోసి వసలకు నాహారమిచ్చె ॥ 30

ఇట్లు క్రతు విఘ్నములను కోఁగొట్టువాని
నెల్ల రణశౌర్యుల మునివందించి మిగుల
ఋత్విజులు కులపతికి మౌనీశ్వరునికి
సకల కర్మలు క్రమముగాఁ జలిపిరపుడు ॥ 31

అవభృథ స్నానమును చేసి యామహర్షి,
విల్లుఁబట్టులు వలియుంపఁ గాక్షిమొక్క

త్రిదశనాథుఁడు తేజంపు దివ్యమైన
యింద్ర ధనుసుఁగూర్పఁగ మేఘబృందము నటు ॥ 44

వంచి యుంచె నాగేంద్రు వగిది ఫణి
గొలుపు నావిల్లు చూచి గైకొనియె రాముఁ
డెనసి వరువెత్తు యజ్ఞపు మృగము వెంట
నరిగి దేనిచే వేసెనో శరము హరుఁడు ॥ 45

ఫణి విస్మయ స్తిమితమౌ వీక్షణముల
జనము గనఁగ మరుఁడు పుష్ప ధనువుఁబోలె
శైలసారము గలదైనఁ జాపమప్పు
డెంతశ్రమ లేకయే రాముఁడెక్కుపెట్టె ॥ 46

వేగనతిగ రాముఁడులాగ విఱిగిపోయె
విడుగువలెఁ గఠోరమగు సవ్వడియొనర్చె
పోని కనిగల్గు పరశురామునికి మరల
క్షత్రియులు లేచిరని తెల్పఁగాద్భుతంబు ॥ 47

హరుని ధనుసున సారంబు నరసియున్న
వీర్యశుల్కమున్ జనకుండుభృశము మెచ్చె
మూర్తిదాల్చిన శ్రీపోలెఁ బొల్చు సీత
సుత నయోనిజ దశరథ సుతునికొసఁగె ॥ 48

సత్యరణమొప్పు జనకుండు క్షణములోన
సుత నయోనిజ దశరథ సుతుని కెలిమి
నగ్నిసాక్షికముగఁ బోలె నధికతేజ
మొప్పు నాతపోధను ముందె యప్పగించె 49

గొప్పతేజొప్పు జనకుండు కోసలేశు
కడకు మహిమఁ బురోహితు నుడివిపంపె
"ఈ సుతను స్నుషగఁ బరిగ్రహించు కతన
నిమి కులము మీకు భృత్యమై నెగడె" ననుచు 50

పృథ్వీపతియుఁ దగినసుప్రశస్త వెదుకఁ దొడఁగె
నంతఁదగు వాక్కు గల ద్విజుండరుగుదెంచె
పుణ్యవంతుల కాంక్షితములు క్షిప్రానఁ
బండుచుండుఁ గల్పద్రుమపు ఫలములట్లు ॥ 51

ఇంద్రు బోలి వెలి దశరథుండెలమి ద్విజుని
నర్ఘ్యపాద్యాలఁ బూజించి యతని వలన
జనకు సందేశమాలించి క్షణములోన
బల నివహధూళి రవిఁగప్ప బయలుదేఱె ॥ 52

మిగుల దశరథు సైన్యంబు మిథిల చేరె
మట్టి పూఁదోట చెట్లనట్టిట్టు విఱువ
నా నగరి ప్రీతిచే దాని నంతసైచె
బాల కాంతుకేళులనెల్ల సైచినట్లు ॥ 53

సీతాకళ్యాణము

స్వ స్వ వంశమర్యాదలు పాయకుండ
వరుణవాసవ సములు భూపతులు వారు
కూడి స్వ స్వ శాస్త్రానుకూలముగను
స్వసుతల సుతులకుఁ బెండ్లిఁ జరిపినారు ॥ 54

రాముఁడా సీతఁ బెండ్లాడె, లక్ష్మణుండు
ఆమె యనుఁగు నూర్మిళను బెండ్లాడె నెలమి
అధిక తేజస్సుగల వారి యనుజులంత
నా కుశధ్వజుసుతులఁ బెండ్లాడినారు ॥ 55

వారు నల్వురు రాజకుమారులపుడు
నాత్మ వధువులతోడుతన్ గూడి యెలమి
ధాత్రిపతికి సిద్ధితోఁ గూడు సామదాన
భేదదండములట్లు వెలిసినారు ॥ 56

ఆ నృపసుతు లా నృపాత్మజాతలతోడ,
వారితోడివారు, నైరి ధన్యు
లా వధూవరులకు నా సమాగమమొప్పె
ప్రకృతి ప్రత్యయముల భావమటుల ॥ 57

ఇట్టు లనురాగ మన్యోన్య మెసక మెసఁగ
ఆ సుతులు నల్వురికి వివాహములు జరిపి
మూఁడుమార్గాల మిథిలేశు వీడుకొల్పి
తన యయోధ్యకు మరలె నా దశరథుండు ॥ 58

దారిలో నొకానొకప్పుడు ధ్వజ తరువులఁ
గూల్చుచును వాయువులు ప్రతికూలమగుచు
సైన్యమునకు మిక్కిలిగఁ గ్లేశము గూర్చె
తటము దాటు నదీరయాల్ స్థలికిఁ బోలె ॥ 59

మఱి పిదప భీమ పరివేష మండలంబు
కట్టు సూర్యుండు వెంటఁ జూపట్టె మిగుల
గరుడుచేఁ గొట్టఁబడు భయంకరపు పాము
తనువుచేఁ జుట్టఁబడి జాఱు మణివిధాన ॥ 60

సింగిడేగ పక్కలు బూది ముంగురులుగ
సంజమబ్బు రాగార్ద్ర వస్త్రంబుగాఁగ
పెఱఁగు మానిన వనితల తెఱఁగు దిశలు
దర్శనీయలు గానివై దనరుచుండె ॥ 61

ఏదిశను బైకి రవి యధిష్ఠించి వెలిఁగె
నాదిశనె నక్కలఱచె భయంకరముగ
క్షత్రి రక్తంబు పితృజలాంజలిగ విడిన
పరశురాముని ప్రేరేచు పగిదితోఁప ॥ 62

ప్రతికూల వాయు లాది వి
కృతమశ్శకునములఁ గాంచి కృత్యవిదుండౌ

పతి, యువి కాంతిలఁ గోరఁగ
ప్రతి గురు, పవి పథమిడఁగని లఘువుగఁ జూచెన్ ౬౩

తుడిచికొని కను, తెవని భావింపఁదగిన
పురుషుఁగా నెప్పటికో భటుల్ పోల్చుకొనిరో
అట్టి తై జనరాశి సేనాగ్రమందు
వెంటనే పైలుదేఱి యావిర్భవించె ॥ ౬౪

ఆత్మజనపావనంబౌ యజ్ఞోపవీతమున్
ఆత్మజనని యంశ ధనువుఁదాల్చి
చంద్రుతోడ నున్న పంచాంబ వటులయ్యె
నాగసహిత పంచనంబు నయ్యె ॥ ౬౫

రోష పురుషుండు నియమ పూరుండునైన
జనకు శాసనముందుండి, పఱఁకుచున్న
మాత శిరసును ఖడించు నాఁడెందు
మొదట ఘృణను నావిమ్మట భూమిగెలిచె ॥ ౬౬

జడ చెవ మీఁదన్ వ్రేలా
డెడు వర రుద్రాక్షమాల లీలగ మెఱయున్
వడి నిర్వాది యొక మాడులు
పడి క్షత్రియవధ గణించు పనిదిగఁదోఁచెన్ ॥ ౬౭

తనదు తండ్రిఁ జంపిన నిమిత్తమునఁ బెరుగు
కోపమున రాజ వంశాలు కూల్చు దీక్ష
పూను పరశురాముని జూచి ముదముపోవఁ
చిన్న సుతులొప్పు రాజు స్వస్థితికి వగచె ॥ ౬౮

స్వసుతునందును, దారుణ శత్రునందు
రాముఁడను పేరు తుల్యమై రాజమీఁదె
హారమున పామునఁగల రత్నాళివోలె
దశరథునికి హృద్యమున్ భీతిదంబునయ్యె ॥ ౬౯

ఇష్టి మర్ష్టి మనుమఁ బల్కెనధిపుఁ గనఁగ
ఎచట భరతాగ్రజుండుండె నచటకు వడిగ
ఆ పరశురాముఁ డుగ్రుఁడై యరుణమైన
క్షత్రి కోపాగ్నిఁ జిమ్మెడి కనులఁ జూచె ॥ 70

వింట నప్పుడే సంధించి వ్రేళ్ల సందు
లందు బాణము విహరించునట్లు చేసి
యుద్ధమొనరింప కోరెడి యొప్పు పరశు
రాముఁడనె ముందుధృతి నిల్చు రాముతోడ ॥ 71

జానకుఁ జంపిన యపకృతిన్ శత్రువైన
క్షత్రజాతిఁ బల్మరుఁ జంపి శాంతపడితి
మరల నిప్పుడు నీవిక్రమంబు వినుట
దండహతిఁ బంధుపాముల్లు మండిపడితి ॥ 72

ఇతర వృష్ణిపై నెదవరకెన్నఁడైన
వంచలేని మైథిలు వింటి వంచి విఱచు
టెఱిఁగి యదివిని మద్వీర్యశృంగమీవు
విఱుగఁగొట్టిన యట్లు భావించుమంటి ॥ 73

ఇకె యప్పుడు రాముఁడని యుచ్చరింప
నాపదంబు నన్నొపొంది యతిశయిల్లె
ఇందు నీ యన్న నది తలక్రిందులగుచు
నిప్పుడో నాకు నిర్గానరించుచుందె ॥ 74

ఇపుడు మనము వృథగాని యస్త్రముగను
నాకు శత్రు లెవ్వరు సమానాపరాధు
లావుదూతను హరియించు హైహయుండు
నా యశము హరింపఁగఁ జూని నట్టి నీవు ॥ 75

వెనకే క్షత్రియ క్షయమును జేసికూడ
నిను జయింపక నావీర్యమునకుఁ దృప్తి

వెలుగడు, త్ర్యంబకునందల్లు జటధరయందు
మండి నప్పుడె పావకు మహిమ గణన ॥ 76

విష్ణు తేజస్సు, సారమునే వివిచియుంటఁ
శిరము చివుకు హరుధనుస్సు విరిచినావు
మూలమును నదీరయములు కూలఁగొట్టు
గాలి నంతయుఁ బడఁగొట్టు గట్టుపెట్టు ॥ 77

కనుక ఈ నాధనుస్సున నునిచినారి,
ఈతఁడే శరంబు సంధింపు మాత మింక
రణము మాట యటుంచు, మిక్లైన నీవ
యువుడు సమబాహుశక్తి జయించినట్లె ॥ 78

అట్టు లుమిమునాపరశు ధారాభిహతికి
విఱికి తనము చేత భయంబు పడుదువేని
క్రూరము నారిదెబ్బలఁ గాయకాము ప్రేల్లు
తగు నభయ యాచనాంజలి త్వరగఁ బట్టు ॥ 79

భయముగొలుపు దర్పనమొప్పు పరశురాముఁ
డనఁగనిటు చిఱునవ్వుచే నధరనుదర
అతనిధనువు గ్రహించుచు యర్హమైన
యుత్తరముగ శ్రీరాఘవుఁ డొప్పుకొనియె ॥ 80

పూర్వంబునస్త్రబట్టిన ధనువునె గ్రహించి
అతఁడు కడుఁ బ్రియదర్పనుండయ్యె బళిర!
అనలె యందముతోను నవాంబుదంబు
ఇంద్ర ధనువుచే నెటులుండు నెటులఁజెపుడు ॥ 81

పృథివిపయి నొక్కకొనమోపి వీరుఁడాతఁ
డాధనుస్సును నెక్కిడె నతిసులువుగ
అంత క్షత్త్రారి పరశురామాననంబు
ప్రభలు తక్కెఁ దొఁగమిగులు వహ్నిపోలె ॥ 82

ఒకరి నొక రెదుర్కొన్న యా యుగ్రబలులు
ఒకరి తేజస్సణఁగ నింకనొకరి దెదుగ
పగటి చివరఁ బౌర్ణమినాఁటి రవిని శశిని
వెలెఁగనుంగొని రచ్చటి పౌరులపుడు ॥ 83

స్తంభుఁబోలిన రాముండు కరుణమెరయ
స్వర్విషయమున వ్యర్థోద్యమున్ బరశురాము
మొదట వింటి నెక్కిడిన యమోఘశరము,
నిరువురను గనుంగొనుచు నీకరణిఁబలికె ॥ 84

నీవు నన్నెదుర్కొనినను నేను నిన్ను
నిర్దయగ విప్ర! కొట్టఁగ నేరనయ్య!
చెప్పు మీబాణమున దేనిఁ జెనకవైతు
త్వద్గమనమునా! క్రతుగత స్వర్గగతిన ॥ 85

భార్గవుఁడపుడనియె "తత్త్వముగ నిన్ను
పరమపురుషునిగా నేనెఱిఁగి యుంటి
నయిన, భువిఁజొచ్చు నీవైష్ణ వాఖ్యతేజ
మరయఁగోరి నిన్నిట్లు కోపపఱచినాను ॥ 86

జనకు వైరుల భస్మంబు సలిపి, సకల
జలధి మేఖలఁ బుడమిఁ బాత్రులకునిడిన
నాకుఁ బరమేష్ఠి! నీవలననె జనించు
ఈ పరాజయమును శ్లాఘ్యమే గదయ్య ॥ 87

కానఁ బ్రాజ్ఞ! పావనతీర్థ గమనమునకు
నిష్టమైన నాగతినే రక్షింపవయ్య!
భోగలోలుపుఁడను గాక పొదలునాకు
స్వర్గగతి పోయినను నేమిబాధలేదు ॥ 88

అట్లె యనుచు రాముఁడంగీకరించియు
బాణమపుడు తూర్పు వైపు వైచె

అశరంబు సాధువైన బరశురాము
తెరవరాని స్వర్గ పరిఘ యయ్యె ॥ 89

దాశరథియు నామౌని పాదములఁ వ్రాలి
మనవిచేసె "నన్ను క్షమింపు" మనుచు నపుడు
బలిమి నోడిన రిపులందుఁ బ్రణతి యదియె
బలయుతులకును గీర్తికే పరిణమించు ॥ 90

జనని సంబంధియగు రాజసత్త్వ మెడలి
జనకు సంబంధియగు సత్త్వ మెనయ నిపుడు
నేను వాంఛించెడివగు ననింద్యఫలము
గలుగు మన్నిగ్రహము ననుగ్రహమె యయ్యె ॥ 91

భృగుసుతుఁడేగ నావిజయువీటు సుతున్ గవుఁగింటఁ గ్రుచ్చి తం
డ్రి గొడుకు గ్రమ్మఱన్ భువి జనించిన వానిగ నెంచి ప్రేమచే
మిగుల విచారమొక్క క్షణమే గొను తండ్రియు మోదితెన్, దవా
గ్ని గడుదహింప వర్షములు నిండుగ వర్షిలఁ జెట్టుపోలికన్ ॥ 92

ఆవలఁ బథంబునందు మనుజాధిపు లాదృతిఁ జక్కఁగా రచిం
చి విడుఁదు లెన్నొ యేర్పఱపఁ జేరి భవాభుఁడు రేలుగడ్పి వై
భవ యుతుఁడై యయోధ్యాపురి వ్రాలెను, జానకిఁ జూడఁ గోరుచున్
గువలయ మాలికల్ గనులఁ గ్రుచ్చి గవాక్షములన్, సతుల్ గనన్ ॥ 93

ఇ చి

సీతాకళ్యాణము, ఇది పరశురామ గర్వభంగము
అనువదునొకండవ సర్గము

రఘువంశ లహరి

పంద్రెండవ సర్గము

కైక వరములు-రాముని వనవాసము

ఘనతర విషయస్నేహము 1
గాని 2 దశయంతమును జేరి క్షోణిపతి యం
దును 3 నిర్వాణము దరియం
గను నుషసున దీపకాంతి కరణిని నుండెన్ ॥ 1

నరపతి చెవిమూలకుఁ జని
"యువరాజ్యశ్రీ రామునందు నుంచుమి" యంచున్
జర తల నెఱయుట యనుమిష
వరలి కయిక శంక చేతవలె వాకొనియెన్ 2

జనులకుఁ బ్రియుండయిన రా
ముని యభిషేకంబు వార్తమునుకొని ప్రజలన్
మనసునఁ బ్రతియొక్కరి కుప
వన తరులకు నీటిపోదవలె ముదమిడియెన్ 3

అమరఁగూర్చు రామునభిషేక సామగ్రి
కాంచి క్రూరచిత్త కైక మిగుల
చింతనుష్టమైన క్షితిపుఁ గన్నీళ్లచే
దూషితంబు చేసె వేషభాష ॥ 4

చండియైన కైక-స్వపతి యౌదార్యఁగ
ఇడిన రెండు వరములెదుటఁ గ్రక్కె
ఎండమండి భూమి-యింద్రుఁడు వర్షింప
బొఱియనడఁగు సర్పములను బోలె 5

---

1 * స్నేహము=చమురు, మైత్రి, 2 దశ=వత్తి, స్థితి 3 నిర్వాణము=ఆరిపోవుట మోక్షము.

తద్వరములన్ గైకయి యొక్కదానిచేత
వని కనిపె రాముఁబదునాల్గు వత్సరములు
మరియు రెండవ వరమువే భరతునకును
తా విధవయౌటొకె ఫలమౌ శ్రీ వరించె ॥ 6

* ప్రథమమునఁ దండ్రియిచ్చిన రాజ్యలక్ష్మి
నేడ్పుచును రాముఁడంగీకరించె విధిగ
ఆవల "వనమునకేగుమీ" యనుచు తండ్రి
యిడిన యాజ్ఞ ముదముతో గ్రహించెనపుడు ॥ 7

పట్టు మంగళ వస్త్రముల్ కట్టునపుడు
నారబట్టలు తనువునన్ దాల్చునపుడు
రాము ముఖవైఖరి యొకపేరకము యుంట
జనము లెల్లరు చూచి యాశ్చర్యపడిరి ॥ 8

జనకుఁడు సత్యమ్మును మీ
ఱనియటుగావింప, సీత లక్ష్మణుండును రాఁ
జని రాముఁడు దండకఁ జొ
చ్చెను ప్రత్యేకముగ సుజన చిత్తముఁ గూడన్ ॥ 9

జనపతియుఁ బుత్త్రవిరహా
గ్నిని బడి శాపంబు తనది స్మృతికిన్ రాఁగన్
తనువుఁ ద్యజించుట చేతన
తనకున్ శుద్ధియగు నంచుఁ దలఁచెన్ మదిలో 10

రాజసుతు వనికిఁ బంపఁగ
రాజును మరణంబుఁ బొంద రాజ్యంబెల్లన్
తేజిత రంధ్రాన్వేష
భ్రాజిత శత్రులకు మాంస ఖండంబయ్యెన్ ॥ 11

---

* రాజ్యలక్ష్మిని తాను గ్రహించినచో తండ్రివాన ప్రస్థుఁడై వనము నందుండునని శోకము. తాను అడవిలోనున్నచో తండ్రి పురములో నుండునుగదా అని సంతోషము.

శ్రీరామ వనవాసము-పాదుక పట్టాభిషేకము

విడచ నమాత్య ప్రకృతు ల
నడలై మాతుల గృహంబునంగల భరతున్
ఆదనుకు రావించి రపుడు
వదనాప్తుల నావుకొన్న స్వాప్తులచేతన్ ॥ 12

కైకేయి కొడుకు భరతుం
డాకరణి జనినపిత మృతినరసి జననితో
కాక జనని యిడు రాజ్య
శ్రీకిని విముఖుండై పోయె స్థిర మతితోడన్ ॥ 13

వనవాసులు చూపఁగ ల
క్ష్మణ యుతుఁడగు రాము పర్ణశాలను నటుఁజు
ట్టును గల చెట్లను గనుచున్
జనె భరతుం డశ్రులొలుక సైన్యయుతుండై ॥ 14

చిత్రకూట గతుని రాముఁగని వ్రాలి
జనకు మరణ సంగతిని వచించి
అనుభవింపఁ బడక యమలమౌ లక్ష్మిని
స్వీకరింప నంఘ్రిసోకి వేడె ॥ 15

మరణించిన పితృయాజ్ఞను
సరిగాఁ బాలింపకుని కశక్యముగా తో
నరసెడి రాముని గోరెను
మఱియుఁకఁ బాదుకలఁ బట్టమహిషులఁ జేయన్ ॥ 16

సరె యనుచున్న యనుపం,
భరయుండు మరలి, పురంబు మాత్రముచొఱకే
స్థిరపడి నంది గ్రామము
న, రాము రాజ్యంబు ప్రోచె * న్యాసమువోలెన్ ॥ 17

* న్యాసము = ఒకరు తిరిగి పుచ్చుకొనుటకై దాచి యుంచిన వస్తువు

భరతుఁడన్నపయిని స్థిర భక్తి గలవాఁడు
అతని కాశ రాజ్యమందు లేదు
అనఁగ, జననిపాపమునకుఁ బ్రాయశ్చిత్త
మటులఁదనదు నడతయందుఁ జూపె ॥ 18

రాముని వనవాసము

రాముఁడును సీతతోడ నరణ్యమందు
లక్ష్మణునితోడ శాంతుఁడై ప్రాయమందె
కందమూల ఫలాది భక్షణముచేసి
వృద్ధ లిక్ష్వాకుల వ్రతంబు స్వీకరించె 19

స్వప్రభావాన నిల్చిన ఛాయకలిగి
యలరు నొక్క వనస్పతి నాశ్రయించి
యొక్క యప్పుడు జానకి యొడిని రాముఁ
డలఁతియగు పరిశ్రమచేత వలెఁ బరుండె ॥ 20

ప్రియుని యుపభోగములను గన్పింపఁజేయు
చిహ్నముల దోషములఁ జూపు చిత్రగతిని
వ్రాలి కాకాసురుండు నఖాలతోడ
ఆమె వక్షస్స్థలముపైని నవ్రుడుగిడె ॥ 21

జానకియుఁదెల్ప రాముండు వానిపైని
పుల్లుకాడ యస్త్రమును మంత్రించివైచె
తనదు నేత్రమొక్కంటి నస్త్రమునకిచ్చి
తన్ను రక్షించుకొనియె నాతండు నపుడె ॥ 22

పురికి దగ్గఱగా నున్న భరతుఁడెప్పు
డైనఁ గ్రమ్మఱరావచ్చు ననితలంచి
వెంగగొనియున్న తేళ్లతో వెలయుచున్న
చిత్రకూటాద్రి తటముఁద్యజించెనతఁడు ॥ 23

అతిథులకు యోగ్యమైన ఋష్యాశ్రమముల
రాముఁడు వసించుచున్, వర్షములనుబుట్టు
కర్కటాది రాసుల దివాకరుఁడువోలె
దక్షిణపు దిక్కునకుఁ బోయెఁద్వారితగతిని ॥ 24

ప్రియుఁడయిన రాముని ననుసరించి ప్రేమ
ఆవిదేహాధిపతి పుత్త్రియైన సీత
కైకచేత నిషేధింపఁగాఁ బడియును
గుణముల వరించు శ్రీవలెఁ దనరుచుండె ॥ 25

అనసూయ యొసంగు పవి
త్రనూత్న సురభిగల యంగరాగము చేతన్
వనిఁబూల వీడి తుమ్మెద
లనయము తలవయిఁబడునటు లవనిజచేసెన్ ॥ 26

సంజ మబ్బుటు కవిశమౌ ఛాయలొలుకు
తనువుగల విరాధుఁడనుదనుజుఁడొక్కఁ
డవుడు రామునిదారిని నడ్డగించె
నమృతకరుదారి రాహుగ్రహంబువోలె ॥ 27

జగము శోషింపఁజేయు రాక్షసుఁడొకండు
తదుభయుల మధ్యనున్న సీతను హరించె
ప్రాలి శ్రావణ భాద్రపదాల మధ్యఁ
గలుగు వృష్టిని వర్ష విఘాతమట్లు ॥ 28

రామ లక్ష్మణు లయ్యసురను వధించి
ఆశరీరము నుండియు నలముచున్న
యఖిల దుర్గంధ మావన ప్రాంతభూమిఁ
బాడు గావించునని పాతివైచినారు ॥ 29

అవ్వల నగస్త్యమౌనీంద్రు నాజ్ఞవలన
రాముఁడును పంచవటియున్న ప్రాంతమందు

నియమమును దప్పకుండనె నిలిచియుండె
వింధ్యగిరి పూర్వమున్నట్టి వేళ(బోలె ॥ 30

శూర్పణఖకు ముక్కు చెవులు గోయుట

చూచి రావణు చెల్లెలు శూర్పణఖయు(
గామ పీడిత యౌచు నా రాము(జేరె
వేసవిని నాతపార్తయై వెడలి త్వరగ
భుజగి చందన పాదప మూలమట్లు ॥ 31

సీత దగ్గఱనే యామె స్వీయవంశ
మెల్లయు వచించి యతని వరించె నపుడు
ఇంతులందు నత్యంతము వృద్ధి పొందు
మదనునికి వేళపాళయు నెదియులేదు ॥ 32

నే(గళత్రము గలవా(డ నేగిబాల!
నాదు తమ్ముని వరియింపరాదె యనుచు
కాముకియయి యేతెంచిన కాంత తోడ
నావృషస్కందు(డౌ రాము(డానతిచ్చె ॥ 33

అన్ననే ముందు వలియించి తండు చేత
అన్ననే పొందుమని తమ్ము(డతివ(ద్రోయ
నామె రామునినె మరల నాశ్రయించె
నిరుతటుల కటు నిటు పోవునేఱువోలె ॥ 34

ఒక క్షణమె సౌమ్యగనున్న యువిద నామె(
జూచి సీత పరిహసించి క్షోభపఱచె,
వాయు వదిలేమి స్థిమితమౌ వార్ధి తటిని
నతిగ(గలిగించు చంద్రోదయంబువోలె ॥ 35

కనియెనప్పు నీపరిహాసమునకు(దగిన
ఫలము వెంటనె గాంతువు లలన! చూడు

ఆడుపులిని పరిహసించు లేడికెట్టి
గతి లభించునో త్వరలోనె గనెదు లెమ్ము ॥ 36

అని యిటులు—భర్త యొడిలోన వణఁకి భీతి
నణఁగియున్న సీతను జూచి—యనుచు నవుడు
నగుచు శూర్పణఖయుఁ బేరునకును దగిన
యట్టి యాకారమును పొందెనాక్షణంబ ॥ 37

తొలుతఁదీయఁగాఁ గోయిల వలెను బలుకు
నామె మాటలు లక్ష్మణుండాలకించి
నక్కవోలెఁ బిదప దారుణముగఁ బల్కు
నామె మాయావినియనుచు నాత్మఁదలఁచె ॥ 38

వడిగ లక్ష్మణుండవ్వలఁ బర్ణశాలఁ
జొచ్చి ఖడ్గముగై కొని వచ్చియవుడు
అసలె వికృత రూపముతోడ మెసలునామె
మరియు వికృతఁజేయుచు భయంకరినిజేసె ॥ 39

వంకరగు గోరు, వెదురువంటి గట్టి
కణుపు గలిగి, యంకుశపుటాకార మొప్పు
వ్రేలితో నామెబెదిరించి వేగ మిమ్ము
నేమిచేతునో కనుఁడని యెగిరె మింట ॥ 40

త్వరగ నా శూర్పణఖ జనస్థానమేగి,
చేరి రాముఁడారంభించి చేయుచున్న
యట్టి రాక్షసగణ ఘాతనావమాన
మెల్లఁజెప్పె ఖరా ద్యసురేశ్వరులకు ॥ 41

ముక్కు చెవులు తెగిన యామె ముందునుంచి
కొనుచు రాక్షసుల్ పోరికిఁ జనుచునుండ
రాము నెదిరించు నట్టి ఆరాక్షసులకు
అదియె యశుభసూచకమయ్యె ననవరతము ॥ 42

ఆయుధంబులు దాల్చి యరుగుదెంచు
గర్వితులను ఖరాదులఁ గాంచి రాముఁ
డప్పుడుంచె జయాశ తనవింటియందు మరియు
జానకినో వీరుఁడయిన లక్ష్మణునియెడ ॥ 43

ఖరదూషణాదులవధ

రాముఁడో యొక్కఁడే ధనుర్ధారి యచట
అచటనో వేలకొలఁది నసురగణము
మరి రణమున రాక్షసులెంత మందిగలరొ
అంతమందె రాములు తోఁచి రసురతతికి ॥ 44

సత్ప్రవృత్తుఁడు రాముఁడసత్ప్రవృత్తి
పరులయిన రాక్షసులచేతఁ బంపఁబడిన
చండదూషణునేమాత్ర సైపఁడయ్యె
స్వతనువునందుఁగల దోషమును బోలె ॥ 45

రాము డతనిని, ఖరుఁ ద్రిశిరులఁ గూడ
బాణములతో నెదుర్కొనె వరుస వెడఁగ
రాము చాపమునుండి శరంబులెల్ల
ఒక్కమాటుగానే వారి మొదలఁ గాల్చె ॥ 46

అదివఱకు పోరె యుద్ధమై యతిశితమయి
మేనిఁ జీల్చి వెలికివచ్చు బాణవితతి
వారి యాయువుఁ గ్రోలెను, వారిమేని
నెత్తుటినొ పక్షులేఁ గ్రోలి నెగడుచుండె ॥ 47

రాముని శరాలచేత నఱకఁగఁబడిన
రాక్షసుల మహాసేనలోఁ బ్రేక్షకులకు
మొండెములు తక్క నింకేమి భువిని లేక
కన్నులకుఁ గానఁబడవ యాకాలమందు ॥ 48

రాముఁడతనిని ఖరత్రిశిరసులఁగూడ
బాణములతో నెదుర్కొనె, వరుస వెడలె
రాము చాపమునుండి శరంబులెల్ల
ఒక్కమాటుగానె వారియొడలఁ బడియె 49

*రణముచేయించె, బాణవర్షమ్ము కురియు
రాముచేత నావిధప గృధ్రముల నీడ
నుర్వి నొకయుష్ణ మేలాక్రించకుండు కొఱకె
శత్రుసేనయె నిదురించె శాంతమతిని * 50

రాము బాణాలచేతను బ్రహతులైన
దూషణ ఖరత్రిశిర ఆదిదుష్టులైన
రాక్షసుల ప్రవృత్తినిగూర్చి రావణునికి
శూర్పణఖయె తెల్పు విషయసూచియయ్యె ॥ 51

చెల్లెలి నవమానపఱచి స్వీయహితులఁ
జంపుటను దశాస్యుఁడంత స్వాంతమందుఁ
దలఁచెను స్వకీయమౌ పదితలలమీఁద
రాముఁడు స్వపాదముల నుంచి జాచినట్లు ॥ 52

రావణుఁడు సీత నపహరించుట

పసిఁడి లేడిరూపముదాల్చు నసురుచేత
రావణుఁడు రామలక్ష్మణులను వనాన
మోసగించి జటాయువు మొదటుక్షణము
యుద్ధగించినన్ సీతనటు హరించె ॥ 53

సీతతో హృదిపోవఁ, బిచ్చితనమొందె
వారు సీతను వెదకుచుఁ బక్షముతెగి
స్వాగశ గతజీవుఁడైన దశరథసఖుని
ఋణముదీర్చుకొన్న జటాయుఁగని పిదప ॥ 54

* కేశి క్రాంత శ్రీవర్ణన యందు ధ్వనితము.

అపుడు తండ్రిమ్మృతి వ్యథ క్రొత్తదియగాఁగ
ఆ జటాయువునకుఁ దండ్రి కటులవారు
అగ్ని సంస్కార మాదిగ నంత్యకర్మ
లన్నియును నాచరించిరి యధికభక్తి ॥ 55

సుగ్రీవమైత్రి

దారి కడ్డా కబంధు హస్తములు నఱికి
అతని శాపంబు పోఁగొట్టి యతఁడు చెప్ప
తుల్యశోకుఁడౌ సుగ్రీవుతోడ మైత్రి
చేసి రామైత్రి వర్ధిల్లె శీఘ్రగతిని ॥ 56

వీరుఁడౌ రాముఁడావాలి వేగఁజంపి
చేరి చిరకాలమునమండి కోరుచున్న
వాలిపదమున సుగ్రీవు పదములిడిరి
భ్రాతుచోట నాదేశమున్ దనరిచినటు ॥ 57

వెడలి యిటునటు సీతను వెదుకుటకును
ప్రభువు సుగ్రీవుఁడనుపఁగ బయలుదేఱి
యెల్లవానరుల్ చరియించి రెల్లదిశల
నార్తుఁడగు రాము కోరికలట్టు లపుడు ॥ 58

సీతజాడ జటాయువు భ్రాతయైన
యనఘ సంపాతి ముఖమున నాలకించి
మారుతి తరించెను నపార వారిరాశి
మమతలేని మనుజుఁడు సంసారమటుల ॥ 59

లంకలో వెదకుచు రాక్షసస్త్రీలచేఁ
జుట్టఁబడిన సీతఁ జూచెనతఁడు
విషపు లతలచేతఁ బృథుజీవనౌషధి
చుట్టఁబడిన యట్టిచొప్పుతోఁప ॥ 60

అందనుష్ఠమౌ సీత యానంద మొప్ప
బింబఫలచేతఁ బై పైకి వెడలినదివలె
సన్ను-భర్తయౌ రాముని-యుంగరమును
నానవాలుగ హనుమంతుఁ డామెకిచ్చె ॥ 61

ప్రియుని ప్రియసూక్తి సీతకుఁ బ్రియము గూర్చె
అక్షయకుమారుఁ జంపి యహంకరించి
ఇంద్రజిత్తొక క్షణమె బంధింపనైచి
మిగులఁ బేర్చి లంకాపురిన్ దగులఁ బెట్టె ॥ 62

అంత నాంజనేయుఁడు కృతకృత్యుఁ డగుచు
రామునకు-సీతయిడు శిరోమణిని-జూపె
తనువుదాల్చి స్వాయంబుగ తనదువరికి
నరుగుదెంచు సీతాహృదయమును బోలె ॥ 63

ఆనవాలుగనిడు మణినతఁడు స్వీయ
హృదయమున నుంచి యాస్పర్శనెంతొ హర్ష
మొందియు నిమీలితాక్షుఁడై యురమునంగ
మొకటి లేని ప్రియాశ్లేషసుకము నొందె ॥ 64

ప్రియ యునంతము రాముండు విని యెడంద
స్వప్రియా సంగమోత్సుకత్వమునఁ దనరి
లంకమట్టునుగల సముద్రంబునెల్ల
పకటమగు కందకముటు తేలికగనెంచె ॥ 65

అవనినా యాకాశమందుఁ గూడ
చాల సమ్మర్దమగు కపిసైన్యమెల్ల
తననునుసరింప శత్రుసేనను వధింప
ప్రథితవీరుఁడు రాముఁడు బయలుదేఱె ॥ 66

జలధి తీరమునందును విడిసియున్న
జానకీప్రియతము విభీషణుండు పొందె

స్నేహమున రాక్షసుల లక్ష్మి చేతనపుడు
స్వాంతమునఁ దోచెఁ బ్రేలేవఁబడినరీతి 67

రాముఁడావిభీషణునకు రాక్షసాధి
పత్యమిప్పింతునని యంతఁ బ్రతిన చేసె
ఎగిన కాలాననారబ్ధ మగుచునీతు
లర్హమగు ఫలంబులనిచ్చు ననవరతము ॥ 68

అతఁడు లవణ సముద్రంబునందుఁ ద్వరగ
ఎల్ల కపులచే సేతుఁ గట్టింపఁ, దనరె
నారి తల్పంబుకై రసాతలంబు
నుండి పైకి నేతెంచు శేషుండువోలె ॥ 69

రాముఁడు లంక నాక్రమించుట

అతఁడు సేతువుతోడ మహాబ్ధిదాటి
మెఱయు బంగారురంగు వానరులచేత
చెండవ వసించి ప్రాకారరీతిఁ జోని
ఆక్రమించెను లంకా మహాపురంబు ॥ 70

అందు వానరులకును నెల్ల యసురులకును
ప్రతిభట భయంకరమైన రణము జరగె
రామునికి జయంబు జయంబు రావణునికి
ఇదె జయంబను ధ్వనులు విజృంభించె దిశల ॥ 71

పాదపమ్ములు పరిఘల పొదివైచె
బండరాళ్ళు ముద్గరములఁ బిండిచేసె
కొనలగోళ్ళ శస్త్రములను గ్రుచ్చివైచె
కొండ దేహంగుల ఎదిరికొట్టె నపుడు 72

మఱియు రాముని శీర్షంబు నఱకఁబడిన
యట్లు శేషులకుఁ దోఁచ మోహమును పొందె

జానకి కది మాయయేకాని సత్యాఖిన్న
మనుచుం దెలిపి త్రిజట సీతయసువు నిలిపె ॥ 73

తన ప్రియుండు బ్రతికియుండెననుచు సీత
మనసు నందెంచి దుఃఖముం బాసెనపుడు
తన ప్రియుని మృతి సత్యమేయనుచు మొదటఁ
నమ్మియు బ్రతికుంటినె యంచు ననటుచెందె ॥ 74

ఇంద్రజిత్తు నాగాస్త్రమున-నింముకంత
గరుడుఁ డేతెంచుదనుక-కట్టుఁబడిన
రామలక్ష్మణుల కగుస్వాల్పంబుబాధ
స్వాప్నమందలి వృత్తాంత సదృశమయ్యె ॥ 75

రావణుండంత శక్తిని లక్ష్మణుపయి
వేసి హృదయంబు ఛేదించి వాసిగాంచె
రాముఁడా శక్తిచేఁ గొట్ట రాకయుండి
యెనఁగియును చింతచే ఖిన్న హృదయుఁడయ్యె ॥ 76

అంత లక్ష్మణుఁడును-హనుమంతుఁడే గి
తెచ్చు సంజీవని వలనఁ-దెప్పరిల్లె
బాధలేక లంకాపుర వనితలకును
స్వాశరముల విలాపమున నాఘాద్యుఁడయ్యె ॥ 77

మేఘునికి శరదృతువట్లు, మేఘనాధు
నికిని నాదమేనియు వజ్రనిభ ధనుస్సు
గాని యా లక్ష్మణుండు సుంతేనిగూడ
మిగుల కుంఠఁగఁ గావించి మించెపోమ ॥ 78

చెల్లెలగు శూర్పణకట్లు-చెవులుముక్కు
కోతిరాజా సుగ్రీవుండు కోసివేయ-
కుంభకర్ణుండు-నస్త్రమునఁ గొట్టుఁదెగిన
యా మహిళల కొండటు-రాము నద్దగించె ॥ 79

కమ్మనౌ నిద్రఁగల నిన్నికాలమంచు
రావణుఁడు లేపెఁ బాపమేమిచేతు
వయిననేమి లేయని రామునస్త్రవితతి
కుంభకర్ణుని దీర్ఘనిద్రం బొనర్చె ॥ 30

కోట్లకొలఁదగు క్రోతుల గుంపునందు
ఇతరులైనట్టి రాక్షసులెల్లఁ బడిరి
రాక్షసుల నెత్తుటేర్ల తరంగమందు
రణభువిని పైకిలేచిన రజనువోలె ॥ 31

రామ రావణయుద్ధము

ప్రథన సన్నద్ధుఁడై మందిరంబునుండి
రావణుఁడు బైలుదేరె శీఘ్రంపు గతిని
* రావణుఁడో రాముఁడో జగ్రవంగమందు
నేఁడు లేకపోవలె నని నిశ్చయించి ॥ 32

రాముఁడు పదాతియైయుంట, రావణుండు
రథమధిష్ఠించి రణరంగ పృథివి నుంట,
హృదిని దలపోసి రాముని కింద్రుఁడప్పు
డనిపెఁ గపిలాశ్వములను బూన్చిన రథంబు ॥ 33

దైవగంగా తరంగవాతములచేత
ధ్వజపటంబులు నిటునటు తలలనూప
ఇంద్రుసారథి భుజము నొక్కింతయూని
రాముఁడు జయశీలమయిన రథమునెక్కె ॥ 34

పిదప రాముని మేన దేవేంద్రుఁ డిడిన
కవచమును మాతలి స్వయంబుగా తొడిగెను

---

* మహీయరావణమో యరామమ్మొ యవుత
నేఁడని మనంబులోపల నిశ్చయించి. ఇది పాఠాంతరము.

అపుడు సమరాదులు కురియునంపవానఁ
కల్లకలువ తేకులవాన జల్లులయ్యె ॥ 85

ఇప్పటికి నొకరొకరి దర్శించుకొనుటఁ
బ్రాప్తమగు విక్రమావసరంబు గలుగు
రామ రావణ భీకర రణమునేఁడు
అరయ నరయఁగ గడుఁ జరితార్థమయ్యె ॥ 86

బంధువులు పోవుట నొంటి వాఁడెయయ్యె
బాహువులు తల లూరువుల్ బహుళమౌట
ఇదివఱకటి వాఁడుగఁ గాక యిప్పుడింక
జనని సంబంధి భటసమేతునిగఁ దోఁచె ॥ 87

సర్వదిక్పాలురను నిముషాన గెల్చి
స్వీయశీర్షాల నర్పించి శివుని గొల్చి
లీల కైలాస శైలంబు కేలమోచి
మించు రిపు రావణునతండు మిగులమెచ్చె ॥ 88

పదపడి సీతా సంగమ
మిదిగో నింక నగునని శుభమెజోఁగించు వే
యదరెడి రాము కుడిభుజము
న దనుజపతి కడునల్క నాటెను శరమున్ ॥ 89

రాముఁడును వేసినశరము
లామెయి నా రావణు హృదయము చీలిచి యా
పాములకుఁ బ్రియము తెలుపన్
దా మే పాతాళమేగునటు ధరఁజొచ్చెన్ ॥ 90

ములుకుల చేతన్ ములుకులఁ
బలుకులచేతన్ బలుకులఁ బ్రతీకారములన్
వెలయించు రామరావణు
లలయక జయమొందఁ బోరిరట వాదులటుల్ ॥ 91

ఒకరి తరువాత విక్రమం బొకరుచూప
మహిత జయలక్ష్మి యుభయ సామాన్యాయయ్యె
మదముగొన్న యేనుఁగులకు మధ్యయందు
విహితమైనట్టి యొక్కొక భిత్తివోలె ॥ 92

క్రియకును బ్రతిక్రియకుమెచ్చి ప్రీతులగుచు
సురలు నసురులు కురిపించు విరులవాన
నొకరొకరిపై బ్రయోగించుచున్న పెక్కు-
నిశిత శరములు సహియింప నేరవయ్యె ॥ 93

ఇనుప మేకులతోడ నించిన శతఘ్ని
యొకటి రామునిపై రావణుం డురిమివైచె
యమునినుండి లాగుకొనిన, యాత్మభీతి
మెండుగనిడు-మహా గదాదండ మటుల ॥ 94

అరదంబు దరియకుండనె
సురవైరివయిచు శతఘ్ని సులువుగ రాముం
డర వందురు ముఖముగలుగు
శరముల ఛేదించె నరఁటిఁజూడ్పునఁ ద్రుటిలో ॥ 95

అద్వితీయ ధనుర్ధారియైన రాముఁ
డసురపతిఁ జంప నమోఘమౌచుఁ దనరి
యొగిఁ బ్రియా శోకశల్యంబు నూడఁబెఱుకు
మందు బ్రహ్మాస్త్రమును వింటియందుఁ గూర్చె ॥ 96

అదియు నాకాశమున నూఱు విధములుగను
వ్యాప్తిఁజెంది ప్రకాశించియలరు మోము
గలిగియును భయంకర ఫణావలయ మెసఁగు
నాదిశేషువు దేహమన్నటులఁదోఁచె ॥ 97

రావణవధ

కని మంత్రించి ప్రయోగిం
చిన బ్రహ్మాస్త్రంబుచేత శ్రీరాముఁడిలన్
వ్రణబాధ తెలియనటు రా
వణు శీర్షపుఁబంక్తిని త్రుటిపడునటు గొట్టెన్ ॥ 98

పడఁ బోవుచున్న రావణు
నొడలిని తెగు కంఠపంక్తి యురు రంధ్రాళల్
పడి జలములఁ గెరటములన్
విడి పోయిన బాలసూర్య బింబముఁబోలున్ ॥ 99

అమరులు కనుఁగొనుచుండఁగ
నమరారి శిరస్సులెల్ల నవనిన్ బడిసన్
అమరుల మది విశ్వాసం
బమరదు మఱి మొలచునేమొ యనియెడి శంకన్ ॥ 100

తరువాతన్, మదధారసోక బరువై తాటించు పక్షాలతో
మురువౌ తుమ్మెదవిండ్లు దిక్పతుల యేన్గుల్ గండభిత్తుల్ త్యజిం
చి రొదల్ సేయగఁ గెంపు వాసికపువానిన్ బొందుటాసించు త
చ్ఛిరమున్ సౌరభ పుష్పవర్షములతో సేవించి రాదేవతల్ ॥ 101

ఎక్కిడు వింటిదించి సురకృత్యముదీర్చిన జానకీపతిన్
చక్కఁగమెచ్చి వీడ్కొనియు, శక్రునిసారథి, నామచిహ్నముల్
చెక్కిన రావణాస్త్రముల చిన్నెలుగల్గిన కేతుదండమున్
నెక్కొని వేయి గుఱ్ఱములనిండు రథంబులఁబోయె మింటికిన్ ॥ 102

రాముఁడు నగ్నిశుద్ధయయి రాజిలు సీతఁ బ్రియన్ గ్రహించి యు
గ్రామరవైరి రావణునిలక్ష్మి విభీషణు కప్పగించియున్
ఆ మహితున్ గపీశ్వరుని నాప్తుని లక్ష్మణు వెంటనుంచు కొం
చామెయి బాహుశౌర్యజితమైన విమానముపైఁబురింజనెన్ ॥ 103

ఇది

ద్వాదశ సర్గము

రఘువంశ లహరి

పదమూఁడవ సర్గము

రాముఁడు సీతకు సముద్రమును చూపుట

రాముఁడను పేరు గలుగు నారాయణుండు
గుణము లెఱిఁగిన వాఁడౌటఁ దనకు స్థాన
మైన యాకాశమును విమానాన దాటు
చుండి, జలధిఁ జూపుచు సీత కొంటిఁ బలికె ॥ 1

"మలయుగిరిదాఁక మత్సేతువలనఁ జీలి
నురుగు గప్పు వారిధి సొరు నరయుసీత!
పాలపుంతచే విడి శరద్వ్యోశ విమల
మగుచు విశద తారలఁ బొల్చు గగనమటుల ॥ 2

యజ్ఞమునుజేయు సగరుని యమలమైన
హయము కపిలు దగ్గఱనుంట నాత్మజులెఱిఁగి
దానికయి భూమిఁ ద్రవ్వ మా తాతలెల్ల
నబ్ధి వర్ధిలఁ జేసినా రనుట వినవె ॥ 3

కమలహితురశ్ము లిద్దాన గర్భమూనె
ఇందె రత్నాది ధనములు వృద్ధిచెందె
ఇదియు జల మింధనమగు వహ్నినిధరించు
ఇంక నాహ్లాదమిడు చంద్రుఁడిందెపుట్టె ॥ 4

ఆ యయి యవస్థ లన్నిటి నందియుండి
స్వమహిమవలన దశదిశల్ వ్యాప్తిచెంది

విష్ణువనకుఁబోలె రూపంబు వెలయునిట్టి
దింతదని నిరూపింప లే మీపయోధి ॥ ౫

నాభి సంభూత కమలాసనమున నున్న
ప్రథమ బ్రహ్మచే స్తుతింపఁబడుచు నిందె
యుగములచివర నుచితమౌ యోగనిద్ర
నెనఁగు హరి లోకముల సంహరించి పండు ॥ ౬

పక్షములుగొట్టు నింద్రు గర్వంబునుడుప
శతములుకొండలీ యబ్ధిని శరణుఁజొచ్చె
శత్రుభయమొంది నరపతుల్ సత్యధర్మ
మధ్యవర్తి రాజు శరణం బడసినట్లు ॥ 7

విష్ణు వాదివరాహంపు వేషమూని
యుద్వహన కర్మమొనరింప నుర్వీసతికి
ప్రళయకాలానఁ బొంగు నీ వార్ధి విమల
నీర మయ్యెనొక త్రుటి మొగంపు నీలి ముసుగు ॥ 8

తెరటుపు టధరమిడు ఘనుఁడీ
తర సామాన్యంబుగాని తరుణిని గొనునీ
సరసుఁ, డుదధి, ముఖమిడు ప్రవక్ర
తి రమ్యాల నదులను గ్రోలి తెగఁ గ్రోలించున్ ॥ 9

నోరు తెఱచియుండుటను జంతువులునిండు
నదిముఖ జలంబుత్రాగి యాననమమూని
రంధ్రములు పోలు పాఱు శీర్షముల నీరు
తిములు పైఁజిమ్ము నీటి యంత్రములు వోలె ॥ 10

త్వరగఁ బైకెగురు గజాలవంటి మొసళ్లు
ఇరుగతులఁ జేయు సంద్రపునుఱుగు చూడు
నుఱుగులవి మొసళ్ళ దవళ్ళ దరినిసోకి
క్షణము చెవులఁ జామరముల సొరుసింపు ॥ 11

రాముఁడు సీతకు సముద్రాదులను జూపుట 1.7

పటువుఁ బవనంబు సేవింపఁ దదలివమ్ము
పెద్దపాములు కెరటాల పెంపు నింప
నమరి సూర్యాంశు సంపర్కమంది పెరుగు
రత్నగల ఫణామణులచేఁ బ్రకటమగును ॥ 12

నీదు మోవితోఁ బోలు నుద్గెంపులందు
వెంటనేవీచి వేగాన వెలికిఁ జిమ్మ
పెంపు ముత్యాల గ్రుచ్చి మొగంపుఁగాంతి
కలుగు శంఖయూధ మెచ్చో గానిఁ బోలఁగు ॥ 13

నీదు త్రాగఁ బ్రవర్తించి నెగడు సూత్ర
ములుల వేగంబున భ్రమించుచుండు మబ్బు
మరల గిరిచేఁగదు గలచంబడిన పగిది
నెక్కువగ నీ సముద్రాన నెంతొ పొల్చు ॥ 14

ఇనుప చక్రమువలె విరాజిల్లుజలధి
పొల నన్నదియు తమాలతాళ వనుల
మాలికలచేత నీలమౌవేలఁ గ్రాలుఁ
బత్ర ధారాకళంకవుఁ బోలు వోలె । 15

అబ్ధి తీర మారుతము నీ యాననమును
చేరి మొగలి పుప్పొడిపూసి గౌరవించు
నావ కాలంకరణ వేళ తాళలేక,
యధరమును గ్రోలఁ గోరు నన్నరసిపోలె ॥ 16

పొంపుటిసుక విచ్చిన ముత్తియంపుఁజిప్ప
లందుఁ బెదరు ముత్యాల గ్రోవలరఁ బండ్ల
వంగు పోకచెట్టులుగల వార్ధి తటిని
మన మిదె విమానవేగానఁ గనితి మిట్టె ॥ 17

ఇవుడు కరభోరు! చిటుతేఁడి దృష్టిదాన!
మనము దాటివచ్చిన దారిఁగనుమి తిరిగి

అదిగో మనకు దవ్వగుచున్న యుదధినుండి
విపిన భువిదాటి పోయెడి విధముఁ దోఁచు॥ 18

ఒక పరి విమాన మమరోర్వి, నొక్కయపుడు
నభ్రపథిని, పక్షిపథి నొక్కపుడుఁ దిరుగు
అరయు నా మనోవాంఛను ననుసరించి
సంచరించుచు నున్నది, సరసిజాక్షి! 19

అమరపతి గజమద సౌరభములసోకి
స్వర్గనదివీచి కణములం జల్లఁబడుచు
చదలి యీగాలి మధ్యాహ్న సమయమందుఁ
గలుగు నీ మోముచమట బిందులను దుడిచె॥ 20

కిటికీని నామకాని మి
క్కుటమగు కౌతుకముతోడఁ * గోపన! నీ వ
చ్చటి మబ్బుతాఁక నీ ముం
గడ చేతికి మెఱయు మెఱుపుఁ గడియము గాఁ దోఁచెఁ॥ 21

ఈ జనస్థానమున నడ్డు లేగయునుచుఁ
గ్రొత్తగ నిదె కుటీరముల్ మొదలుపెట్టి
ఎంతో కాలమునుండి త్యజించియున్న
స్వాశ్రమస్థలంబుల మౌనులాశ్రయింత్రు॥ 22

భువిపయిని జాఱిపడిన నూపురము నొకటి
త్వచ్చరణ సరోజ వియోగబాధవలనఁ
బోలె మౌనమూనినదాని మున్ను నిన్ను
వెదకుచు నెటఁ గన్గొంటి నాపదవి యిదియె 23

నిను నిశిచరుఁ డే వైపుగన్ భీరు! గొనుచు
పోయెనని నీపథము లతల్ మున్ను నాకు

* మబ్బును మెఱుపును జూచి శ్రీరాముఁడు పరస్త్రీ సహితుఁడై యున్నాఁ డేమో అని కోపించెనేమో అని కోపన సాభిప్రాయ సంబోధన - ఇది మెఱుపు సుమా అని చెప్పఁబడెను.

రాముఁడు సీతను సముద్రాదులను చూపుట

చెప్పలేక నోటను, చిక్కువుచేతవంగ
చిఱుతకొమ్మలతో దయ పొరలఁ జూపె 24

ఆడులేళ్ళను గూడ దర్భాంకురములు
తినుచుమాని, నీ జాడలఁ దెలియనట్టి
నాకు, నీజాడతెలిపెను పైకినెత్తు
వెలి బొమల కన్ను దక్షిణ దిశకుఁ జూపి॥ 25

అరసంబఁడు మాల్యవదాఖ్యశైల
శిఖరమిదిగొ నావిర్భవించె మనముందు
ఇటనె మేఘంబు జలమును, నేనుకుమిలి
త్వద్వియోగాగ్ని లోకమాకె వదలినాము॥ 26

వర్షధారలు పడ నాకు పల్వలముల
వెదలు గంధములు, నగంపె విడిన కేస
రములుగల కడిమిపువ్వులు, నెమలి గములు
సరసతేక, తీవిట లే కసహ్యమయ్యె॥ 27

పూర్వ మనుభవించిన - కంపమునఁ జెలంగు
నీదు కౌఁగలింతలు స్మృతిఁ బాపుకొనిన
నాకు - గుహల వ్యాపించు ఘనరవమ్ము
తెట్టయుగా నైవఁదగి యుండెఁగట్టు! ప్రియ!॥ 28
మొగ్గవిడిన క్రొత్తయనంటి పూలనుండి
వానలధారపడఁ దడియు క్షోణి నుబ్బి
నెఱయువేడి నను కరించు నీదు పెండ్లి
పొగ నెఱుపగు కండ్లసిరి-నన్ పొగులఁజేసె 29

కడుదరిగనున్న ప్రబ్బలి వనుల్ గప్పియున్న
స్వాల్పమగపడు చంచల సారసములు
గలుగు-పంపాసరసి దవ్వుగదిసి దిగుచు
ఈ జలములఁ ద్రాగునటు నా దృష్టియుండె॥ 30

కలసి విడిపోని చక్రవాకముల కవలు
చక్కఁ నొండొంటి దరిఁజేరి ముక్కుఁ గదప
నల్లకల్వ కింజల్కముల్ మెల్ల నొసఁగు
దృశ్యం బిట సాభిలాషతోఁ బ్రియరో! కంటి 31

బరువయిన పూలగుత్తుల వంగియున్న
సన్నదగు నీ తటాశోక సరసలతిక
గాంచి నీవు వచ్చితివని కౌఁగలింపఁ
బోవు నను లక్ష్మణుం డప్రముఖుఁడె యాపె॥ 32

ప్రియ! విమానంబులోపల ప్రేలుచున్న
పైడిగంటల గణ గణధ్వనులు వినుచు
అవిగో గోదావరీ సారసాళి యెగిరి
వింట నీకు స్వాగతమిచ్చు విధముతోఁ జుమ॥ 33

ఈవు మృదుమధ్యవై కూడ నెత్తి పెంచె
నీళ్ళు నిడి పెంచు గున్నమామిళ్ళు గలిగి,
పైకి మొగమెత్తి లేఁబ్రాను వలలు వంచ
వటి యిదిగో నేఁడు కనపడి ప్రమదమిడును॥ 34

అమల గోదావరీ సమీపమున వేటఁ
జని మరలి వీచివాతముల్ శ్రమనుబాప
నొంటి నీ తొడపైఁదల నుంచినేను
ప్రబ్బలి పొదరిండ్లఁ బరుండి రక్తిఁ దలఁతు॥ 35

ఎవఁడు కనుబొమ్మ ముడిమాత్ర నింద్ర పదవి
నుండి నహుషుని బడవైచె నొక్కఁ, యెవని
యుదయమున బురదయు శుద్ధనొందు నతఁడు
వాసమొనరించు నాశ్రమ పదమునిదియె॥ 36

అమలకీర్తియౌ నతని త్రేతాగ్ని పొగల
యగ్ర మీ విమాన పథంబు నాక్రమించి

సెటలు, హవిసు నాఘ్రాణించి యెడఁద నాది
రజసునుండి విముక్తమై లఘుతఁ గాంచె ॥ 37

మాందకర్ణి యనెడి మౌని మానవతిరో!
రహిని విహరించు పంచాప్సరస్సు
నడవి వలగొన, మబ్బుల నడుమనుండి
కడగఁగన్పడు శశిబింబ కాంతిఁబోలు ॥ 38

పూర్వ మామౌని దర్భల మొలకె తినుచు
లేళ్లతోపాటు తిరుగుచున్, వెళ్లి పడెను
తపసునకు భయంపడు నింద్రుఁడపుడు పన్ని
నాఁటి పంచాప్సరోయా వనంపు వలను ॥ 39

జలములోపలి సౌధాల సరస నుండి
వెడలు సంగీతక మృదంగ విమలఘోష
లితని వివెమింటు వ్యాప్తమై యివి ధ్వనించి
పుష్పకపుఁ జంద్రశాలల ముఖరపఱచు ॥ 40

వెలుఁగు కట్టెల నాలు గగ్గులకు మధ్య
నెత్తిపై సూర్యుఁడు తపింప నిల్చి యుండి
యదుగొ కను మింకొక తపస్వియట సుతీక్ష్ణుఁ
డనెడివాఁడు సౌమ్యుఁడు తపం బాచరించు ॥ 41

అతని తపసుకు భయపడి యింద్రుఁడనుపు
విబుధలలనల నవ్వుల విసరు కనులు,
నెదియొ మిషపెట్టి కగము చూపించు రశన,
లోలుకు నొయ్యారములు వీనిఁగలఁచలేదు ॥ 42

ఈ సుతీక్ష్ణుఁడు బాహువు నెత్తిపైకి,
అక్షమాల కంకణమయి, హరిణములను
గోకునదయి, సూదులవంటి కుశలఁ గోయు
కుడి భుజము నన్ను మన్నింపఁ గూర్చె సరిగ 43

పూని యోట నితఁడు మౌళి కంపముద్వార
వేగ నాదు ప్రణతి స్వీకరించి
అడ్డమౌ విమాన మటుపోవ క్రమ్మఱ
తనదు దృష్టిఁ ద్రిప్పె తపను వైపు 44

అమలము శరణ్యా మనఘ మీ యాశ్రమంబు
ఆహితాగ్నియౌ శరభంగుఁడనెడి మునిదె
ఇతఁడు చిర మగ్ని సమిధలన్ దృప్తిపఱచి
మంత్రపూత మొడలును హోమంబు చేసె॥ 45

ఆముని యెపుడొనర్చు నా యతిథిసేవ
తత్సుపుత్రులవంటి యీతరులు పూని
ఛాయచేఁ బథికుల పరిశ్రమముఁ బాపు
బహుళ మర్యాదచేసి సత్ఫలములొసఁగు 46

కొండసెలయేళ్ల ధ్వనిఁ గ్రక్కు గుహాముఖమ్ము
గలిగి, శృంగాగ్రమున నంటు జలదమనెడి
వప్రకేళి పంకముదాల్చి బంధురాంగి!
చిత్రకూటాద్రి పొగరెద్దు వెలుపు మీఱు॥ 47

స్వచ్ఛమయి స్తిమితమౌ ప్రవాహ మొప్పి
దూరమునకును సన్నమై తోఁచుచున్న
గగననది యిది శైలోప కంఠమందు
నలరు, ధరమెడన్ ముత్యాల హారమటుల॥ 48

మలదరిని బక్కమొలచు తమాలమిదిగో
పరిమళముఁ జిమ్ము తత్పల్లవము గ్రహించి
వరిమొలకవలెఁ బాండు వైపరఁగు నీదు
చెక్కులకు భూషగా దానిఁ జేర్చి తపుడు॥ 49

దండ భయము లేకయె జంతులుండు శాంతిఁ,
బూలవల్లఁ గాకనె వృక్షములు ఫలించుఁ

రాముఁడు సీతకు సముద్రాదులను చూపు

గనుమి యాతపోవన మత్రిమునిది, యితని
యుగ్రతరమౌ ప్రభావాననౌదవె నన్ని ॥ ౫౦

సప్తఋషులు చేతుల స్వర్ణ సరసిజములు
నందికొన, శిపుతలమాల నభ్ర నదిని
నిటుఁ దపోధనులు నభిషేకించు కొఱకు
నత్రిసతి యనసూయ పాయ నలిపెనఁట ॥ ౫౧

అదిగో వీరాసనములతో ధ్యానముండి
ఋషులు కూర్చున్న వేదుల నిటనె మధ్యా
గాలిలేక కదలని వృక్షమ్ములివియు
యోగపు సమాధి నున్నట్టు లొప్పెఁజూడు ॥ ౫౨

మునువు నేమట్టిఁ బ్రార్థించి యుంటివేవ
ఇదియు శ్యామమన నొప్పి యిటఫలించి
పద్మరాగ మాణిక్యములు వఱలెయున్న
గారుడమణుల ప్రోవట్లు గానిపించు ॥ ౫౩

ఇటొకచోఁ బ్రభఁబూయు నింద్రనీలాలు దా
వీన ముత్యములమాల విధముఁబోలు
ఇంకొకచో నిదేయిందీవరమ్ములు
గ్రుచ్చు సితాబ్జాల కొమరు లమరు
అందొకచో నీలిహంసలతో మానస
మరుగు రాజహంసాళి మించు
మఱొకచో నీలియగురు పూఁతగల భువి
పైఁ జందనములందు ఫణితి వెలయు ॥ ౫౪

ఒకెడ నీడ చీఁకటులఁ జంద్రికను నించు
ఒకెడ నీలాభ్రగ శరత్పయోద మెనయు
ఒకెడ నహిభూష హరుభస్మ యొడలి మెఱయు
విమల గంగా యమునల సంగమము నిదియె ॥ ౫౫

గంగా యమునా పావన
సంగమమున స్నానమాడు స్వచ్ఛాత్ములిటన్
స్వాంగము వీడ జ్ఞాన, మె
యింగకయును జన్మజైలులోఁ బడరింకన్ ॥ ౪

ఎందు మారా రత్నమును త్యజించినేను
జడలు కట్టుకొనఁగ సుమంత్రుఁడును గాంచి
"కైక! నీకోర్కెలు ఫలించెఁ గదవె" అనుచుఁ
గుమిలి దుఃఖించెనో యిది యాగుహునిపురము ॥ ౫

యక్ష కాంతల క్రీడల ననుభవించు
మురువు బంగారు తమ్మిపుప్పొడుల నిండు
బ్రహ్మ మానససర సేసరయువు నదికి
బుద్ధి కవ్యక్తమటులిల్లొ అద్దిగనుమి ॥ ౬
దేనితటమందు యూపముల్ దీర్చిపాతి
యశ్వమేధావభృథముల నాచరించి
ప్రాప్తలైక్ష్వాకు లతిపుణ్యముగ నొనర్చు
జలములనునే దిదాల్చు నా సరయు విదియె ॥ ౭

ఈ సరయువు తల్లి కౌసల్యవోలిక
యోగ్యుఁడైన పతి వియోగ మొంది
చెంతలేని నన్ను శీతలానిల వీచి
కరముల నిటు చాచి కౌఁగిలించు ॥ ౮

అతిగ నెఱ్ఱనయిన సంధ్యాయటుల ధూమ్ర
మయి యెదుట భూమిధూళులు నవిగొ లేచె
నిప్పుడు మనవార్త హనుమంతుఁడేగి చెప్ప
భరతుఁ డెదురుగా సేనతో వచ్చెనేమొ ౯

తండ్రి యానతి పాలించి తరలి వచ్చు
నా కనఘలక్ష్మి నాసాఘు వప్పగించు

రణమున ఖరాదులను జంపి వెనుకఁదిరుగు
నాకు నిను క్షేమముగను లక్ష్మణుండువోలె ॥ ౬౨

రామ భరత సమాగమము

ఈ భరతుఁడు పదాతియై యుదిగొ గురుని
ముందె యుంచికొనుచు సైన్యములను వెనుక
నుంచి పెద్దలైన యమాత్యు లొగిని నడవ
నారబట్ట దాల్చి వచ్చె నర్ఘ్యమూని ॥ ౬౩

తండ్రియిచ్చిన లక్ష్మి యే తనదుగాదని
తలఁచి నను, యువరాజయ్యె స్పృశించ డతఁడు
నాయభిషిక్తి నిన్నేండ్లు నాపేరోడ
వ్రేగ రప మసిధారగా నూనెఁ బూఁడు ॥ ౬౪

అని యటుల రాముఁడనుచుండ నతనియుచ్చఁ
గని విమానాధిదేవత పరముత్వరగ
నాకసమునుండి దిగె భరతానుగాము
లైన ప్రకృతులు మొగమెత్తి యరయుచుండ ॥ ౬౫

ఆవల నా విభీషణుఁడగ్రమునఁ బని దారిచూపను
గ్రీవుఁడు సేవలో నునుఁడుకేలును మెల్లనవందియూయనీ
తావిభుఁడంత భూతలము దగ్గఁగఁ జిత్ర విచిత్ర భంగి సో
పాన విధి వేర్చు మెట్లపయి నంఘ్రులనుంచి విమానమున్ దిగెన్ ౬౬

మహా తేజస్వుండు కులంబు దద్దుగురునిన్ మాన్యున్ వసిష్ఠున్ విన
మ్రహృదిన్ జాగిలి, యర్ఘ్యమందికొని కండ్లన్ నీరుకారన్ మహా
మహుఁ దన్ మించిన తమ్ముఁ గౌఁగిలిడి సామ్రాజ్యాభిషేకంబు న
న్న మహాభక్తికిముందుఁ ద్రోయుశిరమున్ రాముండు ముద్దుల్ గొనెన్ ౬౭

క్రిందటి చూడల్ పెరుగు మఱ్ఱివృక్షములటు
గడ్డములు మీసలెదుగు వక్త్రముల వికృతిఁ
జూపు మంత్రి వృద్ధులు మొక్కఁ బభతఁ గనుచు
క్షేమ మడిగి ప్రియోక్తులఁ గేలు మోడ్చె ॥ ౬౮

"ఈ కపీశుఁడాపదనయ్యె నిష్టబంధు,
వీ విభీషణుఁడు రణమం దెదుటఁబోరె
అనుచు రాముఁడాదరమున వినుప భరతుఁ
డప్పుడు లక్ష్మణువిడి వారి కంజలిడియె ॥ 69

విడవన్ లక్ష్మణుఁజేరి గ్రుచ్చి తనకున్ బ్రేమన్ దలన్ వంచియా
పదపద్మంబుల వ్రాలుసోదరు వడిన్ బైకెత్తి గాఢేంద్రజిత్
ప్రధనాఘాత సుకర్కశంయిన తద్వక్షస్స్థలిన్ బాహుమ
ధ్యఁదగన్ హత్తి కవుంగలించె భరతుండార్తుఁడు వోలెన్ గడున్ 70

రామునాజ్ఞచేఁ గవిచమూ ప్రభువులపుడు
మనుజతను పూనియెక్కిరి మదగజాలు
అవి మదజల ధారలు కురియంగ నంతఁ
గపివరులు కొండలెక్కి సుఖంబు గనిరి ॥ 71

అనుచర సహితుఁడై రాక్షసాధి పతియు
దాశరథి యాజ్ఞపూని రథాలు పంపె
వీనికిన్ మాయారచిత మౌచు వితత శోభ
గల విమానము లేఁకపోలఁగలవె యెంచ ॥ 72

దాశరథి యంత విలసిల్లు ధ్వజము లెగుర,
స్వైరగమన విమానమున్ భ్రాతృ సహిత
మెక్కె, బుధబృహస్పతి యుతుఁడిందువు నిశఁ
గదలు మెఱవుఁ దీవగల మేఘమును బోలె ॥ 73

ఆప్రళయంబునుండి మును పాదివరాహము భూమిఁబోలె, వా
నల ముదిమబ్బునుండి హరిణాంకుఁడు వెన్నెల కాంతిఁబోలె దో
ర్బల దశకంఠునుండి రఘురాముఁడు తెలను నుద్ధరించు మై
థిలికిఁ బ్రహృష్టచిత్తుఁడు పతివ్రతకున్ భరతుండు సాగిలెన్ ॥ 74

ఘన లంకేశ్వరుదైన్యపూర్వక నమస్కారంబులన్ నేలరా
పిన యాచిత పవిత్ర పంచ్యాచరణ శ్రీభూషలున్, లోకపా

వను శ్రీరాముని నన్నుఁబోలి జడలన్ బంధించి స్వేచ్ఛా తపో
ధనుఁడౌ నా భరతుండు వ్రాల్చుతల, పూతంబయ్యె సత్సంస్కృతిన్ ॥ 75

జనముల్ తాముగ ముందు ముందరుగఁ, గ్రోశార్ధంబు తానేఁగి పై
ల్లిని వేగంబున నేగు పుష్పకముతో రమ్యంబుగా మార్గమం
దును శత్రుఘ్నుఁడు తీర్చి కూర్చు శిబిరాలందున్ సుకామంబి సం
త నయోధ్యాపురి పెద్దతోట విడిసెన్ రాముండు దారాత్ముఁడై ॥ 76

ఇది

పదుమూఁడవ సర్గము

—:(౦):—

రఘువంశ లహరి

పదునాల్గవ సర్గము

శ్రీరామ పట్టాభిషేకము

భర్త మరణింప దయనీయ పదము నొక్క
పరినె గనిన తల్లులను దాశరథు లరసి
రాశ్రయమగు చెట్టును గొట్టినందువల్లఁ
గ్రిందఁబడఁ బోవు లతికల రీతి నవుడు॥ 1

విపులఁ జెండాడి విక్రమ ప్రియులైన
వార లిద్ద ఱంఘ్రుల ప్రాల వాలితల్లు
లిద్ద ఱశ్రు లడ్డౌట వీక్షింపరయిన
వారలెవరో తెలిపె సుతస్పర్శ సుఖమె॥ 2

వారి చల్లని యానంద బాష్పజలము
శోకమునఁ బుట్టు వేడియశ్రుల నడంచె
హిమ నగమునుండి జాఱిన శీతజలము
సరయు గంగల వెచ్చని జలము నటుల॥ 3

అసుర శరములఁ బడిన గాయములపైని
ఇపుడె తగిలినయవివోలెఁ గృపను నిమిరి
క్షత్రియుల స్త్రీలకిష్టమౌ వీరమాత
అనెడి శబ్దముపయి మోజు గనరువారు॥ 4

"పతిని బాధలుపెట్టిన సతిని నశుభ
లక్షణములొప్పు సీతను ప్రణతిచేతు"
ననుచు నమరుఁడయిన మామ యామహిషుల
యడుగులఁబడెఁ గోడలు, నైక్యమొంది॥ 5

‘అమ్మా! జానకీ! లెమ్ము పావనతమంబౌ నీదు వృత్తంబెయా
తమ్మున్ గూడిన భర్త నట్టి యిడుమల్ దాటించె’ నంచున్ ప్రియా
ర్హమ్మౌ నామెను నిష్టమయ్యెఁ గడు సత్యంబౌ నుడుల్ పల్కుచున్
సమ్మోదంబున లేవి మూర్ధ్ని నిరిడన్ కౌసల్యా సుమిత్రల్ వడిన్ 6

జననులు కురియు హర్ష బాష్పములతోడ
నప్పుడె మొదలైన రాము పట్టాభిషేక
మాచరించి రమాత్యులు నఖిలజనులు
తీర్థములతెచ్చు పసిఁడి బిందెల జలాల॥ 7

సంద్రములకు నదులకును సరసులకును
వేగ రాక్షసుల్ కపులును వెళ్ళితెచ్చు
పావనజలాలు జయి రామునిపైని పడెను
జలదములనుండి వింధ్యపై జలములట్లు॥ 8

ఎవఁడు తపసివేషము ధరియించికూడ
నెంతొ దర్శనీయుండయి యెసఁగి యుండె
నతఁడు రాజార్హ వేషభూషాళిఁ దాల్చి
యింకఁ బునరుక్తదోష భూయిష్ఠుఁడయ్యె॥ 9

పెద్దలు మంత్రుల్ విభీషణాద్యసురులు
హనుమ సుగ్రీవాదు లనుసరింప
మంగళవాద్యముల్ మరియు నాకాశంబు
బ్రద్దలౌనట్టులు ధ్వనులుసేయ
పొంగానందాన స్వశరీరము మఱచి
జయజయ ధ్వానముల్ సలుపుచుండ
పౌరకాంతలు సౌధభాగంబులందుండి
పేలాల ముత్యాలజాలు కురియ

అమరి మిన్నునంటెడి తోరణములగుండ
బహు విశాల రాజపథాల వడుసదాటి

రాముఁ డభిరాముఁడు సకలాభిరాముఁ
డరిగి రాజధాని నయోధ్యాపురిని జొచ్చె॥ 10

ఎలమి లక్ష్మణ శత్రుఘ్ను లిరువయిపుల
నెల్ల చామరంబులు మెల్లవేయుచుండ
భరతుఁడు గొడుగిడ రాముఁడరద మెక్కి
కదలె సామాద్యుపాయసంఘంబువోలె॥ 11

హర్మ్యములఁగాఱు నలుపైన యగురుపొగల
పంక్తి గాలిచే విడిపోయి-వనమునుండి
యప్పుడేవచ్చి రాముండు విప్పినట్టి
యప్పురీకాంత జడవోలె-నందమీను॥ 12

అత్త లందముగా భూషణాళిఁ దీర్చి
చిన్న రథమునఁ గూర్చుండుసీత నరసి
మేడల కిటికీలందుండి చూడఁదగిన
కేలు మొగిచి మొక్కిరట సాకేతసతులు॥ 13

సాధ్వి యనసూయయిడిన, శాశ్వతమె యయిన
యంగరాగము ద్యుతిపుంజమువలఁ జిమ్మ
తనరుసీతను 'ఈమె పూతాత్మ' యనుచు
అగ్నిగతను రాముఁడు చూపునట్లు వఱలె॥ 14

ప్రేమమూర్తియౌ రాముఁడు ప్రియసఖులకు
నుచిత సామాగ్రిగల, మేడలుండ నొసఁగి
పూజలనునిండి యుఁక జిత్రమొకటె మిగులు
తండ్రి గృహమును సాంద్ర నేత్రములఁ జొచ్చె॥ 15

అపుడుఁ గైకయంఘ్రులవ్రాలి "అమ్మ! తండ్రి
స్వర్గమె ఫలముగాఁగల సత్యపదవి

దాటు కుండుటకు నీ సుకృతంబె హేతు
వెంచ" నని భరతునితల్లి * హ్రీని బాపె 16

ఎదను సంకల్పమాత్ర సిద్ధించు సిద్ధు
లమరు సుగ్రీవుఁడు విభీషణాదు లెట్లు
విస్మయపడుదురో యట్టి వివిధభోగ్య
వస్తువులచేత రాముఁడు వారిఁ గొల్చె॥ 17

తన్ను నభినందింపంగఁ దరలివచ్చు
దివ్యమునుల ముందుంచుక భవ్యకీర్తి
తన పరాక్రమ విషయానఁ దాను జంపు
రిపు కథ మునులు చెప్పనాలించె నెలమి॥ 18

మునులు వెడల, రాక్షసకపుల్ చనినయట్లె
తెలియకుండఁ బదునైదు దినము లెలమిఁ
గడపి జానకి స్వయముగఁ గానుకలిడుచుఁ
గొలువ నపుడు రాముఁడు వీడుకొలిపె వారి॥ 19

స్వేచ్ఛగా లభ్యమై శత్రు జీవితంబు
తో హరింపఁ బడి, దివానఁ దోఁచు పుష్ప
మట్టి పుష్పకాఖ్య విమానమా కుబేరు
మరల మోయఁగా సమ్మతింబంపె నతఁడు 20

జనకురాజ్ఞ నిట్లు వనవాసమును గడిపి
రాముఁడు కులక్రమాగత రాజ్యమొంది
అమల ధర్మార్థ కామంబులందు బోలె
సుగుణులౌ తమ్ములెడ సమంబుగఁ జరించె॥ 21

జననులందఱియందు వత్సలుఁడె యౌట
భేద మిసుమంత లేక సేవించెవారి

* హ్రీని = సిగ్గును

అమరసేనాని ఆఱు వక్త్రములతోడ
పాలు ద్రాగిన కృత్తికా పాళిఁ బోలె 22

లాభమేలేని యతనిచే లాభమొంది
విఘ్నములఁబాపు నతనిచే విధులుచేసి
జ్ఞానకుండగు నతనిచే సపితృకమయి
వ్యాధ లణఁచు వానిచేఁ బుత్రియయ్యె జగము॥ 23

అదను మీఱక పౌరకార్యములు గనుచు
అనుభవించు వేడ్కను సీత తనువుదాల్చు
లక్ష్మితోఁబోలె సీతతోఁ బ్రణయిరాముఁ
డధిక ముదముతో విహరించె సౌఖ్యమొంది॥ 24

వన నివాసపుఁ జిత్రముల్ దనరియున్న
హర్మ్యముల స్వేచ్ఛ భోగంబు లనుభవించు
వారలకు దండకాటవియందుఁ బడిన నాఁటి
యఖిలబాధలు స్మృతములై సుఖములయ్యె॥ 25

అధికరమ్యమౌ కన్నుల ద్యుతులు చిమ్మ
పల్లవపుఁ బోలె నెంతయుఁ దెల్లనగుచు
వాక్కులాడదె తెలుపు గర్భంపుఁజిహ్న
వెలఁగు మొగముతో నలరించె సీత ప్రియుని॥ 26

సీత ఆశ్రమములఁ జూడఁగోరుట

సన్నమౌ మేను, నల్లనౌ చనుమొనలును
నలరి సీత సిగ్గుల రాముఁ డంత నొడిని
ఏకతమ కూరుచుండి నెక్కించుకొనుచు
గర్భవతియౌటఁగని యామె కాంక్ష యడిగె॥ 27

ఎటుఁ గ్రూరమృగములున్ హింసమాని * బలి
యగు నివరి ధాన్యము కొఱుకుచుండు

* బలి=గృహస్థులు ప్రాణిహితము కొఱకు వేయు పూజాద్రవ్యమైన భక్ష్యములు.

ఎట నమాయికమైన హ్రదిని వైఖానస
    కన్యలు ప్రేమతోఁ గలిసి యుండ్రొ
ఏ స్థానములు సర్వహిత పూతకర్మలన్
    నెఱవేర్చు దర్భలన్ నిండియుండు
ఏ స్థానమందుఁ బుట్టిళ్ళఁబోలు కుటీర
    ముల లేళ్ళు శిశులతో మెలఁగుచుండు

ఎచట హ్రదుల నడ్డగించు గోడలె లేవొ
ఎచట కృత్రిమంపు వృత్తి లేదొ
అట్టి పూత గంగ యమున తీరాశ్రమ
క్షితుల కరుగ మరల సీత గోరె॥ 28

లక్ష్మణుఁడు సీతను వనములో విడుచుట

అటులె యని రఘుకుల వీరుఁ డామెకోర్కె
అనుమతించి త న్ననుచరు లనుసరింప
నిరత సమ్మోదములఁ దేలు పురి నయోధ్య
సరయు మిన్నంటు ప్రాసాద మాతఁ డెక్కె॥ 29

సకల సమృద్ధమై తగు బజారులనుండిన రాజమార్గమున్
ప్రకటములైన నౌకలకుఁ బట్టగు నా సరయూనదిన్, విలా
స కళల నేర్పుగల్గిన రసజ్ఞులు పౌరులు చేరియున్న ర
మ్య కుసుమ పట్టనోపవనులారసి రాముఁడు మోదమున్ గనెన్॥ 30

పలికెడి వారితో ఘనుఁడు, పావన వృత్తము గల్గువాఁడు పా
ముల పతి శేషుఁబోలు భుజముల్ గల ధీరుఁడు, రామభద్రుఁడా
టుల రిపులం జయించి పరిశుద్ధుల సాధులఁ బ్రోచు రాజె యం
దలి ప్రజ తన్నుఁ గూర్చి యెటులందురొ తెల్పగ గోరె భద్రునన్॥ 31

గుచ్చి గుచ్చి నిర్బంధించి కోరి యడుగ
చారుఁడిట్లనె " నీదైన చరితమెల్ల

జనులు స్తుతియింత్రు దేవ! రాక్షసుని యింట
నున్న సీతను గ్రహించు టొకటి తక్క" 32

భద్రుఁడీటు చెప్పఁ బ్రియనింద వలన మిగుల
గొప్పదా నపకీర్తిచేఁ గొట్టఁబడిన
పృథ్వీసుత బంధు రాముని యెదఁద సుత్తె 33
సమ్మెటవలనఁ - దప్తలోహంబు వోలె॥

"వచ్చి పైఁ బడు నపవా దుపేక్షింపనా
ప్రియను దోషరహిత విడుతునో కొక్క"
అనుచు నొక్క నిశ్చయమునకు రాలేక 34
యిటు నటూగులాడె నతని మనసు॥

విడుటకంటె నింకొకదారి పడయరాక
వదలి ప్రియ నితఁడపవాదుఁ బాపనెంచె
కీర్తిధనుల కొడలికంటె కీర్తిగొప్ప 35
యిటులనైనపుడిక భార్య యేమిలెక్క

అతని వికృతినిగని హర్ష మసిరె పోవు
సోదరులఁ బిల్చి యతఁడు తేజో విహీనుఁ
డగుచుఁ దను నాశ్రయించిన యట్టి నిదఁ 36
దెలివి మఱి వారితో నిట్లు పలికెనపుడు॥

"భానుచేనైన రాజర్షి వంశమునకు
స్వచ్ఛవర్తన గల్గు నావల్ల మచ్చ
యయ్యె దెటువంటి దరుదెంచె నిటులఁ గనుఁడు 37
మొగిలు గాలివలన నద్దమునకుఁ బోలె॥

చొచ్చి జలవీచులను నూనెచుక్క వోలె
ఇదియె మొదలుగ జనుల వ్యాపించుచున్న
యిట్టి యపవాదు నేను సహింపలేను
వారణేంద్రము కట్టుఁ గంబమును వోలె॥ 38

ఇపుడె పంటకాలంబు సమీపించె నైన
నట్టియపవాదు త్వరగఁ బోఁగొట్టఁ గోరక
దానియెడ నిస్పృహుఁడనౌచుఁ దండ్రియాజ్ఞ
మునుపు భూమిఁ బోలెఁ ద్యజింతు జనకసుతను 39

క్షమె యనఘురాలని నేను నెఱుఁగుదైన
నాకు లోకోపవాదె ఘనంబు సుండీ
జనులు భూవ్యాయ బద్ధమౌ వంశమునికిఁ
గల కళంకముగ వచింత్రుగాదె యెపుడు॥ 40

అసురవధ తుదిగల నా ప్రయాసమెల్ల
వ్యర్థమైపోదు: వైరంబుబాపుట కది:
కాలితోఁ ద్రొక్కువాని రక్తంబు కొఱకె
పాము సహింపకే కాటువైచు నొక్క॥ 41

వాడియపవాద శల్యంబు నాటఁ జెవికి
యేను ప్రాణాలు చిరము ధరించియుండ
వాంఛ మీకున్నెడ దయార్ద్రభావులగుచు
నాదు నిశ్చయంబును గాదనంగ వలదు॥ 42

అనుచు సీతపైఁ గడు దారుణపుఁ బట్టు
దల వహించి వచించు నా ధరణిపతిని
సోదరులలోన నొక్కఁడున్ గాదనంగ
అవుననంగ శక్తుండుగాఁడయ్యె నపుడు॥ 43

ఎవనికీర్తి ముజ్జగతిఁ గీర్తింపబడెనొ
అట్టి సత్యవాక్యుఁడు లక్ష్మణాగ్రజుండు
తనదు నాజ్ఞఁ బాలించు లక్ష్మణుని జూచి
సౌమ్య! యనిపిల్చి నాదె యాజ్ఞను నొసంగె॥ 44

"గర్భదోహదమునఁ గోరెఁగలది యగుచు
నీ వదెన చూడఁగోరెఁ దపోవనాలు

కనుక నావంకతో రథంబున నెపోయి
వాల్మీకి తపోవనిని జేర్చి వదలు మీమె॥ 45

తండ్రియాజ్ఞచే జమదగ్ని తనయుఁడు మును
రిపువుపోలెఁ దల్లిని సంహరించె ననుచు
వినిన లక్ష్మణుఁడన్న శాసనము గొనియె
తఱచి చర్చింపరానిది గురుల యాజ్ఞ॥ 46

అంత ప్రియవార్త విని నమ్మినట్టి సీత
నపుడు కుదుపకుండ నడచు హయములేరి
రథమును సుమంత్రుఁడు నడపఁగ లక్ష్మణుండు
వనమునకుఁ దీసికొనిపోవ బయలుదేఱె॥ 47

పక్కని ప్రదేశములగుండ జనకతనయ
చనుచుఁ బ్రియుఁడెంత ప్రియకరుఁడనుచు మెచ్చె
కల్పవృక్ష రూపమువీడి కడకుఁ బ్రియుఁడు
నిప్పు డసిపత్త్రి తరువౌట నెఱుఁగదయ్యె॥ 48

ఆర్తి యెది పథిన్ లక్ష్మణుఁడాపుకొనెనొ
అదియ యేమాత్ర మందమై యగపడకయె
యదరు కుడికంటిచే "భావియందు నీకుఁ
గలుగు గొప్ప దుఃఖ" మని మైథిలికిఁ దెలిపె॥ 49

ఆమె దుర్నిమిత్తములచేఁ బ్రాప్తమైన
బాధచేఁ దత్క్షణమ ముఖాబ్జంబు వాడ
"తమ్ములకు రాజునకును శుభమ్ము లవుత"
మనుచు నంతఃకరణముల నపుడు కోరె॥ 50

అన్నయాజ్ఞచే సాధ్వియౌ నతివ నామె
నడవి విడనాడ సౌమిత్రి యాత్మనెంచఁ
ద్వరగ తరగ చేతులు ముందు పైకినెత్తి
'వల' దనుచు గంగ వారించుపగిది నుండె॥ 51

సారథి హయంబులను నిల్పి స్యందనంబు
నుండి దిగెను నిసుకతిన్నె నొయ్యాదించి
నావ-దోయ తీసుకొనిరా-నదినిదాటె
స్వ ప్రతిజ్ఞ దాటిన సత్యసంధుఁడట్లు॥ 52

వాక్కెట్టులో ప్రకృతిని పొందఁ, బైకిపొర్లు
నశ్రువులు లోనెనిల్పి రామానుజుండు
ప్రభునియాజ్ఞను గ్రక్కె నుత్పాతకాల
మందు రాళ్ళను వర్షించు నభ్రమట్లు॥ 53

స్వీయపరి భవనమను గాలి విఱుగఁగొట్ట
భ్రష్టమై నగ, లను పూవులు రాలిపోవ
వన లతవలె వెంటనే సీత పడెను క్రింద
తనకు జన్మ మొసఁగిన భూజనని యొడిని॥ 54

'సాధుచరితుండు ప్రియుఁడు నిక్ష్వాకు కులుఁడు
ఎందుకు హతాత్మగ నినుఁద్యజించు" నంచు
సంశయించినదివలె భూజనని యిపుడె
ఈమెకుఁ బ్రవేశమిడక లయించుకొనదు॥ 55

లలన స్మృతిపోవ దుఃఖమున్ దెలియదయ్యె
నెండి ప్రాణాలురా లోఁదపించిపోయె
లక్ష్మణుఁడు చేసిన యుపచారముల వచ్చు
స్మృతియె మూర్ఛ కన్నను గడుఁ జేటయయ్యె॥ 56

తాను నిష్కల్మషయయినన్ దన్ నిరాక
రించు ప్రియు సీత సాధ్వి నిందించదయ్యె
స్థిరవు దుఃఖమొందెడి తన్నె మరల మరల
'నేనె పాపురాలి' నని నిందించుకొనియె॥ 57

చేరి లక్ష్మణుఁడా సాధ్వి నూరడించి
పిదప వాల్మీకి యాశ్రమ పదవిఁ దెలిపి

"అస్వతంత్రుఁడ రాజాజ్ఞ నాచరించు
నన్నుఁ గరుణను దేవి! క్షమింపు" మనుచుఁ గూలె॥ 58

తా పడిగ సీత మఱఁదిని లేవనెత్తి
యిట్టులనె "సౌమ్య! చిరము జీవింపు మిట్లె
అమ్మాతుఁడు పుత్త్రునకును నీవన్న కడుల
సేవకుఁడవౌట నేఁ బ్రీతిఁ బొందినాను"॥ 59

నా నమస్కార మత్తలందఱకు వరుస
మనవిచేసి "నాయందున నఱఁగియున్న
మీ కుమారుని సంతతి మిగుల శుభము
గాదు నటు ధ్యానమొనరింపుఁ" డని వచింపు॥ 60

"అగ్నిలో శుద్ధనగుటఁ బ్రత్యక్షమరసి
కూడ, లోకులాడుకొను పల్కులకు నన్ను
వనిఁ ద్యజించుట మీ ఖ్యాత వంశమునకు
తగునె" యని రాజుతో నా నుడిగ వచింపు॥ 61

పోని కల్యాణమా! బుద్ధిపూని నీవు
నన్ను నీయిచ్ఛచే వీడినావటంచు
నేను శంకింప, జన్మాంతరానఁ జేయు
పాప ఫలమె యీ దుస్సహావ్రజఘోష॥ 62

మున్ను వలచివచ్చిన లక్ష్మిఁ దన్నివైచి
వనికి నా తోడఁ బ్రీతితోఁ జనితిగాన
ఇప్పుడు సైపకా లక్ష్మి నీయింటనిలిచి
విసక, నీయింట నిల్చునన్ గెంటివైచె॥ 63

అసురపీడిత భర్తలై యనదలైన
సతుల దీనల నీ దయన్ శరణమిచ్చు
యేనిప్పుడు నీవ యిటు ప్రకాశించుచుండ
పడుల నెవ్వరి శరణొంది బ్రతుకుదాన॥ 64

పోని యిఁక నిన్ గలియు నాశ లేని నేను
వ్యర్థమగు పాడుబ్రతుకును వదలియుందు
నేను నాలోని నీదు సంతానతేజ
మొగిని రక్షించు పని లేక యున్నయెడల॥ 65

నేను సంతతిగని సూర్యుపైని దృష్టి
నిలిపి తపముగావింప యత్నింతుఁ జుమ్మి
ఇంక మఱుజన్మలోనైన నీవె పతిగ
నుండి యెడఁబాటె లేకుండ నుండునటుల॥ 66

ప్రభువులకును వర్ణాశ్రమ పాలనంబు
ధర్మమనుచు మనువు విహితంబుచేసె
అందుచే నీవు నను వీడినప్పటికిని
తాపసులతో సరిగఁ జూడఁ దగినదాన॥ 67

అనఁగ సరెయని గ్రహియించి యామెవాక్కు
రాము తమ్ముఁడు దృష్టి మార్గంబుచనఁగ
పడఁతి యతి దుఃఖభరతవా విడిచి మఱల
బిట్టడలి యేడ్చె లకుమికి పెట్టవోలె॥ 68

నృత్యముల్ వీడెను నెమళ్ళు, వృక్షవితతి
రాల్చెపూలు. లేళ్ళు తిను దర్భలను గ్రక్కె
వనితతోపాటు సమదుఃఖ భావమొందు
వనములును నేడ్చెఁ బట్టణ ప్రజమె గాక॥ 69

వ్యాధుఁడు పడఁగొట్టిన పక్షి నరయఁ బొడమి
యెవని శోకము శ్లోకమై కృతిగ వెలసె
అట్టి యాదికవి సమిత్కుశాదికంబు
కొఱకువచ్చి యేడ్పునుబట్టి దరిసె నామె॥ 70

సీతను వాల్మీకి తనయాశ్రమునకు తీసికొని వెళ్లుట

వడి-కనులనడ్డు కన్నీరు-తుడిచికొనుచు
సీత యేడ్పుమాని మునినీక్షించి మ్రొక్క
గర్భ చిహ్నంబులను మౌని గాంచి నీవు
"పడయుదు సుపుత్రుల''నని దీవన మొసంగె॥ 71

"పట్టి యపవాదుచే క్షోభపడిన భర్త
దిగవిడిచె నిన్నని దివ్యదృష్టిఁ గంటి
నీవు పరదేశముననున్న నీదు తండ్రి
గృహమునకె వచ్చితివి విచారింపకమ్మ॥ 72

స్థిరుఁడె ముల్లోక కంటకాల్ పెరికి నడఁచె
సత్యసంధుఁడె స్తుతి ననిష్టముగలాఁడె
అట్లయిన నకస్మాత్తు నీ యందుఁ గలుష
కృత్యుఁడగుటచే నతఁడంటె కినుకె నాకు॥ 73

సద్యశస్కుఁడు నీ మామ సఖుఁడు నాకు
నిరత సుజన మోక్షగురుండు నీదు తండ్రి
నీవా యిఁక పతివ్రతలలో నెదుటనుంటి
నిట్టి నిన్నెటుల ననుగ్రహింపకుందు॥ 74

తపసి సంపర్కమున శాంతమగు జంతు
లందు నాశ్రమమందు భయంబె లేదు
నీ యనఘ సంతతికిని నిందె యొనర్తు
నఖిల సంస్కారములు, శాంతవయి వసింపు॥ 75

తటమునం బర్ణశాల లంతటను నిండ
తమసుపోఁగొట్టు తమసనీరములఁ గ్రుంకి
తమసయిసుక తిన్నెల యొడిన్ దైవతతికిఁ
జలుపు పూజలన్ నీమనశ్శాంతి యగును॥ 76

ప్రకట ఋతువులఁ గలిగిన పండ్లుపూలు
మున్నకయె పండి పూజకౌ గింజలెన్నొ తెచ్చి
నిన్ను మునికన్య లుత్తమ నిపుణమైన
పలుకులాడి నీ నవబాధఁ బాపఁగలరు. 77

నీవు మోయనౌ నీటి బిందియలచేత
నాశ్రమములోని చిఱుమొక్కలన్ని పెంచి
సంతతిని గాంచు దాఁక నిస్సంశయముగ
శిశువులందఱి ప్రీతిని చెందఁగలవు॥ 78

అని దయార్ద్రుఁడై వాల్మీకి యనుచు నపుడు
చూపెడి యనుగ్రహము మెచ్చుకొని యలరు
సీతఁ జిన్ని యరఁగుల పార్శ్వముల లేళ్ళు
శాంత జంతువులుగల యాశ్రమముఁ జేర్చె॥ 79

ఆమెరాకఁ ప్రీతిలు తాపసాంగనలకు
వ్యథలచే దీనయౌ సీత నప్పగించె
అఖిలసారము పితృదేవు లనుభవింప
తుది శశికళ నమవస యోషధుల కటుల॥ 80

అఖిల పూజలు ముగియ దినాంతమందు
గార నూనియు దీపంబు గలిగియున్న
పావ నాజినములలోనఁ బఱచియున్న
కుటిని మునిసతుల్ సీతయుండుటకు నిడిరి॥ 81

అందు నభిషేకముల నియతాత్మ యగుచు
సీత విధిరీతి నతిథుల సేవచేసి
నార బట్టఁ దాల్చి పతి సంతతికిఁ గాను
వని దొరకు ఫలాదులన్ దనువు నిల్పె॥ 82

“నృపతి యగునె పశ్చాత్తప్తుఁడేని”
అనుచు తహతహ యింద్ర బద్ధంతకూడఁ

గనుము, సీతావిలాపంబు దనుకఁ దాను
చేసిన నృపాజ్ఞ నన్నుకుం జెప్పెనపుడు॥ 83

వెంటనే రాముఁ డశ్రువుల్ వెడలఁగమ్మ
మంచుకుదియు పుష్యామి చందమామ యయ్యె
ప్రియయె లోకాపవాదుచే గృహమునుండి
యంపబడెఁగాని హృదినుండి యైతె గాదు॥ 84

అంత రాముఁడార్తిఁ దనంత నాపుకొనుచు
ప్రజ వర్ణాశ్రమముల జాగ్రత్త విడక
రాజసగుణ శూన్యుండయి భ్రాతృ సమత
ప్రథితము సమృద్ధమునైన రాజ్యమేలె॥ 85

ఉలికి లోకాపవాద కాయుక్రి సతిని
సాధ్వియైనను విడనాడు క్ష్మాపు హృదిని
ఇంక భావింపరానిదో నేదో సుఖము
పొందె రాజ్యలక్ష్మి సవతి పోరెలేక॥ 86

'రావణ వైరి, సీత వసులన్ విడి యన్యా గ్రహింపఁ డశ్వమే
ధా వభృథంబు–జానకిదె యాకృతి గైకొని–పూర్తి చేయునం
చే విని సీత యూరడిలి యెంతటిదో ప్రియు ప్రేమ ధర్మ ర
క్షా విధియంచు నెట్టెటులో సైచె విసర్జన దుస్సహా వ్యథల్॥ 87

ఇది
సీతా తపో వనవాస మను
పదునాల్గవ సర్గము.

రఘువంశ లహరి

పదునేనవ సర్గము

శత్రుఘ్నుఁడు లవణాసురుఁజంపుట కేగుచు వాల్మీకి యాశ్రమమున విడియుట

అడవిలో సీత నర్ధాంగి విడచిపెట్టి
పృథిత రత్నాకరంబులె రశనయైన
పృథివి యొండె విశ్వంభరా విభుఁడతండు
అధిక జాగ్రత నిస్పృహ ననుభవించె॥ 1

అవల లవణుఁడనెడి యొక్క యసురుఁడేర్చి
యజ్ఞములను వినాశనంబు నాచరింప
శరణు గోరుచు శరణిచ్చు ధరణిపతిని
నరసిరి యమునాతట వాసులైన మునులు॥ 2

రాముఁడీ యన్నిటికిఁ గూడ రక్షకుండ
అని తెలిసి స్వతేజస్సుచే నడఁచరతని
ఋషులు రక్షణలేదని యెంచినపుడు
వ్యయపఱచెదరు తపము శాపాస్త్రమేసి॥ 3

యజ్ఞ విఘ్న ప్రతీకార మాచరింప
ధీరుఁడతఁడు వారలకుఁ బ్రతిజ్ఞ చేసె
ధర్మ సంరక్షణార్థమె ధరణిలోన
హరి యవతరించు రామాదు లట్టులెపుడు॥ 4

ఎల్లపుడు విబుధుల ద్వేషించు లవణు
వధ కుపాయంబు చెప్పిరి వారలిటుల
లవణు శూలయుతు జయింపరాదు గాన
శూలమది లేకపుడె చంపఁ జూడుఁ డనుచు॥ 5

తాఁగ రాముఁడాజ్ఞయిడె శత్రుఘ్నునకును
మునుల క్షేమంబు చూడుమి యనుచు నపుడు
అతని శత్రుఘ్ను నామంబు సార్థకముగ
శత్రు నిగ్రహంబునఁ జేయువాఁడు వోలె॥ 6

రఘుకులస్థులలోనఁ బరంతపుఁడయి
మే యొకఁడె యైన రిపుల బాధింపఁ గలఁడు
వ్యాకరణ శాస్త్రమున నపవాద లున్న
రెండు సామాన్యములను బాధించునటుల॥ 7

తన యన్న యాశిషంబడఁ
బనియెను రథమెక్కి ధృతిని శత్రుఘ్నుఁ డేకన్
ఘనముగ పుష్పించి సువా
సనఁజిమ్ము వనస్థలాల చక్కనగనుచున్॥ 8

రాముఁడంప సేన భ్రాత శత్రుఘ్ని
యర్థ సిద్ధి కొఱకు ననుసరించె
అధ్యయనమె యర్థమగు ఇఙ్ ధాతువున్
సరిగ అధి యను నుపసర్గవోలె॥ 9

రథమునను ముందుఁ గూర్చుండి క్రమత మునులు
దారిచూప వెళ్ళుచుఁ బ్రదీప్తాంగుఁ డతఁడు
వాల ఖిల్యుల చేతను భాను పగిది
మిగుల భాసిల్లుచున్ బ్రకాశగపడియెను॥ 10

అతఁడు వెళ్ళుచు మార్గ మధ్యంబునందు
రథపుఁ జప్పుడు వినుచు వక్త్రంబు లెత్తి

యరయు లేకున్న వాల్మీకి యాశ్రమమున
సేనతోఁ బాటుగ మకాము చేసెనపుడు॥ 11

అలసిపోవు గుఱ్ఱాలతో నరుగుదెంచి
యున్న శత్రుఘ్ను రాసుతున్ గన్నమౌని
తపసుచేత సిద్ధించు నుత్తమములైన
కానుకలతోడ గావించె గౌరవంబు॥ 12

సీతకు కుశలవులు పుట్టుట

ఆ రాత్రియందె గర్భిణి
యీ రాకాముదు వదన కనె నిర్వురు సుతులన్
ధారిణి సమగ్రకోశా
గారము దండమునుగన్న కరణిని నపుడే॥ 13

అన్నకు సంతతియుఁ గలిగె
నన్న శుభమువిన్న లక్ష్మణానుజుఁడెదలో
మిన్నగ హర్షిలి ప్రొద్దుటఁ
గ్రన్నన మునిని వీడ్కొని చనె రథయుక్తుండై॥ 14

అతఁడు లవణు మధూపఘ్నమను పురంబు
చొచ్చె: నపుడె కుంభీనసి సుతుఁడు లవణుఁ
డడవినుండి బలిని బోలెఁ బ్రాణితతిని
తీసికొని వచ్చుచుండెను దృప్తుఁడగుచు॥ 15

లవణుడు పొగవోలె నలు పెఱ్ఱనగు తనువు
వసల వాసన, జ్వాలలవలెఁ బసుపగు
జుట్టుకలిగి, రాక్షసులును చుట్టు తిరుగ
నడచెడి చితాగ్ని పోలిక నడరుచుండె॥ 16

లవణుఁడపుడు శూలములేక లభ్యమగుటఁ
గాంచి శత్రుఘ్నుఁడట నడ్డగించె లవణు

మింట రవిప్రకాశమును జూచి మీఁదఁ బడెను
మహితులకుఁ గెల్పు కరతలా మలక మగును॥ 17

నాఁడు పొట్ట కిపుడు భోజనంబు మిగుల
తృప్తి కావని తలఁచి యా మునిబ్రహ్మ
భయపడినవాఁడు వలె నా భాగ్యావశము
వలన నిచ్చటికి వేగ నంపియుండు॥ 18

అనుచు శత్రుఘ్ను భయపెట్టి యసురుఁడతఁడు
వానిఁ జంపఁ గోరికతో నొకానొకండు
పెద్ద వృక్షమును విలాసఁ బిన్నతుంగ
మొక్కఁ బోలెఁ బీకివయిచె భుజబలాన॥ 19

శత్రుఘ్నుఁడు లవణాసురుని జంపుట

రాక్షసునిచేతఁ బయి విసరంగఁబడిన
యా ద్రుమమ్ము శత్రుఘ్నుని యధిక నిశిత
బాణములచేత మధ్యాగా వ్రక్కలగుచు
రఘుకొమరు సోకకే పుష్పరజముఁ గలిసె॥ 20

ఆ తరువు ముక్కలౌటచే నసురుఁ డపుడు
భిన్నముగ నున్న యముముష్టి విధముఁ దోఁచు
గొప్ప జాతి బండను రఘు కొమరుమీఁద
నెత్తి సులువుగఁ గొట్టెను హత్తుకొనఁగ॥ 21

అపుడు శత్రుఘ్నుఁడు వడి నైంద్రాస్త్రమేసి
గట్టిగా దాని మధ్యానే కొట్టి వైచె
నంత నదియు నిసుక రేణు లంతకంటె
దూపమునఁ జిన్న పరమాణు రూపమొందె॥ 22

అసురుఁడంత త్వరగ కుడిహస్త మెత్తి
పరువులెత్తి శత్రుఘ్నుపై పడియె దుమికి

మిగుల నుత్పాత వాయువు లెసరఁగొట్టఁ
గూలు నొక తాటిచెట్టున్న కొండవోలె॥ 23

అపుడు శత్రుఘ్నుఁడిఁక వైష్ణవాస్త్రమేసి
హృదిని ఛేదింప లవణుండు క్రిందఁబడఁగ
భూమి సర్వంబు కంపించె పోయె నంత
నాశ్రమస్థుల కంపమో యణఁగి పోయె॥ 24

పడిన లవణాసురుని పైనిబడియె వేగ
అడవిలోని సమస్త విహంగములు
వాని వైరి శత్రుఘ్ను పైఁ బడియె వేగ
స్వర్గమందుండి పుష్పవర్షములజాలు॥ 25

ఆ ప్రవీరుఁడు లవణుని హతమొనర్చి,
చేవ తేజస్సు తగి యింద్రజిత్తుఁ జంపి
శోభిలెడి లక్ష్మణుని తోడి సోదరత్వ
మిప్పుడు గద పొందితినని హృదిని తలఁచె॥ 26

తమదు కార్యాలు నెఱవేఱఁ దపసులెల్ల
మెచ్చి కొనియాడుచుండఁగ మిగుల నపుడు
తగిన విక్రమంబున నున్నతంబె యైన
యతని శీర్షము సిగ్గుచే క్షితిని వంగె॥ 27

పౌరుషమె భూషణంబుగఁ బొలిచియుండి
యతఁడు కాళింది తీరంబు నందు నొక్క
పురమును మధుర మధుర రూపుఁడును ఘనుఁడు
నగుచు నిర్మించె నిర్మమ స్వాంతుఁడయ్యె॥ 28

అది సురాజు గలిగియుంట నందమొలుకు
పౌర సంపదచేతను భాసిలెడిని
స్వర్గమందెక్క వైశిష్ట్య జనులఁ దెచ్చి
యుంచు వసియింపఁ జేసెనో యంచు వెలయు॥ 29

అందు సౌధమెక్కి యతఁడు పక్కవలున్న
యమున నదిని ప్రీతి సరయుమంది
స్నిగ్ధ రచనగలుగు వర పృథ్వి జడవోలె
సంచయించు దాని నరసి మెచ్చె॥ 30

ఇఁక సచివ దశరథ జనకు
లవ సఖుఁడు సుమంత్ర ద్రష్ట ప్రయతుఁడు నగు వా
ల్మీకి సఖుఁడైడఁ బ్రీతిని సీ
త కొడుకులను సంస్కరించెఁ దగు శాస్త్రవిధిన్॥ 31

శైశవము నంతదాటిన
యా శిశువులకు సాంగవేద మధ్యాయనమ్మున్
చేసిన తఱిఁ బొంది తనకృతి
నా సుఖగుల చేతగానమును పాడించెన్॥ 32

కుశలవులు రాము చరితము
విశదముగ మధురముగఁ దల్లిచినఁగా నెదుటన్
కుశలతఁజొడిరి విరహా
గ్ని పొంత పాపము జననికి తీరెడి రీతిన్॥ 33

మిగిలిన రాముని తమ్ములు
ముగురును త్రేతాగ్ని తేజములుగలవారై
ముగురైన స్వాధార్యలయం
దగనిరియుఁక నిద్దచేసి తనయుల నంతన్॥ 34

జ్యేష్ఠ స్తుఁడు శత్రుఘ్నుఁ డిష్టరీతి
జితరిపులు సుబాహువు బహుశ్రుతుఁడునను కు
మారు లిద్దఱకును ఖ్యాతిమధుర విదిశ
యనెడు పట్టనములమఱి యప్పగించె॥ 35

అవల వాల్మీకికిఁ దపోవ్యయంబు మరలఁ
గాక పోవుతమని యముపోక దాచె

కుశలవుల గాన మాధురిఁ గ్రోలి చేష్ట
లన్ని యుడుగు మృగములున్న యాశ్రమమును॥ 36

లవణుఁ జంపుట వల్లను ప్రజలు మిగుల
గౌరవంబుమీఱఁ దన్నుఁ గాంచు చుండ
ఆత్మవశియైన శత్రుఘ్నుఁడంతఁ జొచ్చె
నందముగఁ దీర్చు పథులొప్పు నా యయోధ్య॥ 37

అపుడు సభలో సభాసదు లాదరింపఁ
గూరుచున్న యన్నను గన్నులారఁ జూచె
మైథిలిఁ ద్యజించి క్షితి కసామాన్యమైన
పతిగ నలరారు రాము సర్వాభిరాము॥ 38

అన్న యపుడు మ్రొక్కిన లవణాంతకరునిఁ
జాలఁగా నభినందించెఁ గేలఁ దట్టి
కాలనేమిఁ జంపుటచేతఁ గరముమెచ్చి
స్వర్గవిభుఁడు దేవేంద్రుఁడు శార్ఙ్గినట్లు॥ 39

అతఁడాతని నడుగ వృత్తాంతమెల్ల
రాజునకుఁ జెప్పఁ, దగిన కాలంబునందు
సీత నప్పగింపఁగ బోవు నాతొలి కవి
యాజ్ఞచే సంతతిని జెప్పఁడయ్యె నపుడె॥ 40

శంబూకవధ

ఒక్కనాఁడు గ్రామీణుఁడౌ నొక్క విప్రుఁ
డిఁకను ప్రాయంబురానట్టి యొకని బాలుఁ
దనదు నొడిపాపునుండి క్రిందకునుదించి
రాజుద్వారానఁ జేసె నాక్రందనంబు॥ 41

ఓయవనిరో! యెంతటి శోచనీయవైతి
దశరథుని నుండి జాతి క్రిందకును బడియు

రాము చేతిలోనఁ బడి దుర్వారమైన
కష్టమునకంటె మిక్కిలి కష్టపడితి ॥ 42

యతని శోకకారణ మృత్యువాలకించి
దుఃఖపడఁగ రాముండు లజ్జఁబొందె
ఏమి యిక్ష్వాకురాజ్యాన నింతవఱకు
నెప్పు డకాల మృత్యువు ప్రవేశింపలేదు ॥ 42

వ॥ అనఁగనపుడు రాముఁడు
క్షణమొకటి నీవు క్షమియింపుమనుచు నతఁడు
శోకమని వేడ్కు నాద్విజు నూరడించి
అంతకు జయించు నిచ్ఛచే నపుడె మదిని
పుష్పక విమానమును ధ్యానమును నొనర్చె 43

శస్త్రమునుదాల్చి యా రఘుసత్తముండు
వెంటనే పుష్పకమునెక్కి వెడలునంత
దాని ముందె యొక యశరీరవాణి, గూఢ
రూపమున బయల్ వెడలె నీరూపముగను ॥ 44

“రాజ! నీదు రాజ్యములోనఁ బ్రజలలోన
నొక్క యపచార మిప్పుడె యుద్భవించె
వెదగ దాని నన్వేషించి శాంతిగూర్చు
మీవిఁకఁ గృతకృత్యుండ వయ్యెదవు సుమ్మి ॥ 45

అనెడి యాప్తోక్తిచే రాముఁడపుడు జగతి
వర్ణముల యపచారంబుఁ బాపఁదలఁచి
వేగమునఁ జలింపని ధ్వజబృందమొప్పు
పుష్పకముతోడ దిశలకుఁ బోయెఁ ద్వరగ ॥ 46

వివప వృక్షశాఖ నవలంబించి, పొగలు
గ్రోలుటల నెజ్జనొకన్నుఁ గానలుగలిగి
తలను గ్రిందుగనుంచియె తపముచేయు
మన్నె యొకని నిక్ష్వాకు వంశ్యుండు గనియె ॥ 47

అప్పుడాతని పేరును నన్వయంబు
నధిపుఁ డడుగ "నే శంబుకుండనెడి శూద్ర
వంశ్యుఁడను నింద్రపదవిని బడయఁ దపము
చేయుదు" ననుచు నాధూమపాయి యనియె॥ 48

తపమునం దధికారమాతనికి లేమిఁ
బ్రజకుఁ బాపము గలిగించు వాఁడె యగుట
తల నరకఁదగు వానిగా ధరణి విభుఁడు
నిశ్చయించి శస్త్రంబు పూనెను క్షణంబు 49

గడ్డమును మీసములు స్ఫులింగముల చేత
సగము కాలినవాని శీర్షంబు నపుడు
హిమకణములఁ జెడిన కేసరములు గలుగు
తమ్మిబలె మాడ్చె గళ నాళమ్మునుండి॥ 50

నృపతిచేత స్వయముగ శిక్షింపఁ బడుచు
ఆచరింప నశక్యము, నాత్మవర్ణ
ధర్మము నతిక్రమించిన తపముచేత
నైనఁ బొందని సద్గతి నతఁడు పొందె॥ 51

మార్గమున స్వ స్వరూపుఁ గన్పఱచియున్న
ఘనపు బోజస్సు గలుగు నగస్త్యు చేత
అరఘూత్తంసుఁడెంతయో యలరి వెలిగె
కాంతిలెడి చంద్రుచే శరత్కాలమట్లు॥ 52

త్రాగఁబడిన సముద్రంబు, తన్నువదలి
వేసినందువలన దాని వెలను బోలె
నిచ్చినట్టియు దివ్యాల్ గ్రహించు నొక్క
టగు నలంకారము నగస్త్యుఁడతని కొసఁగె॥ 53

జానకీ కంఠ సంస్పర్శ కానకున్న
బాహువున నాయలంకార వరముఁ దాల్చి

మహిత రాముఁ డయోధ్యకు మరలు క్రితమె
మరల బ్రతికె మృతుఁడు విప్రాత్మజుండు 54

బ్రాహ్మణుని కొడుకు బ్రతుకుట

పడిగఁ బుత్త్రుని బొందిన ద్విజుఁడు మెచ్చి
యముని నుండి సుతుఁడు వచ్చునట్లుచేసి
ప్రోచిన రఘూత్తముని తాను ముందుచేయు
నింద్యకృతిని స్తుతిచే నివర్తింపఁ జేసె॥ 55

యాగమాచరింప హయమును విడిచిన
యతని కసురులు కపు లవనిపతులు
సముద్రమునకు మబ్బు జలమిడినట్టుల
పలు కానుకల నొసంగినారు॥ 56

యాగమునకు నాహ్వానము లందుకొన్న
యామహర్షులు భౌమంబులైన యుండ్లె
గాక నాక్షత్రదేశ భాగములు కూడ
త్వరగ విడివచ్చిరిఁక దిగంతములనుండి॥ 57

నాలుగు ద్వారముల్ ముఖము లనంగనొప్పు
నాయయోధ్య పురోపకంఠమున ఋషులు
నిలువనపుడు వెంటనె లోకములు సృజింపఁ
బరఁగిన విధాత దేహంబువలెఁ జెలంగె॥ 58

జానకిని త్యజించుటకూడ శ్లాఘ్యమయ్యె,
యజ్ఞశాలయందున్న రామాధిపతికి
భార్యనింకొర్తుఁ గైకొని పతికినపుడు
స్వర్ణమయి సీతబొమ్మయె భార్యయయ్యె॥ 59

అవల శాస్త్రోక్త సామగ్రికంటె నధిక
మైన సంభారములుగలిగి యజ్ఞమలరె

అందు కర్మలకున్ విఘ్నమాచరించు
రాక్షసులె యజ్ఞమునుగాచు రక్షలయిరి ॥ 60

కుశలవులు రామాయణము గానముచేయుట

అచటనీఁక వాల్మీకి యుపజ్ఞమై వెలంగు
కరుణ రామాయణమును మధుర గళాల
జానకీ సుతుల్ కుశలవులచ్చటను నిచట
గురువు ప్రేరేపఁ బాడిరి సరస ఫణితి ॥ 61

ఇదియె శ్రీరామచరిత, యింకఁ గృతియె
వాల్మీకి కవిది, కిన్నరస్వనులౌ వారు
యింక నాలకించెడివారి హృదయసీమ
నేది లోఁబఱచుకొని హరింపకుండు 62

వారల యాకృతి మాధురి
వారలగానమధురిమయుఁ బ్రాజ్ఞులుతెలుపన్
శ్రీరాముఁడు తమ్ములతో
నారసి వినియెఁ గుతుక మెదయందు జనింపన్ ॥ 63

వారిగానంబు వినుటలోఁ బరవశమయి
రాజసభ కనులఁ గన్నీళ్లురాల మీఁద
ఉదయకాలాన మంచుసోనఁ దడిసియును
వాయువే లేక తగువన వాటివోలె, 64

వయసువేషాల రాముతో స్పర్ధ చేయు
ఆకుశలవుల సాదృశ్యమరసి జనము
అపుడు కనుఱెప్పపాటు వేయకయె నిలచె
పత్రమున వ్రాయఁబడియున్న ప్రతిమలట్లు ॥ 65

నృపతి నిస్స్పృహుఁడగుటచేఁ బ్రీతితోడఁ
జేయు దానాల నెంతయచ్చెరువు లోక

మొందెనో యంత కుశలవు లుభయు లందు
నున్న కౌశలము నెడల నొందలేదు ॥ 66

"ఈ గేయమెవరు నేర్పిరి
యాగేయము లేకవి రచియించె"నటంచున్
ఈ గతి తా రాజడుగన్
బాగుగ వాకొనిరి వారు వాల్మీకి పేరున్ ॥ 67

పిదప వాల్మీకి దరికి పృథ్వీధవుండు
తమ్ములను వెంటనిడుకొని త్వరగపోయి
తనదు దేహమునుగాక తక్కిన సమస్త
రాజ్య మామహర్షికి సమర్పణముచేసె ॥ 68

అపుడు వాల్మీకి యాసీతయాత్మజులను
"వీరు నీసుతులని చూపి కారుణికుఁడు
కవియునైన యాఋషియు నాక్ష్మాతలేంద్రు
నటులవేడె జానకిని గ్రహింపుమనుచు 69

"తండ్రి ! నీస్నుష మాకునందనుకు ముందు
అగ్నిఁ బరిశుద్ధురాలయి యతిగవెలిఁగె
అయిన నారాక్షసేంద్రు దౌష్ట్యంబువలన
నిపటిప్రజ దానినమ్మరైరేమిచేతు 70

ఇందుచే స్వప్రవృత్తిఁ గూర్చి
సీత వీరిని నమ్మింపఁజేయుఁగాక
ఇంక సత్ప్రతవతియైన యీమెనపుడు
నేను నీయాజ్ఞచే గ్రహియింతుఁ జుమ్మి ॥ 71

అనుచు నిట్లు రాజుప్రతిజ్ఞ యాచరింప
ఆశ్రమమునుండి జానకి నపుడు మౌని
అటకు రప్పించె శిష్యులనంపి వేగ
స్థిరనియములచే స్వార్థసిద్ధినట్లు ॥ 72

సీత భూమిలో ప్రవేశించుట

పిదప మఱుదినంబున రఘువిభుఁడు రాముఁ
డటుకఁ బౌరులరావించి యందుఁ గూర్చి
ప్రస్తుతంబైన కార్యంబు ప్రస్తుతింప
వాల్మికికవి నాహ్వానించెఁ బ్రజలదరికి ॥ 73

సుస్వరమున సంస్కారాన శుద్ధమైన
ఋక్కున మదర్చిసూర్యుని దలఁచినట్లు
వెంతనిరువురుసుతులున్న సీతతోడ
ఋషి యుదర్చియౌ రాముఁడున్నెడకు వచ్చె ॥ 74

మిగులఁ గావిరంగు పలువ మేనఁదాల్చి
తనదు పాదంబులపయిని కనులు నిలిపి
శాంతమగు మేనిచేతనె 'జనకతనయ
సాధ్వి' యనునూహ జనియించె జనులమదిని ॥ 75

పౌరులామెను గనుఁగొను పథము నుండి
వెనుక మరలించు కన్నుల వెలయుచుండు
స్వ స్వముఖముల క్రిందకు వ్రాల్చుకొనిరి
పూర్తిగాఫలించిన వరిమొక్కలట్లు 76

ఆసనమునందుఁ గూర్చుండి యామహర్షి
యనియె నిటు "బిడ్డ! నీపతి యరయుచుండ
జనము నీచరిత్రమునందు సంశయంబుఁ
బౌరని యటునిదర్శనముఁ జూపు" మనుచు ॥ 77

ఇంక వాల్మీకి పరిశిష్యుఁడిడిన పుణ్యా
జలము నాచమనముచేసి జనకపుత్రి
అతిపవిత్ర చరిత్ర తానప్పుడిట్లు
విశద సత్యాసరస్వాతిన్ వెల్లడించె ॥ 78

"క్షణము నే మనోవాక్కాయ కర్మలందు
పతియెడ వ్యభిచరింపక వరలితేని
నీవు విశ్వ విశ్వంభరాదేవి ! జనని !
నన్ను నీలోలయించుకొనంగఁ దగుదు" ॥ 79

అనుచు నాసాధ్వియటు పల్క నాక్షణంబ
చీలుదేరిన యాభూమి పగులునుండి
మెఱయు మెఱపు మహాజ్యోతి కరణినొక్క
వెలుఁగు పుంజము మిర్మిట్లుగొలిపి వెడలె ॥ 80

అచటఁ బైకాది శేష సహస్రఫణలఁ
జిమ్ముఁబడుచున్న సింహాసనమ్ము నందుఁ
గూరుచుండి, సంద్రపు మొలనూలుదాల్చి
యవ్వసుమతి సాక్షాత్తు ప్రత్యక్షమయ్యె ॥ 81

ప్రియుఁ దదేకదృష్టి వీక్షించు సీతను
ఒగి వసుంధర యొడినుంచుకొనుచు
వడిఁగయుకొని పోయెఁ బాతాళ మారాముఁ
డెంత వలదనుచు వచించుచున్న ॥ 82

ఇంకమఱి సీతఁ దనకప్పగింపఁ గోరి
ధనువుతో భూమిశిక్షింపఁ దలఁచి లేచు
రాము క్రోధమును విధి బలంబుదెలియు
గురువు విజ్ఞాననిధి శాంతిఁగఱపి మాన్పె ॥ 83

పిదప యజ్ఞాంతమున రఘువిభుఁడు ఋషుల
ప్రియసఖులఁ గడుఁ బూజించి వీడుకొల్పి
సీతపైఁగల యంతటి స్నేహసీమఁ
ప్రణయమును సీతతనయులపైని నిలిపె ॥ 84

ఆయుధాజిత్తు సందేశ మనుసరించి
ప్రజ ధరించు రాముండు ప్రకాశమీయఁ

బరఁగు సోదరుఁడైన యాభరతునకును
సింధువనెడి దేశమును శాసింప నొసఁగె ॥ 85

అందు గంధర్వులను సమరాంగమున
భరతుఁడు జయించి యంతట వారిచేత
ఆయుధంబులఁ ద్యజించునట్లు చేసి
పట్టునటు చేసె వీణాది వాద్యమొకటె ॥ 86

తక్ష పుష్కలులనెడి స్వాత్మజుల ఘనుల
తక్ష పుష్కలాఖ్యాల రాజధానులందు
సరిగ నభిషేక మొనరించి భరతుఁడపుడు
మరల శ్రీరామసన్నిధి కరుగుదెంచె ॥ 87

పిదప లక్ష్మణుఁడు గూడ స్వీయసుతుల
అంగదుఁడు చంద్రకేతువు ననెడి వారి
రఘు విభుని శాసనమున కారాపథంబు
అనెడు దేశానఁ జేసె రాజ్యాధిపతుల ॥ 88

ఇటుల దేశంబుల నభిషేకించి సుతుల
రామ లక్ష్మణాదిగ రఘురాజులపుడు
భర్తృలోకము పొందిన స్వజనులకు
వరుసగా నొసంగిరి నివాపాంజలులను. 89

యముఁడు శ్రీరాముని దగ్గఱకు వచ్చుట

అవల మునివేషమున వచ్చి యంతకుండు
రాఘవునిఁ బల్కె "మన మిద్దఱమును నొంటి
మాటలాడవలె మనము మాటలాడు
వెడల వచ్చువారిని త్యజింపవలెను" ॥ 90

అనఁగనది యొప్పుకొన్న రామాధిపతికి
అతఁడు తననిజరూపంబు నరయఁ జూపె

బ్రహ్మయాజ్ఞచే నీవింక స్వర్గమునకు
రావలయునంచు నటు విన్నపంబుచేసె ॥ 91

వారి నియమంబు తెలిసియున్ ద్వారమందు
రక్షణకు నియమితుఁడౌ లక్ష్మణుండు
భయముగొని శాపమునకు దుర్వాసురాక
చెప్ప వారినియమము విచ్ఛిన్న పఱచె ॥ 92

ప్రకట యోగమార్గమెఱుంగు లక్ష్మణుండు
సరయునది తీరమునకేగి స్వతను విడచి
అన్నయైన శ్రీరాముని యాప్రతిజ్ఞ
సత్యమొనరించె నాజ్ఞానుసారి యతఁడు ॥ 93

తనదు నాల్గవయంశ యాతండు ముందె
స్వర్గమును నధిష్ఠింప వ్యాకులుఁడయి
రాముఁడు స్వశరీర మాత్రమున నుండె
ధరణి మూఁడె పాదములున్న ధర్మమట్లు ॥ 94

అరిగజమ్ములకంకుశమైన కుశుని
రాముఁడు కుశావతియన్ పురాన నిలిపి
పాడయు సుధుల సుజనులకు న్ప్రియవముఁ
బలవులవుని శరావతీపురిని నిలిపె ॥

వీడఁడనుజులు తోనరుదెంచు చుండ
వనుచు త్రేతాగ్నులను ముందె యునుచుకొనుచు
అభిప్రసాద వత్సలత స్వగృహాలు తక్క
వెసె నయోధ్యరా నుత్తర దిశకుఁబోయె ॥ 95

భావ మెఱిఁగిన రాక్షసుల్ వానరులును
కదిమి మొగ్గల యంతేసి ఘనములైన
ప్రజల కన్నీటి బిందుల వానఁదడియు
రాముఁడేగిన దివ్యమార్గమునఁ జనిరి ॥ 96

శ్రీరాముడు వైకుంఠమున కేగుట

భక్తుల ననుగ్రహించెడి ప్రథిత యశుఁడు
కని విమానము రాఁగఁ దన్ననుసరించు
పౌరులకు సరయూనదిన్ స్వర్గసాధ
మొక్కఁ జేయునిచ్చెనగ రచించిమించె ॥ 97

మసలి యటమున్గు జనులసమ్మర్దమెల్ల
గోప్ర తరణతుల్యంబయి గొప్పదగుట
దాని పేరఁదత్ప్రాత తీర్థంబు భువిని
గోప్రతర తీర్థమనిగాంచె సుప్రసిద్ధి ॥ 99

దేవాంశలైన యాసు
గ్రీవాదులు గాని స్వమూర్తి, కృతకృత్యులు కాన్
దేవులయిన వారికి రఘు
దేవుఁడు స్వర్గాంతరంబు దిరుగసృజించెన్ ॥ 100

ఇటు శ్రీవిష్ణువు దేవకార్యమగు లంకేశాసురచ్ఛేదమం,
తటఁ గావించియు దక్షిణంపు దిశగాఁ దచ్చిత్రకూటాద్రిపై
నటులే యుత్తరదిక్కు శీతగిరిపై నాకీర్తి కంబాలటుల్
పటువౌశక్తి విభీషణున్ బవనుజున్ భావించిస్థాపించెఁగా ॥ 101

ఇది

శ్రీరామ స్వర్గారోహణమను

పదునైదవ సర్గము

రఘువంశ లహరి

పదునాఱవ సర్గము

అయోధ్యానగరదేవత కుశునికి తన దీనావస్థ తెలుపుట

పిదప రఘువీరు లేఁడ్గురు పెద్దతనముఁ
బట్టి గుణములఁ బట్టియు భ్రాతకుశుని
మణివిశేషాలఁ బూజింత్రు; ఘనులువారి
యమల సౌభ్రాత్రము కులక్రమాగతంబు ॥ 1

ఆనకట్టులు, కృష్యాది, హస్తిబంధ
మాదిగ ఫలించు కర్మల నతిసమర్థు
లగుచు నన్యోన్యదేశాల హద్దులెపుడు
తటమును సముద్రములువోలె దాటిపోరు ॥ 2

భువిఁ జతుర్భుజునంశచేఁ బొడమి మిగుల
దాన మర్యాద దాఁటని తత్కులంబు
అమర గజములలో సామజము విధాన
విశ్వమున నెన్మిది విధాల విస్తరించె ॥ 3

ఒకనాఁడాకుశుఁ డర్ధరాత్రమున నెంతో దీపముల్ కాంతిపా
యక వెల్గొందఁ, జనంబు నిద్రగొను శయ్యామందిరమ్మందు మే
లుకొనే యుండి కనెన్-ప్రవాసము ప్రియుల్ పోవన్ వ్యథం జెందునా
సతియన్ బోలు నదృష్టపూర్వానొక యబ్జాక్షిన్ మహాశ్చర్యుఁడై ॥ 4

ప్రముఖ సజ్జన సమ రాజ్యలక్ష్మి గలిగి
యింద్ర సమతేజుఁడై బంధులెసఁగి, రిపుల
గెలుచు కుశునియెదుట నామెనిలిచియుండి
జై మహారాజ! యనుచు నంజలినిబట్టె ॥ 5

అపుడు ద్వారముల్ మూసియున్నప్పటికిని
అద్దమును నీడవోలె హర్మ్యమును జొచ్చు
నామెతో విస్మయముచెంది యనెఁ గుశుండు
మొదటి నగమేనుచే పాన్పువదలి లేచి ॥ 6

"గృహము మూసియున్నను ప్రవేశించినావు
నీకొ యోగశక్తియును గన్పింపదయ్యె
ఎంతొ దుఃఖితాకృతి ధరియించుచుంటి
తమ్మితీవ హిమగతోపద్రవము నట్లు ॥ 7

ఈవు కళ్యాణి! యెవ్వతె, వెవరిసతివి
ఈవు నాదరిరాకకు హేతువేమి
జిత మనస్కులౌ రఘువుల చిత్తవృత్తి
పరసతి విముఖంబని యెంచి మఱివచింపు 8

అపుడా స్త్రీ యనె "నీదుతండ్రి తనతో నాపౌరులన్ గొంచు క్షో
ణిప! వైకుంఠ పదంబుచేరె నిటులన్ నిర్దోష నన్వీడి; నే
నిపుడో నాథుఁడులేని దాననయితిన్ వీక్షింపు, నన్నాయయో
ధ్యాపురీ రాజమహాధి దేవతగనీ స్వాంతాన భావింపుమీ ॥ 9

మణినిధుల సారఁ బురివిడి
ఘనరాజ్యాపుటుత్సవములు గల సంపదలన్
గనియు రవికులుఁడు శక్తుఁడ
వు నయిననీవుండ దైన్యపూర్ణగనుంటిన్ ॥ 10

ప్రభువులేక నావాసంబు, వందలేసి
భవనములు, వరాండాల్, కోటప్రహరి, కూల
భానుఁడస్తమింపఁ దుపానువలన విడిన
యభ్రములుగల దివసాంతమట్లు వెలయు ॥ 11

యామినుల నందియల్ ఘల్లుమనుచు మ్రోయ
నెచట నభిసారికలు చరింప్ర తచటిరాజ

ఒకపటి నఖము మోములనుల్క తెమర వెలుఁగ
మాంసము వెదకు నక్కలు మసలుచుండె ॥ 12

ప్రేమమాసల్ జలకేళిఁదేలి దిగుడుంబావుల్ కరాగ్రాల మో
ది మృదంగధ్వని సేజలాలుమిపులన్ గంభీరతన్ జేయునా
దిమహాంధుప్పులు నేఁడా వన్యమహిషాల్ వేగన్ విజృంభించి శృం
గములన్ గొట్టఁగఁ దాళలేక సతమున్ గావించు నాక్రోశముల్ ॥ 13

తరుల దరివాసయష్టులు విరిగిపోవ
నామృదంగ ధ్వని చన లాస్యములుమాని
ప్రేమ దవానలోల్కలను పింఛముల మాడ్చఁ
నేటిమకు, లడవి మయూరాలెయయ్యె ॥ 14

పారాణిపూయు కాళ్ల నా
మాడలు సోమెట్లవరుస నడుగులనిడి, రా
దారి ముగికిచేయుఁ బులుల్
నాడుదముగఁ జంపి లేళ్లతడి రక్తముచే ॥ 15

తామర పూవుఁదోటలఁ బదంబిడి వట్టులు నాడయేనుఁగుల్
తామర తూండ్ల ముక్కలిడులాగు లిఖించిన యేస్గుబొమ్మలన్
నేమము గోళ్లకూలముల భిన్నమొనర్చుచుఁ గుంభపాళు, లం
దా మృగరాజులెన్నియొ విహారము సల్పుచునుండె నిప్పుడున్ ॥ 16

రంగు వెడిపోయి బూడిద రంగు గలిగి
స్తంభములపై నిగల వనితాప్రతిమల
కపటు విడిచిన యంటుకొన్నట్టి తెలుపు
పాము కూసాలె యెదపైని పయఁటలయ్యె ॥ 17

పాడు పడుగోడలు నల్లఁ బడంగ వెల్ల
ఊట నిడును గడ్డిమొలచిన హర్మ్యపాళి
ముత్యముల జాలువలె శుద్ధమతె యయినను
చంద్రకిరణాలు ప్రతిఫలించవు మునుపువె ॥ 18

శాఖలను వంచివేసి పుష్పము లోయార్లు
జాలిగా మెల్లఁగ గ్రహించి చనుచు నుండ్రొ
అట్టి నాపూవుఁ దోఁటలో నలరుఁదీవ
లరసి కోయలవలెఁ గవుల్ విఱుగఁ గొట్టు ॥ 19

రాత్రులను దీపకాంతుల్ విరాజిలకయు
పవలును సతీముఖశ్రీలు ప్రకటపడక
అగురుధూపాలు ధూమాలు నణఁగిపోవ
మురువు కిటికీల సాలెగూండ్లొరసి నిండు ॥ 20

పూలుఁ గుంకుమాక్షత సైకతాలు లేక
స్నాన చూర్ణాలు గంధాల జాడలేని
శూన్య సరయూజలాలు చొచ్చియున్న
దరుల ప్రబ్బలిపొదల యుండ్లరసి యేడ్తు ॥ 21

కనుక నీవిప్పుడీవసతిని త్యజించి
వంశ రాజధాని నయోధ్యఁ బడయుమన్న
ముని నిమిత్తవశతఁగన్న మనుజజన్మ
వదలి నీతండ్రి హరిరూపు పడసినట్లు ॥ 22

అట్లెయని యామె ప్రణయంబు హర్షమొప్పఁ
దెలిసి యారఘూత్తముఁడు ప్రతిగ్రహించె
ఆయయోధ్యాధి దేవత యపుడు మెచ్చి
మది ప్రసన్నాస్య మమరఁగ మాయమయ్యె ॥ 23

కుశుఁడు అయోధ్యకుఁ బోవుట

సరిగ రాత్రివౌనద్భుత సంఘటనము
ద్విజులకు సభలోఁ బ్రొద్దుట విభుండు తెల్ప
వారలు నభినందించిరి స్వాతహా పట్ట
ణాధి దేవత పతిగ నిన్నించె ననుచు ॥ 24

అతఁడు కుశావతిని శ్రోత్రియ వశఁజేసి
యాత్రకనుకూలమైన నాఁడంతి పురము
తో సమేతుఁడై వృగ సేనతోడఁ జనియె
జలదబృందాలతో నగ్నిసఖుఁడువోలె ॥ 25

ధ్వజములు ప్రసవంబులే పూలవనులుకాఁగ
రథము గజంబులె కేళికా గిరులుకాఁగ
రథ గజంబులె రాజహర్మ్యములుకాఁగ
సేన పతతి జంగమ రాజధానియయ్యె ॥ 26

వెలుగొందు గమనస్వచ్ఛ రుచిమండలము గలుగు
పతిఁ దయోధ్యఁ బంపిన సేన కొమరు మిగిలె
తదయ మొందిన చందురుఁ డుదధిగట్టు
దాటి తేసికొనుచుఁ బోవు వార్ధి వోలె ॥ 27

..ములు వేగిన కుశరాజు బలము క్రమను
మైపుల క్కితేనిదివోలె సర్వవసుధ
కదిలె ధూళియయి ద్వితీయ విష్ణుపదముఁ
జదములెడి యెక్కిపోవుచున్నదియ వోలె ॥ 28

వెడలఁబోయి కుశావతి నడరుమండి
మార్గమధ్యాన నడచుచు మసలుచుండి
అచట నృపుసేనఁ గనఁబడె నచ్చటచట
దేనిపటె పూర్ణమను బుద్ధిఁ దీర్చుమదని ॥ 29

కరివి యేస్గుల మదవారి ఘృళము కురియ
దారిలో ధూళి బురదయై మారిపోయె
తురగముల డెక్క దెబ్బల త్వరితగతుల
నా బురదయును ధూళియై యమరె త్రుటిని ॥ 30

వింధ్యగిరి చటియుల నడిపిధులరసి
మార్గమున బహువిధముల మసలుచుండి

కరము ధ్వానిచేయుచు గుహాముఖాలు సేన
మఱి ప్రతిధ్వనింపఁ జేసి నర్మద విధాన ॥ 31

గైరికాదిధాతులు పొడియై రథాల
చక్రధార లెఱ్ఱవడఁ దూర్యక్రమాల
యేన్గు ఘీ కృతుల్ గుఱ్ఱాల హేషలారయఁ
గడచె వింధ్యా టోయలిడు కాన్కలను గనుచు ॥ 32

వింధ్యా తీర్థాల గజసేతు విధులఁజేయ
నెదురు పడమరఁజను గంగనిట్టె దాటి
చదలనెగిరెడి హంసల కదలుపెక్క
లశ్రమగవచ్చు చామరా లతనికయ్యె ॥ 33

కపిల రోషంబుచే భస్మగా నెసంగు
తనదు పూర్వుల మేను లుత్తమపులోక
మొద హేతువై నౌకలన్ గ్రిందు మీఁదు
నయి త్రిపథగయౌ గంగకతఁడు మ్రొక్కె ॥ 34

ఇటులఁ గొన్నిరోజులలోన నేఁగి పథిని
కుశుఁడపుడు సరయూనదికూలమరిగి
యాగములుచేసి రాఘవు లరఁగులందు
నరిగపాతు యూపస్తంభ శతములరసె ॥ 35

పూలచెట్టుల కొమ్మల లీల వంచి
చల్లని సరయూ తరంగాల మెల్లసోకి
అల్ల కులరాజధాని యలయఁదోట
యనిల, మెదురేగి కుశుసేనయలఁత మాన్పె ॥ 36

వైరులయెద బాణములుపాతి, ప్రజకుమిత్ర
మయి, కులంబునకు ధ్వజమౌ, నధికబలుఁడు
కుశుఁడు ధ్వజములు విహరించ గొప్పసేన
నప్పురికి వెలుపల విడియంగఁజేసె ॥ 37

విభునిచే నియుక్తులగు శిల్పిప్రవరులు
ప్రథిత సాధనంబులు గల వారె యగుటఁ
బాడఁబ నయోధ్యాదిద్ది నవంబు చేసి
రద్ధములు — కురిసి — గ్రీష్మార్త నవనిఁ బోలె॥ 38

ప్రముఖ దేవాలయంబులు పలు పురికి
వాస్తు తెల్సి యుపవసించు వారిచేత
పసులు కానుకగఁ గల సపర్యాలెల్ల
రఘుకుల వరుండు చేయించె శ్రద్ధతోడ॥ 39

ఆ కుశుండంత రాజ హర్మ్యాంగణంబుఁ
గాముకుఁడు కాంతా హృదయంబు కరణిఁ జొచ్చి
ప్రకటరీతి నమాత్యాది ప్రకృతి తతిని
వారి వారి యర్హతఁ బట్టి గౌరవించె॥ 40

అశ్వశాల లందున్న హయాళిచేత
శాలలను గట్టి యున్న గజాలచేత
విపణులం గలసామగ్రి వితతిచేత
వఱలెఁబురి సర్వాతను భూష వధువు వోలె॥ 41

అతఁడు పూర్వశోభఁ దిరుగ నందఁ జేయు—
నా రఘుల వసతి-నయోధ్య నధివసించి
ఇంద్రు స్వర్గంబు నలకాపురేశుఁగాని
స్పృహకుఁ దెచ్చి గణింపఁడ యెన్నఁడేని॥ 42

గ్రీష్మవర్ణన

ఇఁకఁ దాల్చుండు కొసన్ మణుల్ పొదువు నుత్కృష్టోత్తరీయాలు నెం
దొకచే తెల్పగు పక్షమందు నిటు నట్లూగన్ సరుల్ దీర్పఁ జిం
చుక నిశ్వాసఁ బలించు పుట్టములతో శోభిల్లుఁడంచున్ బ్రియో
త్సుక వేషంబులు నేర్పఁ దన్వఁగికిన్ దోతెంచె గ్రీష్మంబదే॥ 43

దక్షిణాయనమున నుండి తపనుఁడంతఁ
దను దరియఁగ నుత్తర దిశాంగన తపించి
ప్రస్ఫుటానంద శీతల బాష్పవృష్టి
యటుల విడిచె హిమాద్రి హిమాంబుధార॥ 44

దివస తాపంబు రోజు రోజవధి మించె
ఎంతయో యామినియుఁ గృశించిపోయె
అవ్వి రెండుఁ బ్రణయ కలహాన నతిగ
సానుతాపులౌ దంపతులట్లు యయ్యె॥ 45

అడుగున దిన దినము నాచుఁ వెడలుచుండ
ఉదక మొక్కొక్క మెట్టునే వదలుచుండ
తొగల కాడలు నిలఁబడ దిగుడు బావు
లందు, జలము, స్త్రీ మొలదాఁక నలరుచుండె॥ 46

వనుల వికసించి నెత్తావి విరియఁ జిమ్ము
మురువు సాయంతనపు మొల్ల మొగ్గలందు
భ్రమర మొక్కొక్క దానిపైఁ బాదముంచి
ధ్వనులు చేయుచు లెక్కిడు పగిది నుండె॥ 47

చెమట చింద నార్ద్ర నఖక్షతముల గురుతు
గలుగు కామిని చెక్కిలిఁ గఱచి-కొనలు
మిగుల నంటు కొనుట చేతఁ జెవిని నుండి
వ్రాలినను దరిసెపు పువ్వు వడప యపుడె॥ 48

జల ధారా గృహపాళిఁ జల్లనగు స్వేచ్ఛా యంత్రపూరాల జ
ల్లుల వ్యాప్తంబయి చందనంపు రసముల్ సోకంగఁ జిల్కించి త
ప్తులముల్ ధౌతమొనర్చు మెత్తనగు స్వచ్ఛాంచద్గరుత్మచ్ఛి లా
ఫలకాలందుఁ బరుండి యెండ తఱిఁదాపాల్ సైతురాఢ్యుల్ పురిన్॥ 49

తన తోడైన వసంతుఁ డేగుటయు, మందక్షీణ వీర్యుండుగా
నన విల్తుండయి; స్నానమాడఁ దడియైనన్ విప్పి సాంద్రాణి వా

ఘన ధూపంబులు వేసి యార్చి, ముదవో సాయంతనీ మల్లికల్
ఘనతన్ దిద్దు నొయార్ల కేశముల నింకం బొందె సామర్థ్యమున్ ॥ 50

పలురజః కణాల్ పట్టుటఁ బసుపు నెఱుపు
నగుచు మద్దిచెట్టు పొడుగా పువులగుత్తి —
తనువుఁ దాల్చియు రుద్రుచేఁ గినుక చేతఁ
వెగ నఱికిన మన్మథు నారి పగిదిఁ—దనరు ॥ 51

మోదములఁ జిమ్ము తియమావి పూఁత రెమ్మ
నిరుడి చెఱకు పానకములు, మురువు క్రొత్త
పాటలపుఁ బూలఁ జేకూర్చు వండు గ్రీష్మ
కాల, మెల్ల కాముకుల తాపాలు త్రోలె ॥ 52

* పాద సేవలచేతఁ దాపాలు మాన్పి
నృపతియును జంద్రుండు నుదయ మొందె
గ్రీష్మకాలంబు ముదురఁగఁ గనియు జనుల
కెంతయో కాంతిమంతులై యెసఁగినారు ॥ 53

కుశుని సరయూనదీ విహారము

ఇటులుండన్ మదరాజహంస వితతుల్ హేలన్ దరంగాల ము
చ్చట నొయ్యారముగా విహారములు స్వేచ్ఛంజేయ నొప్పారుచున్
తటిపూఁ దీవెలపూలు దాల్చు సరయూ తల్పంబు నందిచ్చ ను
త్కట లీలన్ జలకేళిదేలఁ గుశుఁ డాకాంక్షించె స్త్రీ యుక్తుఁడై ॥ 54

సరయూ తీరము నంతటన్ శిబిరముల్ చక్కన్ రచింపించి యా
సరయూ నీరములోనివౌ మొసళులన్ జాలర్లచేఁ బట్టఁ జే
సి, రమానాథుని బోలు నా కుశుఁడు స్వస్త్రీ వైభవో పేతుఁడై
సరయూ నీరములన్ విహార మొనరింపన్ సాగె నా వేసవిన్ ॥ 55

సరయూ తీరవు మెట్లనుండి దిగుచున్ సయ్యాట నొయ్యారముల్
విరియం జిమ్ము నొయార్ల బాహుపురి రావిళ్ళన్ పదాల్ త్రొక్కిలన్

* పాదసేవ=నృపతి పాదసేవ, చంద్రకిరణ సేవయును.

గరమున్ బ్రోచెడి యందియ ల్గల గల క్వాణంబులన్, వెగ్గడి
ల్లి రయానన్ దివిఁబాఱు నంచవరుసల్ వెండారె నయ్యేటిపై॥ 56

ఒక రొకర్లపై నొండొరు లొరసి నీళ్ళు
జల్లుకొనుచు నొళ్ళు మరచి స్నానమాడు
తన్వులఁ బడ వెక్కి గనుచుఁ, దనదు దరిని
గల కిరాతిఁ జామర హస్తఁ బలికెఁ గుశుఁడు॥ 57

"అరయు, మెయిపూఁత జాఱ నా యంతిపురపు
స్త్రీలు వందలమంది కేరింతఁ గొట్టు
సరయునది పూరమది తాల్చు ఛాయ లెన్నొ
అభ్రములు గల్గు సంధ్యోదయంబు పోలె॥ 58

పడవ లవి క్షోభ యిడ క్షోభ పడిన నీళ్ళు
నంతిపురి స్త్రీల కండ్లలో నంజనంబు
కరిగి చెదరగ నునుకడకండ్ల మదపు
రాగరుచి నీరు మఱి సమర్పణమె చేసె॥ 59

విలుఁదులు బొమ్మలు మిక్కిలి
బరువాటును వీరు తమ్ము వహియింపఁగఁ జా
ల, రయిన నాట తమిని భుజ
పురులున్న భుజములఁ గష్టముగ నీదెదరే॥ 60

జల కేళులాడ వీరి చె
వులనుండి పడిన దిరిసెన పువ్వులివె, నదీ
జలములఁ దేలుచు నాచు బ్రవి
యిలయిన చేపలకు నాచొ యను భ్రమఁ గొల్పెన్॥ 61

జలతాడన తత్పరలగు
వెలఁదుల గుండె పయిఁ బడుచు వెను ముత్తెములం
దలయిన జల కణములలో
గళితమ్మయి వెగిన సరులు కనిపింపవు సూ॥ 62

ఒయ్యారుల యవయవముల
కయ్యా యుపమానము లతియంతికమయ్యెన్
తియ్యని కనుబొమల కలలు
గొయ్యాగు పొక్కిలికి సుడులుఁ గుచములకుఁ * గవల్॥ 63

పింఛములు విప్పి యభినం
దించు నెమలి కేకలఁ దగి, మృదుగీతికి సా
రించుచుఁ బ్రమదలు తమి వా
యించు జల మృదంగ వాద్యా మిదె చెవులఁ బడెన్॥ 64

దేహములనంటు తడి వల్వ స్త్రీల మొలలఁ
బొలుచు మొలనూళ్ళ సూత్రాలు, జలము నిండఁ
జక్కనగు వెన్నెలలు కప్పు చుక్కలటుల
మఱలకయె నిశ్చలము లౌచు మౌనమూనె॥ 65

వారి ధారలఁ జేతితో వీరు కొట్టు
దర్పమున మర్లఁ జెలులు వక్త్రములఁ జల్ల
తరుణు లిదె వంకరలు వీడు కురుల కొనలఁ
గ్రక్కెదరు కుంకుమార్ద్ర నీరవుఁ గణాలు॥ 66

జుట్టు ముడివీడి మైపూఁత సొబగు జాఱ
జాఱి ముత్యాల చెవికమ్మ జాలు వ్రాల
జల విహారాల వేషముల్ నలిగి చెడిన
నంగనల మొగంబులు మనోహరమె యయ్యె"॥ 67

అని, విమానముఁ బోల్ నౌక నపుడు నృపుఁడు
దిగుచు హారము కదలి నా స్త్రీల తోడ
నీట విహరించెఁ గరిణులన్ వెంటనంటు
స్కంధమునఁ దమ్మితూడూను గజ విభుఁడటు॥ 68

---

* కవలు=జంటలయిన చక్రవాకములు.

విదప రాజిల్లు నృపుతోడ స్త్రీలువారు
సంగతలయి యుంతను బ్రకాశంబు గనిరి
తొలుత ముత్యాలె రత్నాలు, వెలుఁగు జిమ్మ
నింద్రనీల మణిఁగన నింకేమి చెప్ప॥ 69

బంగరు శిఖరంబున బాలు రంగు నీళ్ళ
ప్రమద లతని పైఁబల్లిరి ప్రణయ మలర
అప్పుడటు చల్లఁబడుకుసుం డతిగ వెలిగె
రమ్యు గైరిక సిక్తాద్రిరాజు వోలె॥ 70

అంతిపురపుఁ బూఁబోఁడ్లతో నా కుశుండు
సరయునదిలోన జలకేళి సలుపుచుండె
అప్సరః స్త్రీలతోఁగూడి గంగాంబులందు
లీల విహరించు దేవేంద్రు లీలనొప్పె॥ 71

కుశుని మణికంకణమును నాగరాజు గైకొనుట

మునుపు రాముఁ డగస్త్యుచేఁ బొంది యేది
పూర్తి రాజ్యముతోపాటు కుశునికిచ్చె
అట్టి జయశీలమగు కుశునాభరణము
జలముల విహరించునపుడు జారిపడియె 72

స్వైర జలకేళిఁ దేలి స్వాంతులతోడ
తీరమునఁ దన శిబిరంబు చేరి నంత
కుశుఁడు స్వభుజము నందు దద్దుకొనుచుఁజూడ
దివ్యవలయము లేనట్లు దెలిసికొనియె॥ 73

వలయమది జయలక్ష్మిని వశమొనర్చు
పైఁగ న్యాయముగ సీత దానిఁ బాణిఁ దొడిగె
కానఁ బోవ వైచఁడు, లోభానఁగాదు
పుష్పలంటె ధీశుడు వెంచు భూషణముల॥ 74

అవల నతఁడు జాలరులకు నానతిచ్చె
వేగ నదిలోన నంతయు వెదకుఁడనుచు
వారొ సరయు వెల్లవెదకి పడయరైరి
అయినను ప్రసన్నముఖతఁ బాయకె యనిరిటు॥ 75

దేవ! మేము పూర్తిగఁ బ్రయత్నించినాము
దొరకలే దేటిఁ బడిన యాభరణవరము
బహుశ హ్రదములో వసియించు పాపరాజు
కుముదుఁడిది లోభమునఁ గయికొనెనో యేమొ॥ 76

ఇంక గుశుఁ డెఱ్ఱవాఱిన వీక్షణముల
నెల్లఁగనుచు ధనువుదాల్చి యెక్కుపెట్టి
గట్టు దొరసి వేగమె పన్నగాధిపతిని
జంప వింటఁ గారుత్మతాస్త్రంబు దొడగె॥ 77

అతఁడు బాణంబు సంధించినంత మాత్ర
హ్రదము క్షోభించి వీచి హస్తములు పొంగ
ఒడ్డులవి కొట్టుకొనె గోయిఁ బడ్డ గొప్ప
యడవి యేన్గు బోలెఁ బరుషమయి ధ్వనించె॥ 78

నాగరాజు కుశునికి మణికంకణముతోపాటు తన కన్య నిచ్చుట

కలఁచఁబడి క్షోభపడు మొసళ్ళలు దనరు
హ్రదమునుండి కుముదుఁడు సర్పాధిరాజు
కన్య ముందిడుకొని సశీఘ్రముగ వెడలె
జలధినుండి శ్రీ తోఁ బారిజాతమట్లు॥ 79

స్వీయభూష తిరిగి యీయఁ జేయిచాపి
తన కడకు వచ్చిన యహీంద్రుఁ గని కుశుండు
సరగ గారుడాస్త్రము నుపసంహరించె
నుత్తములు నమ్రులకుఁ బగయుంచరెపుడు॥ 80

త్రిభువనపతి రాము సుతుండు, దివ్యమహిమః
దరులపాలి యంకుశము, మూర్ధాభిషిక్తుం
డగు కుశునితోడ నస్త్రజ్ఞుండైన కుముదుం
డనె శిరమువంచి మానోన్న తాంగుడయ్యె॥ 31

"దైవ కార్యంబుకై నరత్వంబుగొన్న
హరికి సుతుండన్న పరమూర్తివయితి వనుచు
నెఱుంగుదును, నట్టి నేను నర్చింపం దగిన
నీదు హర్షమునకు విఘ్న మెట్లొనర్తు" ॥ 32

కరముతోం గొట్ట పైకేగు కందుకమును
బట్టంగం గుతూహలముతోడం బైకిం జూచు
నాక్రమసుత యాకసమునుండి హ్రదమునుండి
ముందు పడు జ్యోతిం బోలు నీ భూషం గొనియె 33

జావుల దాక నుండి మాంసలమె యగుచు
నారి దెబ్బల కాయల నొరు మీఱ
భూమి రక్షించు పరిఘమై పొల్చు నీదు
భుజమున మరల నీ భూష పొల్చుం గాక॥ 34

నీదు పైత్ర భూష హరించు నేరమునకు
తగిన శిక్షగ నీదు పాదముల సేవ
చేయం బోయెడి నా చిన్ని చెల్లెలియగు
నీ కుముద్వతిని ప్రియగన్ స్వీకరింపు॥ 35

అని కుముదుండు పల్కి తన యాభరణంబును నప్పగింప, నీ
వును స్తుతిపాత్ర బంధువవు పో కుముదా! ముదమయ్యె నం
చును గుశుండింపుగాం బలుకం, జూచి సమేత సమస్త బంధువై
తన సుతం గన్య, నా యుభయతారక భూషుని కిచ్చె సమ్మతిన్॥ 36

అధిపతి, సాహచర్యమునకై శుభమై తగు నన్ని సూత్రమున్
గ్రథిత మొనర్చ నామె చెయిఁ గ్రన్ననఁ గైకొన నగ్నిసాక్షిగా
ప్రథిత దిశాదిశాంతముల వ్యాప్తిని బొందుచు దివ్య దుందుభుల్
చదల ధ్వనింపఁ, బుష్పములు సౌరభముల్ గురిసెన్ మహాద్భుతోద్ధతిన్ ॥ 87

ఇటులన్ సర్ప విభుండు లోక విభు లక్ష్మ శాత్మజున్ మైథిలో
త్కట పౌత్రున్, గుముఁడట్టి తక్షకు.ని యైదౌ పుత్రు నాగాధిపున్
పటు సద్బంధుఁగఁ బొందఁ; దండ్రి వధచేఁ బ్రద్వేషియే పక్షిరా
ట్కటు భీతిన్ భుజగాళి — పౌరు లహిశంకన్ — వీడ రా జేలెడిన్ ॥ 88

ఇది

పదునారవ సర్గము



రఘువంశ లహరి

పదునేడవ సర్గము

అతిథి రాజ్య వర్ణన

వశి కకుత్స్థుని తనయుఁడౌ కుశుని వలనఁ
గనియెను గకుద్మతి యతిథి యనెడు సుతుని
రాత్రి తుదిజాము బ్రహ్మ మూర్తంబు వలన
బుద్ధి సుప్రసన్నత్వముఁ బొందినట్లు॥ 1

అనుపమద్యుతి మెఱయ, నా యతిథి — తండ్రి
వెనుపఁ దలిదండ్రుల కులాల్ పవిత్రపఱచె
అమలమైన యుత్తర దక్షిణాయనముల
భానుఁ డుదయించియుఁ బవిత్ర పఱచినట్లు॥ 2

ఆకలుషార్థిక వేత్త యా నతని తండ్రి
అఖిల కుల విద్యల యర్థంబు నతిథి కపుడు
మొదట గ్రహింపఁ జేసి యా పిదప ప్రీతి
నృపుల కన్యల చేయి గ్రహింపఁ జేసె॥ 3

సుతకుల కుశుఁడు సుకులుఁడౌ నతిధి చేత
అధిక బలి కుశుఁడు బలియౌ నతిధిచేత
అతివశియగు కుశుఁడు వశియైన యతిధిచేత
ఒకనిఁ దన్ననేకుఁగ నెంచె నొకఁడె యయ్యు॥ 4

స్వకులమునుండి వచ్చెడి ఫణితిఁ బట్టి
సమర పతికిఁ గుశుఁడు సాయ మాచరించె

ఆతఁ డప్పుడు దుర్జయుఁడను నసురచంపె
సమరమునఁ గుశుం డసురచేఁ జంపబడియె॥

ఫణిపతి కుముదానుజ కుముద్వతియు యప్పుడు
ప్రాణపతియైన కుశుఁ బ్రియుననుగమించె
కుముదముల కానందము గూర్చు చుండు
లలిత కాంతుఁ జందురుని వెన్నెల విధాన॥ 6

అందుఁ గుశుఁడు దేవేంద్రుని సింహాసనమున
సగము భాగము పొందు ప్రశస్తి గనియె
ఇఁకఁ గుముద్వతియు శచికి నెంతొ కూర్చు
చెలియ యయి పారిజాతాంశ కలితయయ్యె॥ 7

"ఒక వేళ వేళ యయినఁ ద
న కొడుకు కభిషేకము నొనర్పుఁడి" యని యా
జికిఁ జనుచు నగిన కుశుని ప
లుకు తలఁచి యతిథిని మంత్రులు సలిపిరి నృపున్॥ 8

అతిథికి నభిషేకమునకుఁ
జతురత మంత్రులిఁక శిల్పశాస్త్రజ్ఞులచే
నుతమతిఁ జేయించిరి య
ద్భుత వేదియగు నలుస్తంభముల మండపమున్॥ 9

అచటన్ బంగరు బిందెల
శుచిగన్ దెచ్చిన సుతీర్థ శుభ్ర జలాలన్
పచరించిరి యభిషేకము
సుచరిత ప్రజ భద్రపీఠ శోభి యతిథికిన్॥ 10

మధురగభీరత వాద్యాపు
వదనము పయిఁ గొట్ట మ్రోగు పలు తూర్యములన్
మది నూహింపఁగ బడె న
తిథికి జరిగెడు శుభము తెడతెగ కానుచున్॥ 11

గణికలు యవాంకురమ్ములు
చిఱునవ్వుల పట్టు తేత చివురులు మొదలౌ
ముదువగు నీరాజనముల
వరుసలు కులవృద్ధులీయఁ బరఁగె నతిథియున్॥ 12

అతిథిని జయశీలుఁ బురో
హిత ప్రముఖులగు ద్విజులు, జయించు స్వభావం
బు తనరు నథర్వ మంత్ర వి
తతిచే నభిషిక్తుఁ జేయఁ దలకొని రాదిన్॥ 13

అపు డతిథి తలను నభిషే
కపు జల పూరములు పడుచుఁ గరము వెలింగెన్
త్రిపురారి శిరంబున వే
గ పడుచు ధ్వనిచేయు దివ్య గంగాంబులటుల్॥ 14

ఆతటి మంగళ పాఠకు
లాతతగతి స్తుతులొనర్ప నతఁడు దనర్చెన్
చాతకములచే మిగులం
బ్రీతిని నభినందితుఁడగు మేఘుఁడు వోలెన్॥ 15

పావన మంత్రంబులచేన్
బావనమగు జలముచేత స్నానము చేయన్
వే వర్షంబులు కురియం
గా వర్ధిలు వైద్యుతాగ్ని గతి నతఁ డొప్పెన్॥ 16

అభిషేకమయిన పిదపన్
బ్రఖ్యాత ధనమంతగ నిడె స్నాతక తతికిన్
విభవ ముగ యజ్ఞములు నెం
ద భూరి దక్షిణలతోడ తనరుచు ముగియున్॥ 17

స్నాతకులు వారలప్పుడు
ప్రతిని నాశీస్సు నేది వెలయించి, రదే

తలఁప బూర్వపుఁ గర్మల
ఫాలిత ఫల మప్పుడె కల్గునటులొనరించెన్॥ 18

ఫలజీ వతఁడు పతికాఁగన్
ద్వారగా ఫై వేల విడిచె వధియుంపఁగనౌ
నదుల వదలె, నెడ్లపయిన్
ఎటు విడ మాన్పెను, బిమపట వలదనె నాలన్॥ 19

పంజరముల నెప్పటి నుండో పడిన చిలుక
లాదిగాఁ గేళి పక్షులకైన నతఁడు
ముక్తి కలిగించె స్వేచ్ఛగాఁ బోయి తిరుగ
నాజ్ఞ యొనరించెఁ దన రాజ్యమున నపుడె॥ 20

అవల నాతఁడు హర్మ్య కక్ష్యాంతరమున
నుంచిన,—పయి వల్వ లలంకరించి పఱచు—
అమలము—శుచియైన గజ దంతాసనమునఁ
గూరుచుండె సింగారించు కొనెడు కొఱకు॥ 21

కరములను తాము ముందుగఁ గడిగి కొనియె
క్ష్మాపతి నలంకరించు శృంగార కరులు
అగురు సాంబ్రాణి పొగ ఋట్టారఁ బుచ్చ
నతనిఁ గొలిచిరి గంధ మాల్యాదులూని॥ 22

ముత్తియపు సరులు పయిని ముడిచి కట్టి
సోన పూమాల నుంచిన యా నృపాలు
శిరమునఁ బ్రఖ్ల పుంజాలు చిలుకు పద్మ
రాగ మాణిక్యమును గ్రుచ్చిరపుడు వారు॥ 23

కమ్మ కస్తూరి తావుల గుమ్మరింప
గంధపుం బూఁత నంగరాగంబు ముగియు
పిదప గోరోచనముఁ గూర్చి వెలయుచున్న
పత్ర రచనను జేసిరి వారతెంచి॥ 24

మండనములూని మెడను పూమాల వ్రేల
రాచయంచ యంచుల దుకూలములు దాల్చి
మిగుల దర్శనీయుండయి మేదినీశుఁ
డరయు రాజ్యానాత్మ శ్రీకి వరుఁడయయ్యె॥ 25

తన రూపము గనుఁగొనునా
తని ప్రతిబింబము పసిండి తళుకుల యద్దం
బన నొప్పె నుదిత రవిఁదోఁ
చిన మేరుగతమగు వేల్పు చెట్టుం బోలెన్॥ 26

రాజ చిహ్నములగు చామరాదులూని
పరిచరు లపుడు జయ జయ ధ్వనులు చేయ
నాతఁడు సుధర్మసభకు రవంత యైనఁ
దగ్గిపోనట్టి తన సభాతలికిఁ బోయె॥ 27

అందు నాతఁడు చాందిని యందమీనఁ
గూర్చు జనకు నాసనమునఁ గూరుచుండె
ధరణి పాలురు మేలి రత్నములచేత
రమ్య పద పీఠమున వ్రాలి రాయుచుండ॥ 28

ఆతఁడాక్రమించిమించిన సుమహత్త్వ గలుగు
మంగళ గృహంబు నతనిచే మహితమయ్యె
మంచి శ్రీవత్సమును పుట్టుమచ్చ గలుగు
శ్రీహరి హృది కౌస్తుభమణి చేతఁ బోలె॥ 29

కౌమారము కంటె ఘనం
బై మించిన యౌవ రాజ్య మాహారాజ్య
శ్రీ మీఱ నతిథి తగెఁ, దే
హ మాత్రము మించి పూర్ణగరిమను వెలిఁగెన్॥ 30

వినయము ప్రసన్నముఖముచె
ముము [illegible] పూజ్యుల పాదముల నతిథి గాం

ప యతని యనుజీవులు చూ
పి యనుకొనుదు రొడలు దాల్చు విశ్వాసముగన్॥ 31

ఇంద్రునివంటి సిరిగల ర
సేంద్రుఁ డమరు తరుల వంటి జెండాల పురిన్
ఇంద్రునిగజమ్మువంటి ద్వి
పేంద్రముతోఁ జనుచు వెల్గు వీడుగఁ జేసెన్॥ 32

అతఁ డొక్కఁడె తలపై ను
న్నతమగ ఛత్రము ధరింపఁ దద్బాహు విమల
ద్యుతిచే సర్వ జగతిఁ ద
ద్గత నృపతి వియోగజాత తాప మడంగెన్॥ 33

అగ్నినుండి పొగలు జ్వాల లవలవెడలు
సూర్యుడుదయించు నవల రశ్ములును వెడలు
అతఁడొ యన్ని తేజస్సుల వృత్తి దాటి
గుణ తతుల చేత నొక్కఁ మాఱె కూడిలేమ॥ 34

ప్రీతిచే విశదంబులౌ వీక్షణముల
ననుసరించిరి పురకాంత లతిథినపుడు
శరదృతు ప్రసన్నమగు తేజసులతోడ
మివుల చక్కఁగ రాత్రులు ధ్రువుని బోలె॥ 35

అటఁ బ్రశస్తమౌ దేవాలయంబులందు
నర్చితలగు నయోధ్యా పురాధి దేవ
తలు ప్రతిమలందుఁ గడు సన్నిధాన మంది
అతిథి నను గ్రహించిరి యర్హుఁడౌట॥ 36

అభిషేక జలార్ద్రంబయి
ప్రభు వతిథి వేది యెంత వఱకాఱదొయా
పథ సమయములోనే యా
విభు దుస్సహ శౌర్య మది నేలను దరిసెన్॥ 37

గురువు వసిష్ఠుని మంత్రము
అరుదౌ ధన్వియగు నతిథి యతిశితశరముల్
ఇరు సాధనములు కలియఁగ
ధర సాధింపంగరాని దన్నది కలదే॥ 38

ధర్మనిష్ఠులతోఁ గూడి తఱచతండు
అలసతయను నదెఱుఁగక యరయఁ దగిన
సంశయమునుండి ధ్రువపర్చఁ జాలు వాడు
ప్రతివాదుల వ్యవహార రచన లరయు॥ 39

దాని పిదప ముఖ ప్రసాదములఁ బట్టి
తెలుపఁ బడిన—కార్యసిద్ధికి ఫలించు—
భృత్యులు వచించు మున్నటి—విన్నపముల
వినుచు వారి కోరికలను వేగతీర్చు॥ 40

అతని జనకుఁడౌ కుశునిచే నఖిల జనము
శ్రావణంపు మాసముచేత సకల నదుల
వలెను వర్ధిల్లి, యతిథిచే భాద్రపదపు
నదులవలె పొంగిపోవుచు ముదితులైరి॥ 41

ఏది యనె నది నిజమొనరిచె
ఏది యిచ్చెనో యది తిరుగ గ్రహింపఁడు గానీ
పదె పదె శత్రులఁ బీకుచు
పదె పదె మరల నిలిపి వ్రతభంగము చేయున్॥ 42

జవ్వనమ్ము సౌందర్య మైశ్వర్య మివ్వి
యొక్కటొక్కటైనను మదంబొందఁ జేయు
ఇతని యందివ్వి యన్నియు నెసఁగెనైన
అతని మదియేమి గర్వంబు నందలేదు॥ 43

ప్రకృతు లెల్లరు నీరీతి ప్రతిదినంబు
అతిగ బనితాపులగులై యగుచునుండ

క్రొత్తవాఁడయ్యు నేమి యక్షోభ్యుఁడయ్యె
దృఢపు మూలంబు గలిగిన వృక్షమట్లు॥ 44

బాహ్యశత్రులు నిత్యంబు బాధయిడరు
పైఁగ వారు దూరగులు, కాబట్టి యతఁడు
లోననున్న కామక్రోధ లోభ ముఖ్య
శత్రులారింటికిని బరాజయము గూర్చె॥ 45

సహజ సిద్ధంబతాను చంచలమయయ్యు
అటుఁ బ్రసన్నత నభిముఖుఁ డైనయట్టి
క్షితిపునెడ లక్ష్మియెపుడు సుస్థిరత నుండె
గీటు రాతిపై బంగారు గీతవోలె॥ 46

కేవల నీతియె భీరువు
కేవల శౌర్యంబు వ్యాఘ్ర కృత్యంబె యగున్
కావున నీతియు శౌర్యము
తాఁ పనె యతఁడు చేయఁదలపోసె మదిన్॥ 47

నలువైపు గూఢచారుల
వెలుఁగులు పంపిన నృపతికి స్వీయపురాణ్మం
డలమునఁగన నిది తేదెది
జలదంబులు గ్రమ్మని దివసకరునికి వలెన్॥ 48

పవలును రేయుఁ బ్రతిగడియ
సెప చేయ నృపులకు నాజ్ఞ యిచ్చెడివాఁడో
యవి యవె నిస్సంశయుఁడగు
మవిఘుఁడు నిశ్చయముచేసి చూపును జగతిన్॥ 49

ప్రతి దినమును మంత్రులతో
నతనికి మంత్రములు చర్చలగుచునె యుండున్
ప్రతిపన నువియగుచున్నను
నతగుప్తేంద్రియుఁడుగాన నవి గన రెవరున్॥ 50

తగు కాలంబుల నిద్రితుఁ
డగుచున్నను స్వపరభువుల కంపిన చారుల్
స్వాగమనము లాగ మునము తె
ల్పఁగ రొండొరు, లటు లతిథి మెలుకువన్ మెలఁగున్॥ 51

అతఁడు రిపుల నెదుర్చుచున్నప్పటికిని
అతని దుర్గముల్ దుర్గమంబయ్యె నెపుడు
వెనకి ద్వీపముల హింసించు సింహ మింక
భయముచే గుహలందునె పండుకొనునె॥ 52

శుభములె ప్రధానమైన యా విభుని పనులు
పరి పరి పరిశోధింప నిర్బాధ మయ్యె
అవియులోనె పండెడి వడ్ల యట్లె నగుచుఁ
బ్రకటితముగాక లోననే పక్వమయ్యె॥ 53

అతఁడు వృద్ధిని పొందు చున్నప్పటికిని
ఎపుడును గుమార్గమున సంచరింపలేదు
ఉప్పు సంద్రమెపుడు, పొంగు చున్నఁగాని
యేటి ముఖముననే వెలికేగుచుండు॥ 54

అతఁడు ప్రకృతుల మది కెప్పు డైనఁగాని
విముఖత జనింప వెంటనే శమ మొనర్చు
ప్రకృతి విముఖతకుఁ బ్రతికారంబు చేయఁ
దగిన — దానిఁ బుట్టింపకె యెపుడు దనరువాఁడు॥ 55

శక్తి గలిగినను నతండు శక్యమైన
శత్రు తెడనె చేయుచునుండు జైత్రయాత్ర
వాయువు సహాయుఁగాఁ బొందువాఁడె యయ్యు
అంభసులఁ గోరకుండు దావాగ్ని యెపుడు॥ 56

అర్ధకామాలు ధర్మము నణఁచలేదు
అర్థ కామంబులను ధర్మ మణఁచకుండె

కామ మర్థంబు, నర్థంబు కామ మణఁచ
దిటుల నా మూఁటి సమత వర్తించె నతఁడు॥ 57

సఖులు హీనులే నుపకృతి సలుపరుంద్రు
అతి సమృద్ధులె యేని వికృతి యొనర్తు
కనుక మధ్యమ శక్తియె కలుగు సటుల
వారి స్థాపించె నా రఘువీరుఁ డెపుడు॥ 58

తనవి పరులవి శక్త్యాదు లనుగ్రహించి
నేర్పుతో బలాబలముల నిశ్చయించి
తానె బలవంతుఁడేని శాత్రవు నెదుర్చు
నట్లు గాకున్నచో మౌన మావహించు 59

అర్థకోశంబ యున్నచో నాశ్రయింత్రు
అని ధనముగూర్చు, నాశచేనైతెఁ గాదు
జలము నిండియుండు మేఘసముదయమునె
చాతకము లభినందించు సర్వవేళ॥ 60

పర కర్మ లపహరించుచు
నిరతమ్ము స్వకర్మలందు నేర్పున మెఁలగెన్
పర రంధ్రంబులఁ గొట్టుచు
స్వరంధ్రములఁ గప్పుకొనియె శాంతిన్ దాంతిన్॥ 61

దండయుతుఁడైన యాతని తండ్రిచేత
నిత్యమును వర్ధితంబయి—నేర్పఁబడిన
యస్త్రములుగల్గి, రణయోగ్యమైన దండ
మితని దేహముతోడ భేదింపదయ్యె॥ 62

ఉరగ శిరోరత్నము బలె
ధరేశ శక్తి త్రయంబుఁ దాకరు శత్రుల్
నరపతి మాత్రము రిపులది
మెఱగొను సూదంటురాయి యినుమును బోలెన్॥ 63

నదుల దిగుడు బావుల బలె
పదె పదె యడవులదరి నుపవనములఁ బోలెన్
పదపడి యద్రులఁ దమ దమ
సదనముల బలెను జరింత్రు క్ష్మాపతి వణిజుల్ ॥ 64

క్షితిపతి విఘ్నంబులనుం
డి తపము, తస్కరులనుండి నిరతము ధనమున్
ధృతిఁ గాచుచు వర్ణాశ్రమ
తతినుండి స్వధనము షడంశ ధనముగఁ జేయున్ ॥ 65

గనులందు రత్నరాశిని
వనులందు గజముల క్షేత్రపది సస్యములన్
గనుచున్ ధరయతనికి వే
తనమును రక్షణకొఱకయి తగునటు లిచ్చెన్ ॥ 66

షణ్ముఖుని వలె శౌర్యంబు జరపునతఁడు
షడ్గుణమ్ములకున్ మఱి షడ్బలముల
కనువుగా సాధనీయములైన వస్తు
లందు తగు వినియోగంబు నరసి యుండె ॥ 67

ఇట్లు నాల్గువిధముల వర్తించుచున్న
రాజనీతిని క్రముగఁ బ్రకటు పఱచి
అష్టులేకుండ మంత్రి భృత్యాది వఱకు
నీతికిందగు ఫలములన్ నెగడుచుండె ॥ 68

కపట రణవిధుల్ దెలిసిన ఘనుఁడెయయ్యు
ధర్మయుద్ధంబె చేయునా ధన్యుకడకు
వీరులనె పొందు జయలక్ష్మి చేరవచ్చు
నెపుడు నభిసారికలవంటి వృత్తిఁ బొంది ॥ 69

తఱమ శత్రువులతని నతని ప్రతాపముననె
భగ్నులగుట యుద్ధము దుర్లభంబయయ్యె

మదపు గంధంబు చేతనె మఱొక కరుల
దర్పమొనరించు గంధద్విపానకమ్ము॥ 70

వృద్ధిపొంది చంద్రుండు క్షీణించిపోవు
అట్టులే సముద్రుఁడు వెన్కకరుగుచుండు
అతఁడు వానిపోలిక వృద్ధినందుచుండి
వానివలె నైతె క్షీణత్వ మందఁడెపుడు॥ 71

కరము నల్పులై యాచింపఁ గడఁగుచుండు
నర్థులు ఘనుఁడు నృపతి యాశ్రమము పొంది
జలధి నాశ్రయించు జలదంబులను బోలి
దాతలై నిరంతరమును దనరుచుంద్రు॥ 72

మెచ్చుకొనునవె నలువుమన్
మెచ్చుబడుచు సిగ్గుపొందె నృపతియుఁగాని
మెచ్చు జనులు ద్వేషించెడి
యచ్ఛిత్రహృదుని యశంబు లనయము పెరిగెన్॥ 73

ఉదయించిన సూర్యునివలె
స్వదర్శనముచేత సర్వపాప మడఁచున్
పదె పదె తత్త్వార్థముచే
తఁదమముఁ బాపుచు ప్రజలఁ దా లోఁగొనియెన్॥ 74

చందురు కరములు పద్మముఁ
బొందవు; సూర్యుని కరములు పొందవు కలువన్
ఎఁదు గుణియగు విభుగుణము
లందెను రిపులందుఁ గూడ నవకాశంబున్॥ 75

అశ్వమేధంబుకై జయమ్మందఁ గోరు
నతని చేష్టలు రిపు వంచనాంచితములె
యయినఁగాని యాతఁడేది యాచరించు
అయ్యదెల్ల ధర్మమును దాటి యమరదెపుడు॥ 76

శాస్త్రవిధి చూపు మార్గమే సత్ప్రభావ
గతులతోఁ గూడియుండు నా క్ష్మావిభుండు
ఇంద్రుఁడై దేవదేవుఁడై యెల్లయవుడు
రాజరాజయి యెం దలరారుచుండు॥ 77

ఏలి జగము లైదవ లోక పాలుఁడనుచు
భువినుపకృతి నాఱవ మహాభూతమనుచు
ధరణిఁదాల్చు యష్టమ కులగిరి యటంచు
ప్రభువతం డెప్పుడు స్తుతింపఁ బడుచునుండు॥ 78

అమర నాధుని వర శాసనమును బోలె
శాసనముల వ్రాసిన ప్రభుశాసనమును
దూరముగ ఛత్రముల వేగ దొలఁగఁదీసి
సర్వ భూమిపాలురు శిరసా వహింత్రు॥ 79

అశ్వమేధ యజ్ఞంబుల నాచరించి
దక్షిణలు సర్వవిధంబుల దానమిచ్చి
ధనదు పేరును తన పేరు ధనదుఁడనుచు
నొక్కటిగ ఋత్విజులఁ గొల్చి యుర్విమించె॥ 80

సతతం బింద్రుఁడు వానలన్ గురిసె, నక్రాంతంబు రోగాతిరే
కత మాన్పించె యముండు వారిపతి నౌకాయాత్రఁ గళ్యాణచే
ష్టితమున్ జేసెను, మున్ప్రకంబె ధనముం జేర్చెం గుబేరుండు నా
యతిథిక్ష్మాపతి నాశ్రయించి యిటు లోకాధీపులర్చింత్రహో! ॥ 81

ఇది

అతిథి రాజవర్ణనము
పదునేడవ సర్గము



రఘువంశ లహరి

పదునెనిమిదవ సర్గము

నిషధపతి కౌమారితయందు ద్వీపులఁ గెల్చు
నా యతిథిరాజు నిషధాద్రికంటె నుంత
యేని తగ్గని బలమొప్పు తనయుఁగనియె
ఆ సుతుఁడు నిషధుండను నాఖ్యఁ బరఁగె॥ 1

ఉరు వీర్యమ్ముకలిగి లో
క రక్షణకుఁ బూను యువకుఁడు ఘనుఁడు నిషధుతో
వరవృష్టి కురియ ఫలని
ర్భర సస్యముతో భువనమువలెఁ బిత యలరెన్॥ 2

ఆ కుముద్వతి కొడుకు శబ్దాది విషయ
సుఖము లనుభవించి చిరంబు సుతునియందు
రాజ్యముంచి కుముదమట్లు రమ్యమైన—
నిర్మలమగు—సుకర్మలన్ దివమునెక్కె॥ 3

శత పత్రాక్షుఁడు నంభో
ధి తుల్యు ధీరహృదయుండు స్థిర ఘనపాత్రుం
డతలుం జేకచ్ఛత్రత
వ్యాప్త పుర్ద్వీశ భుజుఁడయి యిలఁ బాలించెన్॥ 4

అనరాజుఁడు నిషధసుతుం
డన ఘనుఁడు నలుఁడవల వంశలక్ష్మిని గనె; నా
ఘన నలినాక్షుఁడు కిర్పైన
వ నేల తేనుఁగయు శత్రు భుజబలమడఁచెన్॥ 5

నిషధనలాదుల చరిత్ర

పర నభశ్చరులు స్వకీర్తి పాడుచుండ
ఘన నభస్థల శ్యామలతనునిఁదనయు
జనుల కిష్టు నభోనాముఁ గనె నలుండు
జనుల కిష్టమౌ శ్రావణమాస మటుల॥ ౬

ధర్మమే ముఖ్యమగు నల ధరణి విభుఁడు
ఋరయు నుపదేశమీయ, జన్మంబువాయ
తెలిసి యుత్తర కోసల దేశములకు
స్వసుతుఁ బతిఁజేసి లేశ్యతో సఖ్యమొందె॥ 7

పుండరీకుఁడు

నృపతి కరులలోపలఁ బుండరీకమట్లు
నృపులకు నజయ్యుఁడౌ పుండరీకుఁ గనియె
ఘనుఁడు పితపోవఁ బుండరీకమ్ముతోడఁ
బుండరీకాక్షునిన్ శ్రీయుఁ బొందినట్లు॥ 8

క్షేమధన్వుఁడు

పుండరీకుఁ డమోఘచాపుఁడయి, ప్రజకు
క్షేమమిడు కొంతు సుతుఁగనె క్షేమధన్వ
అతఁడు సుతునికి భూమిని నప్పగించి
శామ తనుఁడయి వనిలోనఁ బలిపెఁ దపము॥ 9

దేవానీకుఁడు

క్షేమధన్వునికిని నాజి సేన కెదుటఁ
బోవు నింద్రుడుతుల్యుఁడు కల్గెఁ బుత్రుఁడొకఁడు
అంత నతఁడు దేవానీకుఁ డనెడు పేరఁ
బ్రథితుఁడగుచు వెలసెను స్వర్గమునఁగూడ॥ 10

పితృ సేవా పర సుతుచే
బతియగు పితయెట్లు పుత్త్రవంతుండయ్యెన్
సుత వాత్సల్యము గలిగిన
పితచే పుత్త్రుండు నట్లెఁ బితృయుతుఁడయ్యెన్॥ 11

స్థిరుఁడు, గుణనిధి, పిత, యజ్వ, క్షేమధన్వ
న్వా సమసుతుఁడు దేవానీకు పైని—విదప—
మునుపు తాఁదాల్చు నలు వర్ణములను బ్రోచు
బరు—వునిచి యాగకరులేగు స్వర్గమొందె॥ 12

వశియయిన తత్సుతుఁడు ప్రియవాదియగుట
స్వీయులకుఁబోలె నిష్టుఁడౌ ద్వేషులకును
ఒక్కపరి భీతిగొను లేళ్ళు యుక్తరీతి
గ్రహణ యోగ్యమగు మధురగాన మెపుడు॥ 13

అహీనగుఁడు

తా నహీన దోర్బలుఁడౌ నహీనగాఖ్య
సుతుఁడు హీన సంపర్క సంజాన్యుఁడగుట
యువకుఁడయ్యు ననర్థంబు లొసఁగుచుండు
వ్యసనముల జోలి గనకెల్ల యవని నేలె॥ 14

పురుషుల విశేష మెఱుఁగు నా వరసుతుఁడు
పిత విదప నిందవతరించు విష్ణువట్లు
అడ్డులేని యా చతురుపాయములచేత
చతురుఁడైన చతుర్దిశాపతియె యయ్యె॥ 15

పారియాత్రుఁడు

ఎల్ల యరులఁ గెల్చిన యా యహీనగుండు
స్వర్గయాత్రకుఁ బోవంగ వాని సుతుఁడు
అతిగ నెత్తైన తలఁ బారియాత్ర గిరిని
గెలుచు పారియాత్రాఖ్యుని గొలిచె లక్ష్మి॥ 16

శిలుఁడు

అతనికి సుదార శీలుఁడౌ సుతుఁడు 'శిలుఁడు'
సద్గుణుఁడు శిలాపట్ట విశాల వక్షుఁ,
డితఁడు బాణాల రిపు పక్షమెల్ల గెలిచె
నయిన వారు మెచ్చఁగ గర్వ మందకుండు॥ 17

పారియాత్రుఁడు పావన వర్తనుండు
ప్రాజ్ఞు యువకు, శిలుని యువరాజుచేసి
రాజ్యసుఖము లనుభవించె నృపుల యఖిలవృత్త
మేరి తెచ్చుకొన్ ఖయిదు, సుఖింపనీదు॥ 18

రాగములను బంధించెడి భోగములను
తృప్తిగనకె యొయార్లకు నెంతొ భోగ్య
మైన సౌభాగ్యమున్నను నతని జరయె
రతిఁదగని దయ్యె వృథ మత్సరమున క్రమింగె॥ 19

ఉన్నాభుఁడు

శిలున 'కున్నాభుఁ'డను వాఁడు కలిగె సుతుఁడు
అతని నాభిరంధ్రము యెత్తుగుట వట్టి;
దయ్యెఁ బంకజనాభుని యంతయగుచు
నఖిల రాజపంక్తికి నాభియయ్యె నతఁడు॥ 20

విదప వజ్రధరు మహిమ వెలసియుండి
యుద్ధముల వజ్రఘోషముల్ సిద్ధపడఁగ
వజ్రనాభుఁడు తనయుండు వజ్రఖనులె
భూషలగు భూమికిఁ బతియై పొలుపు మీఱె॥ 21

శంఖణుఁడు

వాఁడు సుకృతాల లబ్ధమౌ స్వర్గమేగ
నింక సకల శత్రులఁ బెల్లగించు నతని

శంఖణుండను వానిని సర్వ వసుధ
గనుల(బుట్టు రత్నసరాల(గొని భజించె॥ 22

వ్యుషితాశ్వుఁడు

అతని తర్వాతను హరిదశ్వుఁ డగుచు
అశ్వినుల రూపుగల పుష్టినందె నతఁడు
జలధి తటుల సేనాశ్వంబులు నిలువఁగాన
అతనిని పురవాసులు వ్యుషితాశ్వుఁడనిరి॥ 23

విశ్వసహుఁడు

ఆ క్షితీశుఁడు విశ్వేశు నర్చచేయ
విశ్వసహుఁడను పేరితో విశ్వసఖుఁడె
యగుచు విశ్వంభరఁ బ్రోవ నాత్మజుఁడయి
ఆ మహాదేవుఁడె స్వయంబ యవతరించె॥ 24

హిరణ్యనాభుఁడు

నయ విదుఁడా నృపుఁడు హిరణ్యాక్షశత్రు
నంశను హిరణ్యనాభుఁడ యనెడు సుతుఁడు
కలుగ ద్విషులకు నిఁక తేజి కనఁగరాని
వాడె యయ్యె వాయు సహాయు వహ్నిఁబోలి॥ 25

విశ్వసహుఁడు పితౄణంబు విధిగఁ దీర్చి
యంత్యవయసునందు ననంత సుఖము
ముక్తిఁగనఁ గోరి యాజానుభుజుని సుతుని
రాజుఁజేసి ధన్యాత్మ వల్కలములు దాల్చె॥ 26

కౌసల్యుఁడు

వాని నుత్తర కోసల దేశరాజు
సూర్యకుల భూషణుఁడు సోమయాజి

యగు హిరణ్యనాభునికి రెండవసుధాంశుఁ
డట్లు కౌసల్యుఁడు కనువిందయి జనించె॥ 27

స్వ యశమున బ్రహ్మలోకంబు వఱకు వెలిఁగి
బ్రహ్మనిష్ఠుఁడౌ బ్రహ్మిష్ఠ స్వసుతు, నపుడు
తనదు నధికారమున నునిచి తద్విభుండు
బ్రహ్మమును బొంది ముక్తుఁడై వఱలె సతము॥ 28

కులశేఖరగతి, సుప్రజుఁ,
డల బ్రహ్మిష్ఠుఁడు, విభుఁడు నాజ్ఞాయుతమౌ
నిల నిర్బాధగ నేలఁ బ్ర
జలు సంతసిలిరి ప్రమోదజలలో చవులై॥ 29

పుత్త్రుఁడు

పెద్దలకు సేవచేసి పవిత్రుఁడగుచు
గరుడవాహను రీతి నాకారమొప్పఁ
గమలనేత్రుఁడై పుత్త్రుఁడన్ కొమరుఁడెలమి
తండ్రి బ్రహ్మిష్ఠుఁ దండ్రులందగ్ర్యుఁ జేసె॥ 30

విషయ విముఖుఁడై శక్రుతో ప్రీతినెఱప
వంశకరుఁడైన పుత్త్రునిచే వంశవృద్ధి
పొందు మూఁడు పుష్కరంబుల మునిఁగె మునిఁగి
త్రిదశులందును మిక్కిలి శ్రేష్ఠుఁడయ్యె॥ 31

పౌష్యుఁడు

వానిపత్ని పుష్యమితోడి పౌర్ణమితిథి
సురుచి జత పుష్యరాగుఁడౌ సుతునిఁ బౌష్యు
నందె; నతఁడుదయింప సమగ్ర పుష్టి
జనులు గనిరి ద్వితీయ పుష్యమిని బోలె॥ 32

గొప్ప యాశయంబులు గల కొడుకు, సుతుని
రాజుఁజేసి మనీషియౌ జైమినికిని
శిష్యుఁడై యోగియౌ గురుచేత యోగ
విద్యఁగని జన్మభీతిచే వెలసె ముక్తి॥ 33

ధ్రువసంధి

అంత పుష్యుఁడు ధ్రువసంధి యనెడు సుతుని
బడసె, నతఁడు ధ్రువుఁబోలి పుడమిఁబొందె
సత్యసంధుఁడై యతఁడు ప్రశస్తిగాంచి
లొంగిన రిపులతో సంధి ధ్రువమొనర్చె॥ 34

సుదర్శనుఁడు

తెలికన్నులుగల యా నృశ్రేష్ఠుఁడవల
కొమరుఁడు సుదర్శనుఁడు పాడ్యమి జంద్రుఁ
డటుల ప్రియదర్శనుఁడయి బాల్యమున నుండ
వేటకేగి సింహముచేత విపదపొందె॥ 35

అతఁడుదివికేగ ప్రజదిక్కు నరయకున్న
నయ్యమాత్యాళి యైకమత్యంబుతోడ
వంశమునకు తంతువగు నవ్వాని నొకని
నల యయోధ్యకు నధినాథుఁ జలిపిరపుడు॥ 36

లేత చంద్రుఁడు గల యంతరిక్ష మటులు
సింహ శిశువున్న కానన సీమవోలె
తమ్మిమొగ్గ కల్గిన యుదకమ్ము వోలె
ప్రౌఢ నృపశూన్యమయ్యె నా రఘుకులంబు॥ 37

“మణి కిరీటమూని పితృసామ్యంబు నొందు
నాతఁ”డని జనుల్ భావించి రాత్మలందు

పేనుఁగుం గున్నవలెఁ జిన్నదైన మేఘ
యెదుటి గాలిచె దిశలు వ్యాపింపఁ గనమె॥ 38

రాజవీధిని వారణ రాజునెక్కి
మావటీఁడు పట్టుకొన రమ్యాంఘ్రివేష
మూని చను వాని కాశేండ్లె యైనఁగాని
ప్రజ ప్రభుఁగఁ జూచిరి పితృ గౌరవము వలన॥ 39

తండ్రి సింహాసనము నా సుదర్శనుండు
పూర్తిగా నింపఁజాలక పోయెఁగాని
హేమపింజర తేజో మహిమమువల్ల
మాత్ర మతఁడు వ్యాపించె సింహాసనమున॥ 40

అంత సింహాసనమునుండి సుంత దిగియుఁ
గనక పాద పీఠము తాకకయె యున్న
నతని లత్తుక పూసిన యంఘ్రులందు
వ్రాలిరి నృపులు మణికిరీటాలు వ్రాయ॥ 41

చిన్నదయ్యు 'మహానీల' మన్నమాట
మణి యెడలఁ దన్మహిమ సత్యమైన యట్లు
ఆ శిశువున మహారాజ యన్నమాట
యెంతయును సత్యమౌచు వ్యాపించె జగతి. 42

అతని శిరుపై పు చామరాలాడుచుండ
అమరి చెక్కిళ్ల కాక పక్షములు వ్రేల
అతని నోటను వెల్వడి నట్టి మాట
అబ్ధి తటులఁగూడ నల్లన మందవయ్యె. 43

కనకాభిషేక పట్టము
దనరెడు నుదుటను తిలకము ధరియించినస్మితా

ననుఁడై తిలకమునసె రిపు
వనితల ముఖమునఁ దిలకపు ఘటిపల మాన్పెన్. 44

దిరిసెన పువ్వవలె మెత్తని
శరీరమున భూష దాల్పఁ జాలఁడుగాని
బరువింతంతనని ధరా
భరమిడ్డె దాల్చెఁగద ప్రభావముచేతన్. 45

అక్షరములు వ్రాయు పలకయందు నాతఁ
డింతలోఁ బూర్తిగ లిపి గ్రహించి మించె
నంతలోన విద్యా వృద్ధ సంతతాప్తి
నఖిల దండనీతి ఫలంబు లనుభవించె. 46

పక్షమున సరిపోయెడు వసతి గనక
ప్రౌఢుఁ డిఁకముందె యేనంచుఁ బైకిఁ గనుచు
సిగ్గిలు సతివోలె గాడుగు నిగ్గుమిషను
ప్రీతి నతని లక్ష్మి కవుంగలించుకొనియె. 47

బండి కాడితోఁ బోలిన పడయకయును
నారి దెబ్బల గురుతుల మీరకయును
కత్తి పిడిచేతిలోఁ బట్టి మొత్తకయును
తద్భుజం బెల్లక్షితి రక్ష దక్షమయ్యె. 48

రత్తదస్త్రాలి నేర్చు సుదర్శనుండు
ముందు మేను సుంతగ చాపి, మొదలు బుట్టు
పైకిఁ గట్టి యెడమ జాను వపుడు వంచి
చెవి వఱకు నమ్ము లాగి, భాసిల్లె మిగుల. 49

సునుఁ బూచోండ్ల యపాంగమాలలకు విందుల్ సేయు క్రొందేనెయై
యనురాగంపులతన్ జిపుడ్చు చివురై, యామూరు భూమీ దుహం

బనకున్ బూవయి, సాజమౌచు సకలమ్మున్ దేహమున్ నిండు భూ
షణ, మాద్యంపు విలాస, యౌవనపుఁగక్ష్యన్ జేరె నాతండొగిన్. 50

చాతురి మీఱు దూతికలు చక్కఁగఁ దెచ్చు నొయార్ల బొమ్మలన్
బ్రీతి విశుద్ధ సంతతిని వేడునమాత్యులు నెన్ను రాజక
న్యాతతిలోన రూపవతులైన లతాంగులె యైరి భూమి భృ
త్ప్రీతియు మున్నుగై కొనిన శోణికి లక్ష్మికి సత్సపత్నులై. 51

ఇది

వంశానుక్రమ వర్ణనము

పదునెనిమిదవ సర్గము

——:o:——

రఘువంశలహరి

పందొమ్మిదవ సర్గము

అగ్నివర్ణుని విహారములు

పిదప శాస్త్రజ్ఞులందును మొదటి వాఁడు
వశియునగు సుదర్శనుఁ డంత్య వయసునందు
అగ్ని తేజస్సుగల సుతు నగ్ని వర్ణు
రాజ్యమున నిల్పినైమి శారణ్యమేగె. 1

తీర్థజలములచే నందు దీర్ఘికలను
దర్భలు పఱచు నేలచేఁ దల్పములను
పర్ణశాలచేఁ బ్రాసాద వాసములను
మఱచి స్వర్గవాంఛ త్యజించి మఱగె తపసు. 2

వచ్చిన ధర నేల సుతుండు బాధపడఁడు
అరుల నిర్జించి తత్పిత హాయిమీఱ
అనుభవించుటకే గాని యరులఁ దునుము
పనిని గల్పింప లేదు స్వతనయునికిని. 3

అతఁడు కామియై వంశ క్రమాగతంబు
రాజ్యము స్వయంబు కొంతకాలంబు నేలె
ఉర్వి భర మమాత్యాళి బాహువుల నుంచి
స్త్రీ విధేయుఁ డయ్యెను నవ యౌవనమున. 4

కామినులతోడఁ జరియించు కామి యతని
మందిరముల మృదంగాలు మారు మ్రోగె
పూర్వమందలి యుత్సవంబులను మించి
యింకను మహోత్సవంబులు నెసక మెసఁగె. 5

ఒక్క క్షణమేని భోగంబు లొందకుండ
నుండఁజాలని వాఁడయి యుర్వీధవుఁడు
రాత్రి పవలును నంతిపురంబునందె
యెసఁగి కనఁగోరు ప్రజ నుపేక్షించుచుండు॥ 6

కాని యెప్పుడైన నమాత్య గౌరవమున
ప్రకృతివాంఛ యాదర్శనం బడుగ నెడల
అదియు కిటికీల చిల్లుల కదలి వెడలు
కాలిదర్శనమాత్రచేఁ గలుగుచుండు॥ 7

మృదుల మగు నాతని నఖాల నెఱ్ఱనైన
నూత్న సూర్యాతపంబులన్ సోకవిచ్చు
పంకజము తోడి సామ్యంబు పడసియున్న
యతని కాలికి ననుజీవు లంజలింతు॥ 8

యౌవనపుటుబ్బు చేనుబ్బు నాయార్లబొమ్మ
దెబ్బలకు క్షోభపడి వడిఁదేలు తావల
దిగుడుబావుల మొలలోతె యగు జలాల
సరస మదనుఁడై విహరించె సతులఁగూడి 9

కడుఁదడిసి కాటుకలుపోవు కనులతోడ
రాగరక్తిమల్ చను నధరాలతోడ
సహజ కాంతులు చిమ్ము నాస్యములతోడ
ఆ యొయ్యార్లు ముంచిరి మోహమందు యువకు॥ 10

ఘ్రాణములకు విందిడు మధు గంధములను
హృదినిగొను పానశాలలఁ బ్రియులఁగూడి
విచ్చు తామరపువ్వుఁదీవియల యందు
కరిణులనుగూడి కరియట్లు కడుమెలంగె॥ 11

కైపు మిగులఁగూర్చు ప్రియు ముఖాసవంబు
ప్రియుఁడొసంగఁ గాంక్షించిరి ప్రియలు నొంటి;

ప్రియులు గూడ నీయంగనా ప్రియుడు గూడ
పూని పొగడతో సమముగ దోహదమున. 12

హృద్యనాదంబుతో విందు లిడెడి వీణ
మధుర వాక్కులు గల్గు వామాయతాక్షి
ఒడిని దారలంగ నుచితమై యొప్పు రెండు
క్షితిపు నొడిని పూన్యంబుగఁ జేయవెపుడు 13

చతురుండీతఁడు మద్దెలన్ స్వయముగా శ్రావ్యంబ వాయించున
ప్రతిగా నూగెడు భూషణాలు సరముల్ స్వాంతంబులన్ లోఁగొనన్
మతులేపోయి లయల్ సెడన్నభినయింపన్ లేని యానర్తకీ
వ్రతతిన్ సిగ్గిలఁజేయు, వారి గురుపుల్ పార్శ్వాలనున్నప్పుడున్. 14

లాస్యమయిపోవ శ్రమవల్లఁ బ్రభవమైన
చెమటచే బొట్టు చెదరునా స్త్రీల మోముఁ
బ్రేమచే నోటిగాలులు విసరి యూని
యాతఁ డింద్రకుబేరుల నతిశయించె. 15

క్రొత్త భాగ్యవస్తువులందుఁ గోర్కెగలుగు
నతని సంగమంబులు— గూఢమై ప్రకాశ
మయిన సంధులుగలిగి — యన్యంపుఁ జోట్లఁ
బొడముఁ— బ్రియులుచేసిరి యర్ధభుక్తములుగ. 16

ప్రణయినులను వంచించెడి ప్రణయి నతని
వ్రేలి చివురుల చివరలన్ బెదరఁ గొట్టి
కన్ను బొమల చిట్లింపు వంకరల గ్రుచ్చి
పరి పరి మొలనూళ్ల జెళ్ల వారలుంత్రు. 17

రాజులు పరిగ్రహింప, నర్తకీ జనాల,
బడయఁబోలేక లోలతన్ వారి రూపు,
చెమటచేఁగుంచె జాజెడి చేతగీసి
కష్టమున నెట్లొ దినములు గడపుచుండు. 18

తమపయినె ప్రేమగలదని దర్పమొందు
సవతు లెడఁబగను, మదనోత్సవపు వంక
పెట్టియ సకామలయిన దేవేరు లతనిఁ
బిల్చి కృతకృత్యలౌదురు ద్వేషముడిగి. 19

ప్రొద్దుటనెవచ్చి భోగాలఁబొల్చు రూపు
కనుచు నీర్ష్యచే మండెడి ప్రణయినులను
దోసిట లిడి ప్రసాదింపఁజేసి నర్త
కీ గతప్రేమ - మందుఁడై కించపడుచు॥ 20

కలల సవతుల పేర్లను బలుకు నతని
నేమియును ననకయె ప్రియ భామినులును
పాన్పుఁగన్నీటఁదడిపి, కోపానఁబగులఁ
గొట్టి గాజులు, నిరసింత్రు బిట్టుదొర్లి 21

పథము దూతికల్ చూపఁబూఁ బాన్పుదీర్చు
పూవు బోదరిండ్లఁజేరి యా భూవిభుండు
అంతిపురవుఁ గాంతల భీతి నదరివణకు
చుండియును దాసి జనముల నోలిఁగలియు. 22

"నీ ప్రియాజనముల పేరు నేనుపొంది
వారి భోగభోగ్యము కూడఁగోరుచుంటి
నందుకే మది పొర్లాడు" ననుచు సతులు
కలియకల నన్యా పేర్లాడు శాపునంద్రు 23

కుచలందు రాసిన కుంకుమంబులురాలి
యొకచోట నెఱ్ఱనై యొప్పుమీఱ
నలిగిన పూలదండలు నక్కడక్కడ
దొరలి యాకులంబయి వరలుచుండ
తెగిపోవు నాణిముత్తియముల మొలనూళ్ళు
చెల్లాచెదరయి క్రొంజెలువు లీన
లత్తుక పూసిన లలిత మోపాదాల
యెఱుపురంగు ముద్ర లెనఁగుచుండ. 24

అలదు పాన్పు-లేచిన విలాసాంగుఁడతని
భిన్నభిన్న విహారబంధోన్నతఁపు
పద్ధతులు వెల్లడించుచుఁ బ్రకట గతిని
కన్నులకు విందుగల్గించి చెన్ను మీఱు. 25

స్వాయముగ నతండు కాంతల చరణములకు
లత్తుకలు పూయుచును నంత శ్రద్ధ గనఁడు,
ప్రియుని స్పర్శచే వలువలు ప్రిదులుచుండ
నడుము మొలనూళ్లచోట్లు కఁడ్లను హరింప॥ 26

ముద్దులిడఁబోవ మోవి త్రిప్పుటల ఫణితి
రశనమెడ చేయి యిడఁజేతు లిడ్డువిడుట
గలిగి మెల్లెడ విఘ్నాలె గలిగె, నయినఁ
దన వధూ సంగమము స్మరేంధనమెయ్యె. 27

అద్దముల భోగచిహ్నాల నరయు ప్రియల
వెనుకఁజని పరిహాసాలఁగనుచు నతఁడు
చిఱునవుల హృద్యమౌ నీడచేత ముగ్ధ
వనితలను లజ్జఁ గనుమూనికొనఁగఁజేసె. 28

కంఠమును గేలుఁదీవెలఁ గట్టిపైచి
కాళ్లచివరను నరికాళ్లు కడు బిగించి
ప్రియలు, పూలపానుపునుండి లేచు ప్రియుని
గోరిరిఁకరేయి చివరి వీడ్కోలు ముద్దు॥ 29

యువకుఁడగ్నివర్ణుఁడు సురేంద్రువలె వెలుఁగు
తనదు రాచఠీవులను నద్దమునఁజూచి
యంతగా లోన సంతోష మందఁబోవఁ
డెంతగా భోగ చిహ్న లీక్షించి యలరు. 30

స్నానసఖు నిలుపోవ వలెనని వంకపెట్టి
యచటు నుండఁజాలకపోవు నగ్నివర్ణు

"ఎగిరిపోఁ జూచు నీ మోసమెఱుఁగుదుములె
శఠ! యని ప్రియ లాపుదురుకేశములుపట్టి" 31

జాలిలేకుండ విహరింప సరసగతుల
శ్రాంతలౌ ప్రియల్ కంఠహారములుతీసి
ఆతని విశాల భుజమధ్యా ననఁగి పెనఁగి
ఱొమ్ముపై గందములు పోవఁబరుండి యుంద్రు. 32

సంగమమునకు రే యొంటి సంచరించు
నతని జాడ దూతులు తెల్ప నరిగిముందు
"కామి! మముమోసగించి యెక్కడకుఁబోదు
విట్టి చీఁకటి"నని మరలింత్రు సతులు. 33

చంద్ర శీతల కిరణాల స్పర్శవోలె
హాయియిడు స్త్రీలస్పర్శచే హాయిపొంది
రాత్రులన్ మేల్కొనుచుఁ బవళ్లను బరుండి
సరసపతి కుముదాకర సామ్యమొందె. 34

పంటి నొక్కుల యధరాలు వ్యధలు పడుచు
గోటికొనల నూరువుల పల్ పాటులొంది
వేణుచే వీణచే రెంట విసిగి, యతని
భ్రమపఱచెదరు శిల్పినుల్ వక్రదృష్టి. 35

ఇఁక నాంగిక సాత్త్విక వా
చిక నృత్యగతుల నతండు స్త్రీలను నొంటిన్
ప్రకటించి సఖులెదుట నృ
త్య కళాచార్యకముతోడఁదగ వాదించున్ ॥ 36

మద్దిచెట్టుపూవుల కొండ మల్లెపూల
దండ, లంసాల వ్రేలఁ, గదంబరజము
మైనలఁది, మదించునెమళ్లు మసలు కేళి
పర్వతములనుండెనతఁడు వర్షవేళ 37

ప్రణయ కలహాల విముఖులై పాన్పుపయిని
పండు నజలలు ప్రతిమాలఁ ద్వారపడఁడు
తేయుములకు మల్లి యెదురుగఁ దిరిగి ప్రియలు
ఘటములకు మధ్యఁ జొరఁగోరె భూవిభుండు ॥ 38

చాందిని దిద్దిన మేడలఁ
బొందెఁ దర ద్రాతులందుఁ బూఁబోఁడులమై
మందాలు పొందెఁ గ్రీడల
పండుల క్రమ ముబ్బువీడు వెన్నెలలడఁపన్ ॥ 39

కలహంసల రశనలుగల
పులినంబును శ్రోణిబింబమునువలె వెలయిం
చి లలిత దయితాలీలల
వెలుఁగు సరయు హర్మ్యజాల వివరాలఁగనెన్ ॥ 40

గంగలమని, యగురు ధూప గంధమొప్పి
ప్రకటమగు బంగరు మొలనూళ్లను వెలుంగు
హిమ ఋతు సుయోగ్యవస్త్రాల భ్రమపఱతురు
వెసను మధ్యలొకెడ నీవి విప్పురసికు ॥ 41

గాలిలేని కుక్షిగల గర్భగృహముల
నెసఁగు స్తిమిత దీపదృష్టులొప్పి
సకల కేళిగతుల సైచు శిశిర రాత్రు
లగ్ని వర్ణునికిని సాక్షులయ్యె 42

మలయ పవనంబుచేఁ గడుం బ్రభవమైన
చివురు వొడగిన మామిడి పువులు చూచి
ప్రణయ కలహాలుమాని దుర్వార విరహు
నగ్నివర్ణుని గామిను లనునయింత్రు॥ 43

ఆతఁడు లలనలఁ దన యొడియందుఁ జేర్చి
తన జనము లూపు నయ్యాలత్రాడు విడిచి

నడపుచుఁ బతన భయమిషన్ దృఢత మీఱ
కామినీ బాహుపాశాల బద్ధుఁడయ్యె. 44

కొమ్ములవయిని మంచి గంధమ్ము లలఁది
ముత్తెములు గ్రుచ్చు భూషణముల ధరించి
రత్న రశనలు శ్రోణుల వ్రాలి తిరుగ
గ్రీష్మవేష విధులఁ బ్రియున్ బ్రియలుగొల్తురి. 45

తియ్య మావిపూతలు చేర్చి తియ్యఁ బఱచి
రక్తపాటలసుమసక్తిఁ గ్రాలు మధువు
నతఁడు గ్రోలెఁగాన వసంతుఁ డరుగుచుండఁ
గృశుఁడె యయిమారుఁడు నవశరీరుఁడయ్యె. 46

ఆతఁడెటు లింద్రియ సుఖంబు లనుభవించు
చుండి యన్యకార్య పరాఙ్ముఖుండె యగుచు
తనదు వేషాలఋతుల భేదాలు తెలుపు
చుండి మరుఁడు రేపఁగ ఋతులొగిని గడపె. 47

అతఁడిటు వ్యసనాల మునింగినప్పటికిని
పరనృపులు తత్ప్రభావాన దరియలేరు
కాని రాగాలఁ బుట్టురోగంబయైతె
శశిని దక్షశాపంబట్లు క్షయనుగూర్చె. 48

వైద్యుల వచనంబుల గణింపకయె యతఁడు
రాగదోషమెంచియు సంగరక్తి విడఁడు
స్వాదు విషయాళిఁజిక్కి వశంబయైన
యింద్రియముల నివారించుటేమి సులువె. 49

పాండు వదనయై యత్యల్ప మండనయయి
సావలంబన గమనయై స్వల్ప నాద
యగుచు క్షయదేవి యాతని యంతికమును
జేరి కాముకావస్థతో స్నేహమొందె. 50

చివరికళేమిగులు శశితో దినమువోలె
బురదమిగులు వేసవినాటి చెఱువువోలె
వడిగ కొడిగట్టు దీపంపు ప్రమిదవోలె
రాజు క్షయరోగికానొప్పె రఘుకులంబు. ౫౧

నిజముగా రాజు సంతతిన్ బొందుకొఱకు
ప్రతిజపాది చేయుచున్న వాఁడటంచు
రాజరోగంబుగప్పి మంత్ర్యాళి పతికి
పాపమూహించు ప్రజలతోఁ బలికిరపుడు. ౫౨

అగ్నివర్ణుఁడు మరణించుట

అతఁడనేక పత్నులు గల పతియె యయ్యు
తన పితౄణముదీర్చు సంతతిని గనక
వైద్యయత్నాల్ ఫలింపని వ్యాధి నింకఁ
బాయలేఁడయ్యె గాలి దీపమునుబోలె. ౫౩

ఇంటియుపవనమందె తానెల్లఁ జేరి
యెల్లయంత్యేష్టిఁగను పురోహితుని చేత
శాంతికర్మ వంకను బెట్టి మంత్రులతని
నగ్నిశుద్ధఁజేసిరి రహస్యంబుగాఁగ ౫౪

మంత్రులిఁకఁ బౌరవరుల నామంత్రణంబు
సలిపి చక్కని గర్భలక్షణము లొప్పు
నతని యొక ధర్మపత్నికి నపుడె వేగ
రాజ్యపట్టంబు గట్టిరి క్రమవిధాన. ౫౫

అట్టి రాజవిపత్తిచే నంత వగల
వేడి కన్నీట మొదటఁ దపింపఁబడిన
గర్భము పసిండి బిందె ముఖాల వెడలు
చల్లని యభిషేక జలాలఁ జల్లఁబడియె. ౫౬

అగ్నివర్ణుని భార్య రాజ్యమేలుట

సరిగా శ్రావణమందుఁ జల్లఁబడు గింజన్ దాల్చు క్షోణింబలెన్
నరరాట్పుత్రి ప్రసూతి సత్సమయమున్ గాంక్షించు పౌరాళి మే
లరయన్ మౌలిక వృద్ధ మంత్రులుగనన్, హైమంపు సింహాసనో
పరిఁ గూర్చుండి స్వభర్తృ నాజ్ఞ తలపైఁ బాటించి యేలెన్ క్షితిన్. 57

ఇది

మహాకవి కాళిదాసుచే రచింపఁబడి

చర్లగణపతిశాస్త్రిచే అనువదింపఁ బడిన రఘువంశ లహరియందు

పందొమ్మిది సర్గము

సర్వము సమాప్తము
